26-7Pg1FVRS.qxd:26-7Pg1FVRS.qxd 1/1/02 8:21 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

26-7-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 175 పేజీలు: 16 వెల: 6.50

## డ్రోన్ ద్వారా మిస్సైల్ ప్రయోగం విజయవంతం

5లో

రెండు దేశాల మధ్య రాజుకుంటున్న శివాలయాల వివాదం

# నేను సైతం దత్తత



శుక్రవారం సచివాలయంలో పి4 లోగోను ఆవిష్కరిస్తున్న సిఎం నారా చంద్రబాబునాయుడు

## సిఎం చంద్రబాబు కీలక నిర్ణయం

### పి4లోగోను ఆవిష్కరించిన సిఎం

### పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలి

### ఇప్పటివరకు 5,74,811 కుటుంబాల గుర్తింపు

**విజయవాడ, జూలై 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను కూడా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై జరిగిన సమీక్షలో అధికారులకు స్పష్టం చేశారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములు అవుతారని చెప్పారు. అందరిలో చైతన్యం నింపేలా మరింత మంది సంపన్నులు మార్గదర్శులుగా ముందుకు వచ్చేలా తన నిర్ణయం దోహద పడుతుందని అన్నారు. పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను అన్ని చోట్లా అమలు చేసి చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని నిర్దేశించారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు. అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఒకవేళ స్థానికంగా మార్గ దర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలని నిర్దేశించారు. పీ4 కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు రాష్ట్రస్థాయిలో దాతలు ముందుకు వస్తే వారిచ్చే నిధుల కోసం కామన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా బంగారు కుటుంబాలకు సాయం అందించవచ్చని సీఎం స్పష్టం చేశారు. సమావేశంలో సీఎం చంద్రబాబు పీ4లోగోను ఆవిష్కరించారు.పీ4 లోగో ముద్రించిన బ్యాడ్జీని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి పియూష్‌కుమార్ సీఎం చొక్కాకు పిన్‌చేసారు.

**ఆగస్టు10లోగా పీ4 ప్రాధాన్యతల సర్వే:** బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్ట్10లోగా పూర్తి చేయాలి. మార్గదర్శులు అందించే ఆర్థిక, ఆర్థికేతర సాయం >>2



# మాల్దీవులకు రూ.4850 కోట్ల సాయం

### రెండుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి కృషి

### కీలకరంగాల్లో పరస్పర సహకారానికి ఇరుదేశాల అంగీకారం

### మాల్దీవుల అధ్యక్షుడు మొయిజ్జుతో భేటీ తర్వాత ప్రధాని మోడీ

**మాలె(మాల్దీవులు) జూలై 25:** ఇరుగుపొరుగుదేశాలకే తొలిప్రాధాన్యం కింద మాల్దీవుల దేశానికి ప్రముఖ స్థానం ఉందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. బ్రిటన్ పర్యటనను ముగించుకుని శుక్రవారం మాల్దీవులు చేరుకున్న ప్రధాని దేశ అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయదేశమని అన్నారు. ఈ ద్వీపకల్ప దేశానికి లైన్ ఆఫ్ క్రెడిట్‌కింద రూ.4850 కోట్ల ఆర్థికసాయం కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు. వాణిజ్య, రక్షణ, మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఇరుదేశాలు అంగీకరించినట్లు ప్రధాని అన్నారు. భారత్‌మాల్దీవులమధ్య స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ప్రారంభం అయ్యాయన్నారు. ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం ఖరారుకు ఇరుదేశాలుకృషిచేస్తున్నాయనిచెప్పారు. భారత్ అనుసరించే పొరుగుకే ప్రాధాన్యం మహాసాగర్ విధానాల్లో మాల్దీవులకే ఎక్కువ ప్రాధాన్యం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలనున బలోపేతంచేసుకోడానికి ద్వీపదేశానికి భారత్ నిరంతరం మద్దతిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాల్దీవులకు వెళ్లారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆ దేశంలో అడుగుపెట్టారు. ఆయనకు ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు, విదేశాంగ, రక్షణ, ఆర్థిక, హోంశాఖ మంత్రులు విమానాశ్రయానికి వచ్చి స్వాగతం పలికారు.

# ముందస్తు చర్యలు చేపట్టాలి

### హోం, విపత్తు నిర్వహణశాఖ మంత్రి అనిత



**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వర్షాలకు వరద ముంపు ప్రమా దాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని హోం, విపత్తు నిర్వహణశాఖ మంత్రి అనిత ఆదేశించారు. ప్రమాద హాట్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. హోం, విపత్తు నిర్వహణశాఖ మంత్రి అనిత వాతావరణ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, సిబ్బందితో ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. వాయుగుండం పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాలను తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, జార్ఖండ్ వైపుగా ఇది కదలే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. కోస్తాంధ్రలో ఆదివారం వరకు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురవచ్చని చెబుతున్నా >>2

## వాయుగుండంగా అల్పపీడనం

### శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి, మన్యం, విశాఖ, కృష్ణా జిల్లాలకు ఎల్లో అలెర్ట్

### ఉత్తర కోస్తా పోర్టులకు మూడో నెంబర్, దక్షిణ కోస్తా పోర్టులకు ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వర్షాల జోరు తగ్గడం లేదు. కృష్ణా,గోదావరి నదులకు భారీగా ఎగువ నుంచి వరద నీరు చేరుతుంది. విజయవాడలో ప్రకాశం బ్యారేజీ కొనసాగుతున్న వరద 25 గేట్లు ఎత్తివేసి నీటిని విడుదల చేసిన అధికారులు. ఇన్ ఫ్లో 20,748 క్యూసెక్కులు అవుట్ ఫ్లో 18,125 క్యూసెక్కులు ఇబ్రహీంపట్నం రాయపూడి మధ్య లాంచీల ప్రయాణం తాత్కాలికంగా నిలిపివేసారు. రాజమహేంద్రవరం వద్ద గోదావరికి అంతకంతకు వరద నీరు వచ్చిచేరుతుంది.

ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారినట్లు భారత వాతావరణ విభాగం పేర్కొంది. వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో 4 రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి, మన్యం, విశాఖ, >>2



శుక్రవారం అమరావతి నిర్మాణ పనులపై అధికారులనుంచి వివరాలు తెలుసుకుంటున్న మంత్రి నారాయణ

# దుష్ప్రచారాలు నమ్మొద్దు

### మూడేళ్లలో అమరావతి నిర్మాణం

### గత ప్రభుత్వం వల్ల దెబ్బతిన్న సింగపూర్ సంబంధాలు: మంత్రి నారాయణ

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాటప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు.అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి. సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ 1,టైప్ 2,గ్రూప్ డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు.అక్కడ పనులు జరుగుతున్న >>2

# హాస్టళ్ల నిర్వహణకు సహకారమందించాలి

### బిసి సంక్షేమ మంత్రి ఎస్.సవిత



**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ4 మోడల్‌లో వెనుకబడిన తరగతుల హాస్టళ్లను అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు ఆమె కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.దీనిలో భాగంగా దాతలు, ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద లబ్ధి పొంది ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబునాయుడు పీ4 మోడల్‌కు శ్రీకారం చుట్టారన్నారు. సామాజిక బాధ్యత కింద ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న10 శాతం మంది ధనికులు, 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ >>2

# పలువురు ఐపిఎస్‌ల బదలీ

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐపిఎస్ అధికారుల బదిలీ, నియామకాలు జరిగాయి.ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశాలు జారీ చేసారు.ఈ ఉత్తర్వులను అనుసరించి విపత్తునిర్వహణ, అగ్నిమాపకశాఖ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ బదిలీ అయ్యారు. ఆయనను రోడ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్‌గా నియమించారు.అగ్నిమాపకశాఖ డైరెక్టర్ వెంకటరమణకు డీజీగా అదనపు బాధ్యతలు చెపట్టారు. వెయిటింగ్‌లో ఉన్న ఐపీఎస్ శ్రీధర్‌రావును సీఐడీ ఎస్పీగా నియమించారు.ఒక్కటి రెండు రోజుల్లో మరికొంత మంది ఐపిఎస్ అధికారులను బదిలీ చేసే అవకాశం ఉందంటున్నారు.ఎస్పీ క్యాడర్‌లో లూప్‌లైన్లో ఉన్న వారిని జిల్లాలకు మార్చే అవకాశం ఉందంటున్నారు.

# ఆల్కహాల్ దుర్వినియోగంపై ఉక్కుపాదం

### ఎక్సైజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా

### పకడ్బందీగా ఎథనాల్ రవాణా పర్యవేక్షణ



**విజయవాడ,జూలై 25,ప్రభాత వార్తప్రతినిధి:** పరిశ్రమల కోసం ఉద్దేశించిన ఎక్స్ట్రా న్యూట్రల్ఆల్కహాల్ (ఇ ఎన్ఏ), రెక్టిఫైడ్ స్పిరిట్ (ఆర్ఎస్), >>2






శుక్రవారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో బీహార్ ఓటర్ల సవరణకు వ్యతిరేకంగా ఇండియా కూటమి ఎంపీల నిరసనలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

# దుష్ప్రచారాలు నమ్మొద్దు

>> వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మాటాడుతూ గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది.ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది.అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత టెండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు. న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీలు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది. ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ చెన్నై,ఐఐటీ హైదరాబాద్ నిపుణులతో కమిటీలు వేసాం. ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించామన్నారు. .ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి.నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం.వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది. మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది.ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం.వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది. మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది. భవనాల నిర్మాణాలతో పాటు రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది..

కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం. ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి.ముందుగా ఈ రెండు యూనివర్శిటీలు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురానున్నాయి.ఈ రెండు యూనివర్శిటీలు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటుచేయనున్నాయి.

**రైతుల ప్లాట్లలో త్వరలో అభివృద్ధి పనులు:** రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని....ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు. 360 కిమీ మేర ట్రంక్ రోడ్లు,1500 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు టెండర్లు పూర్తయ్యాయి...కొండవీటి వాగు, పాలవాగు,గ్రావిటీ కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు. 2014-19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం..ఆ దేశ ప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమిటీలు వేసి అమరావతి అభివృద్ధి కోసం ముందుకెళ్లాం...రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం..దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి.అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు. అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు...దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్‌కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టుకునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయన్నారు.

# హాస్టళ్ల నిర్వహణకు సహకారమందించాలి

>> 4 కార్యక్రమం రూపొందించారన్నారు. మార్గదర్శులు, బంగారు కుటుంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సహకారమందించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. 2016-19 మధ్య కాలంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం కింద లబ్ధి పొందిన ఎందరో విద్యార్థులు నేడు అత్యున్నత స్థానాల్లో ఉండడం ఎంతో ఆనందకరమన్నారు. ఇలా ప్రభుత్వ సహకారంతో ఆర్థికంగా ఉన్నత స్థానాలల్లో ఉన్న వారు తమకు తోచిన రీతిలో వెనుకబడిన తరగతుల హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు సాయమందించడానికి ముందుకు రావాలని కోరారు.

ప్రభుత్వపరంగా బీసీ హాస్టళ్ల మెరుగుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి సవిత తెలిపారు. సకాలంలో డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తోందన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎందరు విద్యార్థులు ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున్న అందజేశామన్నారు. బీసీ హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇలా బీసీ బిడ్డలకు నాణ్యమైన భోజనం పాటు భద్రతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. అదే సమయంలో సామాజిక సేవపై ఆసక్తి కలిగే దాతల సాయంతో పేద విద్యార్థులకు స్వల్ప కాలంలో మెరుగైన సౌకర్యాలు అందించగలుగుతామన్నారు. పీ4 విధానంలో ప్రజల భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ మరింత సులభంగా మారుతుందని మంత్రి తెలిపారు.

**ఈ మెయిళ్లతో సంప్రదింపులు:** కార్పొరేట్ కు ధీటుగా బీసీ హాస్టళ్లలో విద్య అందించడంతో పాటు సౌకర్యాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులు తమకు తోచినరీతిలో బీసీ హాస్టళ్లకు అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు వారందరికీ ఈ మెయిళ్ల ద్వారా సంప్రదించినట్లు మంత్రి వెల్లడించారు. ఏదైనా హాస్టల్ ను దత్తత తీసుకోవొచ్చునన్నారు. ఒకరిద్దరు విద్యార్థులను దత్తత తీసుకుని, వారి ఉన్నత విద్యకు తోడ్పాటు అందించాలని సూచించారు. తమ స్థాయికి తగిన రీతిలో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మించడం, మరమ్మతులు చేయడం, తాగునీటి కల్పనకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం వంటి పనులకు ఆర్థిక సాయమందించొచ్చునన్నారు. విద్యుత్ సదుపాయం కోసం సోలార్ విద్యుత్ ప్యానెళ్లు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి, పేద బీసీ విద్యార్థులకు అండగా నిలవాలనుకున్నవారు మెయిల్ కు గాని, 6300876401, 7989344521 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు.

# ఆల్కహాల్ దుర్వినియోగంపై ఉక్కుపాదం

>> ఎథనాల్ దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా నేతృత్వంలో కఠిన చర్యలు ప్రారంభించింది. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డిస్టిల్లరీల అధికారులతో ప్రత్యేక హైబ్రీడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ కమీషనరేట్ నుండి నేతృత్వం వహించారు. పరిశ్రమలు, ఇతర అవసరాల కోసం ఉత్పత్తి అవుతున్న ఆల్కహాల్ పక్క దారి పట్టకుండా అన్ని డిస్టిల్లరీల వద్ద కఠిన నిఘా పర్యవేక్షణను అమలు చేయాలని జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. డిస్టిల్లరీల ప్రాంగణాల్లో పూర్తిస్థాయి భద్రత, నిఘా చర్యలు ఉండాలనీ, సీసీటీవీ కెమెరాలు నిరంతరంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. ఎటువంటి 'షాడో ఏరియాలు ఉండకూడదని,బయటకు వెళ్లే ఉద్యోగులను భద్రతా సిబ్బంది పూర్తిగా తనిఖీలు చేయాలనీ సూచించారు. ఈఎన్ఏ నాణ్యత నిర్ధారణ కోసం నియమిత నమూనా సేకరణ చేయాలనీ, పరిశ్రమల కోసం పంపే ఎథనాల్ డెనేచర్ ప్రక్రియను అధికారులు స్వయంగా పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. అలాగే ఆల్కహాల్ తీసుకునే పరిశ్రమల యూనిట్లను ప్రత్యక్షంగా సందర్శించి, వినియోగానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయం, మౌలిక సదుపాయాల్లో మెరుగుదల, వ్యవస్థలో ఉన్న లోపాలను తొలగించే చర్యలను ప్రభుత్వ పరంగా చేపడతామన్నారు ఏపీ చర్యలకు దేశవ్యాప్తంగా స్పందన లభిస్తుంది. ఇటీవల జరిగిన పాలకొల్లు నకిలీ మద్యం కేసు నేపథ్యంలో ఈ చర్యలు మరింత వేగం పుంజుకున్నాయి. ఇందులో 36 మంది అరెస్టు కాగా, 2,200 లీటర్లకు పైగా మళ్లించిన స్పిరిట్, నకిలీ మద్యం బాటిళ్లు, లేబుల్లు, ప్యాకేజింగ్ సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో పరిశ్రమల వినియోగం పేరుతో పొందిన స్పిరిట్‌ను కల్తీ మద్యం తయారీకి దారి మళ్లించిన ఘటనలు బయటపడ్డాయి. ముఖ్యంగా తెలంగాణా లోని ఒక ఫార్మా సంస్థ కోవిడ్ సమయంలో పొందిన అనుమతులను దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. ముంబయిలోని సరఫరాదారుల నుంచి ఖాళీ బాటిళ్లు, బ్రాండెడ్ లేబుల్స్, క్యాప్స్ లాంటి వస్తువులు తెచ్చుకోవడం ద్వారా ఈ నెట్‌వర్క్ అంతర్రాష్ట్ర స్థాయిలో విస్తరించి ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. ఇతర రాష్ట్రాలు సైతం ఏపీను ఆదర్శంగా తీసుకుంటూ సలహాల కోసం సంప్రదిస్తున్నాయి. పరిశ్రమల ఆల్కహాల్ వినియోగంపై సామర్థ్యవంతమైన నియంత్రణకు ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ఏర్పాట్లు ఒక మోడల్‌గా నిలిచాయి. ఫలితంగా ముకేష్ కుమార్ మీనా నేతృత్వంలో పరిశ్రమల ఆల్కహాల్ నియంత్రణ పరంగా ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలవనుంది. పరిశ్రమల ఆల్కహాల్‌పై రాష్ట్రాలకు హక్కులున్నాయి సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చింది.జీఎస్టీ తర్వాత పరిశ్రమల ఆల్కహాల్‌పై నియంత్రణ, పన్ను విధింపు, శిక్ష విధించే హక్కులు తమకే ఉన్నాయని కేంద్రం భావించింది. అయితే 2024లో ఉత్తరప్రదేశ్ వర్సెస్ లలితా ప్రసాద్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ విషయంలో అందుకు భిన్నమైన స్పష్టత నిచ్చింది. తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన ఈ తీర్పులో పరిశ్రమలు ఇతర అవసరాల వినియోగానికి అవసరమైన ఆల్కహాల్ సరఫరా, నియంత్రణపై రాష్ట్రాలకు పూర్తి అధికారం ఉంటుందని స్పష్టం చేసింది.

# నేను సైతం దత్తత

>> పై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. ప్రతీ మార్గదర్శికి అధికారులు నమ్మకాన్ని కలి గించాలి. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుం బాలు, మార్గదర్శుల వివరాలు సరిగ్గా నమోదు చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. పీ4 నిర్వాహకులు, బంగారు కుటుంబాలకు ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పించాల్సి, అని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు.

ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలని మరోసారి అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని..విశాఖపట్నం జిల్లా ఈ విషయంలో చివరిన ఉందని వెల్లడించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**మూడు విధానాల్లో జీరో పావర్టీ పీ4 అమలు :** మూడు విధానాల్లో జీరో పావర్టీ పీ4ను అమలు జరుగుతోంది. బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకోవడం, వారికి ఆర్థికేతర సాయాన్ని అందించటం మొదటి విధానం. దీనికి కాలపరిమితి అంటూ ఏమీ ఉండదు. రెండో విధానంలో 'ఫండ్ ఏ నీడ్', దీని కింద ఎవరికైతే ఆర్థిక అవసరాలు ఉంటాయో వారికి నగదు సాయం అందించేలా కార్యాచరణ రూపొందించారు. అయితే దీనికి కాలపరిమితి ఉంటుంది. మూడో విధానంలో గ్రామాలను, మండలాలను దత్తత తీసుకోవడం...ఒక ప్రాంతంలో, ఒక ఊరిలో కమ్యూనిటీ అవసరాలు తీర్చడం, అక్కడ వివిధ అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేలా తీర్చిదిద్దారు. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి ఈ మూడో విధానం అమలు చేయాలని నిర్ణయించారు. మరోవైపు...పీ4కి భాగస్వాములుగా వ్యవహరిస్తున్న కేపీఎంజీ, మిలాప్, తమ్మడ, భవ్య, భార్గో, ప్రాజెక్ట్ డీప్ సంస్థలు మరింత కీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక బంగారు కుటుంబానికి అవసరమైతే ఒకరికి మించి మార్గదర్శులు సాయం అందించేలా చూడాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వాయుగుండంగా అల్పపీడనం

>> కృష్ణా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ప్రకటించారు. అదే విధంగా ఉత్తర కోస్తా పోర్టులకు మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక, దక్షిణ కోస్తా పోర్టులకు ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రాబోయే 48 గంటల్లో, ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని, కోస్తాంధ్రలో మోస్తరు వర్షాలు కురిసే ఆస్కారం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొన్నారు.అదే విధంగా తీరం వెంబడి 4555 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు ఐఎండీ తెలిపింది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశముందని అధికారులు వివరించారు. సోమవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. శనివారం ఉత్తరాంధ్రలో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి వానలు పడతాయని వాతావరణ విభాగం అంచనా వేసింది. అల్పపీడనం ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, పల్నాడు, కాకినాడ, కృష్ణా తదితర జిల్లాల్లో వర్షాలు పడతాయని తెలిపింది.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయంకి వరద కొనసాగుతోంది. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలంలో 1,11,651 క్యూసెక్కులు చేరుతోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 1,40,773 క్యూసెక్కులు. రెండు స్పిల్‌వే గేట్ల ద్వారా 54,130 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,328 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.80 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 203.42 టీఎంసీలుగా కొనసాగుతోంది. వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు: మరోవైపు వర్షానికి రోడ్డు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోవడంతో సకాలంలో వైద్యం అందక అల్లూరి జిల్లాలో ఓ గిరిజనుడు మృతి చెందాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ జె.కొత్తూరు గ్రామానికి వెళ్లే మార్గంలో వాగుపై ఉన్న రోడ్డు వర్షానికి కొట్టుకుపోయింది. దీంతో గ్రామం నుంచి బయటకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

# ముందస్తు చర్యలు చేపట్టాలి

>> రు.సముద్రం అలజడిగా ఉంటుందని, తీరం వెంబడి గంటకు 4060 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తీరాల్లో అలలు 2.9 నుంచి 3.6 మీటర్ల ఎత్తులో ఎగసిపడే అవకాశం ఉందని చెబుతున్నారు. సోమవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు.వర్షాలు, ఫ్లాష్ ఫ్లడ్ ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రమాద హాట్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకుసూచించారు. ఇరిగేషన్, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయంతో గండ్లు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాల న్నారు. ఏపీ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి మంత్రి స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. ప్రజలు అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ 112, 1070, 1800 425 0101 నంబర్లకు కాల్ చేయవచ్చని తెలిపారు.

# మాల్దీవులకు రూ.4850 కోట్ల సాయం

>> 'ఇండియా ఔట్' నినాదంతో రెండు దేశాల మధ్య సంబంధాలు ఒడిదొడుకులకు గురైన నేపథ్యంలో తాజా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. మాల్దీవులు అధ్యక్షుడుగా మహ్మద్ ముయిజ్జు ఎన్నికైన మొదట్లో చైనా అనుకూల విధానాలు అవలంబిస్తూ.. 'ఇండియా ఔట్' నినాదాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మాల్దీవులకు భారత్ అందిస్తున్న సైనిక సాయాన్ని వెనక్కి తీసుకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఈ నేపథ్యంలోనే విడతల వారీగా గత మే నాటికి మాల్దీవుల్లోని భారత్ సైన్యం వెనక్కి వచ్చేసింది. అంతేకాకుండా భారత్‌తో కలిసి నిర్వహిస్తున్న ప్రాజెక్టులను కూడా నిలిపివేయాలని మాల్దీవులు నిర్ణయించింది. ముయిజ్జు 'చైనా ఫస్ట్' విధానాన్ని అనుసరించారు. తర్వాత తన నిర్ణయాల ప్రభావం ముయిజ్జుకు త్వరగానే అర్థమైంది. దాంతో మనతో సంబంధాలు మెరుగుపర్చుకోవడానికి మొగ్గు చూపారు. గత యేడాది మన దేశ పర్యటనకు వచ్చిన ఆయనమోడీని మాల్దీవులకు ఆహ్వానించారు. దీనికి ముందు బ్రిటన్ పర్యటనను విజయవంతంగా ముగించారు. రెండు దేశాల మధ్య గురువారం చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) లాంఛనప్రాయంగా కుదిరింది. ఈ ఎఫ్‌టిఎకు అధికారికంగా 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సెటా)' నామకరణం చేశారు. దీనిపై మోడీ స్పందిస్తూ.. 'భారత్, బ్రిటన్ సంబంధాల్లో ఇదొక చరిత్రాత్మక రోజు. యేళ్ల తరబడి చేసిన శ్రమ ఫలితంగా ఇరు దేశాల మధ్య సెటా కుదిరింది' అని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండించినందుకు బ్రిటన్‌కు మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్రవాదంపై పోరులో ద్వంద్వ ప్రమాణాలకు తావు లేదని స్పష్టం చేశారు.

# పునర్విభజనపై పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు

**విజయవాడ,జులై 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్,తెలంగాణలో నియోజక వర్గాల పునర్విభజనపై దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌పై జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 26 ప్రకారం నియోజక వర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటీషనర్ కోరారు. జమ్మూకాశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది.

2028లో మొదటి సనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. కేంద్ర పాలిక ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది.జమ్మూకాశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటీషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకాశ్మీర్ కోసం జారీ చేసిన నిజెజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం, ఏకపక్షం,వివక్ష కాదని స్పష్టం చేస్తూ పురుషోత్తంరెడ్డి పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది.



తైక్వాండో పోటీల్లో పాల్గొంటున్న వారితో క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# మార్షల్ ఆర్ట్స్ పోటీలతో క్రీడా స్ఫూర్తి

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** మార్షల్ ఆర్ట్స్ పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు యువతకు మార్గనిర్దేశం చేస్తాయని క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో నేటి నుండి 27 వరకు 3 రోజుల పాటు జరగనున్న 10వ జాతీయ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్షిప్ 2025 పోటీలను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,తైక్వాండో వంటి పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు యువతకు అనుకూల దిశలో మార్గనిర్దేశం చేస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అన్ని విధాల మద్దతు ఇస్తుంది" అని తెలిపారు.కృష్ణా జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పోటీలకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# మద్యం కేసులో కెపిఎంజి ప్రతినిధులకు సిట్ నోటీసులు

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ కేపీఎంజీ ప్రతినిధులకు సిట్ అధికారులు గురువారం నోటీసులిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం ఇండెండ్,ఎకౌంటింగ్,ఆడిటింగ్‌పై సలహాలు,సూచనల కోసం ఏపీఎస్‌బీసీఎల్ కేపీఎంజీని కన్సల్టెన్సీగా నియమించుకుంది. వైసీపీ మద్యం ముఠా ఆదేశాల మేరకు,ముడుపులు చెల్లించిన సరఫరా కంపెనీలు, డిస్టరీలకే అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు ఇచ్చేందుకు వీలుగా నిబంధనలు మార్చేసిని ఏపీఎస్‌బీసీఎల్ అంతా చట్టప్రకారమే చేశామనే భావన కల్పించేందుకు కేపీఎంజీ నివేదికను అడ్డం పెట్టుకుంది. ఆ సంస్థ 2019 చివరోల పలు సిఫార్సులు చేయగా...వాటిల్లో దోపిడీకి అనుకూలంగా ఉన్న మద్యం డిస్టలరీలు,సరఫరాదారులకు పీడీ ఖాతా నుంచి గ్రీన్ ఛానల్‌లో చెల్లించాలన్న సిఫార్సును మాత్రమే ఏపీఎస్‌బీసీఎల అమలు చేసింది. మద్యం కుంభకోణానికి బీజం ఇక్కడే పడింది.2019 నవంబరు 4నకేపీఎంజీ సంస్థ ప్రతినిధి సందీప్ పైడి ఏపీఎస్‌బీసీఎల్‌కు నివేదిక అందచేయగా...2019 డిసెంబరు 8న మరో నివేదిక ఇచ్చినట్లు ఏపీఎస్‌బీసీఎల్ అధికారులు పత్రాన్ని తెరపైకి తెచ్చారు. అందులోని సిఫార్సులు అంతకుముందు ఇచ్చిన నివేదిక లోని వాటికి భిన్నంగా ఉన్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఆ రెండో నివేదిక అనుమానాస్పదంగా ఉందని సిట్ వెల్లడించింది. మరోవైపు కేపీఎంజీ నివేదిక లోని సిఫార్సులను పరిశీలించి సూచనలు చేసేందుకు నలుగురు అధికారులతో బేవరేజెస్ కార్పొరేషన్ కమిటీని నియమించింది. ఆ కమిటీ అనుమానాస్పదంగా ఉన్న రెండో నివేదికనే పరిగణనలోకి తీసుకుంది. ఈ నేపథ్యంలో అప్పట్లో అసలు ఏం జరిగింది అనేది తేల్చేందుకు సిట్ అధికారులు...కేపీఎంజీ ప్రతినిధి సందీప్ పైడితో పాటు మరికొందరికి నోటీసులిచ్చినట్లు సమాచారం.

# పార్లమెంట్ సమావేశాలకు సహకరిస్తాం

## స్పీకర్ అఖిలపక్ష సమావేశంలో విపక్ష ఎంపిలు

**న్యూఢిల్లీ,జూలై 25:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాకు ప్రత్యేక నిశిత సవరణ (సర్) చేపట్టడం, పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించడం వంటి అంశాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి. ఆయా అంశాలపై చర్చకు విపక్ష ఇండియా కూటమి ఎంపీలు పట్టుబడుతున్నాయి. వాయిదా తీర్మానాలపై చర్చించాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో సభలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. వారి ఆందోళనలతో గత నాలుగు రోజులుగా సభా కార్యకలాపాలు ముందుకు సాగడం లేదు. ఉభయసభలు ప్రారంభమైన నిమిషాల్లోనే వాయిదా పడుతున్నాయి. దీంతో సభలో నిరసనలకు బ్రేక్ వేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా శుక్రవారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో అర్థవంతమైన చర్చలు జరిపేందుకు సహకరించాలని ప్రతిపక్ష నాయకులను స్పీకర్ కోరినట్లు తెలిసింది. దీంతో సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని ప్రతిపక్ష ఎంపీలు చెప్పినట్లు సమాచారం. దీంతో సోమవారం నుంచి లోక్‌సభ కార్యకలాపాలూ సజావుగా సాగనున్నాయని సమాచారం. జూలై 28 నుంచి ఆపరేషన్ సింధూర్‌పై పార్లమెంట్‌లో చర్చ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారతీయ సైనిక దళాలు పాకిస్థాన్‌పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్‌లో ఉన్న 9 ఉగ్రస్థావరాలను ఆ ఆపరేషన్ సమయంలో నేలమట్టం చేశారు. అయితే పార్లమెంట్‌లో ఆ అంశంపై చర్చించేందుకు కేంద్రం డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. జూలై 28వ తేదీన దీనిపై చర్చ చేపట్టనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఇందు కోసం లోక్‌సభ, రాజ్యసభలో 16 గంటల పాటు చర్చించేందుకు సమయాన్ని కేటాయించింది.

# ఒబిసిల చరిత్రను చెరిపేసిన బిజెపి

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, జులై 25:** భారత ఉత్పాదక శక్తికి ఒబిసిలు ప్రతీకలని కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. అలాంటి వారికి అన్ని రంగాల్లో వివక్ష ఎదురవుతోందని ఆరోపించారు. ఢిల్లీలో జరిగిన బాగిదారి న్యాయ మహా సమ్మేళనం కార్యక్రమంలో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి, ఆరెస్సెస్‌పై విమర్శలు గుప్పించారు. ఒబిసిల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారని దుయ్యబట్టారు. '2004 నుంచి నేను రాజకీయాల్లో ఉన్నాను. ఈ రెండు దశాబ్దాల కాలం వెనుదిరిగి చూసుకుంటే ఒబిసిల ప్రయోజనాలను కాపాడటం కోసం నేను చేయగలిగినంత చేయలేకపోయాయనని అనిపిస్తోంది. ఆ పొరపాటును ఇప్పుడు సరిదిద్దుకోవాలని అనుకుంటున్నా. సమస్యలు సరిగా అర్థం చేసుకుంటేనే పరిష్కారం సాధించగలం. అందుకోసం చరిత్ర తెలుసుకోవాలి. దేశంలో దళితుల చరిత్రను అంబేద్కర్ అర్థం చేసుకున్నారు. ఒబిసిల చరిత్ర ఎక్కడుంది. బిజెపి, ఆరెస్సెస్ ఉద్దేశపూర్వకంగా ఆ చరిత్రను చెరిపేశాయి' అని రాహుల్‌గాంధీ మండిపడ్డారు. 'ఒబిసిలు ఉత్పాదకశక్తికి ప్రతీకలు. కానీ వారి శ్రమకు తగిన ఫలితాలను అందుకోలేకపోతున్నారు. అన్ని రంగాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారు. కార్పొరేట్ ఇండియాలో ఒబిసిలు ఎక్కడున్నారు? మీడియా రంగంలో వారికి స్థానం ఎక్కడుంది? కుల గణన కూడా ఎప్పుడో చేయాల్సింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మేం తప్పకుండా కులగణన పూర్తి చేస్తాం అని కాంగ్రెస్ ఎంపి తెలిపారు. ఈ సందర్భంగా భాషా వివాదంపైనా రాహుల్ స్పందించారు. 'అభివృద్ధిలో విద్యే ప్రాధాన్యం. ఇంగ్లిష్ నేర్చుకుంటే అవకాశాలు రెట్టింపు అవుతాయి. బిజెపి నేతలు మాత్రం ఇంగ్లీష్‌ను వ్యతిరేకిస్తున్నారు. ప్రాంతీయ భాషలూ ముఖ్యమే. దీనితో పాటు ఆంగ్ల ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోవాలి' అని రాహుల్ వ్యాఖ్యానించారు.

## వారం - వర్జ్యం

26-07-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
విదియ రా.10.46
ఆశ్లేష మ.3.57
వర్జ్యం : తె.4.12-5.50
దు.తె.5.47-7.27
శుభసమయం : సా.6.45-7.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి నుండి ఆస్తి, వస్తులాభాలు పొందుతారు. అతిథుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా ఉండును. ఇంటా బయటా ప్రోత్సాహ కరంగా వుండును.

**మిథునం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండటం మంచిది.

**కర్కాటకం :** ప్రత్యర్థులు మిత్రులుగా మారి సాయం అందిస్తారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు పొందుతారు.

**సింహం:** ఉద్యోగాలలో నూతన అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**కన్య :** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**తుల :** అనుకోని అవకాశాలు పొందుతారు. సంతానం నాకు అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. వస్తులాభం.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక, కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు. ప్రయాణాలు.

**కుంభం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కష్టానికి తగిన ఫలితం దక్కుతుంది.

**మీనం :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్రంలోని 9,098 ఆలయాలు రూ.772 కోట్లతో పునర్నిర్మాణం: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**శ్రీకాకుళం, జూలై, 25 (ప్రభాతవార్త ప్రతినిధి) :** రాష్ట్రంలో ఆలయాల పుణర్నిర్మాణం చేపడుతున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి వెల్లడించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లాకు వచ్చిన ఆయన ముందుగా అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని, శ్రీకూర్మంలో ఉన్న శ్రీకూర్మనాథ స్వామి వారిని దర్శించి అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రంలోని 9,098 ఆలయాలకు రూ.772 కోట్లతో పునర్నిర్మాణం చేయనున్నట్లు చెప్పారు. 5,523 ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు పది వేల రూపాయలు చొప్పున ఇస్తున్నట్లు తెలిపారు. ఇందుకు రూ.66.27 కోట్లు ఖర్చు అవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.శ్రీకాకుళం జిల్లాతో పాటు నియోజక వర్గంలో ధూప దీప నైవేద్యాల కోసం కొత్తగా ఐదు ఇచ్చినట్లు చెప్పారు. పునర్నిర్మాణం కింద మూడు ఆలయాలు ఉన్నాయని, వీటికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతిపాదనలు రూపొందించామని పేర్కొన్నారు. ఆధ్యాత్మికంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో పునర్నిర్మాణానికి ఇప్పటికే కోటి 96 లక్షలు ఇచ్చి ప్రారంభినట్లు చెప్పారు. 20 కొత్త పనులకు రూ.12.75 కోట్లు మంజూరు చేయడమైనదని, ధూప దీప నైవేద్యాలకు 157 ఆలయాల్లో 10 వేలు చొప్పున ఇస్తామని తెలిపారు.

శ్రీకాకుళం నియోజకవర్గం లో వృద్ధాప్య ఫించన్లు 16వేల 151, వితంతు, వికలాంగ, చేనేత, మత్స్య కార, గీత కార్మికులు, అభయ హస్తం, ఒంటరి మహిళా, తదితరమైనవి కలిపి 33,703 పంపిణీ చేసినట్లు వివరించారు. శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో కొన్ని పుణర్నిర్మాణ పనులు చేయాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రి వచ్చినపుడు పుష్కరిణి ఖాళీ చేయించి భక్తులకు వెసులుబాటు కల్పించాలనే ఆదేశాల మేరకు పుష్కరిణిని ఖాళీ చేసినట్లు చెప్పారు.

శ్రీకూర్మం ఆలయం విషయమై ఆర్కిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరక్టర్‌తో పునర్నిర్మాణంపై మాట్లాడామని, వారం పది రోజుల్లో వచ్చి పరిశీలిస్తామని చెప్పినట్లు చెప్పారు. అరసవల్లి, శ్రీకూర్మనాధుని ఆలయాలను భావితరాలకు అందించేందుకు ఇప్పటికే తగు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం పండుగను రాష్ట్ర పండుగగా ఇప్పటికే నిర్వహించడమైనదని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం ఈ యేడాది ప్రారంభమైనదన్నారు.

రెండు ఆలయాల పుణర్నిర్మాణం విషయమై జిల్లాలో ఉన్న కేంద్ర, రాష్ట్ర మంత్రులతో చర్చించి తగు చర్యలు చేపడతామన్నారు.



## మిసైల్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై సిఎం చంద్రబాబు హర్షం

**విజయవాడ,జూలై 25,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డీఆర్‌డీఓ డ్రోన్ ద్వారా మిసైల్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మన దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహదపడటం ఆంధ్రప్రదేశ్ కు గర్వంగా ఉందని చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ (ఎన్‌ఓఏఆర్)లో విఏవిలాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి (యుఎల్‌పిజీఎమ్- వి3 ) పరీక్ష విజయవంతం చేసిన శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలకు అభినందనలు తెలిపారు. మన దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని చంద్రబాబు అభివర్ణించారు. గేలిశిబిలీజు3 విజయం ఆత్మనిర్భర్ భారత్ నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చంద్రబాబు అన్నారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ట్వీట్ కు ప్రతిస్పందనగా చంద్రబాబు ఈ సందేశమిచ్చారు. భారత రక్షణ రంగ పరిశోధన సంస్థ (డీఆర్‌డీఓ) మరో విజయాన్ని అందుకుంది. డ్రోన్ ద్వారా ప్రిసిషన్ గైడెడ్ మిసైల్‌వీ3ని (యూఎల్‌పీజీఎమ్) విజయవంతంగా ప్రయోగించింది. కర్నూల్‌లోని నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్‌లో ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ ప్రయోగంలో డీఆర్‌డీఓతో పాటు రక్షణ రంగానికి చెందిన పలు సంస్థలు పాల్గొన్నాయి.

## తిరుపతి-షిర్డీ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జూలై 25,ప్రభాతవార్త** యాత్రికుల సౌకర్యార్థం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి-షిర్డీ-తిరుపతి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. తిరుపతి నుంచి సాయినగర్ షిర్డీ వెళ్లే నెంబర్ 07637ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఆగస్టు 3నుంచి సెప్టెంబరు 28వరకు ప్రతి ఆదివారం తెల్లవారుజామున 4గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 10.45గంటలకు సాయినగర్ షిర్డీ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సాయినగర్ షిర్డీ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07638ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఆగస్టు 4నుంచి సెప్టెంబరు 29వరకు ప్రతి సోమవారం సాయంత్రం 7.35గంటలకు సాయినగర్ షిర్డీ నుంచి బయలుదేరి మంగళవారం అర్ధరాత్రి 1.30(బుధవారం తెల్లవారుజామున) తిరుపతి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో రేణిగుంట,గూడూరు,నెల్లూరు,ఒంగోలు,చీరాల, తెనాలి,గుంటూరు,సత్తెనపల్లి,పిడుగురాళ్ల,నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ,సికింద్రాబాద్, లింగంపల్లి,వికారాబాద్,జహీరాబాద్,బీదర్,భల్కి,ఉద్గీర్,లాతూర్,పర్లీ,గంగాఖేర్,పర్భని,సేలు,జాల్నా,ఔరంగాబాద్,నాగర్‌సోల్,మన్మాడ్,కోపర్‌గావ్ స్టేషన్లలో నిలుస్తాయి.

## ప్రజల తలరాతలను మార్చే నాయకుడు చంద్రబాబు

### - తిరుపతి సుపరిపాలనలో మంత్రి నిమ్మల



**తిరుపతి,జూలై 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల తలరాతలు మార్చే నాయకుడు ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని రాష్ట్రమంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అయితే ప్రాణాలు తీసే వ్యక్తి జగన్‌అని ఆయన విమర్శించారు. నాయకుడు అంటే అన్ని విధాలుగా ఆదుకుని ప్రజలకు కష్టమొచ్చినా రక్షించేలా ఉండాలిగానీ జగన్‌లో ఇబ్బందులు పెట్టి చంపే విధంగా ఉండకూడదని ఆయన ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో నేడు ఏ నియోజకవర్గం, ఏ పట్టణం, గ్రామానికి వెళ్ళి ఏ గడపతొక్కినా ప్రజలు పరిపాలన బాగుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గంలో శుక్రవారం ఉదయం ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మతో కలసి మంత్రి రామానాయుడు చింతలచేను వద్ద పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలతో మమేకమై వారినుండి సమస్యలు తెలుసుకున్నారు. ఈ రాష్ట్రప్రభుత్వం నుండి ఏమి ఆశిస్తున్నారు, ఎంతవరకు లబ్ధిపొందారు, మంచి జరిగిందని సమాధానాలు రాబట్టారు. ప్రజలందరూ అనేక పథకాలతో లబ్ధిపొంది ఆనందంగా ఉన్నామని తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైసిపిపాలన అంతా కక్షలు,కేసులు ,వేధింపులతో జరిగిపోయిందన్నారు. మాకు ఆనందం కలిగితే నవ్వుకోలేని పరిస్థితి, కష్టం వస్తే కన్నీళ్ళు పెట్టుకోవడానికి కూడా అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అటువంటి పాలననుండి విముక్తి కలిగిందన్నారు. అనేక పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు వెళ్ళిపోయాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఫెన్షన్లు, ఇళ్ళుపట్టాలు, ఉపాధి అవకాశాలు, మహిళలకు ఇచ్చిన హామీలు అన్నీ నెరవేర్చుతున్నామన్నారు.

ఏడాదిలో సుపరిపాలన ప్రభుత్వం చేసిన మంచిపనులను ఆయన ఇంటింటికి ప్రజలకు వివరించారు. ప్రజలందరూ కూడా సంవత్సరం పాలనపై ఆశీర్వాదాలందిస్తున్నారన్నారు. తిరుపతికి కూడా పరిశ్రమలు వస్తున్నాయన్నారు.నరసింహయాదవ్, పుష్పావతియాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, శ్రీధర్‌వర్మ, ఆర్‌సి మునికృష్ణ, విజయకుమార్, వట్టికుంట చిన్నబాబు, కంకణాల రజినీకాంత్‌నాయుడు, మన్నెం శ్రీనివాసులు, బుల్లెట్‌రమణ, దంపూరి భాస్కర్‌యాదవ్, సదాశివం, ఊకా విజయకుమార్ బివి కీర్తి ,పాతకం వెంకటేశ్, హేమంత్‌రాయల్, పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటకానికి ప్రతిష్టాత్మక ఎమర్జింగ్ కోస్టల్ అండ్ హెరిటేజ్ అవార్డు

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పర్యాటకాన్ని ప్రతిష్టాత్మక ఎమర్జింగ్ కోస్టల్ అండ్ హెరిటేజ్ అవార్డు వరించిందని ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట తెలిపారు. ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన వినూత్న విధానాలు, కొత్త పాలసీలు, విప్లవాత్మక సంస్కరణలు ఈ అవార్డును సాధించి పెట్టాయని వివరించారు. ఈ అవార్డు రావడం రాష్ట్ర పర్యాటక రంగ ప్రతిష్టను మరింత పెంచిందన్నారు. 10వ ఇంటర్నేషనల్ టూరిజం కాన్ క్లేవ్ అండ్ ట్రావెల్ అవార్డ్ (ఐటీసీటీఏ) ఈ పురస్కారాన్ని ప్రకటించిందని, జులై 26న న్యూఢిల్లీలోని లె మెరిడియన్ లో సాయంత్రం 7 గంటలకు ఈ అవార్డు అందించనున్నట్లు ఐసీఎం గ్రూప్ ఎండీ, ఛైర్మన్ అజయ్ గుప్తా మరియు ఐటీసీటీఏ జ్యూరీ సభ్యులు తెలిపారని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆమ్రపాలి కాట ప్రకటనలో పేర్కొన్నారు. పర్యాటక పరిశ్రమ అభివృద్ధికి చేస్తున్న కృషికి నిదర్శనంగా అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆమ్రపాలి అన్నారు. ఢిల్లీలో అవార్డు అందుకోవడానికి తాను వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ అవార్డు ఇచ్చిన ప్రోత్సాహంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధిని మరింత అభివృద్ధి చేసి పర్యాటకాంధ్రప్రదేశ్ కు బాటలు వేస్తామన్నారు. ఈ సందర్భంగా పర్యాటక రంగ అభివృద్ధికి పెద్దపీట వేసి అభివృద్ధిలో భాగస్వామ్యులైన రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబునాయుడుకు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీకి, ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ కు, పర్యాటక శాఖ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు చెబుతూ వారి కృషిని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాటకు ఐటీసీటీఏ సంస్థ శుభాకాంక్షలు తెలిపింది.

# తిరుమల సమాచారం

## శ్రావణమాసం అష్టలక్ష్మీవైభోగవ్రతం



**తిరుపతి,జూలై 25ప్రభాతవార్తప్రతినిధి:** సిరులొసంగే మహాలక్ష్మిదేవిని వేడుకుంటూ శ్రావణ మాసం తొలి శుక్రవారం టిటిడి, హిందూ ధర్మ ప్రచారపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలో అష్టలక్ష్మీవైభోగవ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఈ వ్రతంలో 600మంది మహిళలు పాల్గొన్నారు. సత్యనారాయణస్వామి ఆధ్వర్యంలో జరిపించిన వైభోగవ్రతంలో విశ్వహిందూపరిషత్ రాష్ట్రఉపాధ్యక్షురాలు మురళమ్మ, వసుందర, ప్రసన్నలక్ష్మి, గీతాంజలి,చంద్రమౌళి ,రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కస్పా పద్మనాభం,వాసు,మురళి పాల్గొని ఎంతో వేడుకగా వేదమంత్రాల నడుమ ఈ వ్రతం నిర్వహింపజేశారు. మహిళలకు పసుపుదారాలు, గాజులు,పూలు,కుంకుమ ప్రసాదం వితరణ చేశారు.

## 28న టిటిడి సద్గమయ

**తిరుమల,జూలై 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం,హిందూ ధర్మప్రచారపరిషత్ సంయుక్తంగా 28వతేదీ సోమవారం టిటిడి పాఠశాలల్లో సద్గమయ కార్యక్రమం చేపడుతున్నారు. టిటిడి పాఠశాలల్లోని విద్యార్థులకు మానవీయ,నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇచ్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. తిరుపతిలోని ఎస్‌జిఎస్ ఉన్నతపాఠశాల,ఎస్వీ ఉన్నతపాఠశాల, కోదండరామస్వామి ఉన్నతపాఠశాల, ఎస్వీ ఓరియంటల్ ఉన్నతపాఠశాల, పద్మావతి బాలికల ఉన్నతపాఠశాల, ఎస్‌కెఎస్ ఉన్నతపాఠశాల, తిరుమలలోని ఎస్వీ ఉన్నతపాఠశాలలో 8,9,10తరగతుల విద్యార్థులకు ఎంపికచేయబడిన శిక్షకులచే శిక్షణ ఇవ్వనున్నారు. రోజుకు గంటసమయం నాలుగురోజులపాటు సద్గమయ శిక్షణ ఉంటుంది.

## టిటిడి ట్రస్ట్‌లకు ఇద్దరు దాతలు రూ.20లక్షలు విరాళం



**తిరుమల,జూలై 25ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులు ఆకలిఅనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు తిరుపతికి చెందిన ఎల్‌వి లాజిస్టిక్స్‌ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ పిసి రాయల్ గురువారం 10లక్షలు చెక్కును. అలాగే బెంగుళూరుకు చెందిన సుకుమార్ బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు చెక్కులను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. పిసిరాయల్ తన పుట్టినరోజు సందర్భంగా ఈ విరాళాన్ని అందించారు.

## వెంకన్న దర్శనంతో మనసు సంతోషం: ప్రముఖులు



**తిరుమల,జూలై 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని, స్వామివారిని దర్శించుకోవడంతో మనసు సంతోషంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో డిఆర్‌డిఓ ఛైర్మన్ సతీశ్‌రెడ్డి, మహారాష్ట్రమంత్రి పంకజ్‌ముండే,సినీనటుడు సత్యంరాజేశ్ ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన వీరంతా ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు బహుకరించారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు గదులు ఇవ్వరు!

### - రూ.300 ఆన్‌లైన్ టిక్కెట్‌ల వారికీ ఇదే సమస్య

**తిరుమల,జూలై 25ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు ...ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు పలు రకాల దర్శన టిక్కెట్లు,టోకెన్లతో వస్తున్న భక్తులకు పూర్తిగా గదులు ఇవ్వడం నిలుపుదలచేశారు. ఆయా భక్తులు సమయానికి కొండకు చేరుకుని వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ క్యూలైన్లలో వెళ్ళి దేవదేవుడ్ని దర్శనం చేసుకోవాలని టిటిడి అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం తిరుపతిలో శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ సముదాయాల్లో ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న ఉచిత సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన భక్తులు ముందుగానే తిరుమలకు చేరుకుని సిఫార్సులేఖలపై గదులు పొందేవారు. ఇలా వస్తున్న వారి సంఖ్య పెరగడంతో గదుల కొరత తీవ్రంగా ఉంది. అంతేగాక ఈ టైమ్‌స్లాట్ భక్తులు టోకెన్‌పై నిర్ధేశించిన రోజు ఆ సమయానికి మాత్రమే కొండకు చేరుకోవాలి. టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు తిరుమలలో సిఫార్సులేఖలపై గదులు కేటాయింపు పూర్తిగా రద్దుచేశారు. ఇక ఆన్‌లైన్‌లో 300 రూపాయలు టిక్కెట్లు (మూడునెలల ముందుగానే)బుక్‌చేసుకుని తిరుమలకు చేరుకునే భక్తులకు కూడా ప్రత్యేకంగా గదులు కేటాయించరు. ఈ విధానాన్ని టిటిడి పూర్తిగా రద్దుచేసింది. సుదూర ప్రాంతాల భక్తులకు మాత్రమో సిఫార్సులపై గదులు ఇచ్చేందుకు వసతికల్పన విభాగం సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారు. ఆఫ్‌లైన్‌లో రోజువారీగా 20వేల వరకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీఅవుతున్నాయి. ఆన్‌లైన్‌లో 300 రూపాయలు టిక్కెట్లు 25వేల వరకు విడుదల చేసినా ఈ ఆన్‌లైన్ భక్తులు అదికంగా తమిళనాడు, కర్నాటక,తెలుగురాష్ట్రాల నుండి ఆయారోజుల్లో తిరుమలకు చేరుకుని నేరుగా ఇష్టదైవమ్ దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమవుతూన్నారు. వీలైనంత వరకు దర్శన టిక్కెట్లు, టోకెన్లు కలిగిన భక్తులు తిరుపతిలోనూ వసతి పొంది దర్శన సమయానికి రెండు గంటల ముందు తిరుమలకు చేరుకోవాలని టిటిడి సూచన. తిరుమలలో ప్రస్తుతం 7.200వరకు గదులు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 2వేల వరకు గదులు ఆన్‌లైన్‌లోనే కేటాయిస్తారు. మిగిలిన గదుల్లో సామాన్యభక్తులకు 1,500వరకు గదులు కేటాయింపు జరుగుతుంది. ఇక పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో అతిదిగృహాలు. విశ్రాంతి గృహాలను రాజ్యాంగపరిధిలోని న్యాయమూర్తులు, మంత్రులు,ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, బ్యూరోక్రాట్స్ అధికారులు ఇలా సిఫార్సులేఖలపై గదులు కేటాయింపు జరుగుతుంది. ఎంబిసి ప్రాంతంలో టిటిడి ఉద్యోగులు,వారి సిఫార్సులేఖలు, బోర్డు సభ్యుల సిఫార్సులేఖలకు గదులు కేటాయింపు జరుగుతుంది. ఇప్పటికే తిరుమలలో ఉన్న గదులు కేటాయింపులో సిఫార్సులేఖల తలనొప్పులు టిటిడి అధికారులకు భారంగా మారింది. ఈ నేపధ్యంలో ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న ఎస్‌ఎస్‌డి టైమ్‌స్లాట్ భక్తులకు పూర్తిగా గదులు కేటాయించడానికి లేదు. 10,500 రూపాయలు దర్శన టిక్కెట్ కొనుగోలుచేస్తున్న శ్రీవాణి భక్తులకు కూడా తప్పనిసరి పరిస్థితుల్లో 100రూపాయలు, వెయ్యిరూపాయలు అద్దె గదులను కేటాయిస్తున్నారు.

## పదవులకోసం కాదు ప్రజలకోసం పోరాడే వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

### - ఎమ్మెల్యే పై ప్రశంసల వర్షం కురిపించిన మంత్రి



**నెల్లూరు రూరల్, జూలై 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మొట్టమొదటిగా పూర్తిచేసిన నియోజకవర్గం నెల్లూరు రూరల్ నియోజకవర్గం నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, యువ నాయకుడు నారా లోకేష్‌కి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అంటే చాలా ఇష్టం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్, ఐపిఆర్ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్, వడ్డిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, 85 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్, ఐ పి.ఆర్. శాఖా మంత్రి కొలుసు పార్థసారధి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్‌లు శంకుస్థాపన చేసారు. సంవత్సర కాలంలో రాష్ట్రంలో 268 కోట్ల రూపాయలతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసిన ఒకేఒక్క శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్, ఐపి.ఆర్. శాఖామంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ప్రజలకు సేవచేయాలన్న తాపత్రయం ఉన్న వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ మరియు ఐ పి.ఆర్. శాఖామాత్యులు కొలుసు పార్థసారధి. కార్యకర్తల కష్టంతోనే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం రాష్ట్రంలోనే మొదటి స్థానం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో 17వ డివిజన్ అభివృద్ధికి 3 కోట్ల 60 లక్షల నిధులు కేటాయించామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూలు నుండి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయిన నలుగురు విద్యార్థులు

### - తిరుమలలో పిల్లల ఆచూకీ కనుగొన్న పోలీసులు



**అనంతపురం, జూలై 25, (ప్రభాతవార్త బ్యూరో)** స్థానిక ఒకటవ రోడ్ లోని పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో చదివే నలుగురు విద్యార్థులు పారిపోయి మళ్లీ తిరుమలలో పోలీసులు దొరకడంతో సస్పెన్స్ వీడింది. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు ఊపిరి పీల్చుకుంటున్నారు. బాగా చదువుకోవాలని టీచర్లు చెప్పడంతో పారిపోయి తిరుమలలో ఉన్న నలుగురు విద్యార్థులను శుక్రవారం అనంతపురం మూడవ పట్టణ పోలీసులు పట్టుకొని అనంతపురం తీసుకొస్తున్నారు.. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వాని పట్టుకోవడంతో అందరిలో ఆందోళన విడింది..కూడేరు, నార్పల, గార్లదిన్నె, గోరంట్ల మండలాలకు చెందిన నలుగురు విద్యార్థులు స్థానిక ఒకటో రోడ్డులోని పొట్టిశ్రీరాములు పాఠశాలలో 8, 9, 10 తరగతులు చదువుతూ మూడవ రోడ్డులోని బి.సి హాస్టల్ లో ఉంటున్నారు.బాగా చదువుకోవాలని లేదంటే చర్యలు తీసుకుంటామని స్కూలు టీచర్లు సూచించడంతో నలుగురు ఏకమై గురువారం సాయంత్రం చెప్పాపెట్టకుండా స్కూలు నుండి వెళ్లిపోయారు.

ఆ నలుగురు పిల్లల మిస్సింగ్ పై అనంతపురం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో మూడవ పట్టణ సి.ఐ శాంతిలాల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తును వేగవంతం చేశారు. ఇందులో భాగంగా రంగంలోకి రెండు ప్రత్యేక బృందాలను పంపి బెంగుళూరు, తిరుపతి నగరాలలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. టెక్నాలజీ సహాయంతో తిరుమలలో ఉన్నట్లు గుర్తించి అక్కడి పోలీసుల సహకారంతో సదరు నలుగురు విద్యార్థులను మూడవ పట్టణ పోలీసులు సురక్షితంగా హ్యాండోవర్ చేసుకుని అనంతపురం తీసుకొస్తున్నారు.

## ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి హైకోర్టులో చుక్కెదురు

### ఓఎంసి కేసులో రివిజన్ పిటిషన్ డిస్మిస్

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన ఓబుళాపురం మైనింగ్ కేసులో ఎపికి చెందిన సీనియర్ ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఓబుళాపురం గనుల కేసులో నిందితుల జాబితా నుంచి తన పేరును తొలగించాలని ఆమె దాఖ లు చేసిన రివిజన్ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం నాడు డిస్మిస్ చేసింది. ఈ కేసులో ఆమె పేరును నిందితుల జాబితాలో వుండాల్సిందేననని సిబి ఐ దాఖలు చేసిన పిటిషన్‌తో హైకోర్టు ఏకీభవించింది. దీంతో ఓబుళాపురం మైనింగ్ కేసులో ఆమె కోర్టు విచారణను చవిచూడాల్సి వుంటుందని ప బ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాడియా మీడియాకు తెలిపారు. ఉమ్మడి ఎపి హయాంలో ఓఎంసి కేసుగా పేరొందిన ఓబుళాపురం గనుల అక్రమ తవ్వకాలకు సంబంధించి అప్పట్లో గనుల శాఖ కార్యదర్శిగా వు న్న సీనియర్ ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మీపై సిబిఐ కేసు నమోదు చేయడం తెలిసిందే. ఈ కేసులో ఓఎంసి ఎండిగా వున్న గాలి జనార్ధన్ రెడ్డితో పా టు ఆయన సోదరుడు శ్రీనివాస్ రెడ్డి నాటి గనుల శాఖ డైరక్టర్ రాజగోపాల్ సహా మరికొందరిని దోషులుగా సిబిఐ కోర్టు రెండు నెలల క్రితం తీర్పు చెప్పడం విదితమే. ఈ కేసుకు సంబంధించి 2011లో గాలి జనార్ధన్ రెడ్డి సహా నిందితులందరు రెండేళ్లకు పైగా చంచల్‌గూడ జైల్లో రిమాండులో వుండగా వీరితో పాటు శ్రీలక్ష్మి కూడా ఏడాది పాటు జైలు జీవితం గడిపారు. ఈ కేసులో ఆమె బెయిలుపై వున్నారు. అయితే ఓఎంసి కేసులో శ్రీ లక్ష్మిని నిందితుల జాబితా నుంచి తొలగిస్తూ సర్కారు ఆదేశాలు జారీ చేయగా దీనిని సిబిఐ తప్పుపట్టింది. ఇదే సమయంలో శ్రీలక్ష్మి కూడా తన పే రును ఓఎంసి నిందితుల జాబితా నుంచి తొలగించాలని హైకోర్టును కోరారు. ఆమె పేరును తొలగించేందుకు వీల్లేదని హైకోర్టులో సిబిఐ ప్రత్యేకంగా పిటిషన్ దాఖలు చేసింది. శ్రీలక్ష్మి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌పై శుక్రవారం ఉదయం హైకోర్టులో విచారణ జరిగింది. శ్రీలక్ష్మి దాఖలు చేసిన రి విజన్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ విషయంలో సిబిఐ వాదనలతో ధర్మాసనం ఏకీభవించింది. ఈ కేసులో శ్రీలక్ష్మి అక్రమాలకు పాల్పడ్డార నడానికి పక్కా ఆధారాలు వున్నాయని హైకోర్టు అభిప్రాయపడింది. ఇదే కేసులో నాటి గనుల శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డితో పాటు ఐఎఎస్ అ ధికారి కృపానందంలకు ఊరట కలిగించినట్లు తనకు మినహాయింపు ఇవ్వాలని శ్రీలక్ష్మి కోరడం సరికాదని హైకోర్టు ధర్మాసనం పేర్కొంది. ఈ కేసు లో సిబిఐ తరపున ప బ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాడియా తన వాదనలు వినిపించారు.

## విద్యా హక్కు చట్టంపరిధిలో ప్రవేశాలకు ఫీజుల ఖరారు

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యాహక్కు చట్టం కింద ప్రైవేటు పాఠశాలల్లో భర్తీ చేస్తున్న 25% సీట్లకు ఫీజులను ఖరారు చేస్తూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. స్టార్ రేటింగ్ ఆధారంగా ఫీజులను నిర్ణయించారు. ఒక స్టార్ ఉంటే రూ.8,500,రెండు స్టార్లకు రూ.10వేలు,మూడు స్టార్లకు రూ.11,500,నాలుగు స్టార్లకు రూ.13 వేలు,ఐదు స్టార్లకు నిర్ణయించారు.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
'E' Procurement Notice No.17/VMC/CDB/2025-26, Dt.25-07-2025

Roads, Drain, Culvert, Water supply, Lights, repairs
(Total 137 works)-Est. Amount Rs.2811.82 Lakhs

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without aasigning any reasons there of

Further details and any corrigendum can be seen@ www.tender. apeprocurement.gov.in.

S/d-
For COMMISSIONER

26-7Pg6exHMNWJQE.qxd:26-7Pg6exHMNWJQE.qxd 1/1/02 7:29 AM Page 1



# ఎంపి మిథున్‌రెడ్డికి సహాయకుడినివ్వలేం

## ఎసిబి కోర్టుకు జైలు సూపరింటెండెంట్

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సహాయకుడిని ఏర్పాటు చేయాలంటూ ఇటీవల ఏసీబీ కోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఇప్పుడు రాజమండ్రి జైలు సూపరింటెండెంట్ రాహుల్ రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. జైలులో ఖైదీలకు సహాయకుల్ని ఏర్పాటు చేసే నిబంధనలు లేవని, కోర్టు ఆదేశాల్లో ఉన్న మార్గదర్శకాలను పునః పరిశీలించాలని ఆయన కోరారు. జైలు నిబంధనల ప్రకారం ఒక ఖైదీ తన పనులు తాను చేసుకోలేని స్థితిలో ఉన్నా, లేదా తీవ్రమైన అనారోగ్యానికి లోనైతే తప్ప ప్రత్యేక సహాయకుడిని నియమించే అవకాశం లేదని, అటువంటి పరిస్థితుల్లో జైలులో ఉన్న ఎంఎన్వో, ఎఫ్ఎన్వో సహాయ సిబ్బందిని ఉపయోగిస్తామని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరో పక్క ఏపీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి మరోసారి నిరాశ మిగిలింది. ఈ కేసులో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణను 29కి కోర్టు వాయిదా వేసింది. దీంతో మిథున్ రెడ్డి మరో నాలుగు రోజులు జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.



## ఎవెన్యూలో ఘనంగా నారా రోహిత్ జన్మదిన వేడుకలు

**గుంటూరు,జులై25,ప్రభాతవార్త ప్రతినిధి :** సినీ హీరో నారా రోహిత్ జన్మదిన వేడుకలను రోహిత్ అభిమాన సంఘం మరియు టిఎన్ఎస్ఎఫ్ టిఎన్టియుసిల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముందుగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటుచేసిన భారీ కేక్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ నిర్మాత మరియు ఎన్టీఆర్ శతజయంతి లిటరేచర్ సావనీర్ కమిటీ కన్వీనర్ అట్లూరి నారాయణరావు గారు చేతులమీదుగా కేక్ కట్ చేయడం జరిగింది అలాగే అనంతరం వర్సిటీ ఎదురుగా గల జె.ఎం.జె ఉజ్వల హోమ్స్ లో బాలికలకు ఒకరోజు భోజనం సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే వసతి గృహంలో ఉండే విద్యార్థులకు ఆపిల్ మరియు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.

## క్యాన్సర్ విస్తృతి అంచనాకు ఎన్‌సిడి 4.0 సర్వే

### -వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్‌సీడీ 3.0 సర్వే ఫలితాల ప్రకారం క్యాన్సర్ తీవ్రత తక్కువగా ఉన్నట్లు తేలడంతో...మరింత లోతుగా అధ్యయనానికి సెప్టెంబరు నుంచి ఎన్‌సీడీ 4.0 సర్వే నిర్వహించాలని నిర్ణయించినట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. అసంక్రమిత వ్యాధుల(ఎన్‌సీడీ) సర్వే నిర్వహణపై గుంటూరు జిల్లా చినకాకానిలో మూడు రోజుల రాష్ట్ర స్థాయి కార్యశాలను మంత్రి గురువారం ప్రారంభించారు. ఎన్‌సీడీ 3.0 సర్వేలో 4.10 కోట్ల మందని స్క్రీనింగ్ చేయాలని లక్ష్యంగా నిర్ణయిస్తే..ఇప్పటి వరకు 3 కోట్ల మందిని పరీక్షించినట్లు పేర్కొన్నారు. ఈ స్క్రీనింగ్‌లలో దాదాపు 0.35శాతం మేరకే వ్యాధి నిర్ధారణ అయిందన్నారు. దేశ వ్యాప్త క్యాన్సర్ ఉధృతితో పోలిస్తే ఈ ఫలితాలు తక్కువగా ఉన్నట్లు తేలడంతో మరోసారి సర్వేకు నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

## సోనియాజీ కన్న కలలకు కార్యరూపం

### సామాజిక ఆర్థిక సర్వే భావితరాలకు మార్గదర్శకం

### సిఎం రేవంత్‌రెడ్డిని అభినందిస్తూ రాహుల్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి** హైదరాబాద్,జూలై 25: తెలంగాణలో సామాజిక ఆర్థిక కులసర్వే నిర్వహించడంలోకాంగ్రెస్ ప్రభుత్వంచేసిన అద్భుత కృషి ఎంతో గర్వంగా ఉందని, సోనియాజీ కన్న కలలు సాకారం చేసినట్లయిందని కాంగ్రెస్ అగ్రనేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభినందిస్తూ శుక్రవారం ట్వీట్ చేసారు. ఈ సర్వే ఇపుడు దేశవ్యాప్తంగా భవిష్యత్తులో నిర్వహించనున్న జనాభా గణన, కులసర్వే కసరత్తులకు మార్గనిర్దేశం చేస్తునందనే తాను విశ్వసిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సర్వేతోనే తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో 42శాతం ఒబిసి రిజర్వేషన్లు సిఫారసు చేసి చరిత్రాత్మక అడుగు ముందుకు వేసిందన్నారు. ఈ బిల్లు ఇపుడు రాష్ట్రపతి ఆమోదం పొందడం కోసం వేచి ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో నిర్వహించిన కులగణన దేశవ్యాప్త నమూనాగా నిలిచిందని, 21వ శతాబ్దపు డేటా ఆధారంగా రూపొందించిన ఈ సర్వే సామాజిక న్యాయంలో 2.0 అని భారత్ ఎలా ముందుకు సాగుతున్నదీ నిర్వచించిందని అన్నారు. తెలంగాణ ప్రజలు, భాష, సంస్కృతితో ముడిపడిన మా భావోద్వేగ సంబంధాన్ని ఈ సర్వేతో మరింత సుస్థిరంచేసి నట్ల యిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసేందుకు సోనియాజీ నిర్వహించిన పోరాటం.

# కాంగ్రెస్‌తోనే కాపులకు న్యాయం

## - పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల..

### - పిసిసి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల కు కాపు జెఎసి వినతి పత్రం..



**విజయవాడ, జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** కాపుల సమస్యలపై ఇటీవల ప్రతిపాదించిన 12 తీర్మానాలను కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ పిసిసి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు శుక్రవారం నాడు ఉదయం 11 గంటలకు విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో అందజేశారు. రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ వైయస్ షర్మిల కు కాపుల సమస్యలను వివరించి చెప్పగా వైయస్ షర్మిల సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాపులను హక్కును చేర్చుకున్న చరిత్ర కాంగ్రెస్ దేనని.. కాపులకు పూర్తి న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆమె అన్నారు. కాపు జేఏసీ బలపరిచిన 12 తీర్మానాలకు వైఎస్ షర్మిల సంపూర్ణ మద్దతు తెలియజేశారు.వినతిపత్రంలో కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలని, సమస్యల పరిష్కారంకోసం దశలవారి ఉద్యమం జిల్లా,డివిజన్,మండల స్థాయి సమావేశాలు అనంతరం విజయవాడ, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో బహిరంగ సభలు.రాష్ట్రం లో కాపు వర్గాలపై జరిగే దాడులను అరికట్టాలన్నారు.కృష్ణా జిల్లాకు,ఐకాన్ బ్రిడ్జ్ కు స్వర్గీయ వంగవీటి మోహనరంగా గారిపేరు నామకరణం చెయ్యాలి, కృష్ణదేవారాయలు జయంతిని ప్రభుత్వం ఆదికారికంగా నిర్వహించాలన్నారు.కాపు కార్పొరేషన్ కు ప్రతి సంవత్సరం 3000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలన్నారు.

## నానో ఎరువుల వినియోగం తప్పనిసరి అవసరం : వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు

**విజయవాడ, జూలై 25, ప్రభాతవార్త ప్రతినిధి :** పంటల సాగులో నానో ఎరువులు వాడటం తప్పనిసరి అని ఏపీ వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు స్పష్టం చేశారు. విజయవాడలోలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యములో "వ్యవసాయ వనరుల రంగములో నూతనముగా ఎదుగుతున్న నానో సాంకేతిక పరిజ్ఞానం అనే అంశంపై అన్ని జిల్లాల వ్యవసాయ అధికారులకు జరిగిన వర్క్ షాప్ లో ముఖ్య అతిథి గా రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ రావు మాట్లాడుతూ దేశ వ్యవసాయ రంగానికి అవసరమైన ఎరువుల తయారీకి అవసరమైన భాస్వరం ,పొటాష్ ,గంధకం తదితర ముడిసరకుల కోసం విదేశాలపై ఎక్కువగా ఆధారపడాల్సి వస్తున్నదని ,పాశ్చాత్య దేశాల్లో తరచుగా యుద్ధ వాతావరణం ఏర్పడుతుండటం ,తద్వారా డాలర్ విలువ పెరిగి మన దేశానికి విదేశీ మారక ద్రవ్య వ్యయం ఎక్కువగా పెరగటం జరుగుతున్నాయని తెలిపారు .గత నాలుగేళ్లలో కరోనా తర్వాత ఎరువులకు సబ్సిడీ రూపములో 95000/ కోట్ల రూపాయల నుండి ప్రస్తుతం 1,70,000/ కోట్ల రూపాయల వరకు వ్యయం పెరిగిందని చెప్పారు .అంతేకాకుండా మన దేశం ఎరువుల ముడిసరుకు కోసం విదేశాలపై తప్పనిసరిగా ఆధారపడాల్సి వస్తున్నదని తెలిపారు. నేలలను జీవమున్న పదార్థంగా భావించి ,నేలలు బలోపేతం అవ్వటానికి తగినంత సేంద్రీయ పదార్థాలను అందించాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు . నేలలలో తగినంత సేంద్రీయ పదార్థం లేకపోవడం ,పంట దిగుబడుల కోసం రైతులు మితిమీరి రసాయనిక ఎరువులను వాడటం వల్ల నేల భూ భౌతిక పరిస్థితి దెబ్బతింటున్నదని ,కాబట్టి రైతులు ఇప్పటినుండే రసాయనిక ఎరువుల వినియోగం లో కొంతమేర పాక్షికంగా తగ్గించి వాటి స్థానములో నానో ఎరువులను వాడటం వల్ల నేల ఆరోగ్యం బాగా అభివృద్ధి చెంది ముందుతరాలకు సారవంతమైన భూముల అందించిన వారం అవు తామని తెలిపారు .

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈబిసి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి: ఇబిసి జాతీయ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి

**హైదరాబాద్,జులై 25,ప్రభాతవార్త :**ఆర్థికంగా వెనకబడిన వర్గాల వారి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని,ఈబీసీ కార్పొరేషన్,ఈబీసీ కమిషన్ ను ఏర్పాటు చేయాలని ఈబిసి జాతీయ అధ్యక్షులు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని ఈబీసీ కార్యాలయంలో జరిగిన ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రవర్ణాల నిరుపేదలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయకుండా అగ్రవర్ణాల వారంతా సంపన్నులనే భావనతో విద్య,ఉద్యోగ రంగాలు, అభివృద్ధి,సంక్షేమ పథకాలను వర్తింప చేయకుండా వివక్ష చూపిస్తున్నారని, వేళ్లపై లెక్కించకలిగిన కొంతమంది అగ్రవర్ణాలలోని సంపన్నులను చూపించి అగ్రవర్ణాలలోని మెజారిటీ నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు.ఇటువంటి పరిస్థితుల నుండి అగ్రవర్ణాలకు న్యాయం జరిగేందుకు పోరాటం చేయాలని అందుకు అందరూ ఏకం కావాలని రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. అగ్రవర్ణాల నిరుపేదల హక్కుల సాధనకోసం ఇటు తెలుగు రాష్ట్రాల్లో అటు దేశవ్యాప్తంగా అగ్రవర్ణాల నిరుపేదలను ఏకంచేసి ఉద్యమిద్దామని రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో నూతన జాతీయ కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు రవిశంకర్, ఉపాధ్యక్షులుగా ఉన్నం సుబ్బారావు, నీలగిరి దయాకర్ రావు, గట్టు శ్రీనివాసా చార్యులు, నూకల పద్మారెడ్డి, ప్రచార కార్యదర్శిగా యూసుఫ్ బాబు, జాయింట్ సెక్రటరీ పోచంపల్లి రమణారావు, కోశాధి కారి ఒలం యాదగిరి గుప్త. ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆరుగురు, కార్యవర్గ సభ్యులుగా 18మంది.



మీడియా సమావేశంలో మంత్రి నారాయణ, అధికారులు

# విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేస్తాం

### - విజయవాడ మెట్రోరైల్‌కు టెండర్లు పిలుస్తాం: మంత్రి నారాయణ

**విజయవాడ.జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** మెట్రో రైల్ ప్రాజెక్ట్ ను రానున్న మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. శుక్రవారం లెనిన్ సెంటర్ లోని సీఆర్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ 2014 ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం విశాఖపట్టణం, విజయవాడలలో మెట్రో రైల్ ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందన్నారు. ఫీజుబుల్టీ రెపోర్టు స్టడీ చేయడానికి ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. కేంద్రం అనుమతించిన మేరకు మెట్రో రైల్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ముందుగా విశాఖపట్టణంలో మెట్రో రైల్ కు టెండర్లు ఇవ్వడం జరిగిందని, నేడో, రేపో విజయవాడ మెట్రోకు టెండర్లు పిలవటం జరుగుతుందన్నారు. కేంద్రం మెట్రో రైల్ నిర్మాణానికి పాలసీ మార్చిందని మారిన పాలసీ ప్రకారం మెట్రో నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. అందుకనుగుణంగా నిన్న జరిగిన కేబినెట్ భేటీలో మెట్రో రైల్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా 20 శాతం, కేంద్రం వాటాగా 20, మిగతాది కేంద్రం అనుమతితో సాఫ్ట్ లోన్ ను 30 సంవత్సరాల కాలపరిమితితో తక్కువ వడ్డీ రేటుకు అంతర్జాతీయ సంస్థల నుంచి కేంద్రం అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పీజుబులిటీ చేపట్టి మెట్రో రైల్ నిర్మాణాన్ని చేపట్టకుండా పక్కన పడేసిందన్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందన్నారు. ఇవాళ ప్రపంచవాక్షప్తంగా ట్రాఫిక్ సమస్య ఉందని దానికి పరిష్కారంగా మెట్రో రైళ్ల నిర్మాణాలను బెంగళూరు, హైద్రాబాద్, నాగపూర్ తదితర ప్రాంతాల్లో చేపట్టడం జరిగిందన్నారు. మిక్స్ డ్ డబుల్డ్ పర్మిషన్స్ ను ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని క్రింది అంతుపులో పార్కింగ్, మొదటి అంతస్తులో కమర్షియల్ నిర్మాణాలు, రెండో అంతస్థులో రెసిడెన్షియల్ గా ఉండేలా పర్మిషన్స్ ఇవ్వడంతో వాక్ టూ వర్క్ లా పరిస్థితులు మారిపోతున్నాయన్నారు. జంక్షన్స్ వద్ద ట్రాఫిక్ కు ఏవిధమైన ఆటంకాలు ఏర్పడకుండా మొదటి ఫ్లైఓవర్ పై ట్రాఫిక్ వాహనాలు, రెండో ఫ్లైఓవర్ పై మెట్రో ట్రైన్ వెళ్లేలా నిర్మాణాలు ఉంటాయని దీనివల్ల వాహనాదారులకు ఏ విదమైన ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా ప్రయాణించవచ్చన్నారు.

## కనకదుర్గమ్మకు శ్రావణమాసం పూజలు



దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక నందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూలై 25, ప్రభాతవార్త** దుర్గమ్మవారికి శ్రావణమాసం ప్రారంభమైన తరుణంలో భక్తులు ప్రత్యేక కుంకుమార్చనల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనా నాయక్ భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా దుర్గమ్మవారికి రు.1000 రుసుముతో ప్రత్యేక కుంకుమార్చనను ఆర్జిత సేవగా జరుపుతామని ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు భక్తులు పాల్గొనాలన్నారు. - నిత్యాన్నదానానికి విరాళం: దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116 ల విరాళాన్ని విజయవాడకు చెందిన యలమంచిలి నాగశ్రీను శుక్రవారం అందించారు. అలాగే వీరులపాడుకు చెందిన జొన్నలగడ్డ కృష్ణవేణి తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళాన్ని నిత్యాన్నదాన పథకానికి అందించారు. దాతలకు, వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - అలరించిన నృత్యార్చన: దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం అమలాపురంకు చెందిన శ్రీ రామాంజనేయ డాన్స్ అకాడమి నాట్యాచార్యులు ఎన్ దుర్గాప్రసాద్ నేతృత్వంలో ఆయన శిష్యబృందం 20 మంది నృత్యనీరాజనార్పించి భక్తులను అలరించారు.

## రాష్ట్రంలో ఆగస్టు29న ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహిస్తాం :శాప్ ఛైర్మన్ రవినాయుడు



సమీక్షలో శాప్ ఛైర్మన్ రవినాయుడు, శాప్ ఎండీ అజయ్ జైన్, శాప్ ఉన్నతాధికారులు

**విజయవాడ,జూలై25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆగస్టు29వ తేదిన క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు.నేషనల్ స్పోర్ట్స్ డే నిర్వహణపై శాప్ ఛైర్మన్ రవినాయుడు, శాప్ ఎండీ అజయ్ జైన్, శాప్ ఉన్నతాధికారులు సమీక్షించారు. ఈ సందర్భంగా సమన్వయంతో సమర్థ వంతంగా స్పోర్ట్స్ డేను నిర్వహించాలి శాప్ ఎండీ అజయ్ జైన్ కోరారు... క్రీడాసదుపాయాల కల్పన, ఏర్పాట్ల నిర్వహణపై శ్రద్ధ వహించాలన్నారు... స్పోర్ట్స్ డే విజయవంతానికి ముందస్తు సమాచారంతోపాటు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.ఈ సమావేశం అనంతరం శాప్ ఛైర్మన్ రవినాయుడు మీడియాతో మాట్లాడుతూ క్రీడాశాఖామంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు ప్రతిష్టాత్మకంగా స్పోర్ట్స్ డేను నిర్వహించనున్నాం ప్రత్యేక ఆకర్షణగా ఏడాది పాలనలో సాధించిన క్రీడా విజయాలు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రదర్శిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్రీడాప్రోత్సాహకాల పంపిణీతోపాటు ఏపీలోని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు సన్మాన కార్యక్రమాలు జరుగుతాయన్నారు.డిస్ట్రిక్ట్, జోనల్, రాష్ట్ర స్థాయిలో క్రీడాపోటీల నిర్వహణకు కసరత్తు చేస్తున్నాని శాప్ ఛైర్మన్ తెలిపారు.

## జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఉన్న కేసులపై చంద్రబాబు, లోకేష్‌లు ఆలోచనలు చేయాలి

### - తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**అనంతపురం, జులై 25 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తరచూ నాకు అన్యాయం జరిగిందని, నాపై అక్రమ కేసులు పెట్టారని, నాకు న్యాయం చేయానలి తరచూ చెబుతుంటారు. జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఉన్న కేసులు గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ఆలోచన చేయాలని ఆయనపై ఉన్న కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్‌లు తెప్పించుకుని తగిన చర్యలు తీసుకోవాలని వైసిపి నేత, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అనంతపురంలో జరిగిన విలేకర్ల సమావేశంలో పెద్దారెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన వన్నీ అక్రమాలని బిఎస్-3, బిఎస్-4 వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేశాడని, అందుకు సంబంధించే కేసులు నమోదు అయ్యాయని, తప్పుడు సర్టిఫికెట్లతో వాహనాలు కొనుగోలు చేసినట్లు అధికారులు నివేదికలు ఉండటంతో కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ విధంగా చేసిన తప్పుడు పనులపై కేసులు ఉంటే నాకు చంద్రబాబు, లోకేష్ న్యాయం చేయాలని జెసి ప్రభాకర్‌రెడ్డి అడగడంలో అర్థం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు ఒక వేల నేనే తప్పు చేశానని భావిస్తే మీ వద్ద ఆధారాలు ఉంటే తగిన చర్యలు తీసుకోవచ్చని సంబంధిత ఆధారాలను పోలీసు అధికారులకు ఇచ్చి కేసులు పెట్టుకోవచ్చని కేతిరెడ్డి పెద్దారెడ్డి వెల్లడించారు. జెసి ప్రభాకర్‌రెడ్డి, చేసేదంతా నేరాలేనని, తాను తప్పులు చేస్తూ ఇతరులపై నింధలు వేస్తుంటారని ఆయన ఆరోపించారు.

## ఇచ్ఛాపురం సబ్ పోస్టాఫీస్‌లో రూ2.86 కోట్ల స్కాం

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జూలై 25, ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం సబ్ పోస్ట్ ఆఫీస్‌లో ఆన్లైన్ ద్వారా 2.86 కోట్ల రూపాయల మేర మోసం జరిగినట్లు సోంపేట పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ శుక్రవారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. 33 మంది ఖాతాదారుల డిపాజిట్లు నుండి 2.86 కోట్ల రూపాయలు నిధులు ఆన్‌లైన్ ద్వారా గల్లంతయినట్లు వివరించారు. ఈ మేరకు ఖాతాదారులకు సమాచారం ఇచ్ఛామని చెప్పారు. ఈ నెల 6న పోస్టల్ వెబ్సైట్లో పబ్లిక్ గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు అందిందని సంబంధించిన వ్యక్తితో ఫోన్ చేసిన తర్వాత పూర్తి ఆధారాలతో సమాచారం రావడంతో రంగంలోకి దిగిపోస్టుల ఉన్నత అధికారులు దర్యాప్తు చేపట్టారని చెప్పారు. గత పది రోజులుగా చేస్తున్న విచారణలో 33 మంది ఖాతాదారుల కెవిపి బాండ్‌ల నుండి ఆన్లైన్ ద్వారా మోసం జరిగినట్లు గుర్తించామని, సిబిఐ ఈడీలకు కేసును అప్పగిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 14 మందిని అనుమానితులుగా గుర్తించినట్లు చెప్పారు. వీరిలో 5 గురు సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు చెప్పారు.

## డెలివరీబాయ్స్ దుస్తుల్లో వచ్చి నగల షాపులో చోరీ

**ఘజియాబాద్,జూలై 25:** ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఫుడ్ డెలివరీ బాయ్స్ దుస్తుల్లో ఇద్దరు దొంగతనం చేశారు. సిటీలో ఉన్న జ్యువెలరీ షాపులోకి చొరబడ్డారు. గురువారం సాయంత్రం 3.30 నిమిషాలకు ఈ చోరీ జరిగింది. ఫుడ్ డెలివరీ ఏజెంట్ల తరహాలో ఎంట్రీ ఇచ్చిన ఇద్దరు ఆ తర్వాత చోరీకి పాల్పడ్డారు. నిందితులు ఇద్దరు హెల్మెట్లు ధరించారు. బ్లింకిట్, స్విగ్గీ దుస్తులు వేసుకుని వచ్చారు. మన్ని జ్యువెలరీ షాపులోకి చొరబడ్డ ఆ ఇద్దరు అక్కడ ఉన్న ఉద్యోగిని నెట్టివేసి సిల్వర్ ఐటమ్స్ ఎత్తుకెళ్లారు. డిస్‌ప్లే కేసుల్లో ఉన్న ఆభరణాలను తీసి తమ బ్యాగుల్లో కుక్కేశారు. షాపులో ఉన్న కుర్చీ తీసి అద్దాల కేజ్‌లను పగులగొట్టి వాటిల్లో ఉన్న ఐటమ్స్ దోచేశారు. టూ వీలర్ బైక్‌పై ఆ ఇద్దరూ పరారీ అయ్యారు. దొంగలు 20కిలోల సిల్వర్, 125 గ్రాముల బంగారం ఎత్తుకెళ్లారు. కేవలం అయిదారు నిమిషాల్లోనే ఈ తతంగం పూర్తి చేశారు. చోరీ మొత్తం సీసీటీవీ కెమెరాలకు చిక్కింది. నేను వాష్‌రూమ్‌లో ఉన్నానని, దొంగ దొంగ అని మా ఉద్యోగి అరిచాడని, పోలీసులకు ఫోన్ చేసినట్లు ఆ షాపు ఓనర్ తెలిపాడు. పోలీసులు 15 నిమిషాల్లో అక్కడకు చేరుకున్నారన్నారు.

# సింహాద్రినాధుని క్షేత్రంలో 500 కోట్లతో దేవాలయల పునర్నిర్మాణం

## :దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**సింహాచలంప్రభాత వార్త జూలై 25...**శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దేవస్థానం శుక్రవారం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. మంత్రి కి దేవస్థాన కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, ఆలయ అధికారులు మరియు దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.మంత్రి ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసి, అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేద పండితుల వేద ఆశీర్వచనము పొందారు.ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమగ్ర సమాచారం కోరారు, ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని హామీ ఇచ్చారు. భక్తుల భద్రత, ఆలయ పరిసరాలలో పారిశుధ్యంపై తీసుకుంటున్న చర్యలను సమీక్షి ంచారు. అన్నదాన పథక నాణ్యత, క్యూలైన్ ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలంటూ అధికారులకు సూచనలు చేశారు. ప్రత్యేక పూజల సమయంలో సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, దర్శనంలో సౌలభ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. భక్తుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు.ఆలయ ఆస్తుల పరిరక్షణకు సంబంధించి ఖచ్చితమైన నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానంతో ఆలయ అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని మంత్రి ప్రస్తావించారు. ఆలయ సేవలో ఉన్న సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, దేవాలయాల భద్రత కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఉత్సవాల సమయంలో భద్రత పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.!! ఐ వి ఆర్ ఎస్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత దేవాలయాల్లో పరిస్థితులు మెరుగుపడుతున్నాయ అని, గిరి ప్రదక్షి ణ ఘనంగా జరిగింది అన్నారు. దేవాలయాల్లో ఉన్నత ప్రమాణాలు నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని దేవాదాయ శాఖ కమిషనర్ పరిధిలోని ఆలయ పాలకవర్గాల నియామక ప్రక్రియ ప్రారంభమైంది" అని మంత్రి స్పష్టంచేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలోని దేవాలయాల్లో 500 కోట్ల రూపాయల వ్యయంతో పునర్నిర్మాణ పనులు చేపట్టామని, ఆలయ పరిమాణం బట్టి కాలాన్ని నిర్ణయించి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. దేవాలయాలకు పాలక మండల నియామకం ప్రారంభించమన్నారు. కొన్ని దేవాలయాల్లో ఇంకా పాత మండల కొనసాగుతున్నాయి. వాటిని తొలగించి కొత్త పాలకవర్గాలను నియమిస్తామని స్పష్టం చేశారు. ధూప, దీప నైవేద్యాలు కింద 10 వేల రూపాయలు చొప్పున ఇప్పటికే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉత్సవాలు జరిగే ఆలయాలకు ముందుగానే ప్రత్యేకమైన టీం పంపించి భద్రతా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సింహగిరి ప్రదక్షణ చాలా బాగా జరిగిందని భవిష్యత్తులోగిరి ప్రదక్షణకు ప్రత్యేకమైన స్థానం కల్పించేలా చర్యలు తీసుకుంటామని, దేవాలయాల్లో జరిగే ప్రధాన ఉత్సవాలన్నీ రాష్ట్ర పండగలేనని అన్నారు. క్యాడర్ స్ట్రాంగ్ సర్వీస్ రూల్స్ ని పరిగణలోకి ఖాళీలను భర్తీ చేస్తూ దేవాలయాలకు స్వాసత ఈఓ లను నియామకం చేయడం జరుగుతుంది అని అన్నారు. ఇప్పటికే కమిషనర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు ధార్మిక పరిషత్ ద్వారా ఈవోల నియామకం ప్రక్రియ జరిపించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖలో ఎన్ ఎమ్ ఆర్ ఉద్యోగులు ఉన్నారని వారిని క్రమబద్ధీకరించాలంటే ప్రభుత్వంలో కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయ అని దాటవేశారు. పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం అవుతుందని 12149 నిర్మాణాల క్రమబద్ధీకరణ జరుగుతుందని మంత్రి వెల్లడించారు.మంత్రికి అర్చక పెద్దల విజ్ఞాపప్రధాన ఉత్సవాల కోసం సింహాద్రి నాథుడు కొండ దిగివకు వెళ్లే మార్గాన్ని సుగమం చేయాలని సింహాచలం దేవాలయ వైదిక పెద్దలు దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డికి విజ్ఞాపన చేశారు. రానున్న విజయదశమి సందర్భంగా కొండ దిగువ ప్రత్యేక ఉత్సవం నిర్వహించవలసి ఉందని ఈ మేరకు అధికారులు మూసివేసిన మార్గం లో మెట్ల నిర్మాణం చేయవలసి ఉందని అర్చక పెద్దలు మంత్రి దృష్టికి తీసికొని వెళ్లారు. సాంకేతకమైన పరమైన అడ్డంకులను వీలైనంత త్వరగా తొలగించి స్వామివారి ఉత్సవానికి తీసుకొని వెళ్లలా చొరవ తీసుకోవాలని అర్చక పెద్దలు మంత్రి ని కోరారు. ఆర్చక పెద్దల వినతి పై స్పందించన మంత్రి అధికారులు తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

# ఒబిసి హక్కుల పరిరక్షణకే దేశవ్యాప్త కులగణన: రాహుల్ గాంధీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై25:**కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేయలేకపోయామని, అది ముమ్మాటికీ తన తప్పదమేనని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన భాగిదారి న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా 2004 నుంచి తాను రాజకీయాల్లో ఉన్నానని, ఒకసారి వెనక్కి తిరిగి చూసినప్పుడు తాను ఓ తప్పు చేశానని అర్ధమవుతోందని అన్నారు.ఓబీసీల హక్కులను రక్షించాల్సిన విధంగా రక్షించలేదని, అప్పట్లో ఓబీసీల సమస్యలను లోతుగా అర్థం చేసుకోలేకపోయానని పేర్కన్నారు. ఓబీసీ చరిత్ర, సమస్యలను కొంచెం ముందుగానే తెలుసుకుని ఉన్నట్లయితే అప్పట్లోనే కులగణన చేపట్టి ఉండేవాడిని. అది కాంగ్రెస్ పార్టీ తప్పుకాదు, ముమ్మాటికీ నా తప్పే. ఇప్పుడు ఆ తప్పును సరిచేసుకునే ప్రయత్నం చేస్తున్నాంఖి అని రాహుల్ అన్నారు. తెలంగాణ కులగణన దేశానికే రోల్‌మోడల్ అని రాహుల్ గాంధీ అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేసే వరకూ విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ఇది తన శపథమని అన్నారు. అవకాశాలు అందిపుచ్చుకునే సామర్థం అందరికీ రావాలని,తమ శక్తిని తాము తెలుసుకోకపోవడమే కొందరి సమస్యని చెప్పుకొచ్చారు.దేశంలో దళితుల చరిత్రను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అర్థం చేసుకున్నారని చెప్పారు. చరిత్రలో ఓబీసీలు ఉన్నా,వారి గురించి ఎవరూ పట్టించుకోలేదని, ఓబీసీల చరిత్ర ఎక్కడుంది? ఎవరు రాశారు? అని రాహుల్ ప్రశ్నించారు. ఓబీసీల చరిత్ర రాయకపోవడం వెనుక ఆర్ఎస్ఎస్ కుట్ర ఉందని ఆరోపించారు. బిజెపి,ఆర్ఎస్ఎస్ కలిసి ఉద్దేశపూర్వకంగా ఓబీసీల చరిత్రను తుడిచిపెట్టేశాయని ఆరోపించారు. ఓబీసీలు అన్ని రంగాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్పొరేట్ ఇండియాలో ఓబీసీలు ఎక్కడున్నారని రాహుల్ ప్రశ్నించారు. అదానీ ఓబీసీనా, మీడియా రంగంలో ఓబీసీలకు స్థానం ఎక్కడుంది? అని ప్రశ్నించారు. అభివృద్ధిలో విద్యదే కీలకపాత్ర అని,ఇంగ్లీషు నేర్చుకుంటే అవకాశాలు రెట్టింపు అవుతాయని అన్నారు. ఇంగ్లీషును వ్యతిరేకిస్తున్న వారు తమ పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని బిజెపి నేతలను ప్రశ్నించారు. ప్రైవేటు సంస్థల్లోనూ రిజర్వేషన్లు తీసుకురావాలని రాహుల్ డిమాండ్ చేశారు. దేశంలో ప్రతి ఒక్కరికీ కలలు సాకారం చేసుకొనే హక్కు ఉందని, రైతు కుమారుడు వ్యాపారవేత్త కావొచ్చని పేర్కొన్నారు. అవకాశాలు అందిపుచ్చుకొనే సామర్థం అందరికీ రావాలన్నారు. తమ శక్తిని తెలుసుకోలేకపోవడమే కొందరి సమస్యగా చెప్పుకొచ్చారు. సమస్యలు సరిగా అర్థం చేసుకుంటేనే పరిష్కారం సాధించగలమని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో తెలంగాణలో పకడ్బందీగా కులగణన చేపట్టారని పేర్కొన్నారు.ప్రాంతీయ భాషలు ముఖ్యమే, అలాగే ఇంగ్లీషు కూడా కీలకమైన అని రాహుల్ అన్నారు. ప్రైవేటు సంస్థల్లోనూ రిజర్వేషన్లు తీసుకురావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ప్రధాని మోదీని కొన్ని సార్లు కలిశానని, ఆయనలో అంతగా విషయం లేదని అంతా షోనేనని వ్యాఖ్యానించారు. ప్రధానిపై భారీగా హైప్ పెంచింది మీడియానేనని, ఆయనలో పెద్దగా విషయం లేదనే విషయం తనకు అప్పుడే అర్థమైందన్నారు. "ఇంతకుముందు ఎప్పుడు నేను ఆయనను కలవలేదు, కానీ ఈ మధ్యలో ఆయనను 23 సార్లు కలిశాను. అప్పుడే నాకు అర్థమైంది.

# గాజాలో మరణరోదన..



## ఆకలితో పిట్టల్లా రాలుతున్న పిల్లలు

**గాజాసిటీ, జూలై 25:** గాజాలో పరిస్థితులు రోజురోజుకు దారుణంగా మారుతున్నాయి. ఎక్కడ చూసినా ఆకలి కేకలే. ఏడిస్తే కన్నీరు కూడా రాని పరిస్థితి. తిండి లేక అల్లాడుతున్న చిన్నారులు పిట్టల్లా రాలిపోతున్నారు. పోషకాహార లోపంతో నిత్యం వందలాది మంది పసి పిల్లలు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ఆహారం, ఔషధాలు లేక వైద్యులు చేతులెత్తేస్తున్నారు. ఇలా గడిచిన నాలుగు రోజులుగా గాజాలో అనేకమంది చిన్నారులు ఆకలికి బలయ్యారు. 'ఉత్తర గాజాలో ఉన్న పేషెంట్స్ ఫ్రెండ్స్ ఆస్పత్రిలో ఎన్నడూ లేని విధంగా చిన్నారుల చేరికలు ఉన్నాయి. నిత్యం 200 నుంచి 300 మంది చేరుతున్నారు. ఈ విపత్తును చూస్తుంటే మాటలు రావడం లేదు. శరీరం బక్కచిక్కి ఎముకలు మాత్రమే కనిపిస్తున్నాయి. పిల్లలు నడవడం, కనీసం ఏడవడానికీ ఓపిక లేదు. వారి పొత్తికడుపులు ముడుచుకుపోయాయి. వీరికి ఇవ్వడానికి ఆస్పత్రిలో సరైన పోషకాహారం కూడా లేదు. కొందరికి ఐసియులో చికిత్స అందిస్తున్నా ప్రాణాలను కాపాడలేకపోతున్నాం. ఇంతకంటే దారుణ, భయంకరమైన పరిస్థితి మరొకటి లేదు. మే కూడా అలసిపోయాం' అని అమెరికా స్వచ్ఛంద సంస్థ తరపున డాక్టర్ రానా సోహోబ్ పేర్కొన్నారు. చిన్నారులకు పౌష్టికాహార విషయం ఎంతో కీలకమని, కానీ, అది అందుబాటులో లేకపోవడంతో రానున్న రోజుల్లో మరిన్ని మరణాలు చూడక తప్పని దుస్థితి నెలకొందని వాపోయారు.

**లక్ష మందికి తక్షణ అవసరం:** లక్ష మంది మహిళలు, చిన్నారులకు అత్యవసర చికిత్స అవసరమని ఐరాసకు చెందిన ప్రపంచ ఆహార కార్యక్రమం విభాగం పేర్కొంది. చాలా కీలక చికిత్సలు ఆగిపోయాయని, అవసరమైన ఔషధాలు అయిపోనట్లు వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆకలి చావులకు ఇది ఆరంభం మాత్రమే నని మెడ్‌గ్లోబల్ సహవ్యవస్థాపకుడు, గాజాలో వాలంటీర్‌గా పనిచేసిన డాక్టర్ జాన్ కహలెర్ పేర్కొన్నారు. గత మూడు వారాల్లో 48 పోషకాహార లోపం సంబంధిత మరణాలు చోటుచేసుకున్నాయని, వారిలో 28 మంది పెద్దలు, 20మంది చిన్నారులు ఉన్నారని గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. గత ఐదు నెలల్లో 10 మంది చనిపోగా ఇప్పుడది వేగంగా పెరుగుతోందని తెలిపింది. మరోవైపు ఐదేళ్ల లోపు 21 మంది చిన్నారులు ఆకలి కారణంగా ప్రాణాలు కోల్పోయారని, జూలైలోనే 13 మంది చనిపోయినట్లు గుర్తించామని ఐరాస మానవతా సంస్థ ఒసిహెచ్ఎ తెలిపింది.

**ట్రక్కుల లూటీ:** ఐరాస అంచనా ప్రకారం గాజా వాసులకు నిత్యం 500-600 ట్రక్కు ఆహార పదార్థాలు అవసరం. కానీ, ప్రస్తుతం సరాసరి 69 ట్రక్కుల్లో మాత్రమే సరఫరా అవుతున్నట్లు ఐరాస చెబుతోంది. అయితే, వీటిని పంపిణీ చేయకముందే.. ఆహారం కోసం అల్లాడుతున్న పాలస్తీనా వాసులు ఆ ట్రక్కులపై దాడి చేసి లూటీ చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో రానున్న రోజుల్లో భారీగా ఆకలి చావులు నమోదయ్యే ప్రమాదం ఉందని, ఆయా దేశాలు తక్షణమే స్పందించి ఆహార పదార్థాలు సరఫరా చేయాలని 115 అంతర్జాతీయ మానవ హక్కుల, స్వచ్ఛంద సంస్థలు ఓ ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే.



## డ్రోన్ ద్వారా మిస్సైల్ ప్రయోగం విజయవంతం

### ఎక్స్‌లో ఫొటోను పోస్టు చేసిన రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**రాజంపేట, జూలై 25 ప్రభాతవార్త:** భారత్ సరికొత్త ఆయుధాలతో సత్తా చాటుతోంది. తాజాగా డ్రోన్ ద్వారా మిస్సైల్ ప్రయోగించే పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలుజిల్లా ఓర్వకల్లు డిఆర్‌డిఓ కు కేటాయించిన టెస్ట్ సెంటర్‌లో డ్రోన్ నుంచి ప్రిసెషన్ గైడెడ్ క్షిపణిని విజయవంతంగా శుక్రవారం ప్రయోగించారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ కర్నూలులో యుఏవి లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి (యు ఎల్ పి జి ఎం) వి3 పరీక్షలను నిర్వహించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పరీక్ష భారతదేశ క్షిపణి సామర్థ్యాన్ని మరింత పెంచిందన్నారు. యుఎల్‌పిజిఎంని డిఆర్డిఓ యొక్క టెర్మినల్ బాలిస్టిక్స్ రీసెర్చ్ లాబొరేటరీ అభివృద్ధి చేసింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్డీఓని అభినందించారు. ఈ మేరకుఎక్స్‌లో ఫొటోను రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్‌పోస్ట్‌చేశారు. క్షిపణి తయారీలో భాగస్వాములైనసంస్థలను రాజ్‌నాథ్‌సింగ్ అభినందించారు.

## భారత్ అత్యంత అప్రమత్తంగా ఉండాలి



### సిడిఎస్ అనిల్‌చౌహాన్

**న్యూఢిల్లీ, జూలై 25:** భారత్ 365 రోజులూ, 24 గంటలూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సిడిఎస్ అనిల్‌చౌహాన్ హెచ్చరించారు. ఆయుధాలు ఇతర పరిజ్ఞానం గురించి మిలిటరీ పూర్తిగా అప్‌డేట్ అయి ఉండాలని అభిప్రాయపడ్డారు. యుద్ధాల గతి మారిపోతోందని సిడిఎస్ వెల్లడించారు. భవిష్యత్తులో దళాల్లో ఇన్ఫో-టెక్‌తోపాటు స్కాలర్ వారియర్స్ కలగలిసి ఉంటాయన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని గుర్తు చేశారు. సుబ్రతోపార్క్‌లో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో ఆయన ప్రసంగించారు. యుద్ధాల్లో రన్నరప్‌లు ఉండరని సిడిఎస్ అనిల్‌చౌహాన్ గుర్తు చేశారు. అందుకే సైన్యాలు అప్రమత్తంగా ఉంటూ ఏ క్షణమైనా ఆపరేషన్ చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. దీనికి ఆపరేషన్ సిందూర్‌నే ఆయన ఉదాహరణగాచూపారు. భారత మిలిటరీకి భవిష్యత్తులో ఇన్ఫర్మేషన్, టెక్నాలజీ, స్కాలర్ వారియర్స్ అవసరం చాలా ఉందని చెప్పారు. మారుతున్న పరిణామాల ఆధారంగా భవిష్యత్తు సైనికులు ఈ మూడు నైపుణ్యాల కలబోతగా ఉంటారని పేర్కొన్నారు. సైనిక దళాల్లో జరుగుతున్న మార్పుల మూడో విప్లవం కీలక దశలో మనం ఉన్నట్లు వెల్లడించారు. దానిని తాను కన్వర్జెన్సీ యుద్ధంగా అభివర్ణిస్తానన్నారు. ఇది కైనటిక్, నాన్-కైనటిక్ మిశ్రమంగా ఉంటుందన్నారు.





## అటవీ అధికారి ఇంట్లో రూ.1.4 కోట్ల నగదు

### విజిలెన్స్ సోదాల్లో మరింతగా నగదు లభ్యం

**కోరాపుట్,జూలై 25:** ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో ఉన్న జేయ్‌పోర్ డిప్యూటీ రేంజర్ రామచంద్ర నేపాక్ ఇండ్లపై ఇవాళ విజిలెన్స్ అధికారులు దాడులు చేపట్టారు. ఆ తనిఖీల్లో ఆ ఆఫీసర్ ఇంట్లో సుమారు 1.4 కోట్ల నగదు దొరికింది. అతని అపార్ట్‌మెంట్‌లోని ఓ రహస్య ట్రెజరీలో ఆ నగదును దాచిపెట్టాడు. ఫారెస్ట్ ఆఫీసర్ రామచంద్ర నుంచి నగదుతో పాటు నాలుగు బంగారు బిస్కెట్లు, 16 బంగారు నాణాలు రికవరీ చేశారు. మొత్తం ఆరు ప్రదేశాల్లో ఇవాళ ఒడిశా విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులను సంపాదించినట్లు ఆ ఆఫీసర్‌పై ఆరోపణలు ఉన్నాయి. విజిలెన్స్ శాఖ స్పెషల్ జడ్జి ఇచ్చిన సెర్చ్ వారెంట్‌తో అధికారులు ఆ ఆఫీసర్ ఇండ్లల్లో తనిఖీలు చేశారు. ఆరుగురు డీఎస్పీలు, అయిదుగురు ఇన్‌స్పెక్టర్లు, 9 మంది ఏఎస్‌ఐలు, ఇతర సిబ్బంది ఈ సోదాల్లో పాల్గొన్నారు. అన్ని చోట్ల నుంచి సుమారు 1.4 కోట్ల నగదును సీజ్ చేశారు. ప్రస్తుతం ఇంకా తనిఖీలు కొనసాగుతున్నట్లు అధికారులు చెప్పారు. సోదాలు ముగిసిన తర్వాత సమగ్రమైన ఇన్ఫర్మేషన్ ఇవ్వనున్నట్లు చెప్పారు. జేయ్‌పోర్ పట్టణంలోని గోల్డెన్ హైట్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ లో ఉన్న ఫ్లాట్ నెంబర్ 510లోని ఓ సీక్రెట్ లాకర్‌లో 1.4 కోట్ల నగదును సీజ్ చేసినట్లు ఒడిశా విజిలెన్స్ అధికారులు చెప్పారు.

## కుప్పకూలిన స్కూలు భవనం పైకప్పు

### ఏడుగురు చిన్నారులు మృతి, 28 మందికి తీవ్రగాయాలు



**జైపూర్,జూలై 25:** రాజస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఝలావర్‌లోని పీప్లోడీ ప్రాథమిక పాఠశాల పైకప్పు ఒక్కసారిగా శుక్రవారం ఉదయం కుప్పకూలింది. దీంతో శిథిలాల కింద అనేక మంది విద్యార్థులు చిక్కుకుపోయారు. ఘటనలో ఏడుగురు చిన్నారులు చనిపోయారు. 28 మంది విద్యార్థులు గాయపడ్డారని అధికారులు వెల్లడించారు. ఉదయం పిల్లలు తరగతులకు హాజరవుతుండగా ఘటన జరిగినట్లు తెలిపారు. అయితే ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు. జేసీబీ సాయంతో శిథిలాలను తొలగించి, చిన్నారులను బయటకు తీశారు. ఆ విషయంలో స్థానికులు కూడా సహాయపడ్డారు. అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలను పరిశీలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనలో ఏడుగురు పిల్లలు మరణించగా, మరో 28 మంది గాయపడ్డారని పోలీసు సూపరింటెండెంట్ అమిత్ కుమార్ మీడియాకు తెలిపారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. తీవ్రంగా గాయపడిన విద్యార్థులను ప్రత్యేక ఆరోగ్య కేంద్రంలో చేర్పించామని, కొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. పాఠశాల పైకప్పు కూలిన ఘటనలో ప్రాణనష్టం సంభవించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లోని ఝలావర్‌లోని ఒక పాఠశాలలో జరిగిన ప్రమాదం విషాదకరం. తీవ్ర బాధాకరం. ఈ క్లిష్ట సమయంలో బాధిత విద్యార్థులు, వారి కుటుంబాలతో నా ఆలోచనలు ఉన్నాయని మోదీ తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. అధికారులు బాధిత వారికి అన్ని విధాలుగా సహాయం అందిస్తున్నారని తెలిపారు. మరోవైపు, పాఠశాల పైకప్పు కూలిన ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. చిన్నారులు మృతి చెందడంపై సంతాపం తెలిపారు. గాయపడిన పిల్లలకు సరైన చికిత్స అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఖిళీమరణించిన వారికి దేవుని పాదాల వద్ద స్థానం దొరకాలి. అపారమైన దుఃఖాన్ని భరించే శక్తిని వారి కుటుంబాలకు దేవుడు ప్రసాదించాలని ముఖ్యమంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మదన్ దిలావర్ కూడా స్పందించారు. ఈ విషాద ఘటన తనను ఎంతో బాధించిందని తెలిపారు. గాయపడిన చిన్నారులు ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారని తెలిపారు. వారి చికిత్సకు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించారు. భవనం పైకప్పు ఎలా కూలిపోయిందో తెలుసుకునేందుకు విచారణ జరిపిస్తామన్నామని వెల్లడించారు. గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ ఆకాంక్షించారు. శిథిలాల కింద మరికొందరు విద్యార్థులు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. అయితే పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని, దీనిపై గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పుడు కూలిపోయి విషాదానికి దారి తీసిందని చెబుతున్నారు.

## పాకిస్థాన్‌లో వరదల బీభత్సం 266 మంది మృతి



**ఇస్లామాబాద్, జూలై 25:** పాకిస్థాన్‌లో కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో అనేక ప్రాంతాలు నీట మునిగాయి. వర్షాలు, వరదల కారణంగా జూన్ చివరి వారం నుంచి ఇప్పటి వరకు 266 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఎ) శుక్రవారం తెలిపింది. మృతుల్లో 126 మంది చిన్నారులే కావడం గమనార్హం. గత 24 గంటల్లో భీకర వర్షానికి 14 మంది ప్రాణాలు కోల్పోగా 17 మందికి గాయాలయ్యాయని ఎన్‌డిఎంఎ తాజా నివేదికలో పేర్కొంది. భారీ వర్షాలు, వరదల కారణంగా వేల సంఖ్యలో ఇళ్లు ధ్వంసమయ్యాయి. వందలకొద్దీ మూగ జీవాలు ప్రాణాలు కోల్పోయాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో పాకిస్థాన్‌లోని పంజాబ్ గవర్నర్ సర్దార్ సలీమ్ హైదర్ పర్యటించి అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. కొండచరియలు విరిగిపడటంతో హరిపూర్‌లోని ఖాన్‌పూర్‌లో అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి. జూన్‌లో రుతుపవనాల తాకిడి మొదలైనప్పటి నుంచే వరదలు తీవ్రమయ్యాయని అధికారులు తెలిపారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు ఎన్‌డిఎంఎ అధికారులు తెలిపారు.

## రెండుదేశాలమధ్య రాజుకుంటున్న శివాలయాల వివాదం

### పరస్పర దాడులకు దిగుతున్న థాయిలాండ్, కాంబోడియా



**బ్యాంకాక్,జూలై 25:** ఆసియా దేశాలైన థాయ్‌లాండ్, కంబోడియాల మధ్య ఘర్షణలు యుద్ధం అంచుకు చేరుకున్నాయి. ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకోవడంతో ఇరుదేశాల బలగాలు ఫిరంగులు, రాకెట్లతో పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఘర్షణలకు సరిహద్దు వివాదాలే కారణమని చెబుతున్నా ఆ సరిహద్దుల్లోని హిందూ దేవాలయాల కోసం ఇరుదేశాలు ఎన్నో ఏళ్లుగా కొట్టుకుంటున్నాయి. ప్రధానంగా ప్రముఖ ఆలయాలు ఉన్న ప్రీహ్ విహార్, ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ఉన్న పర్వతాలు, అరణ్యాలు కలగలిసిన ప్రాంతాల కోసం దశాబ్దలుగా ఇరుదేశాల మధ్య తీవ్ర పోరాటం జరుగుతోంది. ఈ ఆలయాల్లో శివలింగం, సంస్కృత లిపిలో శాసనాలు, హిందూ దేవతల చిత్రాలు ఉన్నాయి. థాయిలాండ్, కంబోడియా మధ్య 508 మైళ్ల సరిహద్దు ఉంది. దీనిలో అత్యధిక భాగాన్ని ఫ్రాన్స్ పాలన కింద ఉన్నప్పుడే గుర్తించారు. రెండు దేశాలు శాంతియుతంగా కలిసి ఉంటున్నప్పటికీ, సరిహద్దుల్లో మాత్రం తరచూ ఘర్షణలతో రగులుతున్నాయి. వీటిల్లో 9వ శతాబ్దానికి చెందిన ప్రీహ్ విహార్ కీలకమైంది. ఈ శివాలయాన్ని ఖెమర్ పాలకులు నిర్మించారు. డాంగ్రెక్ పర్వతాల శిఖరం థాయ్‌లాండ్‌కు అత్యంత సమీపంలో ఉంటుంది. ఈ ఆలయం కంబోడియాకు చెందుతుందని 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దానిని థాయ్‌లాండ్ అంగీకరించింది. కంబోడియా విజ్ఞప్తి మేరకు 2008లో ఈ ఆలయాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించింది. దీనిని థాయ్‌లాండ్ తీవ్రంగా వ్యతిరేకించింది. కంబోడియానాడు చూపిన మ్యాప్‌లో 4.6 చదరపు మైళ్లను ఆక్రమించుకొన్నట్లు ఆరోపించింది. అటు థాయ్‌లాండ్ దేశ పరిధిలోని సురిన్ ప్రావిన్స్‌లోని ట మోన్ థోమ్, ట మ్యూన్ థోమ్ ప్రాంతాలు కూడా ఇరుదేశాల మధ్య వివాదాస్పద ప్రదేశాలుగా ఉన్నాయి. థాయ్‌లాండ్ సురిన్ ప్రావిన్సులోని ప్రసాత్ ట మోన్ థోమ్ అనే మరో శివాలయం కోసం కూడా రెండు దేశాలు గొడవ పడుతున్నాయి. చారిత్రక ఆధారాల ప్రకారం ఈ శివాలయం తమకే చెందుతుందని కంబోడియా వాదిస్తోంది. అందుకు థాయ్‌లాండ్ అంగీకరించట్లేదు. శిథిలావస్థకు చేరిన ఈ ఆలయాలు రెండు దేశాల మధ్య వివాదంతో మరోసారి తెరపైకి వచ్చాయి. మరోవైపు థాయ్‌లాండ్, కంబోడియా మధ్య ఉద్రిక్తతలు తీవ్రమైన వేళ కేంద్రం అప్రమత్తమైంది. ఈ మేరకు థాయ్‌లాండ్‌లోని భారతీయులకు అడ్వైజరీ జారీ చేసింది. భారతీయ పౌరులు థాయ్‌లాండ్‌లోని ఏడు ప్రావిన్సులవైపు ప్రయాణాలు చేయవద్దని అక్కడి భారతీయ రాయబార కార్యాలయం ప్రకటనను విడుదల చేసింది. ప్రస్తుత అస్థిర పరిస్థితుల దృష్ట్యా థాయ్‌లాండ్‌లో పర్యటించే భారతీయులు స్థానిక అధికారులు ఇచ్చే అప్‌డేట్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఎంబసీ సూచించింది. ఆ దేశ పర్యాటక శాఖ సూచించిన ప్రదేశాల్లో ప్రయాణాలకు దూరంగా ఉండాలని పేర్కొంది.

## పూంఛ్‌లో మందుపాతర పేలి అగ్నివీర్ మృతి



**పూంఛ్, జూలై 25:** జమ్మూ కాశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో ఎల్ఒసి వెంబడి మందుపాతర పేలడంతో ఒక ఆర్మీ జవాన్ శుక్రవారం ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు గాయపడ్డారు. ఇండియన్ ఆర్మీకి చెందిన వైట్‌నైట్ కార్ప్స్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. 'కృష్ణ ఘాటి బ్రిగేడ్ జనరల్ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా మందుపాతర పేలి 7-జాట్ రెజిమెంట్‌కు చెందిన అగ్నివీర్ లలిత్‌కుమార్ వీరమరణం పొందారు. ఆయన కుటుంబసభ్యులకు మేము అండగా నిలుస్తాం' అని వైట్‌నైట్స్ కార్ప్స్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ మిలటరీ చర్యలకు దిగు తూ ఎల్ఒసి వెంబడి పెద్దఎత్తున క్రాస్-బోర్డర్ షెల్లింగ్ జరిపింది. గత నెలలో రాజౌరి జిల్లా ఎల్ఒసి సమీపంలోని ఫార్వార్డ్ ఏరియాలో అనుమానాస్పద కదలికలు గుర్తించడంతో ఆర్మీకాల్పులు జరిపింది. పూంఛ్, సాంబ, కథువా జిల్లాలతో సహా డజనుకుపైగా ఏరియాల్లో గాలింపు చర్యలు చేపట్టింది.

## విమానంలో సాంకేతిక లోపం

### వెనక్కి మళ్లించిన పైలట్లు!

**జైపూర్, జులై 25:** గగనతలంలోఉండగా ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. జైపూర్ నుంచి ముంబయి వెళుతున్న విమానం టేకాఫ్ అయిన 18 నిమిషాలకే సాంకేతిక సమస్య తలెత్తినట్లు గుర్తించిన పైలట్లు దాన్ని వెనక్కి మళ్లించారు. దాంతో అది బయల్దేరిన చోటే ల్యాండ్ కావాల్సి వచ్చిందని విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి. ఇటీవలి కాలంలో ఎయిరిండియా విమానాలు తరచూ వార్తల్లో నిలుస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో ప్రయాణికులు భద్రత విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల 188మంది ప్రయాణికులు, సిబ్బందితో ఉన్న ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య తలె త్తినట్లు అధికారులు పేర్కొన్నారు. మరో ఘట నలో హాంకాంగ్ నుంచి ఢిల్లీ విమానాశ్రయానికి వచ్చిన ఎయిరిండియా ల్యాండింగ్ అయిన కాసే పటికే పవర్ యూనిట్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైనసిబ్బంది ప్రయాణికులను వెంటనే కిందకు దించేయడంతో పెనుప్రమాదం తప్పింది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఎన్నికల అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్



**న్యూఢిల్లీ,జూలై 25:** నూతన ఉప రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించినట్లు ఎన్నికల సంఘం, తాజాగా రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీని నియమించింది. ఆరోగ్య సమస్యలను పేర్కొంటూ సోమవారం సాయంత్రం పదవికి జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మికంగా రాజీనామా చేయడంతో ఉప్పరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. న్యాయ మంత్రిత్వ శాఖతో సంప్రదించి, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ సమ్మతితో 2025 ఉపరాష్ట్రపతి ఎన్నికలకు మోదీని రిటర్నింగ్ అధికారిగా నియమించినట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. రాజ్యసభ సెక్రటేరియట్ జాయింట్ సెక్రటరీ గరిమా జైన్, సెక్రటేరియట్ డైరెక్టర్ విజయ్ కుమార్‌లను సహాయ రిటర్నింగ్ అధికారులుగా నియమించింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లు పూర్తి కాగానే అతి త్వరలో షెడ్యూలు విడుదల చేస్తామని ఎన్నికల కమిషన్ బుధవారం తెలిపింది. నెల రోజుల్లో ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ పూర్తి కావొచ్చని తెలుస్తోంది. వాస్తవానికి ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు 10 వరకూ పదవీ కాలం ఉంది. కొత్త ఉప రాష్ట్రపతి మిగిలిన కాలానికి కాకుండా ఐదేళ్లపాటు పదవిలో ఉంటారు. అయితే దేశంలో ఇప్పటిదాకా 16 సార్లు ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగ్గా నాలుగు సార్లే ఏకగ్రీవమైంది. మిగిలిన 12 సార్లు పోటీ జరిగింది. ఇందులో రెండు ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది పోటీ చేశారు. 2022లో కాంగ్రెస్ అభ్యర్థి మార్గరెట్ ఆల్వాను ఓడించి జగదీప్ ధన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి అయ్యారు. ఈసారి బీజేపీ సీనియర్ నేతనే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్డీయే కూటమి ఖరారు చేస్తుందని తెలుస్తోంది. తొలుత బీహార్ సీఎం నీతీశ్ కుమార్‌తోపాటు మరో ఐదుగురు పేర్లు వినిపించినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మరోవైపు, ఇండియా కూటమి తమ తరఫున ఒక ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని యోచన చేస్తున్నట్లు సమాచారం. పార్లమెంట్‌లో ఇండియా కూటమికి మెజారిటీ లేకపోయినప్పటికీ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకుంటూ ఉండడం గమనార్హం. ఫలితంతో సంబంధం లేకుండా బలమైన సందేశాన్ని పంపే ఉద్దేశంతోనే ప్రతిపక్ష పార్టీల కూటమి పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఐదో రోజూ ఉభయసభల్లో గందరగోళం

### సోమవారానికి వాయిదాపడిన పార్లమెంట్



**న్యూఢిల్లీ,జూలై 25:** పార్లమెంట్ ఉభయ సభల్లో ఐదో రోజైన శుక్రవారం కూడా గందరగోళ వాతావరణం కొనసాగింది. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డిమాండు చేస్తూ విపక్షాలు నినాదాలు చేయడంతో రభస ఏర్పడి సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగింది. విపక్ష సభ్యుల నిరసనలతో ఉభయసభలు సోమవారానికి వాయిదా పడ్డాయి. ఉభయ సభలు శుక్రవారం ఉదయం 11 గంటలకు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో విపక్ష ఇండియా కూటమి ఎంపీలు ఆందోళనకు దిగారు. వాయిదా తీర్మానాలపై చర్చకు ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టాయి. ముఖ్యంగా బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై చర్చించాలని డిమాండ్ చేశాయి. సభలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. విపక్షాల ఆందోళనతో ప్రారంభమైన నిమిషాల్లో సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది. ఎలాంటి చర్చా లేకుండానే మధ్యహ్నం 2 గంటల వరకూ దిగువ సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఆతర్వాత సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అటు రాజ్యసభలోనూ అదే పరిస్థితి కొనసాగింది. సభ ప్రారంభంకాగానే సినీ నటుడు, మక్కల్ నీది మయ్యం వ్యవస్థాపకుడు కమల్ హాసన్ ఎంపీగా రాజ్యసభలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత విపక్ష ఎంపీల నిరసనలతో సభ వాయిదా పడింది.

## సంక్షిప్తంగా..

### వృద్ధ తల్లితండ్రులను చూసుకునేందుకు అదనపు సెలవులు

**కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ వెల్లడి**



**న్యూఢిల్లీ,జూలై 25:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు శుభవార్త చెప్పింది. సంవత్సరంలో 30రోజులు అదనంగా సెలవులు తీసుకోవచ్చని చెప్పింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ రాజ్యసభలో ప్రకటించారు. ఉద్యోగులు ఆయా సెలవులను తమ వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకోవచ్చన్నారు. ఇందులో 20రోజుల హాఫ్ పే లీవ్, ఎనిమిది రోజుల క్యాజువల్ లీవ్, 2 రోజుల పరిమిత సెలవులు ఉన్నాయి. రాజ్యసభలో ఎంపీ సుమిత్రా బాల్మిక్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర సహాయమంత్రి జితేంద్ర సింగ్ సమాధానం ఇచ్చారు. సర్వీస్ రూల్స్ ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 30 రోజులు సెలవు తీసుకు నేందుకు అర్హులని ఈ సెలవులను వృద్ధ తల్లి దండ్రులను చూసుకునేందుకు, ఇతర వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించవచ్చన్నారు.

### విమానం గాల్లో ఉండగానే ప్రయాణికుడి మృతి

**అత్యవసర లాండింగ్ తర్వాత మృతదేహం అదృశ్యం**

**కాలిఫోర్నియా,జూలై 25:** విమానం గాల్లో ఉండగానే ఓ ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు గురై క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోయాడు. అయితే పైలెట్లు విమానాన్ని అత్యసవరంగా ల్యాండింగ్ చేయాలనుకున్నా కుదరకపోవడం గమ్యస్థానానికి చేరాకే మృతదేహాన్ని కిందకు దించారు. కానీ ఆ తర్వాత నుంచి మృతదేహం కనిపించకుండా పోయింది. కాలిఫోర్నియాకు వెళ్తున్న టర్కిష్ ఎయిర్‌లైన్స్ విమానంలో చోటు చేసుకుంది. ముఖ్యంగా ఈనెల 13వ తేదీన టర్కిష్ ఎయిర్ లైన్స్‌కు చెందిన టూకే79 విమానం ఇస్తాంబుల్ నుంచిశాన్‌ఫ్రాన్సిస్కోకు బయలుదేరింది. అయితే ఈ విమానం గాల్లో ఉండగానే ఓ ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అప్రమత్తమైన సిబ్బంది అతడి దగ్గరకు వెళ్లేలోపే అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈక్రమంలోనే విమానాన్ని ఇస్‌లాండ్‌లోని కెఫాలావిక్ విమానాశ్రయానికి మళ్లించేందుకు పైలెట్లు ప్రయత్నం చారు. కానీ అది కుదరకపోవడంతో చికాగో ఎయిర్ పోర్టుకు మళ్లించి అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఆపై మృతదేహాన్ని కుక్ కౌంటీ మెడికల్ ఎగ్జామినర్ కార్యాలయానికి అప్పగించినట్లు తెలుస్తోంది. కానీ ఎగ్జామినర్ కార్యాలయ ప్రతినిధి నటాలియా డెరెవ్యానీ టర్కిష్ ఎయిర్ లైన్స్ నుంచి తమకుఎలాంటి మృతదేహం లభించలేదని చెప్పారు. దీంతో విమానం ల్యాండింగ్ తర్వాత ఏంజరిగింది, అసలా మృతదేహం ఏమైందనే దానిపై అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

### యూట్యూబ్ చూసి బరువుతగ్గే ప్రయత్నంలో విద్యార్థి మృతి

**చెన్నై,జూలై 25:** యూట్యూబ్ చూసి బరువు తగ్గడానికి ప్రయత్నించిన ఒక విద్యార్థి మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. గత మూడు నెలలుగా బరువు తగ్గడానికి కేవలం పండ్ల రసం తాగుతూ వ్యాయామం చేస్తున్న ఆ విద్యార్థి ఊపిరాడక కుప్పకూలిపోయి విషాదకరంగా మరణించాడు. కన్యాకుమారిలోని బర్నత్విలైకి చెందిన శక్తిశ్వర్ అనే 17 ఏళ్ల యువకుడు స్థానికంగా ఉన్న ఇంటర్ కాలేజ్‌లో సెకండ్ ఇయర్‌లో ఉత్తీర్ణత సాధించి ఇంజనీరింగ్ కళాశాలలో చేరడానికి సిద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో శక్తిశ్వర్ ఇంట్లో అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని వెంటనే స్థానికి హాస్పిటల్‌కు తరలించగా పరీక్షించిన వైద్యులు చనిపోయినట్టు నిర్ధారించారు.

### సరిహద్దు సమస్యలపై సమగ్ర దౌత్య చర్చలు

**న్యూఢిల్లీ,జూలై 25:** భారత్, చైనా మధ్య ఉన్న సరిహద్దు సమస్యలపై నిజాయితీగా దౌత్య చర్చలు జరిగాయని చైనా పేర్కొంది. ఇరుదేశాలు తమ మధ్య ఉన్న సరిహద్దు సమస్యలపై ఢిల్లీలో వర్కింగ్ మెకానిజం ఫర్ కన్సల్టేషన్ అండ్ కోఆర్డినేషన్ చట్రం కింద చర్చలు జరిపాయి. దీని తర్వాత చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. అందులో భారత్‌చైనా మధ్య జరిగిన చర్చలు ఎలాంటి కపటం లేకుండా నిజాయితీగా జరిగాయని పేర్కొంది. భారత్‌చైనా సరిహద్దు అంశాలపై ప్రత్యేక ప్రతినిధుల 23వ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పుడు వీటి అమలుపై ఇరుపక్షాలు దృష్టిసారించాయి. అంతేకాదు త్వరలో 24వ ప్రత్యేక ప్రతినిధుల సమావేశానికి సంయుక్తంగా సిద్ధం కావడానికి అంగీకరించాయని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. డబ్ల్యూఎంసీసీ చర్చల తరువాత భారత విదేశాంగ మంత్రిత్వశాఖ కూడా స్పందించింది. సరిహద్దుప్రాంతాల్లో ప్రశాంతతల వ్యాప్తిపై ఇరుపక్షాలు సంతృప్తి వ్యక్తం చేశాయి. ఇది ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను క్రమంగా సాధారణీకరించడానికి దారితీస్తుందని తెలిపింది. అంతేకాదు ఈఏడాది చివర్లో భారత్‌లో జరగనున్న తదుపరి ఎడిషన్ ప్రత్యేక ప్రతినిధుల చర్చలకుకూడా రంగంసిద్ధం చేసినట్లు పేర్కొంది.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/25/2025 10:43 PM Page 1



## పిఏసిఎస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన చినబాబు

**మాకవరపాలెం జూలై 25 ప్రభాతవార్త**



మాకవరపాలెం ప్రాథమిక వ్యసాయ సహకార సంఘం అధ్యక్షులు గా శీరంరెడ్డి వెంకట నాగ చినబాబు భాద్యతలు స్వీకరించారు. ఈ మేరకు శుక్రవారం తామరం(మాకవరపాలెం)లో పిఏసిఎస్ కార్యాలయంలో మండల రైతులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో అత్తహసంగా ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. మండలంలో గిడుతూరు గ్రామానికి చెందిన శీరంరెడ్డి వెంకట చినబాబు తాత గిడుతూరు మునిసీబ్ శీరంరెడ్డి చిన్నబ్బి నాయుడు గతంలో పిఎసిఎస్ అధ్యక్ష పదవికి పోటీ పడి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. శీరంరెడ్డి కుటుంబానికి పిఏసిఎస్ అధ్యక్ష పదవి దక్కి తాత కోరికను మనవడు ద్వారా తీరినట్లు అయ్యింది.ఎట్టకేలకు మనవడు ద్వారా శీరంరెడ్డి కుటుంబానికి కోరిక తీరినట్లయ్యింది. పిఏసిఎస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన చినబాబుకి మండల టిడిపి అధ్యక్షులు ఆర్. వై. పాత్రుడు, టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లుడు రామునాయుడు,టిడిపి సీనియర్ నాయకులు, బి.బి.పాలెం సర్పంచ్ రుత్తల నంద కిశోర్, కార్యక్రమంలో భాగంగా త్రిసభ్యకమిటీలో భాగంగా డైరెక్టలు గా తాడపాల మాజీ సర్పంచ్ గనిశెట్టి శంకర్రావు(టిడిపి) అడిగర్ల రాంబాబు(బిజెపి) బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వబ్బలరెడ్డి గోవింద నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యర్రంశెట్టి వెంకటరమణ సబ్బవరపు వెంకట రమణ, అధిక సంఖ్యలో రైతులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు హాజరయ్యారు.

## రాష్ట్ర వైసిపి నేత చిక్కాలను అభినందించిన వైసీపీ నాయకులు

**పాయకరావుపేట,జూలై 25 ప్రభాతవార్త**



వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్,మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావును వైసీపీ శ్రేణులు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అభిమాన నేత చిక్కాల రామారావు వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తర్వాత వైసీపీ కేంద్ర కార్యాలయం అమరావతి నుంచి తొలిసారిగా శుక్రవారం స్వగ్రామం మండలంలోని పెంటకోటకు విచ్చేసారు. ఈ విషయం తెలిసిన మండల వైసిపి సీనియర్ నాయకులు, పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా శ్రీనివాస్,అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ దోమాడ సుందర్రావు, పిఎసిఎస్ మాజీ చైర్పర్సన్ దేవవరపు రాజేష్ ఖన్నా తదితర నేతలు, కార్యకర్తలు అభిమానులు పలువురు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు.వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావుకు అభినందనలు తెలియజేసిన వారిలో పేట వార్డు సభ్యులు జగత శ్రీనివాస్ సహా అభిమానులు పలువురు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

### - మాజీమంత్రి దాడి వీరభద్రరావు

**అనకాపల్లి, జూలై 25, ప్రభాతవార్త**



జిల్లా కేంద్రంలోని రైతులను మోసం చేసిన వీఎంఆర్డీయే అధికారులపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెర్లోపల్లి ఆవకాండం లోని 58 ఎకరాలు అభివృద్ధి కోసం తీసుకొని 19 సంవత్సరాలు ఎన్నో ఒడిదడుగులు తర్వాత రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో ఆమోదముద్ర వేయడం పట్ల మాజీ మంత్రి దాడి వీరభద్రరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మీడియా సమావేశంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అప్పటి వి ఎం ఆర్ డి ఏ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మి ఈ భూములపై ఆమోదం తెలపమని కోరగా కొంతమంది మధ్యవర్తులతో మూడు కోట్లు డిమాండ్ చేశారు. ఈమె పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2023 2024 సంవత్సరంలో అప్పటి కలెక్టర్లు తో రైతు సంఘం నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని దీనిపై పూర్తిస్థాయిలో ఆమోదం త్వరగా వెంటనే కలెక్టర్ ప్రభుత్వానికి లెటర్ ద్వారా తెలియపరిచారు. ఈ ఆమోదం తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మున్సిపల్ శాఖ మంత్రి,వీఎంఆర్డిఏ చైర్మన్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతి గ్రామం ఆరోగ్యవంతంగా ఉండాలి: ఎంపీడీవో దెందుకూరి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ప్రతి గ్రామం ఆరోగ్యవంతమైన గ్రామంగా కనిపించాలంటే గ్రామ ప్రజలు అక్కడ పనిచేసి సచివాలయ సిబ్బందికి సహకరించాలని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు కోరారు. శుక్రవారం మండలంలోని దేవవరం గ్రామంలో చేపట్టిన శానిటేషన్ పనులను ఆయన పరిశీలించారు. అన్ని వీధుల్లో పరిశీలించిన ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజలకు తడి పొడి చెత్తను వేరుచేసి చెత్త సంపద కేంద్రాలకు ఏ విధంగా తరలించాలి అనేది తెలియజేశారు. ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకూడదని సూచించారు. పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని గ్రామంలో ప్రజలు సహకరించినప్పుడే గ్రామం బాగుంటుందని చెప్పారు. కాలువలు మురుగునీరు ఉండకుండా చూసుకోవాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

## బంగారు కుటుంబాలు ఎంపికపై పి4 గ్రామసభలు

**గొలుగొండ జులై 25, ప్రభాతవార్త**



గ్రామాల్లో వెనుకబడిన కుటుంబాలను పి4 గా గుర్తించి వారి ఆర్థిక స్థితిగతులను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని గ్రామసభల్లో తెలియజేశారు. గొలుగొండ, సిహెచ్ ఎర్రవరం గ్రామాల్లో శుక్రవారం బంగారు కుటుంబాలు ఎంపికపై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం యొక్క ఉద్దేశాన్ని వివరించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను ఈ కార్యక్రమం ద్వారా గుర్తించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. గ్రామసభల్లో గుర్తించిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సదుపాయాలు వనరులు సమకూర్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తుందని వివరించారు ఈ కుటుంబాలను అధికంగా బలోపేతమైన కొన్ని సంస్థలు ఆర్థికవేత్తలు ఆసరాగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కసిపల్లి అప్పారావు , పట్నాల వరలక్ష్మి, కూటమి నాయకులు నాగేశ్వరరావు శ్రీరామమూర్తి, పంచాయతీ కార్యదర్శులు టీవీ రమణ, జగదీశ్వరి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఒత్తిడి లేని జీవనానికి ధ్యానం అద్భుతమైన సాధనం

**పాయకరావుపేట జూలై 25 ప్రభాతవార్త**



ఒత్తిడి లేని జీవనానికి ధ్యానం అవసరమని యోగద సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు స్వామి శ్రీ స్మరణానంద గిరి తెలియచేసారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్య సాధన కు ఏకాగ్రత తో సాధన చేయటానికి ఏకాగ్రత పెంపొందించుకోవడానికి ధ్యానం ఒక మార్గమని ఆయన సూచించారు.ఆయన విద్యార్థులకు ఆత్మ యొక్క శాశ్వత స్వభావం, ఒత్తిడి లేని జీవితాన్ని గడపడానికి ధ్యానం యొక్క ప్రాముఖ్యత, మరియు గురువు యొక్క ప్రాముఖ్యత వంటి అంశాలను వివరించారు. మన ధ్యాన సాధనను ఎలా లోతుగా చేసుకోవాలో విద్యార్థులకు వివరించారు. భగవద్గీత లో కృష్ణుడు చెప్పినట్లు యోగా, ధ్యానం ద్వారా మనసులో ఉండే భయాలు తొలగిపోతాయి. అజ్ఞానం అనే అంధకారం తొలగించుకోవడానికి ధ్యానం ఒక మార్గమని, నిద్ర ద్వారా వచ్చే విశ్రాంతి, శక్తి కన్నా ధ్యానం ద్వారా ఎక్కువ విశ్రాంతి ని పొందుతామని, విద్యార్థులు విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి అనునిత్యం పుస్తక పఠనం తప్పనిసరి అని ఆయన సూచించారు. కార్యక్రమం లో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, యోగద సత్సంగ ధ్యాన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉనికిని కోల్పోతున్న ఆదివాసులు పుస్తకం ఆదివాసీల ఐక్యతకు దెబ్బ

- ఆదివాసుల మనోభావాలకు దెబ్బ
- తక్షణమే చర్యలు చేపట్టాలి..లేదంటే లీగల్‌గా కోర్టును ఆశ్రయిస్తాం
- అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ వాల్మీకి సంక్షేమ సంఘం ఫిర్యాదు

**పాడేరు, జూలై 25, ప్రభాతవార్త**





"ఉనికిని కోల్పోతున్న ఆదివాసులు" (ఉనికిని కోల్పోతున్న ఆదివాసులు ఆదివాసీలు ఉనికిని కోల్పోవడంపై పుస్తక రచయిత తప్పుడు, రాతలు రాసి, అసత్యాలను ప్రచారంలో భాగంగా సత్యానికి దూరంగా ఉన్న విషయాలను వ్యాప్తి చేసినందుకు మరియు గిరిజన వర్గాల మనోభావాలను ముఖ్యంగా ఆదివాసీ వాల్మీకి సమాజాన్ని దెబ్బతీసినందుకు దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం.. పుస్తకం పంపిణీ మరియు తదుపరి ప్రచురణను నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒంద్రు రామ్మూర్తి, జనరల్ సెక్రెటరీ కిముడు రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కుల రామారావు, అడ్వైజర్ ఓలేసిరామలింగం, డిమాండ్ చేశారు. ఆదివాసీ వాల్మీకి సంక్షేమ సంఘం "ఉనికిని కోల్పోతున్న ఆదివాసీలు" పుస్తక రచయిత పై చర్యలు తీసుకోవాలని చర్యలు లేని యెడల లీగల్ గా కోర్టును ఆశ్రయిస్తామని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ శుక్రవారం పాడేరు ఐటీడీఏ లో జరిగిన స్పందనలో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. ఈ సందర్భంగా అసంఘం ప్రతినిధులు మాట్లాడుతూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ తమర్బ బాబూరావు నాయుడు రాసిన "ఉనికిని కోల్పోతున్న ఆదివాసీలు" (ఆదివాసీలు ఉనికిని కోల్పోతున్నారు) పుస్తకంలోని బాధాకరమైన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నామనీ..ఈ పుస్తకంలో గిరిజన వర్గాల గురించి, ముఖ్యంగా వాల్మీకి సమాజం గురించి తప్పుడు సమాచారం ఉంది..ఇది ద్వేషాన్ని రేకెత్తిస్తుంది మరియు మొత్తం ఆదివాసుల మనోభావాలను దెబ్బతీస్తుంది.. గిరిజన మేధావి మరియు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాసిన పుస్తకం, ఉన్నత ప్రమాణాలను పాటించాలని ఆశించబడింది, ఇందులో తోటి గిరిజన సమాజాలను అగౌరవపరిచే తప్పులు, తప్పు, తప్పుడు మరియు సత్యానికి దూరంగా ఉన్న కంటెంట్ ఉండటం చాలా విచారకరం.. వాల్మీకి తెగ గురించి రాయడం కూడా అభ్యంతరకరం, వారు పాంచాలు/పరియాలు, చండాల కులాల వారు, వారు చిన్న చిన్న పనుల కోసం వస్తారు. అందులోని అటువంటి విషయాలను ఆదివాసీ సమాజం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 1961లో జరిగిన మొదటి జనాభా లెక్కల్లో కొండ దొర, కొట్టియ, నూకదొర, కమ్మర మరియు ఇతర తెగలను పూర్తిగా విస్మరించి, కొన్ని తెగలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం మాకు ఆశ్చర్యం కలిగించిందన్నారు.ఆ సమయంలో అవి ఉనికిలో లేనట్లు కనిపిస్తోంది. ఉదాహరణకు 1961 జనాభా లెక్కల ప్రకారం వాల్మీకి తెగ జనాభా 546గా మాత్రమే ఈ పుస్తకంలో చూపబడింది.వాస్తవ జనాభా 22,354, వారిని రాజకీయంగా అణగదొక్కాలనే ఉద్దేశ్యంతో సంఖ్య తగ్గించి ఉండవచ్చు. ఇది న్యాయమైనది కాదు.ఇంకా ఆ సమయంలో షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతర జనాభాను మినహాయించడం వెనుక ఉన్న రచయిత ఉద్దేశం అర్థం కావటం లేదన్నారు. ఆదివాసీ సమాజం దానిలోని అటువంటి కంటెంట్‌లను తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తప్పుడు వాస్తవ గణాంకాలు మరియు ఊహాత్మక విషయాలను దృష్టిలో ఉంచుకుని, అనుసరించడాన్ని సరిదిద్దాలని మేము అభ్యర్థిస్తున్న విధానం ప్రకారం తక్షణ చర్య చేపట్టాలన్నారు. రిటైర్డ్ అయిన తర్వాత ఆదివాసుల ఐక్యతను దెబ్బతీయడానికి ఈ పుస్తకం ఉపయోగపడుతుందన్నారు. గతంలో కూడా ఆదివాసి ప్రాంతాలలో వనభోజ కార్యక్రమాలు అంటూ ఆదివాసులను కులాలుగా గ్రూపులుగా డివైడ్ చేసే పరిస్థితి కల్పించిన వ్యక్తి ఈయనే, మేమైతే ఒకటే కోరుకుంటున్నాం.. ఆదివాసులంతా ఒకే కుటుంబం 34 ఉప కులాలు ఉన్నప్పటికీ మేమందరం ఆదిమ జాతికి చెందిన వాళ్ళం అన్న ఉద్దేశంతో కుల మతాలు అనే భేదం లేకుండా అందరూ కలిసి మెలిసి జీవిస్తున్నాం ఇలాంటి సందర్భంలో ఈ పుస్తకం ద్వారా ఆదివాసుల మనోభావాలకు దెబ్బతీస్తుందనీ కావున దీనిని మేమందరం కూడా వ్యతిరేకిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ వాల్మీకి సంక్షేమ సంఘం స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ వాల్మీకి సంక్షేమ సంఘం డిమాండ్ పుస్తకం పంపిణీ మరియు తదుపరి ప్రచురణను నిలిపివేయడానికి / ఆపడానికి తక్షణ చర్య చేపట్టాలి. తప్పుడు వాస్తవ గణాంకాలను వ్యాప్తి చేసినందుకు రచయితపై తగిన చర్య తీసుకోవాలనీ,పుస్తకాన్ని వెనక్కి తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తూ చర్యలు తీసుకోవాలని లేదంటే లీగల్ గా కోర్టును ఆశ్రయిస్తామని సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో సంఘం వారిలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సంక్షేమ సంఘ అధ్యక్షులు ఒంద్రు రామ్మూర్తి, జనరల్ సెక్రెటరీ కిముడు రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కుల రామారావు, అడ్వైజర్ ఓలేసిరామలింగం, కూడా సుబ్రమణ్యం,చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాలను అభినందించిన మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీశివ కుమారి

### - అభిమాన నేత చిక్కాలకు పుష్ప గుచ్చాలు శాలువాతో సత్కరించిన వైసిపి శ్రేణులు

**పాయకరావుపేట జూలై 25 ప్రభాతవార్త**



వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిగా తాజాగా నియమితులైన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్, మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావును మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివ కుమారి వైసీపీ శ్రేణులతో కలిసి ఆయనకు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అభిమాన నేత చిక్కాల రామారావు వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తర్వాత అమరావతిలో గల వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి తొలిసారిగా శుక్రవారం స్వగ్రామం మండలంలోని పెంటకోటకు విచ్చేసారు. ఈ విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివ కుమారి సహా ఆపార్టీ నేతలు, కార్యకర్తలు అభిమానులు పలువురు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు.చిక్కాల రామారావుకు అభినందనలు తెలియజేసిన వారిలో ఎంపీటీసీ పులగల రాంబాబు,ఆ పార్టీ నాయకులు బోడపాటి గోవిందు, పులగల రాము, గుడబంటి రమేష్, బోడపాటి దు ర్గసహా కార్యకర్తలు, అభిమానులు పలువురు పాల్గొన్నారు.

## రైతులు క్వారీ తెరవాలి

**మాకవరపాలెం జూలై 25 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలం జి. కోడూరు రెవెన్యూ పరిధిలోని నల్లరాయి క్వారీ పక్కనున్న భూములకు చెందిన రైతులు క్వారీ తెరవాలని కోరుకుంటున్నట్లు జి.కోడూరు టిడిపిని సీనియర్ నాయకులు మల్ల జయబాబు తెలిపారు. క్వారీ నిర్వహణకు చెందిన దళిత రైతులు అనుకూలంగా ఉన్నారని జైబాబు తెలియజేశారు. క్వారీ నిర్వహణ వలన ప్రభుత్వానికి ఆదాయంతో పాటు, డ్రైవర్లు సహచరులకు, ఉపాధి మెరుగుపడుతుందని ఉద్దేశంతో తాను క్వారీ నిర్వహణకు సమర్థిస్తున్నట్లు జై బాబు తెలిపారు.

## బొలెరో వాహనం ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**కసింకోట, జులై 25, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కసింకోట జంక్షన్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున బొలోరో వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కళావతి (54) అనే మహిళ మృతి చెందిందని కసింకోట సీఐ అల్లుల స్వామినాయుడు తెలిపారు. మృతురాలు కళావతి తెల్లవారుజామున కసింకోట జంక్షన్ వద్ద రోడ్డు దాటుతుండగా బొలెరో వాహనం డ్రైవరు అతి నిర్లక్ష్యంగా వాహనం నడపడంతో కళావతిని ఢీకొట్టాడు. ఆమెకు బలమైన గాయాలు తగలడంతో అక్కడకక్కడే మృతి చెందిందని చెప్పారు. కళావతి గత కొన్ని సంవత్సరాలుగా కసింకోటలోని ఇటుక బట్టీలలో కూలి పని చేస్తుందని తెలిపారు. ఇటుక బట్టే యజమాని మస్తాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు.

## భూమి కబ్జాపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన నూకతాత గుడికి సంబంధించి సర్వే నెంబర్ 149/2 లో గ్రామానికి చెందిన జనసేన నాయకుడు కబ్జా చేశారని, చేసిన కబ్జా భూములో అక్రమంగా ఇల్లు కట్టుకున్నారని ,తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు ఆ గ్రామానికి చెందిన పలువురు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు చేశారు. ఈ ఆక్రమించిన దేవుడు భూమిలో జనసేన కార్యాలయం కడతామని, అందరికీ చెప్పి ఇల్లు నిర్మించుకున్నారని, ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం స్థానిక విలేకరులతో గ్రామానికి చెందిన పూజారి పిక్కి తాతయ్యలు, దేవుడు, రాంబాబు, ఎంపీటీసీ సత్తయ్య, పిక్కి గంగరాజు, రమణ ,కాశీ, కోదండరావ్, గోసల స్వామి, వాసుపల్లి శివాజీ, రాము, మైలిపల్లి ప్రసాద్ తదితరులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్యదర్శి సత్యం ఇంటి పన్ను కట్టించుకోమని అడగ్గా ఇది దేవస్థానానికి సంబంధించిన భూమి అని దీనికి ఇంటి పన్ను ఇవ్వడానికి అవకాశం లేదని చెప్పడంతో కార్యదర్శి పై ఇష్టానుసారంగా వ్యవహరించి ఇంటి పన్ను ఇవ్వలేనందుకు కార్యదర్శిపై కక్ష పెట్టుకుని పక్కన ఊరు నుంచి కొంతమందిని తీసుకొచ్చి దాడికి పాల్పడే ప్రయత్నం కూడా చేశారని వారు అన్నారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి దేవుడు భూమిని తిరిగి గ్రామానికి అప్పచెప్పాలని కోరారు.

## జిల్లా కలెక్టర్ దృష్టికి జానకయ్య పేట సమస్యలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఏపీఐఐసీ పరిశ్రమలు కోసం సేకరించే భూములు విషయంలో రైతులకు ఉన్న ఇబ్బందులను ఆ గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి కురందాసు నూకరాజు ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం మండలంలోని పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించుకున్నారు. రైతులకు న్యాయం చేయాలని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని ఆ భూముల మీద ఆధారపడి జీవిస్తున్నారని వివరించారు. ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీ దేవర రామకృష్ణ, జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## పి.వి.టి.జి గ్రామాలకు ముంజూరైన రహదారులు కోసం కలెక్టర్‌కు అర్జీ

**రాజవొమ్మంగి, జూలై 25, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో పి. వి. టి. జి గ్రామాలకు మంజూరై ప్రారం భించిన రహదారులను పూర్తి చేయిం చాలని రాజవొమ్మంగి మండల టిడిపి అధ్యక్షులు, లబ్బర్తి ఎంపిటిసి గొల్ల పూడి పెద్దిరాజు శుక్రవారం పాడేరు కలెక్టరేట్ లో జరిగిన మీకోసం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు అర్జీని ఇచ్చారు. మండలంలో రాజవొమ్మంగి పంచాయితీ శాంతినగర్ నుండి వయ్యాడ మీదుగా బొరుగుపల్లి, బడదనాంపల్లి పంచాయితీ కిమ్మలగడ్డ నుండి కొత్తవీధి, తంటికొండ పంచాయితీ లబ్బర్తి జంక్షన్ నుండి డి. మల్లవరం, లోదొడ్డి పంచాయితీ లోదొడ్డి నుండి పూదేడు రహదారి పనులు పూర్తి చేసి సమస్యలను తీర్చాలని పెద్దిరాజు కలెక్టర్ కు విన్నవించారు. వర్షాకాలంలో విద్య, వైద్యం నిత్యావసర వస్తువులుతో బాటు అన్ని రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని పెద్దిరాజు కలెక్టర్ కు వివరించారు. రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో విద్యా బోధనకు పోస్టులు భర్తీ చేయడానికి సహకరించాలని కలెక్టర్ కు పెద్దిరాజు ఇంకో అర్జీని ఇచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజీ 02 పోస్టులు, ఫిజికల్ సైన్స్.. 01, ఇంగ్లీష్ కు ఇద్దరు ఉపాధ్యాయులు అవసరమన్నారు. జిల్లా పరిషత్ ప్లస్. 2 లో కేమిస్ట్రీ బోటనీ, పిజిక్స్, జుయాలాజీ, ఎకనామిక్స్, సివిక్స్, కామర్స్ లెక్చలర్ల పోస్టులు భర్తీ కి సహకరిం చాలని పెద్దిరాజు కలెక్టర్‌ను కోరారు. రాజవొమ్మంగి ఏకలవ్య ఇంగ్లీష్ మోడల్ స్కూల్ లో గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు సుద్ధ నీరు ని త్రాగునీరుగా త్రాగాల్సి వస్తోందని, మురుకునీరు పోవడానికి దారి లేక పొలాలకు వెళ్లడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అర్జీని ఇచ్చారు. విద్యుత్ స్తంబాలు, లైన్ మెన్ కావాలని కోరారు.

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సారధ్యం జిల్లాల పర్యటన

### - రాష్ట్రంలో జూలై 27 నుండి ఆగస్ట్ 13 వరకు జిల్లాల పర్యటన

**పాడేరు, జులై 25, ప్రభాతవార్త**



రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో సారధ్యం కార్యక్రమంలో రాష్ట్రంలో జూలై 27 నుండి ఆగస్ట్ 13 వరకు జిల్లాల పర్యటన చేయనున్నారని రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన ప్రతీ బీజేపీ కార్యకర్తలు విజయవంతం చేయాలని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక పిలుపునిచ్చారు, శుక్రవారం ఆయన పత్రికలుకు ప్రకటన విడుదల చేశారు, ఈ సందర్భంగా ఆయన విజయ వాడలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రవికుమార్ పెనుమాక, బాలయ్య పడాల్,కాకరపల్లి సుబ్రహ్మణ్యం, కదుల్ల శ్రీనివాసరావు, బొడ్ల చిరంజీవి,లకే అబ్బాయి దొర రిటైర్డు ఆర్మీ ఇంజనీర్, లకే స్వాతి,పి ఈశ్వరావు,తదితరులు రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ని కలసి రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధి తాము అందరం బీజేపీ నరేంద్రమోదీ ప్రధాన మంత్రి ఆధ్వర్యంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి తాము ప్రజలు కి తెలియ చేసి రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటడానికి తమ వంతు కృషి చేస్తామని రవికుమార్ పెనుమాక, కాకరాపల్లి సుబ్రహ్మణ్యం, బోనంగి బాలయ్య పడాల్,కదుల్ల శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షుడు కు హామీ ఇచ్చినట్టు రవికుమార్ పెనుమాక తెలిపారు.

## గర్భిణీలు ప్రసవ సమయానికి 10 రోజుల ముందే వసతి గృహంలో చేరాలి

### - ఆసుపత్రి స్త్రీ వైద్య నిపుణురాలు వాసవి

**చింతపల్లి జూలై 25 ప్రభాతవార్త**



ప్రతి గర్భిణీ స్త్రీ ప్రసవ సమయానికి 10 రోజుల ముందుగానే వసతిగృహం లో చేరాలని స్థానిక ఏరియా ఆసుపత్రి స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్. వాసవి అన్నారు. శుక్రవారం ఏరియా ఆసుపత్రికి అనుబంధంగా ఐటీడీఏ నిర్వహణలో ఉన్న గర్భిణుల వసతి గృహాన్ని ఆమె సందర్శించారు. గర్భిణులకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణుల కోసం వసతి గృహాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వసతి గృహాల్లో గర్భిణులకు భోజన మరియు వసతి సౌలభ్యం తో పాటు వైద్యుల పర్యవేక్షణ అందుబాటులో ఉంటుందని తెలిపారు. గర్భిణులు వారితో వచ్చే సహాయకులకు సైతం భోజన సదుపాయం ఉంటుందన్నారు. శివారు గ్రామాల్లో గర్భిణీలు పురిటి నొప్పులు ప్రారంభమై దశలోని డోలీల మోతలతో ఆసుపత్రికి తీసుకువస్తున్నారని, ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం వసతి గృహాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గర్భిణీలు క్రమంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలని 9 నెలలకు కనీసం ఒక్కసారైనా చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేయించుకోవాలని ఆమె సూచించారు గర్భిణీలు వైద్యుల సూచనలు పాటిస్తూ ప్రసవ సమయానికి 10 రోజులు ముందుగానే ఆసుపత్రికి వచ్చి వైద్యుల సలహా మేరకు వసతిగృహాల్లో చేరాలని ఆమె కోరారు. వసతి గృహ సేవలను గిరిజన గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి అనిల్ పాల్గొన్నారు.



# కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస పూజలు

<u>విశాఖపట్నం, జులై 25, ప్రభాతవార్త</u>


వన్ టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా మొదటి శుక్రవారం అమ్మవారు ముత్యాలచీర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారి మూల విరాట్‌కు తెల్లవారు జామున 5 గంటలకు శుద్ధజలం, పాలు, పెరుగు, తేనె, గంధం, పసుపు, కుంకుమ, వివిధ రకాల పండ్ల రసాలతో సహా 108 ద్రవ్యములతో ప్రత్యేక క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అమ్మవారికి ముత్యాలచీర అలంకరణ, 108 బంగారు పుష్పాలతో నివేదన గావించి భక్తులకు దర్శనం కల్పించినట్లు దేవాలయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో 8వ పేజీలో

**ముత్యాల చీర అలంకరణలో కన్యకాపరమేశ్వరి -250 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజలు**



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం 26, జూలై 2025


# విశాఖ మెట్రో రైల్ టెండర్లు పిలిచిన ఏపీ ప్రభుత్వం




8లో

# శ్రావణమాస పూజలు ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ




<u>విశాఖపట్నం ప్రతినిధి, జూలై 25, ప్రభాతవార్త</u>

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శ్రావణ మాసం పూజా కార్యక్రమాన్ని ఎమ్మె ల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి శ్రావణమాస పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శ్రావణ మాసం ప్రారంభం అయిందని అన్నారు. అమ్మవారి గర్భాలయంలో పసుపు, కుంకుమ, పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం 8వ పేజీలో

# 500 కోట్లతో దేవాలయల పునర్నిర్మాణం

## సింహాద్రినాధుని క్షేత్రంలో దేవాదాయ శాఖ మంత్రి





<u>సింహాచలం, జూలై 25, ప్రభాతవార్త</u>

వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దేవస్థానం శుక్రవారం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. మంత్రి కి దేవస్థాన కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, ఆలయ అధికారులు మరియు దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మంత్రి ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసి, అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేద పండితుల వేద ఆశీర్వచనము పొందారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమగ్ర సమాచారం కోరారు, ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని హామీ ఇచ్చారు. భక్తుల భద్రత, ఆలయ పరిసరాలలో పారిశుధ్యంపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అన్నదాన పథక నాణ్యత, క్యూలైన్ ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలంటూ అధికారులకు సూచనలు చేశారు. ప్రత్యేక పూజల సమయంలో సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, దర్శనంలో 8వ పేజీలో

# మోడీ ప్రభుత్వం పెన్షన్ సవరణలను రద్దు చేయాలి

<u>విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త</u>

కేంద్రంలోని మెఆడీ ప్రభుత్వం పెన్షన్ సవరణ బిల్లుతో పెన్షనర్లకు పెన్షన్ పెంచకుండా ఎగ్గొట్టాలని చూస్తోందని కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ చైర్మన్ రెడ్డి వెంకట్రావు విమర్శించారు పెన్షనర్ల సంఘాల జాతీయ సమన్వయ కమిటీ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఫోరమ్ ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా కన్వీనర్ ఎం చంద్రశేఖర్, చైర్మన్ కె.రామాంజనేయులు ట్రెజరర్ పి బాబూజీ ఆధ్వర్యంలో పెన్షనర్లకు నష్టం చేకూర్చే పెన్షన్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం మానవహారం నిర్వహించారు. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని మెఆడీ బిజెపి ప్రభుత్వం పెన్షనర్లకు పెన్షన్ పెంచకుండా ఎగ్గొట్టాలని చూసో&ందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2025 ఆర్థిక చట్టంలో భాగంగా పెన్షన్ చట్టానికి సవరణలు చేసిందని ఇది పెన్షనర్లను కొత్త పాత అని విభజిస్తుందని తెలిపారు. నూతన పెన్షన్ సవరణ బిల్లు ప్రస్తుత పెన్షనర్లకు నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు. పెన్షన్ 8వ పేజీలో



# భద్రయ్యపేట కిడ్నీ వ్యాధిగ్రస్తులను పరామర్శించిన వైసీపీ ఇన్‌చార్జి చిన్నశ్రీను




8లో

# బ్రిటిష్ సమాధుల స్థలాలు కబ్జా అవాస్తవం

## తప్పుడు వార్తలపై తీవ్ర ఆవేదన



9లో

# గీతంలో ఘనంగా విజేతల దినోత్సవం

## ఎఛీవర్స్ డేలో ఉద్యోగ పత్రాలు అందుకున్న విద్యార్థులు




<u>విశాఖపట్నం ప్రతినిధి, జూలై 25, ప్రభాతవార్త</u>

దేశంలోని ప్రముఖ డీమ్డ్ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా పేరొందిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రికార్డు స్థాయిలో 1507 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంతో పాటు ప్రముఖ విదేశీ విశ్వవిద్యాలయాలలో సహితం ఉన్నత విద్యాభ్యాసానికి ప్రవేశాలు సాధించడంతో ఎఛీవర్స్ డే పేరిట శుక్రవారం విజేతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దాదాపు 300కి పైగా ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు గీతం ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్, ఫార్మశీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఈ ఘనతను సాధించారు. ఇంజనీరింగ్‌లో అత్యధిక వార్షిక వేతనం రూ. 34 లక్షలు కాగా ఎంబిఎలో రూ.11 లక్షల వార్షిక వేతనాన్ని, సైన్స్‌లో రూ.7.3లక్షల వార్షిక వేతనాన్ని, ఫార్మశీలో రూ.4. లక్షల వార్షిక వేతనాన్ని, హ్యూమానిటీస్‌లో రూ.3.6 లక్షల వార్షిక వేతనాన్ని గీతం విద్యార్థులు అందుకున్నారు. ప్రముఖ ఐటి సంస్థ ఎటి అండ్ ఎన్‌టి మానవ వనరుల విభాగం డైరక్టర్ ప్రగతికుమార్ అచంటా ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ కుత్రిమ మేధ వంటివి యువతకు కొత్త సవాళ్ళును అవకాశాలను సృష్టిస్తున్నాయని వాటిని అవకాశాలుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. యువతరం నిత్య విద్యార్థులుగా 8వ పేజీలో

# తిన్నింటి వాసాలు లెక్కపెట్టాడు ..!

**క్రిష్ డైమండ్స్ షో రూమ్ సంస్థకు పంగనామం పెట్టిన సేల్స్ ఎగ్జిక్యూటివ్ -విశాఖలోని జ్యువెలర్స్ షోరూమ్స్‌కు నగల మోడల్స్ చూపించాడనికి హైదరాబాదు నుండి వచ్చిన వైనం -రూ.కోటి పైనే వజ్రాలు, బంగారపు నగలతో పరారీ -ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన ద్వారకా పోలీసులు -రూ. 1,29,48,154.68 కోట్ల నగలు స్వాధీనం -మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీపీ శంఖబ్రత బాగ్చి**




<u>(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)</u>

తిన్నింటి వాసాలు లెక్కపెట్టాడు. పని చేస్తున్న సంస్థకే పంగనామం పెట్టి సుమారు కోటి పైనే విలువజేసే వజ్రాలు, బంగారు నగలను మోసగించి ఎత్తుకెళ్ళాడు.. రంగంలోకి దిగిన ద్వారకా పోలీసులు నగలతో పరారైన మోసగాడితో పాటుగా మరొకరిని అరెస్ట్ చేసారు. శుక్రవారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి వివరాలను తెలియయజేసారు. హైదరాబాద్ బంజారాహిల్స్ క్రిష్ డైమండ్స్ షో రూమ్‌లో బొంగు వంశీ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా 8వ పేజీలో

# మసీదు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



<u>విశాఖపట్నం ప్రతినిధి, జూలై 25, ప్రభాతవార్త</u>

మస్జిద్-ఎ-హజ్రత్ ఉమర్ ఫారూక్ మసీదు నిర్మాణానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శంఖుస్థాపన చేశారు. దక్షిణ నియోజకవర్గం పోలీస్ బ్యారక్స్‌లో నిర్మించబోయే మస్జిద్-ఎ-హజ్రత్ ఉమర్ ఫారూక్ మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్ మొహమ్మద్ సాదిక్ పాల్గొన్నారు. శంకుస్థాపన అనంతరం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులతో మాట్లాడుతూ ముస్లిం సమాజానికి అన్ని విధాలా నా పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. మతసామరస్యంతో పాటు ముస్లిం సమాజ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. అన్ని వర్గాల సమాన అభివృద్ధి కోసం 8వ పేజీలో

# శ్రీశ్రీశ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం

## సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్





సింహాచలం, జూలై 25, ప్రభాతవార్త

వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు ఆలయ మర్యాదలతో వీఎంఆర్‌డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్‌కి ఘన స్వాగతం పలికారు. చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ముందుగా ఆలయంలోని ప్రసిద్ధ కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం, వేద పండితులు నాదస్వర మేళం, వేద మంత్రోచ్చారణ మధ్య స్వామివారి ఆశీర్వచనము అందించారు. చివరగా, ఎంవి ప్రణవ్ గోపాల్‌ని శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం



ఆరిలోవ, జూలై 25, ప్రభాతవార్త

ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించు కొని శుక్రవారం వైజాగ్‌లో ఫెర్టి 9 ఫెర్టిలిటీ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్యాధునిక ఏ 1 ఆధారిత ఎనలైజర్, లైన్స్ క్ ఎక్స్ 12 ప్రోను పరిచయం చేస్తూ సంస్థ సంతానోత్పత్తి సంరక్షణ రంగంలో తన నూతన దిశను ప్రకటించింది. ఈ ఆవిష్కరణతో సంస్థ ఆంధ్ర, తెలంగాణలోని అన్ని కేంద్రాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేసిన తొలి ఐవిఎఫ్ చేయిన్ గా నిలిచిందని, ఫెర్టి 9 సహాయంతో గర్భధారణకు చేరుకొని విజయవంతంగా బిడ్డలను పొందిన జంటలు ఈ వేడుకల్లో పాల్గొని తమ ప్రయాణాన్ని పంచుకుంటూ ఆశను పునర్జీవింపజేసే తమ సొంత కథలను అందించారు. టుగెదర్ ఇన్ ఐవిఎఫ్ ప్రచారానికి అనుగుణంగా ఫెర్టి9 పరిమిత కాలం కోసం జంటలకు ప్రత్యేక సంతానోత్పత్తి అంచనా ప్యాకేజీని 599 అందిస్తుందని ఇందులో సంతానోత్పత్తి సూపర్ స్పెషలిస్ట్ తో సంప్రదింపులు, అల్ట్రాసౌండ్, ఏఎంహెచ్ టెస్టు, వీర్య పరీక్షలు చేర్చబడతాయన్నారు.

## 11వ వార్డులో 'సుపరిపాలన తొలి అడుగు'

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు



ఆరిలోవ, జూలై 25, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం పరిధిలో గల 11వ వార్డు గాంధీనగర్‌లో శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా, పేదలకు అండగా సుపరిపాలన అందిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, ఉచిత గ్యాస్, పెన్షన్లు, టిడ్కో ఇల్లు అర్హులకై అందుతున్నాయా.. లేవా అని అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, వార్డ్ ఇంచార్జ్ రాగతి అచ్యుతరావు, వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, క్యాటరింగ్ రాజు, పేపర్ నాయుడు, మూదీ అప్పారావు, రంగుల మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి

గాజువాక,జూలై 25,ప్రభాతావార్త




మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించ దానికి టెక్నాలజీని వినియోగించుకోవాలని జె.ఎన్. టి.యు. విజయనగరం రిజిస్ట్రార్ ఆచార్య జి.జయ సుమ అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రెషర్స్ డే, సెయింట్ ఆన్స్ ఫెస్ట్ సాంస్కృతికోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ- ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధస్సును మహిళలు తమ రక్షణకు, సాధికారతకు సాధనంగా వినియోగించుకోవాలని అన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్.) కె.సంజీవరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, వాటిని సాకారం చేసుకోవడానికి నిరంతరం శ్రమించాలని అన్నారు. సమావేశంలో భాగంగా సీనియర్ విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. సెయింట్ ఆన్స్ ఫెస్ట్ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలోని విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ గసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ కేస్లిన్,ఇతర యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## మూడేళ్ల బాలికపై అత్యాచారం -నేరస్తుడికి 20 ఏళ్ల జైలు శిక్ష



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మూడేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నేరస్తుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ నగరంలోని పోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి వి.మంగాకుమారి శుక్రవారం తీర్పునిచ్చారు. నిందితుడు బాలికకు రూ.75 వేల జరిమానా చెల్లించాలని అలాగే మరో రూ.25 వేల రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాలని న్యాయమూర్తి తమ తీర్పులో స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని కూడా న్యాయమూర్తి పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తిన రాజశేఖర్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు కుర్ర రంజిత్ కుమార్ (17) ఉమ్మడి విశాఖ జిల్లా పెదబయలు మండలం చిన్న వీధి గ్రామానికి చెందినవాడు. బాలిక వయస్సు కేవలం మూడేళ్లు. 2020 అక్టోబర్ 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటల సమయంలో చుట్టుపక్కల ఎవరూ లేని పరిస్థితిలో రంజిత్ కుమార్ బాలికను అపహరించి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తండ్రి కృష్ణారావు ఫిర్యాదు మేరకు పాడేరు డిఎస్పీ కేసు నమోదు చేసి నిందితునిపై భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 376 ఏబి, 161(3), ఫోక్సో చట్టం సెక్షన్ 5,6 కింద కేసు నమోదు చేసి నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. కేసు కీలకంగా మారడంతో బాలికను వైద్య పరీక్షలు నిర్వహించి చాలా రోజులు వైద్యుల పర్యవేక్షణ లో ఉంచారు. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బీవీ రాజ్‌కుమార్ కేసును దర్యాప్తు చేసి సాక్షులను కోర్టులో హాజరుపరిచారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.

## భారత్ - యూకే ఎఫ్టిఏ మేక్ ఇన్ ఇండియాకు కొత్త శకం కానుంది

ఆరిలోవ, జూలై 25 ,ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక బ్రిటన్ పర్యటన సందర్భంగా భారత్- యూకే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం పై సంతకం చేయడానికి టీవీఎస్ మోటార్ కంపెనీ స్వాగతించింది. ఈ ప్రతిష్ఠాత్మక ఒప్పందం 2030 నాటికి దైవ పాక్షిక వాణిజ్యాన్ని 60 బిలియన్ డాలర్ నుండి 120 బిలియన్ డాలర్లకు చేస్తుందని భావిస్తున్నారు. ఇది ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్య సాకారంలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలవనుంది. ఈ సందర్భంగా టీవీఎస్ మోటార్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యం. భారతదేశాన్ని ప్రపంచ తయారీ డిజైన్ శక్తి కేంద్రంగా మార్చాలని ఆయన అంచంచలమైన నిబంధత తమకు ఎంతో ప్రేరణ నిచ్చిందన్నారు. ఇండియా యూకే స్వేచ్ఛ వాణిజ్యంపై సంతకం చేయడం ఒక కీలకమైన క్షణం అన్నారు. ఈ ఏడాది కొత్త నార్టెన్ వాహనాలను విడుదల చేయనున్న సమయంలో ఇది జరగడం తమకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## గంజాయి కలిగిన నలుగురు అరెస్ట్ -మూడు కేజీల గంజాయి స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గంజాయి విక్రయాలు రవాణాపై విశాఖ నగర పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టి నేరస్తుల తాట తీస్తున్నారు. తాజాగా గంజాయి కలిగిన నలుగురిని ఆరిలోవ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధి విశాఖ వ్యాలీ స్కూల్ పక్కన ఉన్న నీలగిరి పొదల్లో కొందరు వ్యక్తులు గంజాయి కార్యకలాపాలు సాగిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆరిలోవ ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ఉత్తర్వుల మేరకు ఎస్సై సిహెచ్ రామదాసు అతని సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని గంజాయి కలిగిన దాడిశెట్టి గిరిధర్ (26), పండగ ప్రేమ్ కుమార్(34),బూసి నరేష్ కుమార్ (36), దేగల సన్నీబాబు (27)లను అదుపులోని తీసుకొని వారి నుండి మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్ -రూ.20,120 వేలు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



బహిరంగంగా పేకాటాడుతున్న జూదరులను పెందుర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. పెందుర్తి సిఐ కె.వి.సతీష్ కుమార్‌కి శుక్రవారం అందిన సమాచారం మేరకు సుజాత్‌నగర్ సీ2 జోన్ చివరనున్న బహిరంగ ప్రదేశాన్ని తనిఖీ చేశారు. అక్కడ పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి బెట్టింగ్‌కు ఉపయోగించిన రూ.20,120లు నగదు, 52 పేక ముక్కలును స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రజలు తమ ప్రాంతాల్లో జరిగే అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని పెందుర్తి పోలీసులు విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం సిటీ పోలీసులు ప్రజల సహకారంతో చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు.

## నమ్మకద్రోహానికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్

### ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలి.. విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు కెకె రాజు

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోఆజకవర్గంలో వార్డు స్థాయిలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమం 44వ వార్డు సాధిఖాన కళ్యాణ మండ పంలో 44వ వార్డు కార్పొరేటర్ బాణాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు కెకె రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టడంలో చంద్రబాబు నాయుడుకి 40ఏళ్ల అనుభవం ఉందన్నారు. అదే అనుభవంతో ప్రజలకు సూపర్ సిక్స్ హామీలు పెట్టి సుమారు ఏడాదిన్నర గడిచినప్పటికి ఒక్క హామీ కూడా పూర్తిస్థాయి అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. సంచలనాత్మక నిర్ణయాలతో నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యా వైద్యాన్ని పేదలకు చేరవేసిన ఘనత నాడు దివంగత డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి , తర్వత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దే అని అన్నారు. కరోనా విపత్కర సమయాల్లో కూడా జిడిపి రేటును దిగువు కాకుండా జగన్మోహన్‌రెడ్డి ఆలోచన విధానంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపించారన్నారు. అనంతరం ఎన్నికల్లో కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలను చంద్రబాబు వీడియోఆ రూపంలో వివరించి, కూటమి ప్రభుత్వం అమలకాని హామీలు ఇచ్చిన బాబు షూరిటీ మెఆసం గ్యారంటీ పేరుతో ఉన్నకరపత్రాన్ని ఆవిష్కరించారు. 44వ వార్డు అధ్యక్షుడు హబీబ్ యువజన విభాగం నాయుకుడు బాణాల తరుణ్‌కుమార్, నాయకులు బాక్స్ వెంకటరావు, మహాదాస్యం గోపి బాథ శ్రీనివాస్ పిడుగు వెంకటరమణ కోలా వెంకట్ ముత్యాలు ప్రకాష్, సీనియర్ నాయుకులు దుప్పలపూడి శ్రీను, బోగవల్లి గోవింద్, జక్కంపూడి సత్యనారాయణ బూత్ సభ్యులు, కన్వీనర్లు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

### 14 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్ -రూ.48,620 వేలు స్వాధీనం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర టాస్క్ ఫోర్స్ పోలీసులు నేరస్తులను పురుగులు పెట్టిస్తున్నారు. జూదరుల భరతం పడుతున్నారు. తాజాగా పెందుర్తి, గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలలో పేకాట స్థావరాలపై మెరుపు దాడులు చేశారు. టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందిన సమాచారం మేరకు సీఐలు భాస్కరరావు, అప్పల నాయుడు ఆదేశాల మేరకు ఎస్సై భరత్ కుమార్ రాజు తమ సిబ్బందితో కలిసి శుక్రవారం ఆయా స్థావరాలపై దాడులు చేశారు. ఈ మేరకు సుజాతనగర్ ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఏడుగురని అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రూ.20,120లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే గోపాలపట్నం ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఏడుగురని అదుపులోని తీసుకున్నారు. వారి నుండి రూ. 28,500లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం నేరస్తులు 14 మందినీ అలాగే స్వాధీనం పరుచుకున్న మొత్తం నగదు రూ.48,620 వేలు పెందుర్తి, గోపాలపట్నం పోలీసులకు అప్పగించారు.

## అర్హులకు ఇళ్ల పట్టాలు, పెన్షన్లు అందిస్తాం : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త



అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాలను అందిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. జీవీఎంసీ 4వ వార్డు జేవీ అగ్రహారంలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇళ్లు లేని పేదలు స్థానికంగా ఎక్కువ ఉన్నామని ఇళ్ల పట్టాల కోసం ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు పట్టణ ప్రాంతాల్లో 2సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజల ఆశలు ఆకాంక్షలకు తగ్గట్టు ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం రూ.77లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. 4వ వార్డులో 77.55లక్షలతో ప్రతిపాధించిన రోడ్లు డ్రెయిన్లు కె నగరం పాలెం నరసింహనగర్‌లలోని కళ్యాణ మండపాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు ఎమ్మార్వో రామారావు, పార్టీ నాయకులు పాసి త్రినాధరావు, గరికిన కింగ్ చీపిల్లి శ్రీనివాసరావు, పాసి నరసింగరావు, శీరపు రమణ, రాము, అప్పలనాయుడు, రాజేంద్రప్రసాద్, అనీల్ ప్రసాద్ సంజీవ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ఘనంగా విజేతల దినోత్సవం

7వ తరువాయి ..

ఉంటూ కాలానుగుణంగా నైపుణ్యాలను అవగాహన చేసుకుంటూ ఎదగాలని పిలుపునిచ్చారు. గీతం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా విద్యార్థులు సవాళ్లను సమర్థంగా ఎదుర్కొని సామర్థ్యాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులను ఉద్యోగస్తులుగా ఏటా అందిస్తున్న ఘనత గీతం విశ్వవిద్యాలయందేనని ఆయన పేర్కొన్నారు. గీతం విద్యార్థులకు కురసెరా ఆన్‌లైన్ కోర్సులను అధనంగా అభ్యసించే వీలు కల్పించామని తద్వారా ఉద్యోగ అవకాశాలు మరింతగా మెరుగుపడ్డాయన్నారు. వివిధ పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా కోర్సులను రూపొందిస్తున్నామని తెలిపారు. గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతున్నామని, విద్యార్థులను దేశం గర్వించే మానవ వనరులుగా తీర్చిదిద్దటం తమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. గీతం విద్యార్థులలో స్టార్టప్‌ల ఏర్పాటు దిశగా ప్రోత్సహించడానికి వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ఏర్పాటు చేశామని వెల్లడిరచారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ వంశీకిరణ్ సోమయాజుల మాట్లాడుతూ గీతం విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ డవలప్‌మెంట్ ఇంజనీర్, అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, ప్రోడక్ట్ డవలప్ మెంట్ ఇంజనీర్, సైంటిస్ట్ వంటి ఉద్యోగాలతో పాటు బిజినెస్ డవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్, టాక్స్ అసోసియేట్, మేనేజ్‌మెంట్ ట్రైనీ వంటి ఉద్యోగాలు లభించాయని సైన్స్ మరియు ఫార్మశీ విద్యార్థులు ప్రముఖ సంస్థలలో రీసెర్చి అండ్ డవలప్‌మెంట్ విభాగాలకు ఎంపిక అయ్యారని తెలిపారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అధిపతి కె.వి.ఉమాదేవి, గీతం వివిధ విభాగాల డీన్‌లు, విభాగ అధిపతులు, పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు గీతం ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ విభాగం కృషికి ధన్యవాదాలు తెలి పారు.అషిత పాల్ : గీతంలో స్కూల్ ఆఫ్ సైన్స్‌లో బిసిఎ పూర్తిచేసి ఫెడరల్ బ్యాంక్ లో ఉద్యోగం లభించింది. సంవత్సరానికి రూ.7.35 లక్షల వార్షిక వేతనంతో రావడం పట్ల ఆనందంగా ఉంది. 2. నమిత నేరల్ల: బిటెక్ కంప్యూటర్ సైన్స్ పూర్తిచేసిన వెంటనే జే.పి.మోర్గాన్ కంపెనీలో సంవత్సరానికి రూ.19.75 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం లభించింది. గీతంలో ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగపడింది. ఐ.లక్ష్మిఅసిరత : బిటెక్ కంప్యూటర్ సైన్స్ పూర్తిచేశాక ప్రముఖ డెలాయిట్ లో ఉద్యోగం వచ్చింది. సంవత్సరానికి రూ. 8.లక్షల వార్షిక వేతనంతో లభించడం ఆనందంగా ఉంది. కె.ప్రణయ్ : గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో ఎమ్మెస్సీ డేటా సైన్స్ పూర్తి చేశాక ప్రముఖ టి.సి.ఎస్. సంస్థలో ఐటి ఉద్యోగం లభించింది. సంత్సరానికి రూ. 7.35 లక్షల వార్షిక వేతనంతో లభించడం ఆనందంగా ఉంది.

## సింహాద్రినాధుని క్షేత్రంలో దేవాదాయ శాఖ మంత్రి

7వ తరువాయి ..

సౌలభ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. భక్తుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ఆలయ ఆస్తుల పరిరక్షణకు సంబంధించి ఖచ్చితమైన నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానంతో ఆలయ అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని మంత్రి ప్రస్తావించారు. ఆలయ సేవలో ఉన్న సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, దేవాలయాల భద్రత కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఉత్సవాల సమయంలో భద్రత పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐవిఆర్ఎస్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత దేవాలయాల్లో పరిస్థితులు మెరుగుపడుతున్నాయ అని, గిరి ప్రదక్షిణ ఘనంగా జరిగింది అన్నారు. దేవాలయాల్లో ఉన్నత ప్రమాణాలు నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని దేవాదాయ శాఖ కమిషనర్ పరిధిలోని ఆలయ పాలకవర్గాల నియామక ప్రక్రియ ప్రారంభమైంది" అని మంత్రి స్పష్టంచేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలోని దేవాలయాల్లో 500 కోట్ల రూపాయల వ్యయంతో పునర్నిర్మాణ పనులు చేపట్టామని, ఆలయ పరిమాణం బట్టి కాలాన్ని నిర్ణయించి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. దేవాలయాలకు పాలక మండల నియామకం ప్రారంభించమన్నారు. కొన్ని దేవాలయాల్లో ఇంకా పాత మండల కొనసాగుతున్నాయి. వాటిని తొలగించి కొత్త పాలకవర్గాలను నియమిస్తామని స్పష్టం చేశారు. ధూప, దీప నైవేద్యాలు కింద 10 వేల రూపాయలు చొప్పున ఇప్పటికే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉత్సవాలు జరిగే ఆలయాలకు ముందుగానే ప్రత్యేకమైన టీం పంపించి భద్రతా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సింహగిరి ప్రదక్షణ చాలా బాగా జరిగిందని భవిష్యత్తులోగిరి ప్రదక్షణకు ప్రత్యేకమైన స్థానం కల్పించేలా చర్యలు తీసుకుంటామని, దేవాలయాల్లో జరిగే ప్రధాన ఉత్సవాలన్నీ రాష్ట్ర పండగలేనని అన్నారు. క్యాడర్ స్ట్రాంగ్ సర్వీస్ రూల్స్ ని పరిగణలోకి ఖాళీలను భర్తీ చేస్తూ దేవాలయాలకు స్వాసత ఈఓ లను నియామకం చేయడం జరుగుతుంది అని అన్నారు. ఇప్పటికే కమిషనర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు ధార్మిక పరిషత్ ద్వారా ఈవోల నియామకం ప్రక్రియ జరిపించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖలో ఎన్ఎమ్ఆర్ ఉద్యోగలు ఉన్నారని వారిని క్రమబద్ధీకరించాలంటే ప్రభుత్వంలో కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయ అని దాటవేశారు. పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం అవుతుందని 12149 నిర్మాణాల క్రమబద్ధీకరణ జరుగుతుందని మంత్రి వెల్లడించారు.

### మంత్రికి అర్చక పెద్దల విజ్ఞాపన

ప్రధాన ఉత్సవాల కోసం సింహాద్రి నాథుడు కొండ దిగివకు వెళ్లే మార్గాన్ని సుగమం చేయాలని సింహాచలం దేవాలయ వైదిక పెద్దలు దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డికి విజ్ఞాపన చేశారు. రానున్న విజయదశమి సందర్భంగా కొండ దిగువ ప్రత్యేక ఉత్సవం నిర్వహించవలసి ఉందని ఈ మేరకు అధికారులు మూసివేసిన మార్గంలో మెట్ల నిర్మాణం చేయవలసి ఉందని అర్చక పెద్దలు మంత్రి దృష్టికి తీసికొని వెళ్లారు. సాంకేతకమైన పరమైన అడ్డంకులను వీలైనంత త్వరగా తొలగించి స్వామివారి ఉత్సవానికి తీసుకొని వెళ్లలా చొరవ తీసుకోవాలని అర్చక పెద్దలు మంత్రిని కోరారు. అర్చక పెద్దల వినతిపై స్పందించన మంత్రి అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అదేవిదంగా 332 జీవో సవరించాలి అని మంత్రిని కోరారు.

## తిన్నింటి వాసాలు లెక్కపెట్టాడు ..!

7వ తరువాయి ..

పని చేస్తున్నాడు. అదే షోరూంలో ఆరు నెలల క్రితం ముదపాక జేజి అనే వ్యక్తి కూడా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా చేరాడు. వీళ్లిద్దరూ షోరూంలో తయారైన డైమండ్ ఆభరణాలను విశాఖపట్నంలో ఉన్న వివిధ గోల్డ్ షాపులకు తీసుకుని వెళ్లి మోడల్స్ చూపించి వస్తుంటారు. గతంలో విశాఖ వచ్చి లలిత జ్యువెలర్స్ ఎదురుగా ఉన్న సాయి శ్రీనివాస్ రెసిడెన్సీలో బస చేసి వివిధ షాపుల్లో డైమండ్ ఆభరణాలను చూపించి వెళ్లారు. ఈ నెల 2న మేనేజింగ్ డైరెక్టర్ అనూప్ అగర్వాల్ రూ. 1,29,48,154.68 కోట్ల విలువజేసే 900.695 గ్రాముల 18 క్యారెట్స్ బంగారము, డైమండ్‌తో తయారు చేసిన ఆభరణాలను సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ బొంగు వంశీ, ముదపాక జేజిలకు ఇచ్చి విశాఖలో ఉన్న హీరాపన్న, కామేశ్వరి, శామ్, వైశ్యరాజు జ్యువెలర్స్ షో రూమ్స్‌కి వెళ్లి డైమండ్ ఆభరణాల మోడల్స్ చూపించి తీసుకురావాలని చెప్పారు. ఈ మేరకు వారిద్దరూ ఈ నెల 3న విశాఖకు చేరుకొని తరచుగా బస చేసే సాయి శ్రీనివాస రెసిడెన్సీ, రూమ్ నెంబర్ 38లో దిగారు. ఆ రోజు మధ్యాహ్నం ఆభరణాలను హీరాపన్న జువెలర్స్, కామేశ్వరి జువేల్లెర్స్, వైశ్య రాజు జ్యువెలర్స్ షోరూమ్‌కి వెళ్లి మోడల్స్‌ను చూపించారు. తర్వాత రాత్రి 8:50 గంటలకు హొటల్ రూమ్‌కు చేరుకొన్నారు. ఇద్దరూ కలిసి ఆభరణాలతో ఉన్న బ్యాగును రూములో ఉన్న కబోర్డ్‌లో పెట్టి నిద్రించారు. మరుసటి రోజు ఉదయం 4 గంటల సమయంలో ముదపాక జేజి నిద్రిస్తున్న వంశీని లేపి వాకింగ్ కి వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళాడు. తర్వాత వంశీ నిద్రలేచి చూసేసరికి జేజీ తో పాటుగా బంగారు నగల బ్యాగు కనపడనట్టు గుర్తించారు. వెంటనే హొటల్ సీసీ టీవీ ఫుటేజ్‌లను పరిశీలించగా జేజి వాకింగ్ నుండి వచ్చి నగల బ్యాగుతో పరారైనట్టు గుర్తించాడు. అనంతరం ఈ విషయాన్నీ హెచ్ఆర్‌కు తెలియజేసి ద్వారక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసాడు. ద్వారకా సీఐ ఉమాకాంత్ నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సమయంలో నేరస్తుల సమాచారం అందుకున్న పోలీసులు శుక్రవారం ఉదయం 7:30 గంటల సమయంలో రైల్వే న్యూ కాలనీ నుండి తాటి చెట్ల పాలెం వెళ్లే రోడ్లో రైల్వే గ్రౌండ్ వెనుకన ఉన్న సింహగిరి రైల్వే కాలనీ వెస్ట్ వాటర్ సప్లై ఇన్స్టాలేషన్ వెల్ త్రి పక్కన ఉన్న రైల్వే ట్రాక్ నెంబర్ 2 దగ్గర ముదపాక జేజి తో పాటుగా ఆకుల సత్యనారాయణ లను అదుపులోకి తీసుకొన్నారు. వారి నుండి బంగారు, వజ్రాలు కలిగిన బ్యాగును స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సమావేశంలో డీసీపీ-1 అజిత వేజెండ్ల, ద్వారకా ఏసీపీ అన్నపు నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో ..

7వ తరువాయి ..

మహిళలు సామూహిక లలితాసహస్రనామ పారాయణం చేసిన పిదప దేవస్థాన ఆస్థాన పురోహితులు ఆర్.బి.బి.కుమారశర్మ నేతృత్వంలో సుమారు 250 మంది మహిళలచే సామూహిక కుంకుమపూజలు నిర్వహించినట్లు శ్రావణమాస ఉత్సవ కార్యనిర్వాహక సభ్యులు కడిమిశెట్టి దంతేశ్వరి, పాలూరి స్వర్ణలత, పూసర్ల అనిత, దేవాలయ మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు బాదం నాగ వెంకట కమలశ్రీ సహాయకార్యదర్శి కట్టమూరి ప్రసన్న తెలిపారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు, సామూహిక పూజలు చేసిన మహిళలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు దేవస్థాన సంఘ కోశాధికారి దోమ వెంకట బాలాజీ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ ప్రసాద వితరణ జేశారు.

## మసీదు నిర్మాణానికి..

7వ తరువాయి ..

ఎమ్మెల్యే చూపిస్తున్న శ్రద్ధకు ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షుడు మొహమ్మద్ సలీం, ఇమామ్ ముఫ్తీ ఉర్ రెహ్మాన్ తో పాటు జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి, స్థానిక జనసేన వార్డు అధ్యక్షురాలు, స్టేట్ ఆర్యవైశ్య డైరెక్టర్ రూప, బీజేపీ అధ్యక్షులు విశ్వేశ్వర రావు, కూటమి నేతలు సతీష్, రాజేష్, చందు, నాని, సత్తిబాబు, వెంకటేష్, త్రినాద్, గుణ, కూటమి 31 వార్డు ఇంచార్జి డాక్టర్ మర్రివేముల శ్రీనివాస్, ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## విశాఖ మెట్రో రైల్ టెండర్లు పిలిచిన ఏపీ ప్రభుత్వం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 25, ప్రభాతవార్త

విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు కు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. విశాఖలో 3 కారిడార్లలో 46.23 కిలోమీటర్లకు రూ.11,498 కోట్లతో విశాఖ మెట్రో రైల్ టెండర్లు ఆహ్వానించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 34 కి.మీ. మొదటి కారిడార్, గురుద్వారా నుంచి ఓల్డ్ పోస్టాఫీస్ వరకు 5 కి.మీ. రెండో కారిడార్, తాడిచెట్లపాలెం నుంచి చినవాల్తేర్ వరకు 7 కి.మీ. మూడో కారిడార్లు నిర్మించాల్సి ఉంది. మూడు కారిడార్లలో 42 స్టేషన్లు నిర్మాణం చేయాలని ఏఎంఆర్సీ పేర్కొంది. మూడేళ్ల కాలపరిమితిలో నిర్మాణం పూర్తి చేయాలని టెండర్ షెడ్యూల్ లో పేర్కొనడం జరిగింది.

## భద్రయ్యపేట కిడ్నీ వ్యాధిగ్రస్తులను ..

పద్మనాభం, జూలై 25, ప్రభాతవార్త

మండలంలో భద్రయ్యపేట గ్రామంలో కిడ్నీ వ్యాధి బారిన పడిన బాధితులను శుక్రవారం భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇనచార్జి మజ్జి చిన్న శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న ప్రభుత్వ వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి వైద్యాధికారులతో మాట్లాడి వ్యాధి లక్షణాలను, తీవ్రతను బాధితులకి అందించే వైద్య చికిత్సలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైద్య చికిత్సలు చేయించుకోవడానికి సహకరించాలని అన్నారు. బాధితులకు వ్యాధి నయమయ్యే వరకు తమ పార్టీ ప్రభుత్వంతో పోరాడుతుందని అన్నారు. బాధితులకు వైసీపీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, ఉప సర్పంచ్ ఎస్ ఆదిబాబు, నాయకులు బంగారప్పడు,ఈశ్వరరావు, అప్పారావు, భీమిలి వైస్ ఎం ఎం బి.బంగారునాయుడు, పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, DANALA PAVANI SHANTHI W/O DANALA NOOKARAJU previously called DHALANA SHANTHI R/O 17-22-3, MIDA RELLI VEEDHI, MAHARANIPETA, VIZAG now changed my name from DHALANA SHANTHI to DANALA PAVANI SHANTHI Henceforth I will be called as **DANALA PAVANI SHANTHI** for all purposes.
(Ro.No.15885)

★ I, SHAIKH SALIM S/O SHAIKH MOULALI, previously called SHAIKH SALEEM R/O 1-152/4, MASJID - E - HEERA, VEDHULLANARAVA, VIZAG now changed my name from SHAIKH SALEEM to SHAIKH SALIM Henceforth I will be called as **SHAIKH SALIM** for all purposes.
(Ro.No.15992)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఏసీపీ పృథ్వి తేజాను కలిసిన మాధవ యువజన సమాజం సభ్యులు



మాధవధార, జూలై 25, ప్రభాతవార్త

విశాఖ వెస్ట్ ఏసీపీ పృథ్వి తేజాను మాధవ యువ జన సమాజం సభ్యులు, జీవీఎంసీ 50వ వార్డు టీడీపీ అధ్యక్షులు, విశాఖ జిల్లా టీడీపీ పార్లమెంటరి నియోజకవర్గం అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ శుక్రవారం ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల మాధవధారలో జరిగిన గ్రామ దేవతల పండుగల నేపథ్యంలో భక్తులకు, గ్రామస్తులకు, ట్రాఫిక్ ఇబ్బందులు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ వారు అందించిన సేవలకు గాను అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు.

## భక్తులతో కలకలలాడిన మద్దిగ్రామ సాగదుర్గ ఆలయం

పద్మనాభం, జూలై 25, ప్రభాతవార్త



శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా మండలంలో మద్దిగ్రామంలో ఉన్న సాగరదుర్గ ఆలయం శుక్రవారం భక్తులతో కలకలలాడింది. అయితే ముందుగా ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని పూలమాలు, పట్టుచీరలతో అందంగా అలంకరించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బుగత సత్యన్నారాయణ, సన్యాసమ్మ దంపతులు అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసారు. తరువాత భక్తులు విశేష పూజలు చేసారు. అయితే శ్రావణమాసం ప్రారంభంలో మొదటి రోజు శుక్రవారం కావడంతో భక్తులతో అమ్మవారి ఆలయాలు కలకలలాడాయి.

## భద్రయ్యపేట కిడ్నీ వ్యాధిగ్రస్తులను పరామర్శిమచిన వైసీపీ ఇనచార్జి చిన్నశ్రీను



పద్మనాభం, జూలై 25, ప్రభాతవార్త

మండలంలో భద్రయ్యపేట గ్రామంలో కిడ్నీ వ్యాధి బారిన పడిన బాధితులను శుక్రవారం భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇనచార్జి మజ్జి చిన్న శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న ప్రభుత్వ వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి వైద్యాధికారులతో మాట్లాడి వ్యాధి లక్షణాలను, తీవ్రతను బాధితులకి అందించే వైద్య చికిత్సలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైద్య చికిత్సలు చేయించుకోవడానికి సహకరించాలని అన్నారు. బాధితులకు వ్యాధి నయమయ్యే వరకు తమ పార్టీ ప్రభుత్వంతో పోరాడుతుందని అన్నారు. బాధితులకు వైసీపీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, ఉప సర్పంచ్ ఎస్ ఆదిబాబు, నాయకులు బంగారప్పడు, ఈశ్వరరావు, అప్పారావు, భీమిలి వైస్ ఎం ఎం బి.బంగారునాయుడు, పాల్గొన్నారు.

## ఏపీలో తొలిసారిగా కృత్రిమ లిగమెంట్‌తో శస్త్రచికిత్స

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

యుక్తవయసులో పడిపోయినప్పుడు, ఆటలు ఆడేటప్పుడు మోకాలికి గాయాలు అవుతుంటాయి. అలాంటప్పుడు యాంటీరియర్ క్రూషియేట్ లిగమెంట్ (ఏసీఎల్) తెగిపోవడం సాధారణం. ఇంతకాలం వీటికి రోగుల శరీరం లోంచే కండరాలు తీసుకుని వాటితో ఆటోగ్రాఫ్ట్ తయారుచేసి అమర్చేవారు. ఇది దీర్ఘకాలం పాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనిచేసేది. అయితే.. ఇందులోనూ కొన్ని సమస్యలు ఉన్నాయి. వాటిని అధిగమించేందుకు ఎప్పటికప్పుడు సరికొత్త పద్ధతులు వస్తున్నాయి. విశాఖపట్నానికి చెందిన 28 ఏళ్ల యువతి, ఆమె ఒకసారి ప్రమాదవశాత్తు పడిపోవడంతో మోకాలికి గాయమైంది. నడవలేక ఇబ్బంది పడుతుండడంతో ఆమెను సీతమ్మధారలోని కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ ఆమెకు చికిత్స చేసిన కన్సల్టెంట్ ఆర్థోపెడిషియన్, ఆర్థోస్కోపిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. "ఆమె విషయంలో మాకు మూడు రకాల సమస్యలు ఉన్నాయి. ఒకటి మహిళ కావడం, మరొకటి చిన్నగా ఉండడం, ఇంకొకటి.. ఊబకాయం. ఈ సమస్యల వల్ల ఆమెకు సాధారణ పద్ధతిలో ఆర్థ్రోస్కోపీ చేసి ఆటోగ్రాఫ్టింగ్ చేసినా కొద్దికాలం తర్వాత మళ్లీ ఆమెకు సమస్య వచ్చే ప్రమాదం ఉంటుంది. ఒకటి కంటే ఎక్కువ జాయింట్లలో గానీ, ఒకేచోట ఎక్కువ లిగమెంట్లకు గానీ గాయాలు అయినప్పుడు కూడా ఈ కృత్రిమ గ్రాఫ్టులు బాగా ఉపయోగపడతాయి.

## 69వ వార్డులో మంజూరైన అభివృద్ధి పనులు

### ప్రారంభానికి చొరవ తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్‌కు వినతి

గాజువాక,జులై 25,ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డులో మంజూరైన పలు అభివృద్ధిపనులు త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌కు 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ వార్డులో రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాళ్ళ మొదలైన అభివృద్ధి పనులు గత జీవీఎంసీ కమిషనర్ మంజూరు చేసిన ఇంజనీరింగ్ అధికారులు ఇంతవరకు ప్రారంభించ లేదన్నారు. ఒప్పంద కాలం కూడా పూర్తయినప్పటికీ శాఖ అధికారులు ఈ విషయాన్ని పరిశీలించడం లేదు. 2024-25 కాలానికి వార్డులో మొత్తం 30 వేర్వేరు అభివృద్ధి పనులు మంజూరు చేయబడ్డాయి. వీటిలో 1 పని టెండర్ దశలో ఉండి, మిగిలిన 29 పనులు టెండర్ వేయబడ్డాయి. కాంట్రాక్టర్లకు కూడా కేటాయించబడ్డాయి, కానీ ఏ పని కూడా ప్రారంభించబడలేదు. డిపార్ట్‌మెంటల్ అధికారిని చాలాసార్లు అభ్యర్థించాను. జోనల్ ఎస్ఈని పదేపదే అభ్యర్థించిన తర్వాత కూడా ఈ విషయంలో స్పందన లేదు. కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించి, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించాలని కోరుతూ జీవీఎంసి కమిషనర్‌కు వినతి పత్రం అందజేసినట్లు కాకి గోవిందరెడ్డి తెలిపారు.

## పద్మనాభం వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో పిల్లలకి పుస్తకాలు పంపిణీ



పద్మనాభం, జూలై 25, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శుక్రవారం తగరపువలసకి చెందిన కట్లమూరు విజయకుమార్, భార్య సరస్వతి దంపతులు పిల్లలకు నోటు పుస్తకాలు, కలంలు, ఇతర సామాగ్రి అందజేసారు. ముందుగా అమ్మవారికి అర్చకులు అభిషేకాలు చేసారు. అనంతరం వారు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు చేసారు. ఈ సందర్భంగా దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## కంచరపాలెం పీఎస్‌కు మరో ఇద్దరు ఇన్‌చార్జి ఎస్ఐలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



కంచరపాలెం పోలీస్ స్టేషన్‌కు మరో ఇద్దరు ఇన్‌చార్జి ఎస్ఐలు బాధ్యతలు స్వీకరించున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి మేరంగి అరుణ, విజయనగరం నుంచి సనపల అజయ కుమార్ అనే ఇద్దరు అధికారులు ఈ స్టేషన్‌కు నియమిస్తూ డీఐజీ గోపీనాథ్ జెట్టి ఆదేశాలు జారీ చేశారు. 2024-2025బ్యాచ్‌కు చెందిన వీరిద్దరూ ప్రొబేషన్‌లో ఇన్‌చార్జ్ విధులు నిర్వహించనున్నారు. అక్టోబర్ వరకు ఇక్కడే ఉంటారని సిబ్బంది తెలిపారు.

## ప్రత్యేక అలంకరణలో ఉమాదేవి అమ్మవారు



జగదాంబ జూలై 25 ప్రభాతవార్త

రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయం ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమాదేవి అమ్మవారికి శ్రావణమాస మొదటి శుక్రవారం సందర్భంగా కనకాంబరాలు జాజులు పూలమాలలతో అమ్మవారిని స్వర్ణాంగ సుందరంగా అలంకరించారు. పువ్వులతో అమ్మవారికి చేసిన వీరకట్లు అలంకారం ప్రత్యేకతను సంతరించుకుంది. ఆలయ అర్చకులు జి భార్గవ శర్మ సాంప్రదాయ రీతిలో కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సన్నిధిలో మహిళలు సాముహికంగా శ్రీ లలితా సహస్రనామం పారాయణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో జివి రమాభాయి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, ఆలయ సిబ్బంది మద్దాల రెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికీ అర్చన చేసిన కుంకుమ తీర్థ ప్రసాదములు అందజేశారు.

## న్యాయం చేయండి.. ప్రభుత్వమే ఆదుకోవాలి



విశాఖపట్నం జులై 25 ప్రభాతవార్త

తనకు చెందిన ఎకరా 54 సెంట్లు భూమిని తనకు తెలియకుండా విజయనగరం పాలకొండ సబ్ రిజిస్ట్రార్ అన్యాయంగా తన భూమి రిజిస్ట్రేషన్ రద్దు చేసారని బాధితుడు గంప సత్యనారాయణ మూర్తి ఆరోపించారు. శుక్రవారం విశాఖపట్నం వీజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం గంటి కోర్లం ప్రాంతంలో తన అనుమతి లేకుండా విజయనగరం జిల్లా పాలకొండ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి బొల్లాప్రగడ వెంకటరమణ మూర్తి అనే వ్యక్తి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిపారు. సుమారు పదేళ్ల క్రితం తన బావమరిది బొల్లాప్రగాఢ వెంకట రమణ మూర్తి తనపేరుమీద సదరు భూమి రిజిస్ట్రేషన్ చేసాడని తెలిపారు. ఐతే ఇటీవల చెప్పుడు మాటలు విని తనను అకారణంగా ద్వేషిస్తూ తనపై పిర్యాదులు చేస్తున్నారని,ఇదే విషయంలో జనసేన నాయకునిగా చెప్పుకు తిరుగుతున్న అడ్డపల్లి గణేష్ అనే వ్యక్తి మే 29 న తన భూమిలో ఏభై మందితో కలిసి వచ్చి తనను చంపేస్తామని,భూమి తనకు వదిలేసి వెళ్లిపోవాలని హెచ్చరిస్తూ భయభ్రాంతులకు గురిచేశారన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు తనపై తప్పుడు పిర్యాదులు చేసి తనను, తన కుటుంబసభ్యులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. రోజూ సుమారు ఇరవైమంది రౌడీల వంటి వ్యక్తులతో తన ఇంటికి వచ్చి బెదిరిస్తున్నాడని ఆరోపించారు. ఇదే విషయంపై ఉప ముఖ్యమంత్రికి, అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్రపతికి కూడా పిర్యాదు చేశామన్నారు. అయినా తనకు ఎటువంటి న్యాయం జరుగలేదని ఆవేదన వ్యక్తం చేసారు.జనసేన నేతగా చెప్పుకుంటున్న అడ్డపల్లి గణేష్ నుంచి తనకు, తన కుటుంబానికి ప్రాణ హాని ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం,అధికారులు సానుకూలంగా స్పందించి తనకు, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని, పాలకొండ రిజిస్టర్‌పై చర్యలు తీసుకుని అన్యాయంగా రద్దుచేసిన తన భూమిని తనకు తిరిగి రిజిస్ట్రేషన్ చేయించాలని విజ్ఞప్తి చేసారు. అన్యాయంగా ఇటువంటి రిజిస్ట్రేషన్‌లు ఎక్కడా జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. మీడియా సమావేశంలో గంప గోవిందరాజు, గంప సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## పేదలకు సత్యసాయి అమృత కలశాలు పంపిణీ

పద్మనాభం, జూలై 25, ప్రభాతవార్త



మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న సత్యసాయి భజన మండలి సభ్యులు వైదా గరునాదరావు, వాడపల్లి అప్పలరాజు శుక్రవారం పలువురు పేదలకు సత్యసాయి అమృతకలశాలు అందజేసారు. పలు రకాల ఆహారపు వస్తువులను అందజేసినారు.

## నేడు 250 మంది విద్యార్థులతో 'భారతీయం'



### - హెూం మంత్రి అనితకు ఆహ్వాన పత్రిక

జగదాంబ, జులై 25, ప్రభాతవార్త

26వ కార్గిల్ విజయ్ దివాస్ పురస్కరించుకొని నగరానికి చెందిన సుమారు 250 మంది విద్యార్థులతో 'భారతీయం', జాతీయ సమైక్య సాంస్కృతిక కార్యక్రమాన్ని నేడు 26న మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో యాక్మి, ఆంధ్రప్రదేశ్ సైనిక్ సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు యాక్మి సంస్థ అధ్యక్షులు ప్రతాప్ కుమార్ తెలిపారు. కార్యక్రమ ఆహ్వాన పత్రికను శుక్రవారం హెూం మంత్రి వంగలపూడి అనితకు, ఆమె నివాసంలో కార్యక్రమ ప్రతినిధులు జిల్లా సైనిక అధికారి ఆదిభట్ల శైలజ, యాక్మి ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, అధ్యక్షులు ప్రతాప్ కుమార్ ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కార్యక్రమ జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ ప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, వుడా చైర్మన్ తదితరులు పాల్గొంటారని, కార్యకమానికి అందరు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## రహదారుల ఆక్రమణలను తొలగించండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త



మహా విశాఖ నగరంలో ప్రజలు, వాహనాల రాకపోక లకు రహదారుల ఆక్రమణలు ఇబ్బందికి గురి చేస్తున్నా యని రోడ్లను ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపారాలను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 2వ జోన్ 8వ వార్డు పరిధిలోని ఎండాడ పరిసర ప్రాంతా లను, త్రిబుల్ ఆర్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఎండాడ ప్రధాన రహదారిలో రోడ్డును ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపారాలను గమనించిన కమిషనర్ వెంటనే వాటిని తొలగించాలని పట్టణ ప్రణాళికా అధికారులకు ఆదేశించారు.రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులతో కమిషనర్ మాట్లాడుతూ పరిధి దాటి రోడ్లపై వ్యాపారం చేయడం నేరమని , వాటిని వెంటనే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, జీవీఎంసీ విధించే జరిమానాలకు గురికా వద్దని, ప్రజలు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించరాదని వారికి ఆదేశించారు. ఎండాడ నుండి ఋషికొండ వరకు పలుచోట్ల రోడ్డుకు ఇరువైపులా బీటీ రోడ్డు లేనందున కొన్నిచోట్ల ఆక్రమణలు జరిగి వాహనాల రాకపోకులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, అందుకు బీటీ రోడ్డు తోపాటు కాలువలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్లానింగ్ కార్యదర్శులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ వారి పరిధిలో గల భవనాలు, రోడ్లు పై పూర్తి అవగాహన కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు ను ఆదేశించారు. ఎండాడ ప్రాంతంలోని టిడిఆర్ లకు సంబంధించి పలు స్థలాలను పరిశీలన చేసి వారికి టీడీఆర్‌లు జారీ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రోడ్ల విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి నష్టపరిహారం టిడిఆర్ రూపంలో మాత్రమే జీవీఎంసీ అందిస్తుందని, నగదు రూపేణా అందించడం జరగదని వారికి తెలియపరచాలని సిసిపి ప్రభాకర్ రావు ను కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఎండాడ ఆర్ ఆర్ ఆర్ సెంటర్‌ను పరిశీలించి, ఆ ప్రాంతంలో వినియోగానికి పనికిరాని వస్తువులతో తయారుచేసిన ఆట పరికరాలు, ఎక్విప్మెంట్లు ఆకర్షణీయంగా ఉన్నాయని, వాటి రంగులు వెలిసిపోయినందున మరలా వాటిని మంచి రంగులతో మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది పిల్లలు ఆడుకునేందుకు అందుబాటులోనికి తీసుకురావాలని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి కు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, సిపి ధనుంజయ రెడ్డి, డిసిపి హరిదాసు, డిడిహెచ్ దామోదర్ రావు, హార్టికల్చర్ ఆఫీసర్ అర్చన, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, వార్డ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్‌లలో ఒకట్కైన యాక్సిస్ బ్యాంక్





విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకట్కైన యాక్సిస్ బ్యాంక్, వైజాగ్‌లోని మైక్రో, స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ కోసం దాని ప్రధాన జ్ఞానం భాగస్వామ్య సెమినార్ ఎవాల్వ్ 10వ ఎడిషన్ ను నిర్వహించింది. ఎంఎస్ఎంఈఎస్ 10ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తుంది. ఎంఎస్ఎంఈ లకు అన్‌లాక్ మూలధనం, అధ్యక్షుడు విజయ్‌శెట్టి, వాణిజ్య బ్యాంకింగ్ గ్రూప్ ప్రశాంత్ టిఎస్ ప్రెసిడెంట్ మిడ్ కార్పొరేట్ మెగ్ బ్యాంక్ బ్రిజేష్ చాహిల్, ట్రెజరీ మార్కెట్ సేల్స్ యాక్సిస్ బ్యాంక్ ఆశిష్‌షా న్యానెల్ చర్చ సందర్భంగా ఎమ్ సత్యనారాయణరాజు, చైర్మన్ ఎండిఎఫ్, ఎస్ ఆర్ కె ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ నిపుణులు ఎం రవికుమార్, వైసాఖి బయెఆమెరైన్ మేనేజింగ్ డ్కెరెక్టర్ ఎవరెస్ట్ ఫ్లైవుడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అమన్‌గార్గ్ మూలధనం యాక్సెస్ డిజిటల్ పరివర్తన ఎంఎస్ఎంఈలకు వృద్ధి వ్యూహాలు వంటి ముఖ్యమైన అంశాలను చర్చించారు. మార్కెట్ ఉనికిని విస్తరించడానికి ఆవరణాత్మక అంతర్దృష్టులు కార్యాచరణ వ్యూహాలను అందిస్తుంది.

## బ్రిటిష్ సమాధుల స్థలాలు కబ్జా అవాస్తవం

నర్సీపట్నం, జూలై 25, ప్రభాత వార్త

నర్సీపట్నంలోని బ్రిటిష్ సమాధుల వద్ద ఉన్న స్థలాలు తాము ఏ విధంగానూ కబ్జా చేయడం లేదని, ఆక్రమించడంలేదని బాధితులు శుక్రవారం విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. బ్రిటిష్ సమాధులు ఆక్రమిస్తున్నారన్న తప్పుడు ఆరోపణలతో ఒక పత్రిక ప్రచురించిన వార్త ఎంతో బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మణ్ ఫోటో స్టూడియో రామసత్య ప్రసాద్, ఫోటో ఫ్రేమ్ వర్క్స్ గోవిందు మాట్లాడుతూ "మా తండ్రులు, తాతలు గతంలో నుంచే అక్కడ షాపులు నిర్మించి, వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. బ్రిటిష్ సమాధులు కేవలం 19 సెంట్లలోనే ఉన్నాయని, మేము వాటిని ఏ విధంగానూ ఆక్రమించలేదని, మిగతా స్థలంలోనే మా వ్యాపారం సాగుతోంది" అని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే గణేష్ బ్రిటిష్ సమాధుల ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేపడుతున్నారని, దానికి మా షాపులు తొలగించాల్సిందిగా చెప్పినట్లు తెలిపారు. పునరావాసం కల్పిస్తామన్న హామీతో మమ్మల్ని మభ్యపెట్టి మా షాపులు తొలగించారని, అప్పటినుండి మా షాపులు పోవడంతో పాటు మా వ్యాపారాలూ కోల్పోయి, రెండు సంవత్సరాలుగా మా కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మేము మళ్లీ మా స్థలాల్లో షాపులు నిర్మించుకుంటుంటే, తప్పుడు వార్తలు ప్రచురించి మమ్మల్ని తప్పుబడుతున్నారని విమర్శించారు. అదికూడా మానవతా విలువలకు వ్యతిరేకంగా ఉందన్నారు. అంతేకాకుండా తప్పుడు వార్త రాసిన విలేకరి మేనల్లుడు అనుమతి లేకుండా కార్ల స్టాండ్ పక్కన ఉన్న మున్సిపాలిటీ రోడ్డుపై పాన్ షాప్ పెట్టి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాడని, "ఆ అక్రమం కనపడటం లేదా?" అని వారు వేదనతో ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక పాలకులు, అధికారులు తమ బాధను గమనించి, తగిన న్యాయం చేయాలని, తమ స్థలాల్లో మళ్లీ వ్యాపారం సాగించే అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన నగర మేయర్



విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన 8 వ జోన్ 96వ వార్డ్ పరిధిలోని పలు ప్రాంతాలలో జీవీఎంసీ నిధులతో నిర్మించిన సుమారు రూ.142.60 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వార్డుల అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, వార్డులోని ప్రగతి నగర్, లక్ష్మీ నగర్, దాడి అప్పారావు కాలనీ, అయ్యప్ప స్వామి గుడి, రాజ్ చెరువు తదితర ప్రాంతాలలో జీవీఎంసీ నిధులతో సుమారు రూ.142.60 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, సీసీ కాలువలు, సిసి కల్వర్టులు, ఎస్ డబ్ల్యూ కాలువలను ప్రారంభించామని తెలిపారు. గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు, జోనల్ కమిషనర్ బి.హేమావతి, పర్యవేక్షక ఇంజనీరు శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, ఉప కార్య నిర్వహణ ఇంజనీరు ప్రవీణ్, జీవీఎంసీ సిబ్బంది వార్డు అధ్యక్షులు పి రాజేంద్రప్రసాద్, హెచ్. రామకృష్ణ, శరగడం రాము, శరగడం శంకర్రావు, ఆళ్ల రమేష్ కిల్లి రమేష్, ఆళ్ల రాము మాజీ గౌరవ సంఘం అధ్యక్షులు శరగడం నరసమ్మ ఆల త్రినాధ్, ఆళ్ల గణబాబు, అంబిక గణేష్, శరగడం బుజ్జి అచ్చి రామకృష్ణ, నరవ అచ్చిబాబు కూటమి సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 08 వినతులు

### జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు



విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 08 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబర్‌లో సిపిలు, డీసీపీలు, ఏసీపీలుతో కలసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 08 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 2వ జోన్‌కు 01, 3వ జోన్‌కు 05, 8వ జోన్‌కు 02 వినతులు వచ్చాయని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

## గాజువాక జోనల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, జూలై 25, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ 6వ జోన్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. జీవీఎంసీ కమిషనర్ గాజువాక జోనల్ కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్యం, రెవిన్యూ, ఇంజనీరింగ్ విభాగాలను పరిశీలించారు. కార్యాలయంలోని సీలింగ్‌లు పాడయినందున వాటి మరమ్మత్తులు, పెయింటింగ్‌లకు అంచనాలను తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జోనల్ కార్యాలయంలో వార్డు కార్పొరేటర్లు లేళ్ల కోటేశ్వరరావు, పులి లక్ష్మీబాయి, రాజాన రామారావులు జీవీఎంసీ కమిషనర్‌ను కలసి వార్డులలోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిశీలించి చర్యలు చేపడతానని వారికి కమిషనర్ తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ జోనల్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. 6వ జోనల్ కమిషనర్ బిఆర్ ఎస్.శేషాద్రి, పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్రావు, రెవిన్యూ ఆఫీసర్ రామనారాయణ, కార్యనిర్వాహక ఇంజనీరు ఎంఆర్ఎస్ అప్పారావు, ఏపిడిలు గంగాధర్, దుర్గాప్రసాద్ సహాయక ఇంజనీర్లు ఇతర జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## దారి దోపిడీ దొంగ అరెస్టు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

దారి దోపిడీకి పాల్పడిన దొంగను కంచరపాలెం పోలీసులు అరెస్ట్ చేశారు.అల్లూరి సీతారామ రాజు జిల్లాకు చెందిన కిల్లో భగత్ రాం(25) జీవనోపాధి నిమిత్తం విశాఖలోని కప్పారాడ, కంచరపాలెం వద్ద నివాసం ఉంటూ విశాఖపట్నం పోర్ట్‌లో కూలీగా పనిచేస్తున్నాడు. ఈ మేరకు ఈ నెల 19వ తేదీన విధులు పూర్తి చేసి ఇంటికి వెళ్తుండగా, కంచరపాలెం మెట్టు వద్ద ఇద్దరు గుర్తు తెలియని యువకులు అతని అడ్డగించి, డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేశారు. తర్వాత అతనిపై దాడి చేసి రూ.4100 లు డబ్బులను లాక్కొని పరారయ్యారు.. బాధితుని ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం దోపిడీకి పాల్పడిన నేరస్థుడు బంగారి యువరాజు (21) అదుపులో తీసుకొని అతని నుండి రూ.వెయ్యి రూపాయలు స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు .ఎవరయిన ఒంటరిగా వెళ్ళినప్పుడు నిర్మానుష్య ప్రదేశంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## నౌపాడ-విశాఖపట్నం విభాగాన్ని తనిఖీ చేసిన డిఆర్ఎం



విశాఖపట్నం, జులై 25, ప్రభాతవార్త

వాల్టెయిర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా శుక్రవారం విశాఖపట్నం-నౌపాడ రైల్వే విభాగాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో, విశాఖపట్నం, నౌపాడ మధ్య ట్రాక్ పరిస్థితులు, వక్రతలు, వంతెనలు, పాయింట్లు, క్రాసింగ్‌లు, సిగ్నలింగ్ ఏర్పాట్లు తోపాటు ఇతర ముఖ్యమైన భద్రతా పారామితులపై దృష్టి సారించి ఫుట్‌ప్లేట్ తనిఖీని చేపట్టారు. బిఆర్ఎం లలిత్ బోహ్రా భద్రతా ప్రోటోకాల్‌లను పాటించడం, ట్రాక్‌లు, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణను పరిశీలించడం కోసం విభాగాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సజావుగా, సురక్షితమైన రైలు కార్యకలాపాలను నిర్ధారించడానికి రైల్వే సిబ్బంది సమయపాలన ప్రతిస్పందనపై ప్రత్యేక దృష్టి పెట్టారు. నౌపాడ రైల్వే స్టేషన్‌లో, రిజిస్టర్‌లు, ఆపరేషనల్ మాడ్యూల్స్ భద్రతకు సంబంధించిన డాక్యుమెంటేషన్‌ను క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రయాణీకుల సౌకర్యాన్ని మరింత మెరుగు పరచడం లక్ష్యంగా వారి పని పద్ధతులు గేజ్ అవసరాలను అర్థం చేసుకోవడానికి లలిత్ బోహ్రా స్టేషన్ సిబ్బంది గ్యాంగ్‌మెన్‌లతో మాట్లాడారు. సిబ్బంది ఫిర్యాదులను ఆయన జాగ్రత్తగా విన్నారు. ట్రాలీ మెన్లలో కార్యాచరణ నిబంధనలపై పూర్తి జ్ఞానం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. అన్ని ట్రాలీ ఆపరేటర్లు కార్య కలాపాలను ప్రారంభించే ముందు బ్రేక్‌లు పని టైమ్‌టేబుల్‌లతో సహా పరికరాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రైల్వే బోర్డు ఎప్పటికప్పుడు సూచించిన అన్ని భద్రతా ప్రోటోకాల్‌లను పాటించాలని సూచించారు.

## శ్రావణమాస పూజలు ప్రారంభించిన..



7వ తరువాయి ..

అమ్మవారికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదగా హారతి అందజేశారు. అనంతరం మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి శ్రావణ మాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతోపూజలు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరి పైన అమ్మవారి కృపా కరుణ కటాక్షములు ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆలయం మరింత అభివృద్ధితో పాటు పలు సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. స్థానిక ఉప కమిషనర్, కార్యనిర్వహణ అధికారి శోభారాణి, ఈఈ సిహెచ్ రమణ, ఏఈఓ రాజేంద్రతో పాటు పలువురు కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లు, ఆలయ మాజీ ఛైర్మెన్, మాజీ ఆలయ కమిటి సభ్యులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం పెన్షన్ సవరణలను రద్దు చేయాలి

7వ తరువాయి ..

రూల్‌కి ఏ మార్పులైన ఎప్పటినుంచైనా అమలుచేసే విశేష అధికారం ప్రభుత్వానికి రాఖలు పరుస్తున్నదని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కి వ్యతిరేకం అని స్పష్టం చేశారు. సవరణలకు వ్యతిరేకంగా పెన్షనర్లు కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఫోరం చైర్మన్ కె రామాంజనేయులు మాట్లాడుతూ నూతన పెన్షన్‌చట్ట చెల్లుబాటుకి వ్యతిరేకంగా ఫోరం ఆఫ్ సివిల్ పెన్షనల్స్ అసోసియేషన్స్ సుప్రీమ్‌కోర్టులో కేసు వేస్తామని వెల్లడిరచారు. లీగల్ చర్యలతో పాటు, వివిధ రూపాల్లో పెన్షనర్లు నిరసనలు తెలియజేయాలని పిలుపు నిచ్చారు. పెన్షనర్లును పాత కొత్త అని విభజించకందని పెన్షనర్ల మధ్య వివక్ష చూపించకుండా పెన్షన్ ను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞాప్తి చేశారు. 8వ వేతన సంగం చైర్మన్ ను వెంటనే నియమించి టెర్మ్ ఆఫ్ రిఫరెన్స్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సివిల్ పెన్షనర్ల అసోసియేషన్ బి ఎం ఎస్ సెంట్రల్ పెన్షనర్స్ ఎస్ ఎస్ టి ఎల్ ఇ ఎన్ సి పి డబ్ల్యు ఎ, ఇన్కమ్ టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్, విద్యాయాలు, కస్టమ్స్ తదితర పెన్షనర్ల సంఘాల నుంచి అధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/25/2025 10:42 PM Page 1






## పనులు పరిశీలన



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని న్యాయంపూడి శివారు వెదుళ్ళ పాలెం గ్రామంలో నిర్మిస్తున్న రహదారి పనులను ఎంపీడీవో ఆకేటి గోవిందరావు శుక్రవారం పరిశీలించారు. ఎంపీడీవో నిధుల నుంచి ఈ పనులు చేపట్టారు. జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు వెదుళ్ళ ప్రసాదు, మైలార్ నాగేశ్వరావు, తంగళ్ళ లక్ష్మణరావు, వెదుళ్ళ శ్రీనివాసరావు, కల్లూరు వెంకటరమణ, కర్రి రాజ్ కుమార్, రెడ్డి చిరంజీవులు ఆకేటి గోవిందరావుకి అభినందనలు తెలిపారు.

## చురుగ్గా సాగుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**- పలు వార్డులలో విస్తృతంగా పర్యటించిన టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు వరహాలు బాబు**



**పాయకరావుపేట,జూలై 25 ప్రభాతవార్త**

అధికార టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టి నసుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హోం వ్యవహారాలు, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో విస్తృతంగా పర్యటించారు.పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయ కుండా టిడిపి నేత వరహాలు బాబు టిడిపి శ్రేణులతో కలిసి లింగాల తోట కాలనీలో గల 81,82 బూత్ లు సహా దుర్గా నగర్ కాలనీలోని 83,84 బూత్ లలో విస్తృతంగా పర్యటించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి కాలనీవాసులకు వివరించారు.ఈ సందర్భంగా టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు పట్టణంలోని కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షులు పి.రమాకుమారి, టిడిపి సీనియర్ నాయకులు మజ్జూరి నారాయణరావు,లెక్కల గోవింద్,జూరెడ్డి ప్రసాద్,మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,పట్టణ ఉపాధ్యక్షులు చిరుకూరి పేర్రాజు,వీసం మహేశ్ ,పల్ల శ్రీను,శివాజీ సహా ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## పంట కాలువల పనులను పరిశీలించిన ఎంపీడీవో దెందుకూరి

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండలంలోని దేవవరం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో ద్వారా పంట కాలువలో ఉన్న మట్టిని తీసి వర్షపు లేదు వెళ్లే విధంగా చేపట్టిన పనులను ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు శుక్రవారం పరిశీలించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు చేసిన పంట కాలవ పనులను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులు పరిశీలించిన అనంతరం కూలీలతో మాట్లాడారు. ఆయనతోపాటు పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

## రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యదర్శి చిక్కాలను అభినందించిన వైసీపీ శ్రేణులు

**- చిక్కాలకు పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించిన మండల వైసిపి నేతలు**



**పాయకరావుపేట,జూలై 25 ప్రభాతవార్త**

వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా తాజాగా నియమితులైన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్,మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామారావును మండల వైసిపి శ్రేణులు పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అభిమాన నేత చిక్కాల రామారావు వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తర్వాత వైసీపీ కేంద్ర కార్యాలయం అమరావతి నుండి తొలిసారిగా స్వగ్రామం మండలంలోని పెంటకోటకు చేరుకోగానే జడ్పీటీసీ లంక సూర్యనారాయణ, సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబూరావు, జిల్లా వైసిపి అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, ఇంకా సర్పంచ్ లు, ఎంపీటీసీలు సహా కార్యకర్తలు అభిమానులు పలువురు ఆయనకు పుష్పగుచ్ఛాలతో తన స్వాగతం పలికారు. రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావుకు అభినందనలు తెలియజేసిన వారిలో సర్పంచ్ లు పస్పిలి పాపారావు, కోడా కోటేశ్వరరావు, మేడిసెట్టి రామ గోవింద్, గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు, వంగలపూడి సరస్వతి రామారావు,దేవల నాగమణి తాతాజీ, పంచిరి దర్మశ్రీ, ఎంపీటీసీలు సహా మండల వైసిపి నాయకులు,అనుబంధ విభాగాల సభ్యులు, అభిమానులు పలువురు పాల్గొన్నారు.

## టిడిఆర్ బాండ్లు వద్దు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించండి

**అనకాపల్లి, జూలై 25, ప్రభాతవార్త**



టిడిఆర్ బాండ్లు కాకుండా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. అచ్యుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు విస్తరణలో స్థలాలు ,భూములు, ఇల్లు, షాపులు కోల్పోతున్న నిర్వాసితులు 28 వ తేదీ ఉదయం జరుగు పాదయాత్ర లో పాల్గొనాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిర్ణయించిన రేట్ ప్రకారం పరిహారం ఇవ్వాలని తిమ్మరాజుపేట, మునగపాక గ్రామాల నిర్వాసితులతో సమావేశాలు నిర్వహించి సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. వీఎంఆర్డిఏ ద్వారా టిడిఆర్ బాండ్లు ఇస్తామని ప్రభుత్వం మాట మార్చడం దుర్మార్గం అన్నారు. టిడిఆర్లు వద్దని బాధితులంతా ఒకే మాటగా చెబుతున్నప్పటికీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోంది అని విమర్శించారు. 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లిస్తామని నోటిఫికేషన్ విడుదల చేసి ఇప్పుడు టిడిఆర్ బాండ్లు ఇస్తామనడం నిర్వాసితులను మోసం చేయడమే అని అన్నారు. టిడిఆర్ బాండ్ల వల్ల నిర్వాసితులకు తమకు రావలసినటువంటి నష్టపరిహారం కంటే తక్కువ వస్తుందని, టి డి ఆర్ బాండ్ల వల్ల ఒరిగేది ఏమీ లేదని మొత్తుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైనది కాదని అన్నారు. దీనివలన నిర్వాసితులంతా రోడ్డున పడతారని, ఎవరెన్ని మాయ మాటలు చెప్పిన నమ్మకుండా పరిహారం కోసమే నిర్వాసితులంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు. టిడిఆర్ వలన మధ్యవర్తులు ,బిల్డర్లు కు ఉపయోగం ఉంటుంది తప్ప నిర్వాసితులకు కాదని వెంటనే టిడిఆర్ ఆలోచన విరమించుకొని 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్ రాము , కో. కన్వీనర్ సదాశివరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు , ఎస్ బ్రహ్మాజీ, కుంధ్రపు సోము నాయుడు, ఎస్ కన్నయ నాయుడు, బుద్ద రంగారావు, బాబురావు, ఆడారి శ్రీనివాస్ నాయుడు బొడ్డేడ సూరిఅంచ్చరావు కాండ్రేగుల నాయుడు కదారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అధికారం కోసం మోసపూరిత వాగ్దానాలు..

**- వైకాపా అరుకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్... ప్రజల తరఫున పోరాడే పార్టీ వైసిపి. కరణం ధర్మశ్రీ..**







**ఎలమంచిలి, జూలై 25, ప్రభాతవార్త**

పట్టణంలోని గుర్రప్ప కళ్యాణ మండపంలోని శుక్రవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అరుకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, ఎంపీపీ బోదుపు గోవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల్లో మీరంతా గజకర్ణ గోకర్ణ విద్యలు ప్రదర్శించి మోసంతో గెలిచారు గెలిచాక మీరు ఇచ్చిన హామీల నెరవేర్చవలసిన బాధ్యత మీపై ఉందని మిమ్మల్ని నిలదీసే బాధ్యత ప్రతిపక్షంగా మాపై ఉందని, పార్టీ అధినాయకుడు వైయస్ జగన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రజలు తరఫున మేము పోరాడుతాం మిమ్మల్ని ప్రశ్నిస్తాం మీరిచ్చే ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ప్రజల్లోకి వెళ్దామని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చంద్రబాబు మోసపూరిత పాలన సాగిస్తూ అన్ని వర్గాల ప్రజలను ముంచేసారని ఆడబిడ్డలకు ఇచ్చే స్త్రీ నిధి ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని మంత్రి చులకనగా మాట్లాడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు సంవత్సరంలోనే 90 పైగా అమలుచేసి దేశంలోనే చరిత్ర సృష్టించారని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్న ఇచ్చిన ఏ హామీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గ్రామాలలో ప్రజలకు చంద్రబాబు చేసిన మోసం అర్థమైందని అందుకే అన్ని వర్గాల ప్రజలు జగనన్నే ముద్దు చంద్రబాబు వద్దు అని అంటున్నారని అన్నారు. అధికారం చేపట్టి ఏడాది గడిచిన హామీలను అమలు చేయకుండా పక్కదోవ రాజకీయాలకు తెరతీసారని హామీలపై నిడదీసిన వారిని అక్రమం కేసులతో వేధిస్తున్నారని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని విచ్చలవిడిగా చెల్లరేగిపోతున్నారని, మీరు బెదిరిస్తే బెదిరిపోవడానికి ఇక్కడ మేము సిద్ధంగా లేమని ప్రతిపక్షంగా ప్రజల తరఫున ప్రజలు గొంతు వినిపిస్తూనే ఉంటామని అన్నారు. ఆనాడు ఎన్నికల ప్రచారంలో ఏదైతే చెప్పారో అన్నదాతలకు ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ భరోసా ఇప్పటికే ఖరీప్ సీజన్ కూడా మొదలైందని కానీ ఏప్రిల్ మే నెలలో వేస్తానని అన్నదాత సుఖీభవ భరోసా ఇప్పటికీ వెయ్యలేదు అన్నదాత యొక్క సమస్యలు ఈ పూట మీ ప్రభుత్వం కట్టలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రజల తరపున పోరాడే ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపి అని అన్నారు. కార్యకర్తకు అండగా ఉంటూ పార్టీని ముందుకు తీసుకెళ్లే బాధ్యత నాయకుల పై అందరి మీద ఉందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యలపై సమిష్టిగా పోరాడుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, జడ్పీటిసి సంధ్యారాణి రాము,వైసిపి నాయకులు బొద్దపు ఎర్రయ్య దొర, కొల్లి త్రినాథ్, మహాలక్ష్మి, అమృతవల్లి, మున్సిపల్ కౌన్సిలర్లు,సర్పంచులు , భారీగా తరలివచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరిపాలన కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యం

**- పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు**



**చోడవరం, జూలై 25, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజలందరూ సంక్షేమం అభివృద్ధి కాంక్షించి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని అది ఆయనకే సాధ్యమని రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు చెప్పారు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చోడవరంలో స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు ప్రోత్సాహంతో జరిగిన సుపరిపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని బానయ్య కోనేరు, పాత బస్టాండు, పూర్ణ థియేటర్ ఏరియాలలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు గత ప్రభుత్వం గారడీ చేసి ప్రజలను మోసం చేశారని అలాగే ఉద్యోగ అభివృద్ధి చేయకుండా కాలక్షేపం చేశారని ఎద్దేవా చేశారు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రజల సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా పనిచేస్తున్నాయని తెలిపారు త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు హౌసింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టుటకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు రానున్న కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం అవుతుందని జోష్యం చెప్పారు ఈ కార్యక్రమంలో హాస్పటల్ కమిటీ చైర్మన్ మాజీ పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, గోవాడ కనకమహాలక్ష్మి, బొబ్బిలి శ్యాం, జోగా కుళ్ళున్న, దాచేపల్లి గుప్తా ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్ కుమార్



**ఎలమంచిలి, జులై 25, ప్రభాతవార్త**

పట్టణంలోని జడ్పీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదవాడికి అత్యవసర సమయం లో వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ నిండు కూడా సహాయం అందలేదని, కానీ కూటమి ప్రభుత్వంలో వైద్య నిమిత్తం కోసం ఎవరైతే సీఎం సహాయ నిధికి దరఖాస్తు పెట్టుకున్నారు వారికి వెంటవెంటనే చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని ఇది ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం

**ఎలమంచిలి, జూలై 25, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణం లోని 12వ వార్డు లోని సుపరి పాలనలో తొలుగడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ 12వ వార్డులో నీ, క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పప్పుల చలపతిరావు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ ఆదేశాల మేరకు 12వ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి వివరించామని రవికుమార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ సేనాపతి రాజా మహేష్, వార్డు అధ్యక్షులు ఊట సతీష్, బూత్ ఇంచార్జ్ మంజునాథ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్రీ స్కూల్ పిల్లలు పెంచాలి: ఐసిడిఎస్ పిడి ఎన్.సూర్యలక్ష్మీ



**కసింకోట, జూలై 25, ప్రభాతవార్త**

అంగన్వాడీలో ఫ్రీ స్కూల్ పిల్లలు పెంచాలి అని ఐ సి డి ఎస్ ప్రాజెక్టు డైరక్టర్ ఎన్. సూర్య లక్ష్మి అన్నారు, మండల కేంద్రం కశింకోట పలు అంగ న్వాడీ కేంద్రలును శుక్రవారం పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలకు స్టాక్ లు సమాయానికి ఇవ్వాలి అన్నారు, పిల్లలు కు అట పాటలు నేర్పంచాలి అన్నారు, ఈ కార్యక్రమం సూపర్ వైజర్ అంగన్వాడీ కార్యకర్తలు సంతోషి, శ్యామల, గర్భిణీ, బాలింతలు పాలుగున్నారు

## బ్రిడ్జి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు

**అనకాపల్లి, జూలై 25, ప్రభాతవార్త**



అనకాపల్లి బైపాస్ రోడ్డు నుండి అచ్చుతాపురం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పరిశీలించారు. మునగపాక పెద్ద మదుం జంక్షన్ లో బ్రిడ్జి పనులను పరిశీలించారు. అక్కడ రోడ్డుకు పక్కన ఉన్న బెనిఫిషర్సు శ్రీ వీరాంజనేయ టెంపుల్, సూరిశెట్టి కన్నారావు, టి. సత్యనారాయణ తదితరులకు రోడ్డు పక్క బిల్డింగ్స్ పోతున్నందున వారికి నష్టపరిహారం నగదు చెక్కులు పంపిణీ చేశారు. మునగపాక ఎమ్మార్వో కార్యాలయంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆయేషా, ఎమ్మార్వో సత్యనారాయణ, ఎంపీడీవో ఆశాజ్యోతి, కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాం, దాడి ముసలి నాయుడు, మొల్లేటి సత్యనారాయణ, ఏవీ సత్యనారాయణ, ఎల్లపు భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరి ఉన్నంతవరకు వైసీపీలోనే ఉంటా..

**- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా.. మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు**



**ఎలమంచిలి, జూలై 25, ప్రభాతవార్త**

పట్టణంలోని గుర్రప్ప కళ్యాణమండపం లోని శుక్రవారం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు (కన్నబాబు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ వయస్సు రీత్యా తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని కానీ నియోజకవర్గంలో కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తక్షణం అందుబాటులోకి వచ్చి స్పందిస్తానని తెలియజేశారు. తాను రాజకీయాలకు దూరంగా ఉన్న కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు. తాను ఊపిరి ఉన్నంతవరకు వైసీపీలో నే ఉంటానని అన్నారు. నియోజకవర్గంలోని ప్రస్తుతం నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ గెలుపు లక్ష్యంగా ఎప్పటినుండి కార్యకర్తలు అందరూ సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను సమిష్టిగా కలిసి పోరాడాలని అన్నారు. ఎలమంచిలి నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే అది ఒక వైసీపీతోనే సాధ్యమని అన్నారు.

## అభివృద్ధి పనులు వివరాలుపై సమీక్షించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్

**ఎలమంచిలి, జూలై 25, ప్రభాతవార్త**




పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది మండల సిబ్బందితో పి ఫోర్ సర్వే పై ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రానన్న కాలంలో చేపట్టబోయే పనులు అభివృద్ధి పనులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్వర్ణాంధ్ర 2047 భాగంగా నియోజకవర్గంలోని చేపట్టాల్సిన పి ఫోర్ యాక్షన్ ప్లాన్ పై నియోజవర్గ స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పీపుల్స్, పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్షిప్ వల్ల నియోజకవర్గంలోని కొన్ని ప్రైవేటు సంస్థలు భాగస్వామ్యం అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. బిఫోర్ విధానంలో కొన్ని కుటుంబాలకు నియోజకవర్గ స్థాయి అధికారులు స్వచ్ఛంద సంస్థలు కంపెనీలు ప్రతి ఒక్కరూ నిరుద్యోగ యువతీ యువకులకు పేద కుటుంబాలకు చేయూతనిచ్చే విధంగా ముందుకు రావాలని అధికారులకు తెలిపారు. తమ సచివాలయం గ్రామ పరిధిలో గల ప్రతి వ్యక్తి యొక్క సమాచారం అధికారుల వద్ద ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కొండలరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఉమ్మడి విశాఖ క్రీడాకారులు

**చోడవరం, జూలై 25, ప్రభాతవార్త**




ఈ నెల 26 వ తేదీనుండి 28 వ తేది వరకు విజయవాడలో మున్సి పల్ ఇండోర్ స్టేడియంలో 10వ ఓపెన్ జాతీయ స్థాయి తైక్వాండో క్యొరుగి, ఫూమ్ సే జరుగు పోటిలోకు ఉమ్మడి విశాఖ జిల్లా క్రీడాకారులు ఎంపిక అయ్యారు. విశాఖపట్నం జిల్లా చోడవరం కు చెందిన క్రీడాకారులు చుక్కల లాస్య, జి వి శశి వర్ధన్ కుమార్,యమ్ రవి చంద్ర,యన్ రిషితాంజాలి, బి పర్నిక అరోహి, యన్ కేశవర్ధన్, యమ్ శరణ్య, వి ఇషిత శారదా, షేక్ సభీన ఆజ్మీ, ఎంపికయ్యారని టైక్వాండ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లం మురళీకృష్ణ శుక్రవారం తెలిపారు. అలాగే ఆరిలోవ సహస్ర స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు కొల్లిపార తన్విత్ ఉదయ్, గండి కారుణ్య సందీప్,ఎ ధనుష్, డి ధక్షిత రెడ్డి,డి రుద్రాక్ష రెడ్డి, బి రాఘవ, అనకాపల్లి చెందిన విద్యార్థులు జి భరద్వాజ్, బి కార్తీక, జి జాహ్నవి జయశ్రీ లు క్యొరుగి, ఫూమ్ సే లో ఎంపిక అయ్యారన్నారు.అలాగే కోచ్లుగా కె ప్రదీప్ కుమార్, గండి శేఖర్ బాబు, రీఫరీ గా చవల చంద్ర శేఖర్ లు ఎంపిక అయ్యారనీ తెలిపారు.ఎంపికైన క్రీడాకారులను, కోచ్ లను తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్,ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు టి హర్ష వర్ధన్ ప్రసాద్ అభినందనలు తెలియజేశారు.

## దేవాలయాలకు డస్ట్ బిన్‌ల వితర

**అనకాపల్లి, జూలై 25, ప్రభాతవార్త**



భక్తులకు శ్రావణమాసం దసరా పండుగల్లో భక్తులకు ఏ అసౌకర్యం కలగకుండా దేవస్థానానికి వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి సరోజినీ దంపతులు తమ సొంత నిధులతో డస్ట్ బిన్ లు అందచేసారు. ఈ సందర్భంగా ఆడారి కుమారస్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసం దసరా ఉత్సవాల్లో భక్తులు ఏ అసౌకర్యం కలగకుండా పూజ సామగ్రి కొబ్బరికాయలు పసుపు కుంకుమ తో పాటు అన్ని పూజా సామాగ్రి వేసుకుంటూ కు ఎంతో ఉపయోగకరంగా ఈ డస్ట్ బిన్ ల అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా 12 డస్ట్ బిన్లను దేవస్థానానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి ధర్మాచార్యులు ఆలయ కమిటీ చైర్మన్ బోయిన రమణాజి, కోటిపల్లి కిషోర్. అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు, ఎన్ శ్రీనివాస్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 29న మండల పరిషత్ సమావేశం



**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఈ నెల 29 మంగళవారం నాడు మండల పరిషత్ ప్రత్యేక సమావేశం ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిషత్ సభ్యులతోపాటు సర్పంచులు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొవాలని ఆ ప్రకటనలో కోరారు.

Main tab page 62_Main tab page 62.qxd 7/25/2025 10:42 PM Page 1






# గిరిజనుల హక్కులకు రక్షణ కల్పించాల్సిన భాధ్యత మనందరిది

**- జిల్లా న్యాయం సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్.ఎస్.సన్యాసినాయుడు**

**పాడేరు, జూలై 25, ప్రభాతవార్త**

గిరిజనుల హక్కులకు రక్షణ కల్పించాల్సిన భాధ్యత మనందరిపై ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్.ఎస్.సన్యాసి నాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక కాఫీ హౌస్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, గిరిజన ప్రాంత పారా లీగల్ వాలంటీర్లు, ప్యానెల్ అడ్వకేట్లు, గిరిజన యువత ఇతర స్టేట్ హోల్డర్స్ కు న్యాయ సేవల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్.ఎస్.సన్యాసి నాయుడు అధ్యక్షత వహించారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, దామోదర సంజీవయ్య న్యాయ కళాశాల వైస్ ఛాన్సలర్ సూర్య ప్రకాష్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ తో కలసి జ్యోతి ప్రజ్వలన గావించారు. చిన్నారుల భక్తి గీతాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ మాట్లాడుతూ గిరిజనుల హక్కులకు రక్షణ కల్పించాల్సిన భాధ్యత మనందరిదన్నారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు ఒక ప్రత్యేకత ఉందని తెలిపారు. ఈరోజు పలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సంస్కృతికి ప్రాధాన్యత ఉందన్నారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు భద్రత కల్పించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమన్వయంతో ముందుకు సాగితే సమస్యలను అధిగమించవచ్చని పేర్కొన్నారు. ఈ రోజు న్యాయ సేవలపై శిక్షణ పొందిన వారు మరింత మందికి అవగాహన కల్పించాలని అన్నారు. ఇటువంటి శిక్షణా తరగతుల ద్వారా ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ పాడేరు ప్రాంతంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. గిరిజనుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో జ్యూడిషియల్ సిస్టమ్ ఉందన్నారు. అందరిలో అవగాహన కల్పించడానికే ఈ శిక్షణ అని పేర్కొన్నారు. అతితక్కువ వ్యయంతో డిఎల్ఎసి ద్వారా న్యాయం పొందవచ్చని సూచించారు. గిరిజన సంస్కృతి చాలా భిన్నమైందని, దానికి రక్షణ కల్పించే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. భారతీయ సంస్కృతిలో గిరిజన సంస్కృతి చాలా కీలకమని, సంఘంలో ఉండే ప్రతీ పౌరుడితో సామరస్యంగా స్నేహభావంతో ఉండాలన్నారు. న్యాయం పొందాలంటే కూర్చొని చర్చించుకుంటే సామరస్యంగా పరిష్కరించుకోవచ్చని స్పష్టం చేశారు. దామోదర సంజీవయ్య న్యాయ కళాశాల వైస్ ఛాన్సలర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో రక్షణ కల్పించడానికి ఈ శిక్షణా చాలా ఉపయోగపడుతుందని అన్నారు. గిరిజన ప్రజల హక్కుల రక్షణ అవసరమని అన్నారు. సమాజానికి, వ్యక్తికీ ప్రాంతాలను బట్టి భాష ఉంటుందని, అటవీ హక్కులను కాపాడుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో గల గిరిజనులు తమ హక్కులను కాపాడుకునే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ రాజ్యాంగంలో ప్రతీ భారతీయునికి కొన్ని హక్కులు ఉన్నాయని, వాటిని ఎలా పొందాలో వివరించారు. శిక్షణ పొందుతున్న వారు పలువురుకి అవగాహన కల్పించడానికి ఒక వారధిలా పనిచేయాలన్నారు. పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం మంచి శుభపరిణామం అన్నారు. శిక్షణా కార్యక్రమంలో అన్ని అంశాలు ప్రతిఒక్కరు తెలుసుకొని తెలియని వారికి తెలియజేయాలన్నారు. మాస్టర్ ట్రైని ఆర్. శ్రీనివాస రావు, దామోదర సంజీవయ్య లా కళాశాల వైస్ ఛాన్సలర్ సూర్య ప్రకాష్ శిక్షణ అందించి తదుపరి వారి సందేహాలు నివృత్తి చేసారు. ఈ శిక్షణా తరగతుల్లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విశ్వేశ్వర నాయుడు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ భాయ్, జిల్లా లేబర్ ఆఫీసర్ సుజాత, జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీ రావు, డ్వామా పిడి డా. విద్యాసాగర్, విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సహాయ సంచాలకులు కె.కవిత, అంగన్వాడీ వర్కర్స్, ఆశా వర్కర్స్, పారా లీగల్ వాలంటీర్లు, పానెల్ అడ్వకేట్స్, గిరిజన యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.





## 113 మంది సచివాలయ ఉద్యోగుల జాయినింగ్: ఎంపీడీవో వెల్లడి

**కొయ్యూరు జూలై 25 ప్రభాతవార్త**




మండలంలో 23 గ్రామ సచివాలయాలకు సంబంధించి ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా 113 మంది కొత్తగా బదిలీపై వచ్చి జాయినవగా, 96 మంది మండలం నుండి రిలీవైనట్టు ఎంపీడీవో జీడివి ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా డి ఏ లు 17 మంది జాయిన్ అవ్వగా, 18 మంది రిలీవ్ అయినట్టు, వెల్ఫేర్ అసిస్టెంట్లు 19 మంది జాయినింగ్, పదిమంది రిలీవ్, ఈఏలు 13 మంది జాయినింగ్, 11 మంది బదిలీ, వెటర్నరీ అసిస్టెంట్లు నలుగురు జాయినింగ్, నలుగురు రిలీవ్, విఎస్లు 13 మంది జాయినింగ్, ఎనిమిది మంది బదిలీలు, వీఆర్వోలు ముగ్గురు, హార్టికల్చర్ అసిస్టెంట్లు ఆరుగురు జాయినింగ్, ఐదుగురు రిలీవ్, ఏఎన్ఎంలు 14 మంది జాయినింగ్, 21మంది రిలీవ్, ఎంపీలు 19 మంది జాయినింగ్, ఎనిమిది మంది రిలీవ్, అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఏడుగురు జాయినింగ్ ఏడుగురు రిలీవ్, ఫిషరీస్ ఒకరు జాయినింగ్ ఒకరు రిలీవ్ అయినట్టు ఎంపీడీవో వివరించారు.

## 10 అంగన్వాడీ సహాయకులుగా ఎంపిక అయినవారు వీరే

**- జిల్లా పిడి. జాన్సీబాయి**

**రాజవొమ్మంగి, జూలై 25, ప్రభాతవార్త**

అంగన్వాడీ కేంద్రాల సహాయకులు పోస్టులు భర్తీ కి ఈ ఏడాది ఏప్రిల్ 25 తేదీన రంపచోడవరంలో ఇంటర్వ్యూలు నిర్వహించిన విషయం తెలిసిందే. అడ్డతీగల, గంగవరం, రాజవొమ్మంగి ప్రాజెక్ట్ పరిధిలో 10 మంది అర్హులకు ఎంపిక ఆదేశాలను సంభంధిత ప్రాజెక్ట్ ఇన్ చార్జ్ సి. డి. పి. ఓ లకు శుక్రవారం పంపినట్లు జిల్లా పి. డి జాన్సీబాయి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగి ప్రాజెక్టులో మారేడుబాక అంగన్వాడీ కేంద్ర సహాయకులుగా సింగిరెడ్డి ఉమాదేవి, ఊర్లకులపాడు కేంద్రం పొత్తూరి సరోజిని, అనంత గిరి కేంద్రం పొత్తూరి పుష్పకళ, చీడిపాలెం కేంద్రానికి ముర్ల లోవకుమారి, కింద్ర.. 2 కేంద్రం బూసరి లక్ష్మి ప్రసన్న, అమ్మిరేకుల కేంద్రానికి వేట్ల లోవకుమారిలు ఎంపిక అయ్యారు. జడ్డంగి.. 4 అంగన్వాడీ కేంద్రంకు అభ్యర్థి ఎంపిక నిలుపుదల జరిగిందన్నారు. అడ్డతీగల ప్రాజెక్ట్ అడ్డతీగల.. 2 కేంద్రానికి కారు దారవేణి, గంగవరం ప్రాజెక్ట్ పరిధిలో గంగవరం. 2 కేంద్రంకు మిరియాల చెల్లయ్యమ్మ, పి. అడ్డపల్లి కేంద్రంకు పల్లాల నర్సమ్మ, కుసుమరాయి కేంద్రంకు మడకం కళావతి ఎంపిక అయినట్లు పి. డి. జాన్సీబాయి వివరించారు.

## బంగారు కుటుంబాలను దత్తత తీసుకోండి..

**- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్**

**రాజవొమ్మంగి, జూలై 25, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి పంచాయితీ రెండు సచివాలయాల పరిధిలో గుర్తించిన 438 బంగారు కుటుంబాలను అధికారులు దత్తత తీసుకొని వారి జీవన ప్రమాణాలు మెరుగుదలకు కృషి చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ అన్నారు. రాజవొమ్మంగి సచివాలయంలో సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన అధికారులు, సచివాలయం ఉద్యోగులతో సమావేశం జరిగింది. రాజవొమ్మంగి పంచాయతీ లో కుటుంబాలను పి. 4 లో గుర్తించడం జరిగిందన్నారు. గ్రామ, మండల పరిధిలో పరిస్కారం అయ్యే సమస్యలను తీర్చాలన్నారు. మిగతా సమస్యలను డివిజన్ అధికారులు దృష్టికి మండల స్థాయి అధికారులు తెస్తారన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపిడిఓ. లోకుల యాదగిరేశ్వరరావు, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి సంధ్యారాణి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు

**రాజవొమ్మంగి, జూలై 25, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో అటవీ అభ్యంతరాలతో నిలిచి పోయిన 12 హెక్టార్ల విస్తీర్ణంలో 516 ఈ జాతీయ రహదారి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం జరిగిందని రాజవొమ్మంగి అటవీ క్షేత్రాధికారిణి ఉషారాణి తెలిపారు. గొందోలు, జడ్డంగి, సూరంపాలెం ప్రాంతాల్లో రహదారి పనులు ఇప్పటి వరకూ అటవీ నష్టంకు సొమ్ములు చెల్లించని కారణంగా నిలుపుదల జరిగిందన్నారు. రోడ్డు వెడల్పు కూడా కొలతలు ప్రకారం తొలగింపు జరుగుతుందన్నారు. పనులను తమ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తారని అన్నారు. అడవులు పరిరక్షణ అందరికీ ఉపయోగకరమని అన్నారు. వన్య ప్రాణులు సంరక్షణ కూడా పరిశీలించి ఉన్నతస్థాయి అధికారులు అనుమతులను ఇస్తారని ఉషారాణి అన్నారు. ఈకార్యక్రమంలో ఉషారాణి, సెక్షన్ ఆఫీసర్స్ అర్జునుడు, సుబ్బయ్యమ్మ, రాము, బీట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్స్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షౌరవృత్తి వారికి పేటంట్ హక్కు కల్పించాలి..

**రాజవొమ్మంగి, జూలై 25, ప్రభాతవార్త**



క్షౌరవృత్తి వారికి పేటంట్ హక్కును కల్పించాలని రాజవొమ్మంగి నాయి బ్రాహ్మణ సంఘ టౌన్ అధ్యక్షులు కె. త్రిమూర్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో త్రిమూర్తులు మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల వృత్తి శ్రమ హక్కు కార్పొరేటుల సొత్తు కాదని క్షౌర వృత్తి దారులకు ఆదాయం లేని రోజుల్లో ఇంటింటికి తిరిగి వృత్తి చేసి చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగించారని అన్నారు. ఈ సమాజానికి క్షౌరవృత్తి సేవలు అందించిన వృత్తికి పేటెంట్ హక్కు కల్పించాలన్నారు. కార్పొరేట్ శక్తులు ఇతర కులస్తులు బ్యూటీ పార్లర్ పేరుతో కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి సెలూన్స్ ప్రారంభించడంతో క్షౌర వృత్తి దారుల అన్యాయం జరుగుతుందన్నారు. వృత్తిదారుల ఆత్మగౌరవం దెబ్బ తింటుందని అన్నారు. వృత్తిదారుల కి పేటెంట్ హక్కు కల్పించాలని పారామెడికల్ వారికి సర్టిఫికెట్ ఉన్నవారే మందులు షాపులు నిర్వహిస్తున్నట్లుగా నాయి బ్రాహ్మణ సర్టిఫికెట్ ఉంటేనే సెలూన్ ప్రారంభించే విధముగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాటితూరి శ్రీనివాస్, శివన్నారాయణ, యర్రవరపు శ్రీను, అలవారపు సత్యనారాయణ, కరాసు లోవ పాల్గొన్నారు.

## డుంబ్రిగుడ లో భారీ వర్షం

**డుంబ్రిగుడ రూరల్, జూలై 25, ప్రభాతవార్త**



బంగాళాఖాతంలోఅల్పపీడనం ద్రోణీ కారణంగా మన్యంలో శుక్రవారం ఉదయం ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. వారపు సంత కు వచ్చిన గిరిజనులు ఇబ్బందులు పడ్డారు. దీంతో దూర ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. వర్షాల కారణంగా గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాడంతో గెడ్డలను దాటేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గిరిజన రైతులు పండించిన కాయకూరలు వారపు సంతలకు విక్రయాలకు గడ్డలు అడ్డు రావడంతో విక్రాలు జరగక నష్టపోతున్నామని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## మూడేళ్లుగా మ్యాథ్స్‌లెక్చరర్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు

**- గిరిజన మోర్చా బిజెపి జిల్లా అధ్యక్షులు అరిమెల రాజు**

**చింతపల్లి జూలై 25 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం మండల కేంద్రం గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో గత మూడేళ్లుగా మ్యాథ్స్ సబ్జెక్టుకు లెక్చరర్ లేకపోవడంతో ఎంపీసీ గ్రూపులో చదువుచున్న కళాశాల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గిరిజన మోర్చా బిజెపి జిల్లా అధ్యక్షులు అరిమెల రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్ ఛేంజ్ అవ్వడానికి కూడా అవకాశం లేదని, కళాశాల ప్రిన్సిపాల్ మాత్రం మ్యాథ్స్ లెక్చరర్ వస్తారు వస్తారని చెప్తూ కాలం గడుపుతున్నారని అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవోలు ఈ పరిస్థితిని చూసి కూడా మోనంగా ఉండడం చాలా దారుణమని, తక్షణమే మ్యాథ్స్ లెక్చరర్ని నియమించి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## రావణాపల్లి ఆశ్రమలో మెడికల్ క్యాంప్

**కొయ్యూరు జూలై 25 ప్రభాతవార్త**



శుక్రవారం మండలలం లోని రావణాపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హేమంత్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ప్రస్తుతం ముమ్మరంగా వర్షాలు పడుతున్న దృష్ట్యా పిల్లలు అందరూ జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడి నీరు పదార్థాలను తీసుకోవాలని కొంత ఆరోగ్య విద్య బోధించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్. హెచ్ వి లక్ష్మి. హెల్త్ అసిస్టెంట్లు, ఎమ్మెల్ హెచ్ పి, ఏఎన్ఎం, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోమంగి మండలంగా ఏర్పాటు చేయాలి

**- గోమంగి మండల సాధన సమితి నాయకులు కలెక్టర్‌కి వినతి**

**పాడేరు, జూలై 25, ప్రభాతవార్త**



పెదబయలు మండలానికి కేంద్ర బిందువైన గోమంగిలో మండల ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కి గోమంగి మండల సాధన సమితి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు వినతి పత్రం స్పందనలో అందజేశారు. ఈ సందర్భంగా మండల సాధన సమితి నాయకులు సల్లంగి ఉమామహేశ్వరరావు, కూడా రాధాకృష్ణ, కొమ్మ బాలరాజు, కే పద్మనాభం, కొండలరావు. మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 1983వ సంవత్సరంలో మండలాలు ఏర్పాటు చేసారని ఆ సమయంలో గోమంగి పంచాయితీకి విద్య, వైద్య, రోడ్డు సదుపాయాలు లేనందున అప్పటి ప్రభుత్వం ఒరిస్సా బోర్డర్ అయినటువంటి పెదబయలును మండల కేంద్రంగా ఏర్పాటు చేసారన్నారు. అది నేటికి కొనసాగుతువుందన్నారు. ఈ రోజు గోమంగిలో ఇన్ని సదుపాయాలు ఉన్నాయంటే అవన్నీ కూడా ఈ మండల సాధన సమితి పోరాట ఫలితమే. వైద్య, విద్య రింగురోడ్డు సదుపాయం కలదు. గోమంగి పంచాయితికి ఆనుకొని 17 పంచాయితీలు కలవు. ఈ 17 పంచాయితీలకు కేంద్ర బిందువుగా ఉందన్నారు. ఆ పంచాయితి ప్రజలందరు పెదబయలు చేరుకోవాలంటే సుమారు 35 కిలోమీటర్లు ప్రయాణించ వలసివస్తుందన్నారు. ఈ మండల ఏర్పాటు విషయమై మిగిలిన పంచాయితీ ప్రజలందరూ కలసి గోమంగి మండల సాధన సమితి 1998లో ఏర్పాటు చేసి మండలం కొరకై అనేక కార్యక్రమాలు పోరాటాలు చేసామన్నారు. గోమంగి ప్రక్క పంచాయితి ప్రజలు ఇటు జి.మాడుగుల వెళ్ళాలన్న అటు పెదబయలు వెళ్ళాలన్న సుమారుగా 40 కిలోమీటర్లు ప్రయాణించవలసి వస్తుందనీ పైన చెప్పిన విషయాలు అన్నియు పరిశీలించి మీరు స్వంతంగా సర్వే జరిపి మాకు గోమంగి మండలం ఏర్పాటు చేయాలని కోరారు. గోమంగి ప్రక్క పంచాయితీలకు అన్ని కలుపుకొని గోమంగిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గోమంగి మండల సాధన సమితి నాయకులు కలెక్టర్ ను కోరారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగిఉండాలి

**- జిల్లా సహకార అధికారి ఎం.వి. రామకృష్ణరాజు**

**పాడేరు,జూలై 25, ప్రభాతవార్త**




సమాచార హక్కు చట్టంపై అవగాహనకలిగి ఉండాలని జిల్లా సహకార అధికారి ఎం.వి. రామ కృష్ణ రాజు అన్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్, రాష్ట్ర సహకార సంఘముల కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా సహకార శాఖ అధికారులు, సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహనా కార్యక్రమాన్ని జూలై 24, 25 తేదీల్లో నిర్వహించారు. జిల్లా సహకార అధికారి ఎం. వి.రామ కృష్ణరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం2005 పై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ / సూపరింటెండెంట్స్, శ్రీమతి పి ఇందిర లావణ్య, పి సుబ్బారావు ఇతర సహకార సిబ్బంది మరియు పాడేరు డివిజన్ పిఎసిఎస్ సంఘ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ యాక్ట్ ముఖ్య ఉద్దేశ్యం ఇంకా పిఐఓ, ఎపిఐఓ విధులు గురించి జిల్లా సహకార శాఖ అధికారి వివరించారు.

## టి.బి రహిత భారత్‌కు సహకరించండి:కలెక్టర్

**పాడేరు, జూలై 25, ప్రభాతవార్త**




టి.బి రహిత భారత్ కు సహకరించండి అని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ టీబీ వ్యాధి పట్ల శ్రద్ధ వహించాలని, టీబీ రహిత భారత్‌కు సహకరించాలని, దగ్గు మాత్రమే టీబీ వ్యాధి లక్షణాలు కావని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో టీబీ వ్యాధి లక్షణాలు తెలుపుతున్న సెల్ఫీ స్టైండ్, ప్రచార గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, ట్రైని కలెక్టర్ కె.సాహిత్, జిల్లా అధికారి కె. పద్మాలత, జిల్లా టిబి కంట్రోలింగ్ ఆఫీసర్ మరియు డిపిఎంఓ డా.ఎం. కిరణ్ కుమార్, సిసి కిరణ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## నేడు శ్రీఅన్నవరం సత్యనారాయణ స్వామి విగ్రహావిష్కరణ

**పాడేరు,జూలై25, ప్రభాతవార్త**



పాడేరు సుప్రసిద్ధ ప్రాచీన శైవ క్షేత్రం, గిరి కైలాస్ మందిరంగా ప్రసిద్ధి చెందిన " శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతములు చేసుకొనుటకు వీలుగా, వివాహాది శుభకార్యాలకు వీలుగా శ్రీ అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందుటకు స్వామివారి దివ్య మూర్తిని ఆలయం వద్ద ఆవిష్కరించనున్నామని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం,ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు పేర్కొన్నారు. శ్రీ విశ్వవసూనామ సంవత్సర విదియ శ్రీ అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఉదయం 9.45 నిమిషాలకు అత్యంత వైభవంగా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించ నున్నామని తెలియజేసారు. కావునా యావన్మంది భక్తులు,పురప్రజలు పాల్గొని దివ్య ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదమం స్వీకరించాలని వారు కోరారు.

## అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో నూతన వాహనం

**రాజవొమ్మంగి, జూలై 25, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి అటవీ క్షేత్రాధికారి కార్యాలయానికి నూతన బోలోరో వాహనం రాగా శుక్రవారం అటవీ క్షేత్రాధికారిణి ఉషారాణి ప్రారంభించారు. ఇప్పటివరకూ జీప్ లో 15 సంవత్సరాలులో అడవులు పర్యవేక్షణలో తనిఖీలను వినియోగించడం జరిగేదని ఉషారాణి వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఉషారాణి, సెక్షన్ ఆఫీసర్స్ రాము, సుబ్బయ్యమ్మ, అర్జునుడు, కార్యాలయ సిబ్బంది మదు, రాజేష్ పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌కు వినతుల వెల్లువ

- ***సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి***
- ***పిజిఆర్ఎస్‌కు 94అర్జీలు***
- ***జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్***

**పాడేరు, జూలై 25, ప్రభాతవార్త**



పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు వినతులు వెల్లువెత్తాయి. జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డిఆర్ఓ కే.పద్మలత సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 94 వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి: అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సూచించారు. తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని: హుకుంపేట మండలం పాతకోట పంచాయతీ సిమిలిగుడ గ్రామం నుండి ఎగురూడి గ్రామానికి పీఎం జన్మన్ పథకంలో రోడ్డు మంజూరు అయిందని రోడ్డు పనులు ప్రారంభించాలని జి. రామారావు వినతి పత్రం సమర్పించారు. ముంచంగిపుట్టు మండలం ఏనుగు రాయి పంచాయతీ మినుములు పుట్టు నుండి సెల్లాము గ్రామం వరకు రింగ్ రోడ్డు నిర్మించాలని ఎంపీటీసీ మధ్య సుబ్బలక్ష్మి దరఖాస్తును అందజేశారు. చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయితీ కోరాబు గ్రామానికి సీసీ రోడ్డు నిర్మించాలని గ్రామస్తుడు కూడ చిన్నబ్బాయి దొర దరఖాస్తును అందజేశారు. హుకుంపేట మండలం బూర్జ పంచాయితీ జాకర వలస నుండి సొంటారిపాడు గ్రామానికి సిసి రోడ్డు మంజూరు చేయాలని ఎంపీటీసీ మజ్జి హరి వినతి పత్రం సమర్పించారు. పాడేరు మండలం సుండ్రు పుట్టు గ్రామానికి చెందిన ఎస్. పద్మలత పట్టాదారు పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేశారు. టెంపరరీ సదరం సర్టిఫికెట్ కలిగిన దివ్యాంగులకు పెన్షన్ మంజూరు చేయాలని వి ఆర్ పురం శబరి దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు ఎన్. రవి కోరారు. జి .మాడుగుల మండలం వంతల పంచాయతీ లక్కుపాడు గ్రామస్తులు కే. నూకరాజు, కే. సునీల్ తదితరులు సంగం జంక్షన్ నుండి లక్కుపాడు గ్రామానికి మట్టి రోడ్డు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డిసి, ఎం వి ఎస్ లోకేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ టి . కొండయ్య పడాల్, రహదారులు భవనాల శాఖ ఈ ఈ బాల సుందర బాబు,డివిజనల్ పంచాయతీ అధికారి పి ఎస్ కుమార్, జిల్లా ఖాజా అధికారి ప్రసాద్ బాబు, ఎస్ టి ఓ కృపారావు, పలువురు తాహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## వ్యవసాయ రంగంలో సాంకేతికత డ్రోన్ల వినియోగం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది - ఎమ్మెల్యే కోళ్ల




లక్కవరపుకోట, జూలై 25, ప్రభాతవార్త

వ్యవసాయ రంగంలో రైతుల కోసం సాంకేతిక టెక్నాలజీని ప్రవేశపెట్టి నూతన విధివిధానాలతో రైతులకు ఆదాయాన్ని పెంచేవిధంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని ప్రోత్సహిస్తుందని ఎస్.కోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. శుక్రవారం లక్కవరపుకోట మండలం రంగరాయపురం గ్రామంలో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ(ఆత్మ) వారి సౌజన్యంతో డ్రోన్ టెక్నాలజీపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ" వ్యవసాయంలో వచ్చే ఆదాయం కన్నా పెట్టుబడి ఎక్కువవుతున్న ఈరోజుల్లో చంద్రబాబు సీఎంగా ఉన్నా రోజుల్లోనే ఆధునిక వ్యవసాయానికి నాంది పలికారని,ఇప్పుడు మరింత ముందు చూపు తో వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని రైతుల ఆదాయాలు పెరిగి ఆర్థికంగా బాగుండాలని, ప్రజలందరూ ఆరోగ్యకరమైన ఆహార తినే విధంగా వ్యవసాయ రంగంలో నూతన విధి విధానాలను ప్రవేశపెడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రైతులందరూ వ్యవసాయంలో కొత్త పద్ధతులను అందుకోవాలని అందులో భాగంగా సేంద్రియ వ్యవసాయాన్ని రైతులందరు వినియోగించు కోవాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు,మాజీ ఎంపీటీసీ పిన్నింటి రమేష్, మాజీ సర్పంచ్ పిల్ల అప్పలరాజు, కొత్తవలస అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ భానులత, జిల్లా వనరుల శాఖ అధికారి భారతి,ఎస్టీసీ నిర్మల మరియు నాలుగు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ బకాసురులకు వరంగా మారిన ఫ్రీ హోల్డ్ చట్టం

### విజయనగరం జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటాన

చీపురుపల్లి జూలై 25 ప్రభాతవార్త



ఫ్రీ హోల్డ్ చట్టం భూ బకాసురులకు వరంగా మారిందని విజయ నగరం జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటాన అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు చీపురుపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూమాజీముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ చట్టాన్ని తీసుకువచ్చి అప్పటిలో సుమారు రాష్ట్రంలో అరు లక్షల ఎకరాల భూములను చట్టం పేరుతో దోచుకున్నారన్నారు. ఈ చట్టం పేరుతో డి పట్టా భూములను తక్కువ రేట్లకు కొనుగోలు చేసి భూ బకాసురులు రిజిస్ట్రేషన్లు కూడా చేయించుకున్నారన్నారు. ఫ్రీ హోల్డ్ చట్టం పేరుతో చేయించుకున్న రిజిస్ట్రేషన్లు చెల్లవని రైతులకు న్యాయం చేస్తామంటూ ప్రస్తుత కూటమి పాలకులు ఎన్నికలలో హామీలను ఇచ్చి వారు కూడా అదే తీరుని అనుసరించడం బాధాకరమన్నారు. ఇదే చట్టం పేరుతో గ్రామాల వారీగా ప్రస్తుతం భూదోపిడికి ప్రణాళికలు సిద్ధం కావడం సూచనీయమన్నారు. అప్పోరు నెలాఖరికి ఇదే చట్టాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించబోతుందన్న సమాచారం తెలుసుకున్న భూ కబ్జాదారులు ఇప్పటికే గ్రామాల వారీగా డి పట్టా భూములకు అగ్రిమెంట్లు చేయించుకుంటూ భూదందా జరుపుతున్నారని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్త శుద్ది ఉంటే ఫ్రీ హోల్డ్ చట్టం పేరుతో పేదల వద్ద దోపిడీ చేసిన డి పట్టా భూములను భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వం వెంటనే స్వాధీన పరుచుకోవాలన్నారు.మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలకి పేదల వద్ద నుండి దోపిడీ చేసిన డి పట్టా భూములను తిరిగి పేదలకే పంచాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## రైతులకు సకాలంలో రుణాలు అందజేయాలి : ఎమ్మెల్యే కళా వెంకటరావు

చీపురుపల్లి జూలై 26 ప్రభాతవార్త



రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కృషి జరుపుతున్న కూటమి ప్రభుత్వ నిబంధనలను అనుసరించి రైతులకు సకాలంలో రుణాలు అందజేయా లని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. శుక్రవారం చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అన్ని శాఖల అధికారులతో మాట్లాడారు. రైతు దేశానికి వెన్నుముకగా నిలిచినందున ప్రతి బ్యాంకు నుండి అవసరమైన రైతులకు సకాలంలో రుణాలను అందజేసి ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం కూడా రైతు సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి జరుపుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రైతులకు సకాలంలో రుణాలు అందజేయడం వలన వ్యవసాయ పనులకు ఉపయోగపడటమేగాక తద్వారా రైతు బాగుపడితే రాష్ట్రం బాగుపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వివి రమణమూర్తి, ఎంపీడీవో సురేష్, మండలంలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని ఎన్నిసార్లు ఉరితీసిన తప్పులేదు.. మాజీ విప్ గద్దె బాబురావు

చీపురుపల్లి జూలై 26 ప్రభాతవార్త



మద్యం కుంభకోణంలో కల్తీ మద్యాన్ని అమ్మకం జరిపి సుమారు 35,000 మంది ప్రాణాలు బలికొన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎన్నిసార్లు ఉరితీసిన తప్పులేదని మాజీ ప్రభుత్వ విప్పు గద్దె బాబురావు అన్నారు. శు క్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అక్రమ మద్యం కల్తీ మద్యం ఏరులై పారడంతో సామాన్యులు సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. వివిధ శాఖల దర్యాప్తులో కోట్లాది రూపాయల కుంభకోణానికి జగన్ కంపెనీ పాల్పడినట్లు నివేదికలు సిద్ధం కావడంతో వారి పైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం పాలసీలో మార్పులు చేసి సుమారు 38 వేల కోట్ల రూపాయలను దోచుకున్నారన్నారు. అధికారుల దర్యాప్తు మేరకు నిజనిర్ధారణ జరిపి రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం కోట్లాది రూపాయలను దోచుకున్న జగన్ మోహన్ రెడ్డి నుండి ప్రభుత్వం రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాత్రులు రప్ప రప్ప అంటూ జగన్మోహన్ రెడ్డి దాడులు చేయించి హత్యలు జరిపి పగటిపూట పరామర్శలకు వెళ్లి సాను భూతి వ్యక్తం చేయడం సోచనీయమన్నారు. అవినీతికి పాల్పడ్డారు కాబట్టి మిన్ను కుంది పోయారన్నారు. బటన్ నొక్కుడు బాటిల్ నొక్కుడు నినాదంతో కోట్లాది రూపాయలను కొల్లగొట్టి ప్రభుత్వ ఖజానాలకు గండి కొట్టారన్నారు.జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అవినీతి సంక్షోభం రాష్ట్రంలో పేరుకుపోగా చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి సంక్షేమం ప్రస్తుతానికి జరుగుతున్నాయి అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన లిక్కర్ స్కామ్ లో దోషులైన ప్రతి ఒక్కరి పైన క్రిమినల్ కేసులు నమోదుచేసి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు

కొమరాడ,జూలై25, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారని కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి అన్నారు.శుక్రవారం మండలంలోని పెదశేఖ, మసీమండ గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మండల తెదేపా కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగి తొలి ఏడాదిలోనే పలు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేశారని తెలిపారు.గడిచిన ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలుపుతూ గ్రామంలో ఇంటింట ప్రచారం చేస్తూ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి సంభందించి ప్రజలకు కరపత్రాలను అందజేశారు.ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ పిడి ఆకస్మిక తనిఖీ


బొబ్బిలి జూలై 2 ప్రభాతవార్త



జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి సాధికారిక అధికారి టి విమల రాణి బొబ్బిలి ప్రాజెక్ట్ ఆఫీసును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. శుక్రవారం ఆమె బొబ్బిలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న స్వామివారి విధి 1.2 అంగన్వాడీ సెంటర్స్. బాలసదనము జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సాధికారిత అధికారి టీ విమలరాణి ఆకస్మిక తనిఖీ చేసారు. అంగన్వాడీ కేంద్రం పనితీరును పిల్లలకు సిలబస్ ప్రకారం చెపుతున్నది లేనిది పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బొబ్బిలి ఐసిడిఎస్ కార్యాలయం తనిఖీ చేసి రిజిస్ర్టర్లు నిర్వహణ కార్యాలయ చుట్టూ మొక్కలు. కిచెన్ గార్డెన్ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. బాలసదనం స్టాఫ్‌తో మాటలాడి రిజిస్టర్లు పరిశీలించారు పీడీ వెంట బొబ్బిలి సీడీపీఓ జె విజయలక్ష్మి పాల్గొన్నారు.

## చంద్రబాబును గెలిపించినందుకు బాధపడుతున్నారు..

గజపతినగరం, జూలై 25, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి, చంద్రబాబును అందలం ఎక్కించినందుకు ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని జడ్పిటిసి గార తౌడు అన్నారు. బాబు షూరిటీ –మోసం గ్యారంటీ కార్యక్ర మం శుక్రవారం మండలంలోని కొత్తబగ్గాం గ్రామంలో నిర్వహిం చారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ హామీలను వివరిస్తూ.. ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో విపులికరించారు. ఏ గ్రామం వెళ్లిన ప్రజలు ఇప్పుడు మదన పడుతున్నారని, జగన్మోహన్ రెడ్డిని ఓడించినందుకు బాధపడు తున్నారని గార తౌడు అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, యూత్ కన్వీనర్ కే.పీ. నాయుడు, బెల్లాన త్రినాధరావు, కరణం ఆదినారాయణ, కనకల సుబ్రహ్మణ్యం, గ్రామ సర్పంచ్ పల్లి కావ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పక్కాగా ఫీవర్ సర్వే చేపట్టాలి



పార్వతీపురం, జూలై25, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల దృష్ట్యా గ్రామాల్లో పక్కాగా ఫీవర్ సర్వే చేపట్టాలని బందనొప్పి వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని బాలగూడ గ్రామంలో డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో 104 వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన గర్భిణీలకు, వృద్ధులకు, దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వారికి అన్నీ పరీక్షలు చేసి వారికి కావలసిన మందులుస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణలక్ష్మీ పూజలు..

శృంగవరపుకోట,జూలై25,ప్రభాతవార్త



శ్రావణ మాసం ప్రారంభం మొదటి శుక్రవారం కావడంతో భక్తులు భక్తి శ్రద్ధలతో లక్ష్మీ అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహిం చారు. ఎస్.కోట పుణ్యగిరి ప్రాంత సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల పుణ్యగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారికి ఈసందర్భంగా ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం ఆరు గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభిం చారు.మండల నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. శ్రావణ మాసం మొదటి శుక్రవారం లక్ష్మీ అమ్మవారి పూజలు ఘనంగా జరిగాయి.

## సాయి గౌతమి స్కూల్ విద్యార్థిని ప్రతిభ



గజపతినగరం జూలై 25, ప్రభాతవార్త

ఇటీవల సైనిక్ స్కూల్ ప్రవేశాలకు దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆరో తరగతి ప్రవేశాల పరీక్షలలో స్థానిక సాయి గౌతమి స్కూల్ విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న దాసరి మనస్విని సైనిక్ స్కూలుకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎస్.ఎస్. నాయుడు శుక్రవారం విలేకరులకు తెలిపారు. గుజరాత్ లోని బాల చాడి సైనిక్ స్కూల్లో మనస్వినికి సీటు లభించినట్లు చెప్పారు. ఇప్పటికే ఈ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షల్లో కూడా సత్తా చాటారు. ఈ సందర్భంగా మనస్విని పాఠశాల కరస్పాండెంట్ ఎస్.ఎస్.నాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ పై గ్రామాల్లో ప్రచారం

దత్తిరాజేరు, జులై 25 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు అన్నారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పాత్రికేయులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షులు రాపాక కృష్ణార్జున ఆధ్వర్యంలో వైసీపీ మండల నాయకులుతో ఈనెల 26 నుండి వచ్చే నెల మూడో తేదీ వరకు గ్రామాల్లో పర్యటించి బాబు చేసిన మోసాలను గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంభ చంద్రశేఖర్ మాజీ సర్పంచులు మహాదేవ్ ఫణేంద్ర రెడ్డి సింహాచలం పాల్గొన్నారు

## వరుణుడు కరుణతో ముమ్మరంగా వరినాట్లు



గరివిడి జులై,25 ప్రభాతవార్త

వరుణుడు కరుణించడంతో అన్నదాతలు వరి నాట్లుకి ఉపక్రమించారు. ఆశాజనకంగా నీటిలభ్యతతో వారు తమ పొలాల్లో హలాలు పట్టి వరినాట్లు ముమ్మరంగా నాటుతున్నారు. ప్రకృతి కరుణతో మండలంలోని అన్ని పంచాయతీ ల్లోనూ వరి పంటను ముమ్మరం చేశారు. మండలంలో వరి 4017 ఎకరాలు సాధారణ విస్తీర్ణం కాగా ఇప్పటి వరకు 572 ఎకరాల్లో వరినాట్లు పడ్డాయి. వరుణుడు గత రెండు రోజులు గా కరుణిస్తుండటం తో రైతులు చురుకుగా వరిసాగులో నిమగ్నమయ్యారు.

## పోలీసుల కార్టన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

పార్వతీపురం, జూలై25, ప్రభాతవార్త:



ప్రజల రక్షణ, భద్రత, నేరాలు, అక్రమ రవాణ నియం త్రణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ పోలీసు స్టేషను పరిధిలోని ఇందిరా కాలనీలో కార్టన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ద్వారా పోలీసులు 170 ఇండ్లల్లో సోదాలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే నేర నియంత్రణ, గంజాయి, నాటు సారా, మద్యం అక్రమ రవాణా, నిల్వలు గుర్తించేందుకు, అనుమా నిత వ్యక్తు లపై నిఘా ఏర్పాటు చేసేందుకు శుక్రవారం ఉదయం “కార్టన్ అండ్ సెర్చ్” ఆపరేషన్ చేపట్టారు. 3సెర్చ్ బృందాలను ఏర్పాటు చేసి, 07సబ్ రూట్స్ను కవర్ చేస్తూ ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రతీ బృందం లోను మహిళా పోలీసులు, అధికారులు ఉండే విధంగా చర్యలు చేపట్టారు. వ్యక్తులు పారిపోయేందుకు అవకాశం ఉన్న మార్గాలను ముందుగా గుర్తించి, ఆయా మార్గాలను పోలీసు బృందాలతో ముందు గానే దిగ్బంధనం చేసారు. పట్టణ సిఐ మురళీధర్, రూరల్ సిఐ గోవిందరావు, సీతానగరం ఎస్సై రాజేష్, టౌన్ ఎస్సైలు జగదీశ్ నాయుడు, గోవింద్, రూరల్ ఎస్సై సంతోషి, సిబ్బంది, స్పెషల్ పార్టీ, సీసీఎస్లు, వీఆర్డీలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన



కురుపాం, జూలై 24 ప్రభాతవార్త

చట్టాల అవగాహన గిరి సీమలలో అవగాహన కనిపించి నట్లు నీలకంఠాపురం సబ్ ఇన్స్పెక్టర్ నీలకంఠం తెలిపారు శుక్రవారం మండలంలో సంతోషపురం గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామంలో నైట్ హాల్ట్ చేసి వారికి చట్టాలు, మహిళల భద్రత, రోడ్ భద్రత, సైబర్ క్రైమ్, సంకల్పం మొదలైన వాటిపై అవగాహన కల్పించినట్లు ఎస్. ఐ నీలకంఠం తెలిపారు. గ్రామంలో బస చేసి గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్నట్లు తెలిపారు. సిబ్బంది కూడ పాల్గొన్నట్లు తెలిపారు.

## ఏజెన్సీ గిరిజన గ్రామాల రహదారుల నిర్మాణంలో కూటమి ప్రభుత్వం ముందంజ : టిడిపి అధ్యక్షులు యుగంధర్

పాచిపెంట, జూలై 25 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో ఏజెన్సీ గిరిజన ప్రాంతాల అభివృద్ధి కొరకు లింకు రోడ్లతో పాటు ప్రధాన రహదారులు నిర్మాణలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తూముందంజలో ఉందని మండల టిడిపి అధ్యక్షులు గూడెపు యుగంధర్ అన్నారు. గత పక్ష దినాలుగా సీఎం ఆదేశాల మేరకు సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలో శుక్రవారం ఏజెన్సీ గిరిజన పంచాయతీలైన గొట్టూరు మోట కూడు, బోర్రమామిడి , పరిధిలో గల గ్రామాల్లో ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల కు ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా వివరించారు. మండల టిడిపి అధ్యక్షులు యుగంధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల టిడిపి ఉపాధ్యక్షులు కే పోలినాయుడు పాచిపెంట ఎంపీటీసీ సభ్యులు ఉమా, కేసరి పిఎసిఎస్ అధ్యక్షులు ఎం. ఎం .రావు, మండల టిడిపి సీనియర్ నాయకులు పూసర్ల నర్సింగరావు మాజీ పిఎస్సిఎస్ అధ్యక్షులు దండి మోహన్ రావు, కేసలి గ్రామ కమిటీ అధ్యక్షులు ఆకుల శ్రీను మీది గ్రామాలకు చెందిన గిరిజన యువకులు దేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొటియా సరిహద్దు వివాదంపై మంత్రి ఇంటి వద్ద నిరసన



సాలూరు, జూలై 25 ప్రభాతవార్త

దశాబ్దాల కాలంగా కొటియా సరిహద్దు గ్రామాల సమస్య పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగనాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఆదివాసీ గిరిజనులు మంత్రి సంధ్యారాణి ఇంటి వద్ద నిరసన చేపట్టి వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ కొట్టియా గ్రామాల పై ఒడిస్సా ప్రభుత్వం దూకుడుగా అరికట్టాలని డిమాండ్ చేశారు. గిరిజనులు సాగు చేస్తున్న భూములు పైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపైన అంగన్వాడి కేంద్రాలపైన దాడులు చేస్తున్నారన్నారు. రక్షణగా ఉండవలసిన ప్రభుత్వం మౌనంగా ఉండడం సరికాదని శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలన్నారు. నాయకుల. సీదరపు, అప్పారావు, ఎన్.వై.నాయుడు, కోరాడ ఈశ్వరరావు, మర్రి శ్రీనివాసరావు, తాడంగి సన్నం కొంబులు, చరణ్, సుబ్బారావు, చింత జోగయ్య మర్రి మసి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

మక్కువ, జులై 25, ప్రభాతవార్త



మండలంలో మార్కొండపుట్టి పంచాయతీ పెద ఘుశిల గ్రామంలో పాటశాలలో పనిచేసి బదిలీపై వెళ్ళిన ప్రధాన ఉపాధ్యాయుడు పాలవలస శ్రీనివాస రావు, ఉపాధ్యాయుడు వెంకటనాయుడుకు శుక్రవారం గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది కలసి సన్మాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ 9 సంవత్సరాలు పనిచేసి కొమరాడ మండలం గంగరేగు వలస బదిలీపై వెళ్ళటం జరిగిందని అన్నారు ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దామని వృత్తి పట్ల అంకిత భావంతో వుండడం వలన గ్రామస్తులు గుర్తించి కార్యక్రమాన్ని చేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి శ్యామసుందర రావు, హెచ్ ఎం సుశీల,పద్మావతి, రామ్మోహన్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రతీ రోజూ గుడ్డు తినండి

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు

విజయనగరం, జులై 25, ప్రభాతవార్త ప్రతినిధి

పోషకాహార లోప నివారణకు ప్రతీ ఒక్కరూ రోజూ గుడ్డు తినాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కోడిగుడ్లు తినడం ద్వారా మంచి ప్రోటీన్ లభిస్తుందని సూచించారు. పదిమంది పొదుపు సంఘాల మహిళలకు ఎగ్ కార్టులను ఆయన స్థానిక టిటిడిసి మహిళా ప్రాంగణంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుత, నేషనల్ ఎగ్ కో- ఆర్డినేషన్ కమిటి (ఎన్ఇసిసి) రాష్ట్రంలో వెయ్యి మందికి ఎగ్ కార్టులను ఉచితంగా పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిందని తెలిపారు. మొదటి విడతగా రెండు నెలల్లో 250 ఎగ్ కార్టులను పంపిణీ చేస్తున్నామని, తరువాత నెల రోజుల్లోనే మిగిలిన వాటి పంపిణీని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ ఎగ్ కార్టుల ద్వారా గుడ్ల వినియోగం పెరగడమే కాకుండా, మెరుగైన పోషకాహారం అందుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపం ఎక్కువగా కనిపిస్తోం దని, విరివిగా, చౌకగానే లభించే గుడ్లను వినియోగించడం ద్వారా ఈ లోపం నుంచి బయట పడవచ్చునని సూచించారు. ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల సహకారంతో మహిళలను ఆర్థికంగానే కాకుండా సామాజికంగా, ఆరోగ్యపరంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ఎన్నో కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నారని మంత్రి శ్రీనివాస్ తెలిపారు.



## రాజు వెడలె...

విజయనగరం, జులై 25, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాతో పాటు రాష్ట్ర రాజకీయాలను అవపోసన పట్టిన పూసపాటి అశోక్ గజపతిరాజు శుక్రవారం కుటుంబ సభ్యులతో గోవా చేరు కున్నారు. శని వారం ఆయన గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన కాస్త భావోద్వేగానికి లోనయ్యారు. ఇక్కడి బంగ్లాని వీడుతున్న సమయంలో ఆయన మరోసారి కంటతడి పెట్టారు. సుదీర్ఘ ప్రయా ణంలో ప్రత్యక్ష రాజ కీయాల నుంచి వైదొల



గడాన్ని ఆయన ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. ఇదే ఆయన కంట తడికి కారణమైంది. వెరసి... ఇష్టంగానో, అయిష్టంగానో ఆయన ఇక్కడి బంగ్లాని వీడారు. గోవా తీరంలో అడుగు పెట్టారు. అక్కడ ఆయనకు సకల రాచ మర్యాదలతో అపూర్వ స్వాగతం లభించింది. ప్రోటోకాల్ ప్రకారం అశోక్ గజపతికి అక్కడి ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు రెడ్ కార్పెట్‌తో వెల్కమ్ చెప్పారు. అశోక్ గజపతి శనివారం గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.



## ఏడుకొండలుకు అభినందనలు

గజపతినగరం, జూలై 25, ప్రభాతవార్త

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఆరిశెట్టి ఏడుకొండల కు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం అభినందనల తో ముంచెత్తారు. స్థానిక మండల పార్టీ అధ్యక్షులు మేటికోటి భాస్కర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు గజపతినగరంలోని ఏడుకొండలు స్వగృహానికి వెళ్లి దుస్సాలవతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో ప్రధాన కార్యదర్శి కె. తౌడు, ఉపాధ్యక్షులు వి.సత్యనారాయణ, కార్యదర్శి బి.రామారావు, మాజీ మండలాధ్యక్షులు ఎం.ఎస్. ఎన్.రాజు, పాపినాయుడు మాస్టారు, గోపి,తవిటి నాయుడు, సీలింగ్ నాగరాజు, తదితరులు ఉన్నారు.

## అసంక్రమిక వ్యాధుల సర్వే పటిష్టంగా నిర్వహించే దిశగా వైద్యారోగ్యశాఖ

### ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్మోహన్




పార్వతీపురం,జూలై25, ప్రభాతవార్త

జీవనశైలి వ్యాధులైన అసంక్రమిక వ్యాదుల వ్యాప్తి, ప్రభావం అంచనా మరియు నియంత్రణకు వైద్యారోగ్య శాఖ మరింత పటిష్టంగా చర్యలు చేపట్టనుందని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్ మోహనరావు అన్నారు. ఇందుకు సంబంధించి మూడు రోజుల పాటు మంగళగిరిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎన్.సి.డి వర్క్ షాప్ కు జిల్లా నుండి ఎన్సీడి వైద్య బృందం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు కొనసాగిన ఎన్సీడీ3.0 సర్వే ద్వారా రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వ్యాదుల వ్యాప్తి ప్రభావం అంచనా వేయడం జరిగిందనీ, ఈ నివేదికలను అనుసరించి అసంక్రమిక వ్యాదుల వ్యాప్తిని ముఖ్యంగా క్యాన్సర్ ప్రభావం మరింత లోతుగా అధ్యయనం చేసి తద్వారా నియంత్రణ చర్యలు బలోపేతం చేసే దిశగా ఎన్సీడి 4.0 సర్వే చేపట్టనున్నారని అన్నారు. సరైన జీవనశైలి, ఆహారనియమావళి పై క్షేత్ర స్థాయిలో ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి ఆయనతో పాటు ఎపిడిమియాలజిస్ట్ డా కె. సూర్య కౌశిక్,ఎన్సీడి కో ఆర్డినేటర్ డా కె.సునీల్ కుమార్,ఎఫ్ఎల్.సి ఎస్. సాయిరమణి,మెంటల్ హెల్త్ కౌన్సిలర్ కృష్ణారావు హాజరయ్యారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం


కోటబొమ్మాళి, జూలై25, ప్రభాతవార్త



మండలంలోని దంత గ్రామ ఎంపీయుపీ పాఠశాల లో ఉపాధ్యాయులుగా పని చేసి ఇటీవల వేరువేరు గ్రామాలకు బదిలీపై వెళ్ళిన నలుగురు ఉపాధ్యాయు లకు శుక్రవారం దంత పాఠశాల అవరణలో గ్రామస్థులు, ఉపాధ్యాయులు, ఎంఈవోలు ఘనంగా సన్మానించారు. ఎంఈవో-1 సీహెచ్ గోవిందరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులలో పోటితత్వం ఏర్పడిరదని, క్రమశిక్షణతో వారి విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని ఈ పాఠశాలకు గతంలో మూడు పర్యాయాలు తనిఖీలకు వచ్చానని భోధన విషయంలో గాని, రికార్డులు నిర్వహణలో కానీ ఎలాంటి సమస్యలు లేవని ఆయన అన్నారు. ఎంఈవో -2 ఎల్వీ ప్రతాప్ మాట్లాడుతూ ఈ పాఠశాలతో నాకు చిరకాల సంబందం ఉందని కురుడు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసినప్పుడు ఇటు పక్కన తనిఖీలకు వచ్చేవాడినని, చక్కన్కైన భోదన ఉండేదని, ఇటీవల ప్రభుత్వం చేపట్టిన మోగా పేటిఎం కార్యక్రమాలు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమక్షంలో ఘనంగా నిర్వహిచంటం జరిగిందని దాని పట్ల ఉపాధ్యాయులు అంకిత భావం ఉందన్నారు. బదిలీపై వెళ్ళిన గొండు నారాయణరావు, డి. జోతి, గణేష్, వేణుగోపాలరావు సేవలను వారు కొనియాడారు. తమ ఉపాధ్యాయులు బదిలీపై వెల్లడంతో విద్యార్థిని విద్యార్థులంతా కన్నీరుమున్నిరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నక్క క్రిష్ణ, శిమ్మ వెంకటరావు, జనసైనికులు దుంగ మహేష్, నక్క సోమేష్, దుబ్బ రామారావు, స్థానిక ఉపాధ్యాయులు తవిటి నాయుడు, సూర్యనారాయణ, నిర్మల, రామారావులతో పాటు మండలంలోని పలువురు ఉపాధ్యాయులు హజరై వారి సేవలు కొనియాడారు.

## ఓపెన్ స్కూల్ గోడ పత్రిక ఆవిష్కరణ

### పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఆహ్వానం -మండల విద్యాశాఖ అధికారులు ఎం.చంద్రశేఖర్, టి.ధర్మశ్రీ



మెరకముడిదాం, జులై 25 , ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (దూర విద్యా విధానం) ద్వారా 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశం కొరకు ప్రారంభ గోడ పత్రిక ఆవిష్కరణను ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు ప్రారంభించారు. ఆగస్టు 31 2025 నాటికి పదవ తరగతిలో ప్రవేశం కోరే అభ్యర్థులు 14 సం.లు నిండి ఉండాలని, అదేవిధంగా ఇంటర్ ప్రవేశం కోరే అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి 15 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. ఈ ఓపెన్ స్కూల్ ప్రవేశం కొరకు ఓపెన్ స్కూల్ సెంటర్ అయిన మెరకముడిదాం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులను సంప్రదించాల్సిందిగా వారు తెలిపారు. సంబంధిత వివరాలకు మెరకముడిదాం ప్రధానోపాధ్యాయుల్ని 9440982120, 9441947199 సెల్ నంబర్లు సంప్రదించాల్సిందిగా తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు ఎం.చంద్రశేఖర్, టి.ధర్మశ్రీ, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్ఎంటిలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గౌస్య బేగం, ఏపీ ఎంఎస్ ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ్ కుమారి పాల్గొన్నారు.

26-7P g7exHMNWJQE.qxd:26-7P g7exHMNWJQE.qxd 1/1/02 7:27 AM Page 1



# మామునూర్ బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల

## ఎకరాకు రూ. కోటి 20 లక్షలు చెల్లించనున్న సర్కారు

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి భూసేకరణ చేయడానికి రాష్ట్రప్రభుత్వం రూ.205కోట్లు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్నాయుడు మార్చి నెలలో వరంగల్ నగరం శివారులోని మామునూరులో ఎయిర్‌పోర్టు నిర్మాణంకు సమ్మతి తెలిపారు. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్పోర్ట్స్ అథారిటీ నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత ఫైల్ సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలు పెడతామని కేంద్ర మంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యం లోనే భూ సేకరణ కోసం ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేసింది. ఇదిలా ఉంటే ఇటీవలే మామునూరు విమా నాశ్రయం నిర్మాణానికి భూములిస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.కోటి 20లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించింది. అలాగే ప్లాట్లకు, ఇళ్లకు సైతం న్యాయమైన పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదించడంతో భూ బాధితుల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. గత నెల రోజులుగా భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద, వరంగల్ ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఖిలావరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావు సఫలీకృతులయ్యారు.

**నిధుల విడుదలపై మంత్రి సీతక్క ధన్యవాదాలు**

మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులకి అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయగా...అందుకు కృషి చేసిన సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. మామునూరు విమా నాశ్రయం నిర్మాణానికి భూములిస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.కోటి 20 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించినట్టు వివరించారు.అలాగే ప్లాట్లకు, ఇళ్లకు సైతం న్యాయమైన పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదిం చారు. గత నెల రోజులుగా భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో తాము జిల్లా ఇంఛార్జీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లాకి చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధి కారులు కృషి చేస్తున్నట్టు వివరించారు. కేరళలోని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం మాదిరిగా మామునూరు ఉండాలని ప్రణాళికలు రచిస్తున్నట్టు వివరించారు. సుమారు 1,000 ఎకరాల్లో నిర్మించనున్నట్టు చెప్పారు. ఎయిర్ పోర్టు పూర్తయితే, మామునూరు విమానాశ్రయం ప్రారంభమైతే చుట్టుపక్కల ప్రాంతాలే కాకుండా సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచి అక్కడికి వెళ్లే రహదారుల వెంట అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు ఇస్తున్న నేరగాళ్ల నుంచి జప్తు చేసిన సెల్‌ఫోన్లు, లాప్‌టాప్

## సైబర్ నేరగాళ్లకు మ్యూల్ బ్యాంకు ఖాతాలిస్తున్న 9 మంది నేరగాళ్ల అరెస్టు

### సెల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లు జప్తు

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** విదేశాల్లో వుండే బడా సైబర్ నేరగాళ్లకు భారత్‌లో నేర కలాపాలు సాగించేందుకు ఏజెంట్లుగా వుంటూ వారి కి మ్యూల్ బ్యాంకు ఖాతాలు సమకూరుస్తున్న తొమ్మిది మంది నేరగాళ్లను సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడ్డ నేరగాళ్లలో ఇద్దరు రాజస్తాన్‌కు చెందిన వారు కాగా మిగతా ఏడుగురు తెలంగాణకు చెందిన వారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 16 సెల్ ఫోన్లు, ఒక లాప్‌టాప్, రెండు కార్డుతో పాటు 82,500 రూపాయల నగదును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబరాబాద్ కొత్వాల్ అవినాష్ మొ హంతి శుక్రవారం నాడు మీడియాకు వెల్లడించారు. సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ క్రమంలో రా ష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీసు విభాగాలకు సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు సమాచారం ఇస్తుండడం తెలిసిందే. ఇలా అందిన సమాచారం మేరకు సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు సైబర్ నేరగాళ్లకు మ్యూల్ బ్యాంకు ఖాతాలు అందిస్తున్న ఓ ముఠాను పట్టుకున్నారు. ఈ ముఠాలో రాజస్తాన్‌కు చెందిన సుమిత్ రాథోడ్, మన్‌వేంద్ర సింగ్ రాథోడ్, తెలంగాణకు చెందిన మహమ్మద్ నదీం ఉర్ రెహమాన్, మహమ్మద్ నయీం ఉర్ రెహమాన్, మహమ్మద్ షఫీ, ఎస్.భరత్, తెలుగు మహేష్, అబ్దులన ఖలీద్, జెల్‌పిటి మహేష్ వున్నారు. వీరంతా ఒక ముఠాగా ఏర్పడి విదేశాల్లో వుంటూ సైబర్ నేరాలకు పాల్పడే బడా కేడీల కు భారత్‌లో తమ పేరిట వున్న కరెంటు బ్యాంకు ఖాతాలను కమీషన్ కోసం ఇస్తున్నారు. ఇదే సమయంలో సై బర్ నేరాల వల్ల తమ ఖాతాలకు వస్తున్న నగదును సిం కార్డులు, మొబైల్ అప్లికేషన్ ద్వారా విత్ డ్రా చేసుకుంటున్నారు. ఈ ముఠా టెలిగ్రాం అలియాస్ జాక్ అనే సైబర్ ముఠాలో కీలకంగా వుందని తేలింది. గచ్చిబౌలిలోని డిఎల్ఎఫ్ హోటల్‌తో పాటు నగరంలోని పలుచోట్ల త్రీ స్టార్ హోటల్ లో వారం పది రోజుల పాటు వుంటూ ఎవరికి అనుమానం రాకుండా గోల్‌మాల్ కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఇందుకోసం ఎపికె ఫైల్ అప్లికేషన్ ను వాడుతున్నారు. ఇది కేవలం శాంసంగ్ మొబైల్ ఫోన్‌లోనే పనిచేస్తుందని తేలింది. పట్టుబడ్డ నిందితులను జైలుకు తరలిం చారు. నిందితులపై బిఎన్ఎస్‌లోని సమాచార చట్టం 2008 కింద కేసు నమోదు చేశా రు. కాగా ఈ తరహా కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా వుండాలని కొత్వాల్ అవినాష్ మొహంతి కోరారు. సైబర్ నేరగాళ్లకు మ్యూల్ బ్యాంకు ఖాతాలు అందించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పంటల వివరాల నమోదులో డేటా వినియోగం

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాగవుతున్న పంటల వివరాలు అంచనా వేయడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. దీనికి సంబంధించి తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిపాదించిన ప్రాజెక్టుపై హైదరాబాద్‌లోని సచివాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో సాగవుతున్న పంటల విస్తీర్ణం అంచనా వేయటం ద్వారా రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి వీలుంటుందన్నారు. కావున వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు బృందం ముందస్తు అంచనా వేయటానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఇతర వసతులను ఉపయోగించనున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా రెండు మాసాల వరకు రాష్ట్రంలో పంటల వారిగా సాగవుతున్న విస్తీర్ణాన్ని అంచనా వేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వాటి అమలుకు అవసరమైన నిధులు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా రానున్న కాలంలో ప్రభుత్వం అమలు చేయనున్న పంటల భీమా పథకానికి సమగ్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం అందించాలని సూచించారు. వివిధ పంటలను ఆశించు చీడపీడల వివరాలను కూడా సెన్సార్ అమర్చడం ద్వారా ముందుగానే తెలుసుకునే వీలుందని, ఈ దిశగా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వివిధ పంటలలో ఈ పంటకాలం నుంచే ప్రయోగాలు చేపట్టాలన్నారు.

## నర్సులే సమాజానికి ప్రాణదాతలు

### గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

### ఘనంగా 4వ బ్యాచ్ బిఎస్సీ నర్సింగ్ విద్యార్థుల స్నాతకోత్సవ సభ




స్నాతకోత్సవ సభకు హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), జూలై 25, ప్రభాతవార్త:** నర్సింగ్ వృత్తి కీలకమైనదని, నర్సులే సమాజానికి ప్రాణ ప్రధాతలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మహిళా దక్షత సమితి విద్యాసంస్థలు, బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నుంచి బీఎస్సీ నర్సింగ్‌లో పట్టభద్రుల 4వ బ్యాచ్ స్నాతకోత్సవ కార్యక్రమం చందానగర్ గంగారంలోని మహిళ దక్షతసమితి ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.నర్సులు సమాజానికి అదృశ్యశక్తులన్నారు. నర్సులు కేవలం డిగ్రీలు తీసుకోవడమే కాకుండా సరికొత్త బాధ్యతలు, హామీలు, మానవజాతికి సేవ చేయలన్న లక్ష్యాన్ని స్వీకరించారని గుర్తుచేసుకోవాల న్నారు. డాక్టర్ సరోజ్ బజాజ్‌లాంటి నాయకత్వపు మార్గనిర్ధేశత్వంలో విద్యార్థులు నూతన ప్రపంచంలోనికి ఎంతో ఉత్సాహంతో డిగ్రీ సాధించారని, సాధికారతతో కూడిన మహిళలుగా సమాజానికి చికిత్స చేయటానికి బయట అడుగుపెట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఏరాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్, ఐపీఎస్ అధికారిణి అభిలాష బిస్త్ మాట్లాడుతూ.. నర్సింగ్ అనేది కేవలం ఒక ఉద్యోగం కాదని, అదొక దైవకార్యం లాంటిదన్నారు. వృత్తిపరమైన జీవితాల్లోనికి పవిత్రభావనతో అడుగుపెట్టాలన్నారు. వసుద ఫార్మా కెమ్ లిమిటెడ్ సీఎండీ మంతెన వెంకట రామరాజు మాట్లాడుతూ.. వైద్యవ్యవస్థకు ఎంతగానో అవసరమైన నర్సింగ్ వృత్తి కీలకమైనదన్నారు. తపాడియా డయాగ్నస్టిక్స్ ఎండి డాక్టర్ మహేశ్ తపాడియా మాట్లాడుతూ.. కోవిడ్ వంటి మహమ్మారుల సమయంలో కూడా ఎంతో ధైర్యంగా సేవలందించిన మహిళా దక్షత సమితికి తమ వంతు సహకారం అందిస్తామని,ఉచితంగా నర్సింగ్ విద్యార్థులందరికి తలసీమియా పరీక్షలు చేయిస్తామన్నారు.

మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ మాట్లాడుతూ.. 1991లో స్థాపించిన తమ సంస్థలో ఇప్పటి వరకు 10వేల మందికి పైగా యువతులు నిరుపేదలుగా తమ వద్దకు వచ్చినవారేనని, వారికి వైద్యం, ఆర్థిక టెక్నాలజీ రంగాల్లో శిక్షణనిచ్చి జీవితంలో స్థిరపడే విధంగా తమవంతు సహకారం అందిస్తున్నా మన్నారు. విద్యార్థుల అవసరాలకు, ఆడిటోరియం నిర్మాణానికి దాదాపు 1.15 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో బాలికల హాస్టల్, ఆడిటోరియంలకు తమ దాతృత్వం చాటుకుంటున్న దాతలు సజ్జన్ కుమార్ గోయెంకా,అరుణా మాలిని, నిర్మలా గోయెంకా,దివంగత రాంగోపాల్ గోయెంకాలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళ దక్షత సమితి సంస్థల ఆధ్వర్యంలో బీఎస్సీ నర్సింగ్ గ్రాడ్యుయేట్స పూర్తిచేసిన 50 మంది విద్యార్థులకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పట్టాలను అందించారు.

ఈ కార్యక్రమానికి వెయ్యిమందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు, అతిథులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎండిఎస్ ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మి,విమలా భద్రుకా,మున్నా జెగెతియ,శారదా గుప్త, జయా బహితి, షీలా సొంతా లియా, అనిత్ అగర్వాల్, లక్ష్మీకుమార, రాజశ్రీజైన్, జ్ఞానపతి పరాష్,డాక్టర్ ఆకాశ్ అగర్వాల్, లలిత కుమార్ అగర్వాల్, శ్యాంసుందర్ ముందాడ,శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో సింగరేణికి రూ.35 కోట్ల నష్టం

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో సింగరేణి బొగ్గు ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రధానంగా ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు వెలికితీతకు అంతరాయం ఏర్పడింది. మూడు రోజుల్లో లక్ష టన్నులకుపైగా ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. దీంతో సింగరేణికి సుమారు 35 కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని అంచనా.

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిలో ఓపెన్‌కాస్ట్ గనులు కీలకంగా ఉన్నాయి. రాత్రి షిఫ్ట్‌ల్లో వర్షం ఎక్కువగా కురుస్తుండడంతో ఎక్కడికక్కడే డంపర్లు నిలిచిపోతున్నాయి. వర్షం కారణంగా ఒక్క రోజు శ్రీరాంపూర్‌ఏరియా ఓసీల్లో 43 శాతం, మణుగూరులో 36, మందమర్రిలో 39, ఇల్లెందులో 65, ఆర్జీ-3లో 50, భూపాలపల్లిలో 43 శాతం మాత్రమే బొగ్గు ఉత్పత్తి జరిగింది.

## హెచ్‌ఎండిఏ ముందస్తు ప్రణాళిక చర్యలు భేష్

### హెచ్‌ఎండిఏ ప్రణాళికలపై జెడిఏ ప్రతినిధులు బృందం అధ్యయనం

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండిఏ) ప్రణాళికా చర్యలు బాగున్నాయని జైపూర్ డెవలప్‌మెంట్ అథారిటీ (జెడిఏ) ప్రతినిధి బృందం సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం జైపూర్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ ఆనంది నేతృత్వంలో ప్రతినిధి బృందం హెచ్‌ఎండిఏ కార్యాలయాన్ని సందర్శించించారు. ఈ బృందంలో ప్లానింగ్ డైరెక్టర్ ప్రీతి గుప్తా, అదనపు చీఫ్ టౌన్ ప్లానర్ అంకుర్ దధీచ్, అసిస్టెంట్ టౌన్ ప్లానర్ రుషికేష్ కొల్టే పాల్గొన్నారు. హెచ్‌ఎండిఏ ప్రణాళికా కార్యక్రమాలు, మెట్రోపాలిటన్ అభివృద్ధిలో అనుసరిస్తున్న వాటిని అధ్యయనం చేయడానికి ఈ ప్రతినిధి హైదరాబాద్ నగరానికి వచ్చారు. ఇక్కడ అమలు అవుతున్న వాటి స్థితిగతులను పరిశీలించాలన్నదే జెడిఏ ప్రతినిధులు బృందం ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సంస్థ అభివృద్ధిపై సమగ్ర సమీక్షా ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుత మాస్టర్ ప్లాన్లు, రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్లు, ల్యాండ్ పూలింగ్ పథకాలు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతం - 2050 కోసం రూపొందించిన సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను వివరించారు. ఇందులో ..కాంప్రెహెన్సివ్ మొబిలిటీ ప్లాన్, ఆర్థికాభివృద్ధి ప్రణాళిక, బ్లూగ్రీన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్లాన్‌లను ఏకీకృతంగా కలిపింది, జిఐఎస్ ఆధారిత బేస్ మ్యాప్ ద్వారా మొత్తం మెట్రోపాలిటన్ ప్రాంతానికి ఆధారభూతంగా పని చేస్తున్నదని తెలిపారు. అదనంగా, తెలంగాణ యొక్క ముఖ్యమైన పట్టణ ప్రాంతం కోసం 3డి డిజిటల్ ట్విన్.. అభివృద్ధి చేస్తుండటం, అలాగే కొత్త ..కాంప్రెహెన్సివ్ బిల్డింగ్ రెగ్యులేషన్స్.. రూపకల్పనలో ఉన్నట్లు తెలియజేశారు. సమావేంలో ఉన్నతాధికారులు ఎస్. దేవేందర్ రెడ్డి, ప్లానింగ్ డైరెక్టర్లు కె. విద్యాధర్, ఎం. రాజేంద్ర ప్రసాదనాయక్‌తో పాటు పలువురు టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి నేతలు బిసిలకు వ్యతిరేకులు

### రఘునందర్‌రావు బిసి రిజర్వేషన్ అమలు కోరుకోవడం లేదు: ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** బిసి బిల్లును వ్యతిరేకిస్తూ బిజెపి నాయకులు మాట్లాడుతున్న తీరు దారుణం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సిఎల్‌పిలో శుక్రవారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి అగ్రవర్ణ కులాల్లో పుట్టినా రిజర్వేషన్‌తెచ్చారని సామాజిక న్యాయం పట్ల రేవంత్ రెడ్డికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనం అన్నారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్కసారైనా బిసిలను ప్రధాని చేశారా అని ఇవాళ కాంగ్రెస్ ను ప్రశ్నించిన రఘునందన్ రావుకు

తాజాగా ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. బిసి బిల్లు అమలు కాకూడదని రఘునందన్ రావు కోరుకుంటున్నారని ఆరోపించారు. బిసిలకు న్యాయం చేసే విషయంలో బిజెపికి క్లారిటీ లేదని దుయ్యబట్టారు. రాష్ట్రం పంపిన బిల్లును ఆమోదించకుండా ఉంగ్రెస్ పై విమర్శలు చేయడం ఏంటని మండిపడ్డారు.

బిజెపి అగ్రకుల పార్టీ అని బిసిలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తోందని ధ్వజమెత్తారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, మా పార్టీని ప్రశ్నించే బదులు రఘునందన్ రావు మీ బిజెపి అధ్యక్షుడు ఎవరు? బిసిలకు అధ్యక్ష పదవి ఇవ్వమని అధిష్టానాన్ని మీరెందుక అడగరు అని ఆది శ్రీనివాస్ నిలదీశారు. కాంగ్రెస్ చెప్పే సామాజిక న్యాయం మాటలకే పరిమితం కాదని మన్మోహన్ సింగ్ లాంటి నేతను రెండు సార్లు ప్రధానిగా చేసిన ఘనత మాదేనన్నారు.

## మహిళా వర్సిటీకి త్వరలో పూర్తిస్థాయి సిబ్బంది

### సమావేశమైన ఉన్నతస్థాయి కమిటీ

**హైదరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి త్వరలోనే పూర్తిస్థాయి సిబ్బంది నియమితులు కానున్నారు. ఇప్పటి వరకు ఉస్మానియా యూనివర్సిటీలో భాగంగా ఉన్న కోఠి మహిళా కళాశాలను విశ్వవిద్యాలయంగా ప్రభుత్వం ఉన్నతీకరించిన సంగతి తెలిసిందే. ఉస్మానియా విశ్వవిద్యాలయం, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం మధ్య బోధన, బోధనేతర సిబ్బంది.. ఇతర ఆస్తులను విభజించేందుకు ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని నియమించిన సంగతి తెలిసిందే.

అందులో భాగంగా శుక్రవారం ఉన్నతస్థాయి కమిటీ మొదటి సమావేశం జరిగినట్టు తెలిసింది. అయితే వివిధ కారణాల రీత్యా కమిటీ సభ్యులైన ఓయూ విసి, మహిళా వర్సిటీ విసి సమావేశానికి హాజరు కానున్నట్టు తెలిసింది. మొదటి సమావేశంలో బోధన, బోధనేతర సిబ్బంది విభజనకు సంబంధించి చర్చించినట్టు తెలిసింది. ఓయూలో పనిచేస్తున్న వారికి, ప్రస్తుతం కోఠి ఉమెన్స్ కాలేజీగా కొనసాగుతున్న కాలేజీలో బోధన చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి ఆప్షన్లను ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిసింది. అయితే బోధనా సిబ్బందిలో మహిళా యూనివర్సిటీకి సబ్జెక్టుల్లో ఇతర ఆప్షన్లు లేకుంటే.. కొత్తగా రిక్రూట్ చేసుకునే వరకు వారిని మహిళా వర్సిటీలోనే కొనసాగాలని సూచించనున్నారు.

కమిటీ మెంబర్ సెక్రటరీగా రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, సభ్యులుగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, ఓయూ విసి ప్రొఫెసర్ ఎం కుమార్, మహిళా వర్సిటీ విసి ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, ప్రత్యేక ఆహ్వానితుడిగా ఓయూ మాజీ విసి ఆచార్య తిరుపతిరావును నియమించారు. విభజన అనంతరం పూర్తిస్థాయి యూనివర్సిటీగా ఏర్పడనుంది.

## పంటలకు ప్రాణం.. వర్షాలతో అన్నదాతల హర్షం

### ఉమ్మడి జిల్లాలో వేధిస్తున్న ఎరువుల కొరత

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావం వల్ల పంటలకు ఊపిరి పోసినట్లయింది ఈ ఏడాది ప్రారంభంలో నైరుతి రుతుపవనాలు ముందుగా ప్రవేశించిన ఎప్పటికీ సరైన వర్షాలు కురవలేదు దీంతో మొదట్లో పంటలు సాగు చేసే రైతులు వర్షాలు లేక రెండు మూడు దఫాలుగా దుక్కిలో విత్తనాలను నాటవలసి వచ్చింది. దీంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్నారు ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది వానల కోసం రైతులు నెల రోజులుగా ఎదురు చూస్తున్నారు జూన్ నెల లో వర్షాలకు వేసిన విత్తనాలు మొలవక పోవటం అన్నదాతలను ఆందోళన కలిగించింది. కాలం వచ్చాక పెరిగిన ఎండ వడగాల్పుల వల్ల వేసిన విత్తనాల మొలకలు కూడా ఎండి పోయాయి ఖమ్మం జిల్లాలో వానాకాలంలో 5.80 లక్షల ఎకరాల్లో ఎకరాల్లోనూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 6.30 లక్ష ఎకరాల్లో పంటలు పండించాలని వ్యవసాయ శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది.

ఆ మేరకు ఉమ్మడి జిల్లాలో నాలుగున్నర లక్షల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు కుంటలు బావులలో బోర్లలో నీరు చేరటంతో వరి నాట్లు వేసే పనుల్లో రైతులు నిమగ్నమై ఉన్నారు వీటితోపాటు వర్షాభా పరిస్థితి వల్ల ఇంకా సాగు చేయాల్సిన మొక్కజొన్న జొన్న కంది మిరప తోటలను పూర్తిస్థాయిలో వేయలేకపోయారు. ఈ వర్షాల వల్ల ఆ పంటలను కూడా ఇప్పుడు వేసే అవకాశం ఉంది ఈ దశలో రైతులకు అవసరమైన యూరియా కాంప్లెక్స్ డిఏపి లాంటి ఎరువులు మార్కెట్లో దొరకటం లేదు ఎరుల కోసం రైతులు దుకాణాల చుట్టూ పడిగాపులు కాస్తున్నారు ప్రధానంగా ఖమ్మం కొత్తగూడెం భద్రాచలం పాల్వంచ మధిర సత్తుపల్లి ఇల్లందు తదితర ప్రాంతాల్లో రైతులు ఎరువుల దుకాణాల ముందు ముందు క్యూలు కట్టి నిల్చుంటున్నారు ఒకవైపున ప్రభుత్వం ఎరువులకు ఎలాంటి కొరతలేదని ఎరువులు బ్లాక్ మార్కెట్లో తరలించిన గాని అధిక రేట్లకు విక్రయించిన గాని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నప్పటికీ వ్యాపారుల్లో మార్పు రావటం లేదు.

ఫలితంగా ఒకవైపు ఎరువుల సరఫరా తక్కువగా ఉంటే మరోవైపు మార్కెట్లో ఉన్న ఎరువులు కూడా వ్యాపారులు రైతులకు అందించడం లేదు దీంతో ఉమ్మడి జిల్లాలో ఎరువుల కొరత తీవ్రంగా ఏర్పడింది.



ప్రహ్లాద్‌జోషికి వినతిపత్రం ఇస్తున్న ఎంపిలు ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, బిసి నేతలు గుజ్జ కృష్ణ, నందగోపాల్ తదితరులు

## హెల్త్ వర్సిటీలో ఎంబిబిఎస్, బిడిఎస్ కన్వీనర్ కోటా

## రిజిస్ట్రేషన్ల గడువు 30వ తేదీకి పెంపు

**హైదరాబాద్, ప్రభాతవార్త, జూలై 25:** రాష్ట్రంలో కొనసాగుతున్న కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీలో ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సుల్లో కన్వీనర్ కోటా ప్రవేశాల రిజిస్ట్రేషన్ కోసం నిర్దేశించిన గడువును పొడిగించారు. రిజిస్ట్రేషన్‌ను ఈ నెల 30 వరకూ పొడిగిస్తున్నట్టు కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ప్రకటించింది. గతంలో రిజిస్ట్రేషన్ గడువు ఈ నెల 25 వరకు ఉన్న సంగతి తెలిసిందే. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గడువును పొడిగించినట్టు యూనివర్సిటీ అధికారులు ప్రకటించారు. 2025-26 విద్యా సంవత్సరానికి కాంపిటెంట్ అథారిటీ కోటా కింద ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సులలో ప్రవేశానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం నోటిఫికేషన్‌ఈ నెల 15న జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద 2025-26 విద్యా సంవత్సరానికి ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సుల్లో ప్రవేశానికి నేషనల్ ఎలిజిబిలిటీకమ్ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) యుజి-2025లో కటాఫ్ స్కోర్‌లు, అంతకంటే ఎక్కువ సాధించడం ద్వారా అర్హత సాధించిన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తుల చివరి తేదీని పొడిగించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి వచ్చిన అనేక అభ్యర్థనలతోపాటు స్థానిక, స్థానికేతర సమస్యలకు సంబంధించి కోర్టు కేసు కారణంగా ఈ నెల 30 సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినట్టు రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కేబినెట్ సమావేశం 28వ తేదీకి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 25:** తెలంగాణ కేబినెట్ సమావేశం ఈనెల 28కి వాయిదా పడింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. ఎఐసిసి కార్యాలయంలో బీసీ రిజర్వేషన్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసేందుకు సిఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి ఢిల్లీకి వెళ్లిన విషయం తెలిసిందే. వీరితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఐదుగురు మంత్రులు ఢిల్లీలోనే ఉన్న కారణంగా కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేయాలని నిర్ణయించారు. ఈ భేటీని ఈ నెల 28న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తామని వెల్లడించారు. కాగా, సిఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సాయంత్రానికి ఢిల్లీ నుంచి తిరిగి హైదరాబాద్ వచ్చేశారు.

## అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్-2025లో నారాయణ విద్యార్థులకు స్వర్ణ, రజత పతకాలు

**హైదరాబాద్, ప్రభాతవార్త, జూలై 25:** అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్ (ఐపిహెచ్‌వో) 2025లో నారాయణ విద్యార్థులు స్నేహిల్ ఝా, ఆగం షాలు స్వర్ణ, రజత పతకాలు గెలుచుకున్నారు. 2025 జూలై 18 నుండి 24 వరకు ఫ్రాన్స్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో ఆకట్టుకు న్నారు. భారత్ తరపున పాల్గొన్ని విజయకేతనం ఎగురవేశారు. అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్ (ఐపిహెచ్‌వో) అనేది జూనియర్ కాలేజీ విద్యార్థుల కోసం ప్రపంచవ్యాప్తంగా జరిగే అత్యంత ప్రతిష్టాత్మక పోటీ పరీక్ష. ఈ పరీక్షలో విద్యార్థులు సిద్ధాంతాలు, ప్రయోగాత్మక భౌతిక శాస్త్రాల్లోని జ్ఞానం, తర్కం, విశ్లేషణ సామర్థం, సమస్య పరిష్కార నైపుణ్యం, వివిధ నైపుణ్యాలను సమగ్రంగా పరిశీలిస్తుంది. ఈ పోటీ ప్రతి సంవత్సరం వివిధ దేశాల్లో నిర్వహించబడుతుంది. 87 దేశాల నుండి పాల్గొన్న వందలాది విద్యార్థుల మధ్య పోటీని తట్టుకుని వివిధ దశలను దాటుకుంటూ చివరిదైన



5 దశను విజయ వంతంగా దాటి ఫైనల్లో విజేతలుగా నిలిచారు. ప్రపపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. అంతర్జాతీయ వేదికపై స్నేహిల్ ఝా, ఆగం షా చూపిన అసాధారణ ప్రతిభా పాటవాలు, అత్యుత్తమ ప్రదర్శన వారి మేధస్సుకు, నిరంతర కృషికి నిదర్శనంగా నిలుస్తోంది. నారాయణ విద్యాసంస్థల్లో అందించే అత్యుత్తము శిక్షణ ఫిజిక్స్ ఒలింపియాడ్ మరోసారి తార్కాణంగా నిలుస్తోంది.

చిన్న వయస్సు నుండే శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించడంలో నారా యణ విజయవంతం అవుతోంది అనడానికి వీరి విజయాలే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి. సింధూర నారాయణ మాట్లాడుతూ నారాయణ విద్యార్థులు అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్ 2025లో సాధించిన విజయం పట్ల ఎంతో గర్విస్తున్నామన్నారు. ఇది వ్యక్తిగతంగా వారి జీవితంలో ఒక గొప్ప మైలురాయి మాత్రమే కాదని.. నారాయణ కుటుంబం మొత్తానికి, అలాగే యావత్ భారతావనికే గర్వకారణమన్నారు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి శరణి నారాయాణ మాట్లాడుతూ ఒలింపియాడ్ శిక్షణ విధానానికి వచ్చే సరికి స్పష్టమైన కాన్సెప్ట్, లక్ష్యబద్ధమైన శిక్షణ, వ్యక్తిగత మార్గదర్శకతను కలిపి రూపొందించబడిందన్నారు.

## పార్టీలకతీతంగా బిసి బిల్లుకు మద్దతు ఇవ్వాలి

### బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలి

### కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషికి ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జూలై 25,ప్రభాతవార్త:** పార్టీలకతీతంగా బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని మరో ఎంపి బీదమస్తాన్‌రావు, బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ దుర్గా నరేష్, ఢిల్లీ ఇన్‌చార్జ్ కర్రీ వేణు మాధవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి నంద గోపాల్, మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ శారద లతో కలిసి కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ..బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యాంగపరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవన్నారు. గతంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం, బి సీ వ్యతిరేక వైఖరి అవలంబించడం మూలంగానే ప్రమోషన్లలో రిజర్వేషను పెట్టలేదు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసిందన్నారు. ఈవిషయాలపైన అన్నీ పార్టీలతో చర్చిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల క్రితం పార్లమెంట్ లో బీసీ బిల్లు పెడితే 14 పార్టీలు బిఆర్ఎస్, టి.డి.పి. డి.ఎం.కె. అన్నా డి.ఎం.డి. పి.ఎం.క, సమాజ్ వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, తీటీశి, జనతాదళ్ (యునైటెడ్), జనతా దళ్ (దీ), కాంగ్రెస్ పార్టీ, నేషన్ లిష్టు కాంగ్రెస్ పార్టీ, ఆప్నా దళ్, లోక్ దళ్ పార్టీలు మద్దతు ఇచ్చాయని కానీ బిజెపి పార్టీ మద్దతు ఇవ్వకపోవడంతో బిల్లు పాస్ కాలేదని కావున బిజెపి బీసీ బిల్లుకు తమ విధాన ప్రకటన చేయాలని కోరారు.

# గంగానది ప్రక్షాళన కోసం



వారణాసి... గంగా ఘాట్‌లన్నీ మంత్రాలతో నిండిపోయి ఉంటాయి. భక్తి పారవశ్యంతో నిండిపోవాలనీ, ఆ గంగా నదిలో స్నాన మాచరించాలనీ, అయినవాళ్లకి పుణ్యలోకాలు దక్కాలనీ... ఇలా ఎంతోమంది నిత్యం అక్కడికి చేరుకుంటారు. ఈ క్రమంలో వాళ్లు వదిలే చెత్త తక్కువేమీ కాదు. దీంతో గంగానదీ కలుషిత మవుతోంది. దీనికి కొంతైనా అడ్డుకట్ట వేయాలనుకున్నారు కొందరు మహిళలు.

ఆ నిర్ణయం వాళ్లకి ఉపాధిని అందిస్తోంది. గంగానది స్నానమాచరించాక ఆ వస్త్రాలను చాలామంది అక్కడే వదిలేస్తుంటారు. ఆ వస్త్రాలన్నీ గుట్టల్లా పేరుకొని పోతున్నాయి. వాటికోసరూపమిస్తే మాగుంటుందని తలచారు అక్కడి ఐఏఎస్ ఆఫీసర్ అక్షత్ వర్మ. స్థానిక హోప్ వెల్ఫేర్ ఫౌండేషన్‌తో కలిసి మహిళలకు వస్త్రాలతో బ్యాగుల తయారీలో శిక్షణ ఇప్పించారు. అలా శిక్షణ తీసుకున్న కొందరు మహిళలు 2023 డిసెంబరులో 'గ్రీన్ ఆర్మీ'గా ఏర్పడ్డారు. ఆ వస్త్రాలను సేకరించి, బ్యాగులుగా కడుతున్నారు. దీనికోసం వాటిని శుభ్రపరచడం, శానిటైజ్ చేయడం వంటివి చేస్తారట. ఆపైనే బ్యాగులుగా మలుస్తారట. వీళ్లంతా ఒకప్పుడు ఇల్లుదాటనివారే. కుటుంబానికి తోడు నిలవొచ్చు. పుణ్యక్షేత్రాన్ని పర్యావరణ హితంగా మలచొచ్చన్న ఆలోచనతో ఈ క్రతువులో భాగమయ్యారు. నిజానికి తొలిరోజుల్లో ప్లాస్టిక్ వాడకం తగ్గించొచ్చన్న ఆలోచనతో ఈ వస్త్రలను ఉచితంగా ఇచ్చారు ఆపై మున్సిపాలిటీ దుకాణాల వాళ్లు డబ్బులకు తీసుకోవడం మొదలుపెట్టారు. ఇక్కడి నీటి సమస్య ఎక్కువగా ఉండేది. అలాంటిది ఉన్న నీటిని కలుషితం చేయకుండా చూడమంటే పట్టించుకునేవారు కాదు. దీంతో మొదట బావులు, గుంటలు, నది చుట్టుపక్కల బాగు చేయడం మొదలుపెట్టాం. అప్పుడే ప్లాస్టిక్ కవర్లు, దుస్తుల వృథాని చూసినప్పుడు బాధ వేసేది. దానికో పరిష్కారం చూపగలిగిం నందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ బ్యాగుల తయారీతోపాటు మార్పునకు కారణమవు తున్నామని గర్వంగా చెబుతారీ మహిళలు. □

# మహిళల హక్కుల కోసం పోరాటం చేసి..



మహిళా సమానత్వం, హక్కుల గురించి అందరూ మాట్లాడతారు.. కానీ వీటిపై పోరాటం చేసే వారు తక్కువమంది ఉంటారు. అలాంటి వారిలో వర్షా దేశ్‌పాండే గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆమె.. గత 35 ఏళ్లుగా లింగ సమానత్వం, భ్రూణహత్యల నిర్మూలన, మహిళల సంక్షేమం, హక్కులు, జనాభా నియంత్రణ, స్త్రీ ప్రత్యుత్పత్తి హక్కుల ఆరోగ్యం.. వీటిపై అలుపెరుగని పోరాటం చేస్తోంది.

ఓ సంస్థను నెలకొల్పిన ఆమె.. ఈ వేదికగా వివిధ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో మహిళల స్థితిగతులను కళ్లకు కడుతోంది. ఇలా ఆమె చేస్తోన్న ఈ కృషే తాజాగా ఆమెకు 'ఐక్యరాజ్య సమితి జనాభా పురస్కారం' దక్కేలా చేసింది. ఇందిరా గాంధీ, జేఆర్‌డీ టాటా తర్వాత ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకున్న మూడో భారతీయురాలిగా ఘనత సాధించారు వర్ష. ఈ నేపథ్యంలో ఈ మహిళా లీడర్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..!

అలా ఎందుకు? అనిపించింది! వర్షది మహారాష్ట్రలోని సతారా జిల్లా. ఆమెది ముక్కుసూటి వ్యక్తిత్వం. తన మనసులోని భావాల్ని కుండబద్దలు కొట్టినట్లు ధైర్యంగా చెప్పడం ఆమెకు చిన్న వయసు నుంచే అలవాటు! అయితే 1980ల్లో తను కాలేజీలో చదువుకుంటున్నప్పుడు 'ముల్గి ఝాలి హో'అనే నాటకాన్ని చూసింది. మహిళ పైన వివక్షకు అద్దం పట్టేలా ఉన్న ఈ నాటకం ఆమె ఆలోచనలో పడేసింది. స్త్రీలకే ఇన్ని కష్టాలు? అసలు ఆడపిల్లల్ని ఈ సమాజం ఎందుకు వద్దనుకుంటోంది? అన్న ప్రశ్నలు నా మనసును మెలిపెట్టాయి. ఆపై ఇదే నాటకంలో నేనూ భాగమై.. ఊరూరా దీన్ని ప్రదర్శిస్తూ మహిళల వెతల్ని కళ్లకు కట్టడంలో కీలక పాత్ర పోషించా. అంతేకాదు.. స్త్రీలపై ఉన్న వివక్షను అంతమొందించి.. వారికీ పురుషులతో సమాన అవకాశాలు, హక్కులు కల్పించేలా. చేయడం మొదలుపెట్టా.. అంటోన్న వర్షం.. ఈ నాటకంతో తన కెరీర్ లక్ష్యమేంటో తనకు అవగతమైందని చెబుతోంది.

**లైబ్రరీతో మొదలు....** శక్తిని చాటుతూనే మహిళల సమానత్వం కోసం పోరాటం చేయాలని నిర్ణయించుకుంది "తొలుత 'ప్రతిశబ్ద' పేరుతో ఓ లైబ్రరీని ఏర్పాటుచేసింది. మహిళా రచయితలు రాసి వారి ఆత్మకథల్ని ఈ గ్రంథాలయంలో పొందారు. ఇవన్నీ చూశాక పెళ్లంటూ చేసుకుంటే నన్ను తనతో సమానంగా చూసే వ్యక్తి చేసుకోవాలనుకున్నా. ఓ రోజు పేపర్లో ఓ యాడ్ చూశా. కులమత భేదాలతో సంబంధం లేకుండా. కట్నంతో పనిలేకుండా వరుడికి వధువు కావాలని అందులో ఉంది. వెంటనే అతడిని సంప్రదించా. మొదట లేఖలతో మొదలైన మా పరిచయం నెమ్మదిగా ప్రేమలో పడే ఒకరినొకరం పూర్తిగా తెలుసుకున్నాక పెళ్లి చేసుకోవాలనుకున్నాం. అయితే మా ఇద్దరి కులాలు వేరు కావడంతో ఇంట్లో మా పెళ్లికి ఒప్పుకోలేదు. కానీ నెమ్మదిగా ఇంట్లో ఒప్పించి సంజీవ్ తో ఏడడుగులు నడిచా. ఆయన నా అభిరుచుల్ని అర్థం చేసుకొని ఆలోచనల్ని గౌరవిస్తారు. నాకు నచ్చిన అంశాల్లో నన్ను ప్రోత్సహిస్తారు. చాలా మంది పెళ్లయ్యాక తమ స్వేచ్ఛను కోల్పోతారు. కానీ నాకు మాత్రం వివాహం తర్వాతే పూర్తి స్వేచ్ఛలభించినట్ల నిపించింది..అంటూ తన లవ్ లైఫ్ గురించి చెబుతారు వర్ష .సమస్యలకు సమాధానంగా..! ఇక పెళ్లి తర్వాత ఓవైపు ఇంగ్లీష్ టీచర్‌గా పనిచేస్తూనే.. మరో వైపు న్యాయవిద్యను పూర్తి చేశారు. వర్ష చదువు పూర్తి న్యాయ పట్టా పుచ్చుకున్నాక మహిళా హక్కుల పోరాటంపై పూర్తి దృష్టి పెట్టారామె. ఈ విధంగానే 1990లో 'దళిత్ మహిళా వికాస్ మండల్' అనే సంస్థను స్థాపించారు. తొలి అడుగుగా వివాహబంధంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలేంటో తెలుసుకునేందుకు జిల్లావ్యాప్తంగా ఓ చిన్నపాటి సర్వే చేశారు. వాళ్ల సమస్యలను అంతమొందించి.. వారి జీవితాల్లో వెలుగులు నింపాలనుకున్న ఆమె.. స్థానిక కలెక్టర్‌ని కలిసి ఆయా మహిళలకు సొంత రేషన్ కార్డులు ఇప్పించారు. అంతేకాదు..



వాళ్లకు జీవనోపాధి నైపుణ్యాలూ నేర్పించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 5 వేల మందికి పైగా మహిళలు తమ భర్త, అత్తింట్లో వేధింపులు, ఇతర సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలుసుకున్నారు. వీరికి ముఖ్యోద్దేశంతో ఇక్కడి కలెక్టర్ సహకారంతో మేం చేసిన తొలి ప్రయత్నం విజయవంతమైంది. పాకశాస్త్రంలో ప్రావీణ్యం ఉన్న ఆయా మహిళలకు చేయూతనందించాం.." అంటూ తాము ప్రారంభించిన పలు కార్యక్రమాల గురించి చెప్పారు. వర్ష. సమస్యలకు సమాధానంగా..! ఇక పెళ్లి తర్వాత ఓవైపు ఇంగ్లీష్ టీచర్‌గా పనిచేస్తూనే.. మరో వైపు న్యాయవిద్యను పూర్తి చేశారు. వర్ష చదువు పూర్తై న్యాయ పట్టా పుచ్చుకున్నాక మహిళా హక్కుల పోరాటంపై పూర్తి దృష్టి పెట్టారామె. ఈ విధంగానే 1990లో 'దళిత్ మహిళా వికాస్ మండల్' అనే సంస్థను స్థాపించారు. తొలి అడుగుగా వివాహబంధంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలేంటో తెలుసుకునేందుకు జిల్లావ్యాప్తంగా ఓ చిన్నపాటి సర్వే చేశారు. వాళ్ల సమస్యలను అంతమొందించి.. వారి జీవితాల్లో వెలుగులు నింపాలనుకున్న ఆమె. □

# తేలిక పట్టు అందాలు



శుభాల శ్రావణంతో పండుగలు మొదలు అయ్యాయి. పండుగలు, పెళ్లిళ్ల ఒకటేమిటి ఎన్నెన్నో కార్యక్రమాలు. వేడుక ఏదైనా లక్ష్మీకళ ఉట్టిపడేలా కనిపించాలని మగువల ఆరాటం. ఫాస్ట్ ఫ్యాషన్‌లో ఫ్యూజన్ ట్రెండ్స్ ఎన్నో రకాలు వచ్చిపోతుంటాయి. కానీ దక్షిణ భారతంలో మాత్రం ప్రత్యేక సందర్భం అంటే పట్టు కట్టాల్సిందే. వీటిల్లోనూ ఎన్నో రకాలు. మరి ఏం ఎంచుకోవాలన్న ప్రశ్న రానే వస్తుంది. కంచి, బెనారస్, మంగళగిరి, ఉప్పాడ సిల్క్‌ల హవా నిన్నమొన్నటి దాకా సాగింది. ఇప్పుడు వెంకటగిరి, నారాయణపేట గద్వాల పట్టుదే ట్రెండ్ అంతా. ఒకప్పుడు అమ్మా, అమ్మమ్మలు ఎంచుకున్న ఈ తరం అమ్మాయిలూ ఎంతో ఇష్టంగా కట్టుకుంటున్నారు. ఆధునికంగా తయారవుతున్నారు. తేలిగ్గానూ ఉండటం వల్ల ఎంతో సౌకర్యంగానూ ఉంటున్నాయి. పూజ చేసినప్పుడూ, పేరంటానికి వెళ్లినప్పుడూ అనువుగా ఉంటాయి. జరీ అంచుల ధగధగలు శ్రావణ శోభ కళ్లకు కట్టేస్తాయి. అలాంటి డిజన్లలో ఇవి కొన్ని.









# బెల్లం వెన్న పొంగనాలు



కావాల్సినవి : దోశ పిండి, కొబ్బరి, బెల్లం, క్యారెట్ తురుము-కప్పు చొప్పున, నెయ్యి-నాలుగు చెంచాలు, వెన్న-కప్పు, కాజు, బాదం, పిస్తా ముక్కలు-పావు కప్పు.

**తయారీ:** పెద్ద గిన్నెలో దోశ పిండి, కొబ్బరి, క్యారెట్ తురుము, వెన్న, ఎండు ఫలాల ముక్కలు వేసి బాగా కలపాలి. పొయ్యి వెలిగించి గిన్నె పెట్టి బెల్లం వేసి, తగినన్ని నీళ్ల పోసి తీగ పాకం తయారు చేసుకోవాలి. ఈ పాకాన్ని దోశ పిండిలో పోసి చక్కగా కలపాలి. పొంగనాల పెనంలో కాస్తంత నెయ్యి రాసి ఈ పిండిని పొంగనాల్లా వేసుకోవాలి. కొద్ది కొద్దిగా నెయ్యి వేస్తూ రెండు వైపులా చక్కగా కాల్చుకోవాలి. అంతే రుచికరమైన తియ్యతియ్యని బెల్లం వెన్న పొంగనాలు రెడీ. □

# గోంగూర ప్రయోజనం- 2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**రక్తశుద్ధికి:** గోంగూరలోని ఐరన్, విటమిన్ సి రక్తంలో హీమోగ్లోబిన్ శాతాన్ని పెంచి రక్తహీనతని, అధిక రక్తస్రావాల్ని తగ్గిస్తుంది. ఇది లింఫాటిక్ రక్తప్రసరణకి మంచిది. ఫోలేట్స్, విటిమిన్ బి6 వల్ల హీమోస్థాసిస్ స్థాయుల్ని నిర్వహిస్తుంది. ఐరన్ లోపాన్ని తగ్గిస్తుంది. ఎర్రరక్తకణాల ఉత్పత్తికి, కణాలకి ఆక్సిజన్ సరఫరా చేసి ఎనర్జీ లెవల్స్‌ని పెంచి రక్తాన్ని శుద్ధిచేస్తుంది. స్లీఎస్ వ్యాధుల్ని నివారిస్తుంది. **రక్తపోటు:** కొలెస్ట్రాల్/గుండె గోంగూరలోని పొటాషియం, మెగ్నీషియం వల్ల అధిక రక్తపోటుని తగ్గస్తుంది. హైబిపి ఉన్నవారిలో రక్తప్రసరణని మెరుగుపరచి స్ట్రోక్, పక్షవాతం రాదు. గోంగూర నీళ్ల త్రాగిన చెడుకొలెస్ట్రాల్, ట్రైస్లిజురైడ్స్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డిఎల్) పెరుగుతుంది. గోంగూరలోని లిపో ప్రోటీన్స్ వాసోడైల్‌టర్స్‌గా, రక్తనాళాలు కుచించుకుపోకుండా చేయడం వల్ల కార్డియోవాస్క్యుషర్ వ్యాధులు, గుండె జబ్బులు రావు. గుండె ఆరోగ్యానికి గోంగూర చేసే మేలు అంతా ఇంతా కాదు.

**కేశ సంరక్షణకు:** జుట్టురాలడం, బట్టతల, తెల్లవెంట్రుకలు రావడం, జుట్టు చివర్ల చిట్లిపోవడం, కళావిహీనమైన జుట్టు, చుండ్రు వంటి సమస్యలకి గోంగూర పేస్ట్ మంచిది. గోంగూరని ఆహారంగా తీసుకుంటే వెంట్రుకలు నల్లగా, ఒత్తుగా, ఆరోగ్యంగా తయారవుతాయి.

**చర్మసౌందర్యానికి:** గోంగూరలోని అమినోఆసిడ్స్, అధిక విటమిన్స్ మినరల్స్ వల్ల చర్మం హైడ్రేట్‌గా, కాంతివంతంగా ఉంటుంది. మొటిమలు, వడగుల్లలు, కురుపులు, బోధకాలు, వాపులు, తేలికపాటి రక్తస్రావాల్ని, దీర్ఘ కాలిక చర్మవ్యాధుల్ని తగ్గిస్తుంది. **డయాబెటిస్:** గోంగూర డయాబెటిస్ రాకుండా చేస్తుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచి చక్కెర, యూరిక్ ఆసిడ్ స్థాయిల్ని తగ్గిస్తుంది. ఇది ప్రీడయాబెటిక్స్‌కి, డయాబెటిక్ రోగులకి చాలా మంచిది. గోంగూరలోని ఫైబర్ చక్కెర శోషణని నెమ్మదింపచేసి, రక్తంలో చక్కెర స్థాయిల్ని పెరగకుండా నిరోధించడంలో సహాయపడతాయి. **ఎముకల బలం :** గోంగూరలోని కాల్షియం, మెగ్నీషియం వల్ల ఎముకలు దృఢంగా ఉండి కీళ్ళనొప్పులు, ఆస్టియోఫోరోసిస్ రాకుండా చేస్తాయి. గోంగూరలోని విటమిన్ బి,సి వల్ల విరిగినెముకల్ని తద్వారా నయం చేస్తుంది. చిగుళ్ళ సమస్యలు, దంతసమస్యలు, నోటి అల్సర్స్ తగ్గుతాయి. **పురుషులు :** గోంగూరలోని ఆంటిబాక్టీరియల్ ఎఫెక్ట్స్ వల్ల యూరిన్ ఇన్ఫెక్షన్స్ వరిబీజంని తగ్గించి మూత్రవిసర్జనని మెరుగుపరుస్తుంది. పురుషుల్లో వీర్యవృద్ధిని పెంపొందిస్తుంది. సుఖవ్యాధులు రాకుండా వాటి నివారణలో కూడా ఉపయోపడుతుంది.

**స్త్రీలు :** గోంగూర గర్భాశయానికి సరైన రక్త ప్రవాహాన్ని ప్రేరేపించి బహిష్టి సమస్యల్ని, అధిక రక్త స్రావాన్ని, పీరియడ్స్ క్రాంప్స్‌ని తగ్గిస్తుంది. థైరాయిడ్ సమస్యలకి కూడా గోంగూర చాలా మంచిది. గర్భిణీల్లో వచ్చే డయాబెటిస్, రక్తపోటు, జీర్ణకోశ సమస్యలకి, మొలలు, మల బద్ధకానికి గోంగూరలోని విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ వల్ల కంట్రోల్‌లో ఉంచుతాయి. ఆంటీ ఆక్సిడెంట్ల పవర్‌హౌస్ అయిన గోంగూర శిశువు అభివృద్ధికి చాలా మంచిది. పుట్టుకతో వచ్చే న్యూరల్ ట్యూబ్ లోపాలు వంటి అనేక వ్యాధులు రాకుండా డిఎన్ఎలో మార్పు తెస్తుంది. అయితే దీన్ని గర్భధారణలో మితంగా తీసుకుంటే ఒత్తిడి అదుపులో ఉంటుంది. గర్భిణీల్లో రోగనిరోధకశక్తి పెరిగి గర్భ స్రావాలు కావు. గోంగూర తింటే పాలు తగ్గిపోతాయి. శరీరంలో వాపులు, నీరు ఎక్కువ ఉంటే గోంగూరని పథ్యంగా తింటే నీరు తగ్గుతుంది.

**జాగ్రత్తలు :** గోంగూరని ఏదో ఒక రూపంలో తీసుకుంటే సహజ ఔషధంలా పని చేస్తుంది. గోంగూర మన ఆరోగ్యానికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. గోంగూర పచ్చడి కోడి మాంసంతో సమానమని చెప్తారు. వేడి చేసి బలం కల్గించే ఆకుకూరని పిల్లలు, వృద్ధులు అందరూ తీసు కోవచ్చు. గోంగూర సహజ మందు మరియు డైజెస్టివ్ బూస్టర్ అని చెప్పవచ్చు. గోంగూరని ఎక్కువగా తినకుండా మితంగా సంవత్సరం పొడవునా తీసుకోవచ్చు. వారానికి 1-2 సార్లు తినడమే మేలు. దగ్గు ఆయాసం, తుమ్ములు, ఎలర్జీ ఉన్నవారు ఏదో ఒక రూపంలో గోంగూరని తినడం వల్ల సీజనల్ వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధకతని పెంపొదిస్తుంది (53%) కాబట్టి ఆకలి లేని వారికి మంచిది డయాబెటిస్, బి.పి.గుండెజబ్బులున్నవారు, గర్భిణీలు, బాలింతలు, మందులు ఎక్కువగా వాడేవారు మితంగా తీసుకోవాలి. గోంగూర ఎక్కువగా తింటే వేడి చేస్తుంది. ఆహారం సరిగా జీర్ణం కాదు. □

# ఈ దిండుతో గురకకి చెక్ !



మెనోపాజ్ వల్ల చాలామందికి చీమ చిటుక్కుమన్నా మెలకువ వచ్చేస్తుంది. దీనికి తోడు భాగస్వామి గానీ లేదా ఇంట్లో పెద్దవాళ్లుగానీ అదే పనిగా గురక పెడుతుంటే నిద్ర సంగతి దేవుడెరుగు.. ఆ శబ్దం చిర్రెత్తిస్తుంది. అందుకేనేమో ఈ మధ్య గురకని తగ్గించేందుకు మార్కెట్లోకి కొత్త ఉత్పత్తులు చాలానే వస్తున్నాయి. వాటిల్లో ఒకటి హూతీ యాక్టివ్ పిల్లో. ఇది గురక రావడాన్ని ముందే గుర్తించి, నిద్ర లోంచి లేవకుండానే తల పొజిషన్‌ను మార్చి శ్వాస సరిగ్గా అందేలా చేయడం ద్వారా గురకని నియంత్రిస్తుందట. అదెలా అని ఆశ్చర్యపోకండి. ఎందుకంటే ఇది ఏఐపిల్లో. దనెక్స్ట్ జనరేషన్ యాంటీ స్నోర్-పిల్లో అనీ అంటున్నారు. చూడ్డానికి అచ్చం మెమరీ ఫోమ్ దిండులానే ఉంటుంది. ఈ దిండులోని సెన్సర్లు.. బోన్ కండక్షన్ టెక్నాలజీ సాయంతో గురక రాకని గుర్తించి.. బ్లూటూత్ ద్వారా స్మార్ట్‌ఫోన్‌లోని ఆప్‌ను అలర్ట్ చేస్తాయి. అది కాస్తా గురక తీవ్రతనీ శ్వాస, గుండె వేగాల్నీ లెక్కించి.. ఆ వ్యక్తికి మెలకువ రాకుండానే దిండులో వైబ్రేషన్స్ వచ్చేలా చేసి తలను కదిలించేలా చేస్తుంది. తద్వారా గురకను అరికడుతుందట. మార్కెట్‌లో ఉన్న ఇది గురక బాధితులకి గొప్ప వరమే మరి! □

# ఆదిత్య హృదయం



రామ రావణ యుద్ధం భీకరంగా జరుగుతోంది. రాముడు రావణుడి శిరస్సులు ఖండిస్తుండగా ఓ తల కిందపడగానే ఆ స్థానంలో మరో తల మొలుస్తోంది. అప్పుడిక ఆదిత్య హృదయం జపించి విల్లెక్కుపెట్టి బాణాలు వదిలాడు. రావణుడు పడిపోయాడు. రామరావణ యుద్ధ సన్నివేశమిది. అరుణాచలంలో శేషాద్రి స్వామి అవదూత దీన్ని గురించి ఓ నిగూఢ అర్థం తెలియజేశారు. కామక్రోధాలు రాక్షసుల వంటివి. రాక్షసులు నిశాచరులు. చీకటిలోనే కామ క్రోధాలు విజృంభిస్తాయి. వ్యక్తిలో అలాంటి గుణాలు ఉన్నంత వరకు ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలను లోబరచుకోవడం సాధ్యం కాదు. జ్ఞానజ్యోతి కాంతులను వెదజల్లినప్పుడే అజ్ఞానాంధకారం తొలగిపోతుంది. కామక్రోధాలూ, రాక్షసత్వం నశిస్తాయి. అటుపై ఇంద్రియాలు విషయతపన లేక అణగారిపోతాయి. రావణుడు కామక్రోధాలు మూర్తీభవించిన నిండు విగ్రహం. నిశాచరుల నియంత. అతడిపది తలలూ జ్ఞానేంద్రియ, కర్మేంద్రియాలకు నిదర్శనం. శ్రీ రామచంద్రుడు తలలన్నింటినీ ఛేదించినా రావణుడు జీవించే ఉన్నాడంటే అతడిలో కామక్రోధాలు నశించలేదని అర్థం. ఆదిత్యహృదయ పఠనంతో ఆ ప్రదేశమంతా వెలుగు నిండిపోయింది. అంధకారం అంతరించిపోయింది. కామక్రోధాలు అదృశ్యమయ్యాయి. అని విపులీకరించారు అవదూత స్వామి. ఆదిత్య హృదయానికి అసాధ్యమైంది ఏదీ లేదన్నారు మహర్షులు. □

ఆధ్యాత్మికం

# యాపిల్ తింటున్నారా..



రోజూ ఒక యాపిల్ తింటే డాక్టర్‌తో పని ఉండదని చిన్నప్పటి నుంచీ వింటున్నాం కదా! ఇంతకీ ఇందులో ఉన్న సుగుణాలేంటో, ఎన్ని విధాలుగా ఉపయోగపడుతుందో చూద్దామా..

కెలోరీలు, పిఈచు, సి-విటమిన్, కాపర్, పొటాషియంలతో యాపిల్ మంచి పోషకాహారం. మలబద్ధక సమస్యను నివారిస్తుంది. ఇది రక్తపోటును క్రమబద్ధం చేస్తుంది. అగ్నాశయానికి (పాంక్రియాజ్) మంచిది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంట, తాపం, బాధల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మంచి పోషకాలతో దండిగా ఉంటుది కాబట్టి త్వరగా ఆకలి వేయదు. బరువు తగ్గాలనుకునేవారికి యాపిల్ మంచిది. అమెరికాలో 40 వేలమంది మీద జరిపిన పరిశోధనలో యాపిల్స్ తినేవారిలో గుండెజబ్బులు వచ్చే అవకాశం చాలా తక్కువని తేలింది. టైప్ 2 డయాబెటిస్, రక్తంలో చక్కెరలను నియంత్రిస్తుంది. సైనస్ ఉబ్బసం తదితర శ్వాస ఇబ్బందులను నివారిస్తుంది. క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతుంది. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది త్వరగా జీర్ణమవుతుంది కనుక వృద్ధులకు, అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి కూడా మంచిది. మనలో చాలామంది యాపిల్ చెక్కు తీసి తినడానికి ఇష్టపడతాం. నిజానికి అందులో యాంటీ ఆక్సిడెంట్లు విస్తారంగాఉన్నాయి కాబట్టి తీయకుండానే తినాలని చెబుతున్నారు ఆహార నిపుణులు. యాపిల్ ఎలా తిన్నా రుచిగానే ఉంటుంది. □

# తెర

## కూలీ చాలా స్పెషల్




సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న కూలీ చిత్రంపై అంచనాలు పెరిగిపోయాయి. ఈ సినిమాలో నాగార్జున మెయిన్ విలన్‌గా నటిస్తున్నారు. ఆయన పాత్ర చాలా అద్భుతంగా ఉంటుందని శ్రుతి హాసన్ తెలిపారు. నాగార్జున నెగెటివ్ రోల్‌లో ఫెంటాస్టిక్‌గా నటించారని, ఆయనకు అందరూ సూపర్ ఫ్యాన్స్ అయిపోతారని ఆమె అన్నారు. ఈ మూవీలో నాగ్ చాలా కూల్‌గా కనిపిస్తారని శ్రుతి పేర్కొన్నారు.

ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, షౌబిన్ సాహిర్, సత్యరాజ్, శ్రుతి హాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ క్యామియో చేయగా.. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్‌లో కనిపించనున్నారు. తాజాగా శ్రుతి హాసన్ ఈ సినిమా గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. నాగ్ పాత్రకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. కూలీ సినిమాలో నాగార్జున మెయిన్ విలన్‌గా కనిపించనున్నారు. ఈ విషయాన్ని లోకేష్ కనగరాజ్ ఇదివరకే కన్ఫార్మ్ చేశారు. ఇప్పుడు శ్రుతి హాసన్ దీనిపై మాట్లాడుతూ.. ఆ పాత్రలో నాగ్ అద్భుతంగా నటించారని తెలిపారు. ఈ సినిమాతో ఆయనకు అందరూ సూపర్ ఫ్యాన్స్‌గా మారిపోయామని చెప్పారు. ఖినాగార్జున గారితో నాకు ఈ సినిమా కంటే ముందు నుంచే పరిచయముంది. ఆయన ఎల్లప్పుడూ ఛార్మింగ్ గా, వండర్ ఫుల్ గా ఉంటారు. ఈ మూవీలో ఆయనతో వర్క్ చేయడం ఎక్స్ట్రా స్పెషల్. ఎందుకంటే నాగ్ సార్ కి ఇది ఫస్ట్ నెగెటివ్ క్యారక్టర్. ఆయన ఆ పాత్రలో ఫెంటాస్టిక్‌గా నటించారు. నేను ఎప్పుడూ ఆయనకి అభిమానినే. కానీ ఇప్పుడు మేము సూపర్ ఫ్యాన్స్ అయిపోయాం. మీరు కనీసం ఊహించను కూడా ఊహించలేరు. అది మాత్రం చెప్పగలను. సినిమాలో ఆయన చాలా కూల్ గా కనిపిస్తారు అని శ్రుతి అన్నారు. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## బాలీవుడ్ బ్యూటీతో బాస్ డ్యాన్స్

మెగా కంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ విశ్వంభరఅప్డేట్స్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో మేకర్స్ మూవీ నుంచి ఇంట్రెస్టింగ్ అప్డేట్ పంచుకున్నారు. షూటింగ్ చివరి షెడ్యూల్ ప్రారంభమైనట్లు తెలిపారు. అంతేకాదు ఈ షెడ్యూల్‌లో బాస్ ఫ్యాన్స్‌కి కిక్కెకించే ఒక స్పెషల్ సాంగ్ షూట్ చేస్తున్నట్లు తెలియజేస్తూ ఫొటోను షేర్ చేశారు. ఈ ఫొటోలో లేడీ డాన్సర్స్ అంతా కలర్ ఫుల్ కాస్ట్యూమ్స్‌లో కనిపిస్తుండగా.. కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్, డైరెక్టర్ వశిష్ఠ మానిటర్‌లో చూస్తూ ఉన్నారు. మెగాస్టార్ బ్యాక్ సైడ్ లుక్‌లో స్టైలిష్‌గా కనిపించారు. అయితే విశ్వంభరలో ఒక స్పెషల్ నెంబర్ ఉండబోతుందని ఇప్పటికే వార్తలు వినిపించారు. ఇప్పుడు ఈ ఫొటోలతో అది నిజమేనని అర్థమవుతోంది. ఈ సాంగ్‌లో బాలీవుడ్ బ్యూటీ మోనీ రాయ్ మెగాస్టార్ జోడీగా స్టెప్పులేయనున్నట్లు తెలుస్తోంది. మోని రాయ్ స్క్రీన్ ప్రెజెన్స్, గ్లామర్, ఆమెకున్న క్రేజ్ సినిమాకు ప్లస్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు.

సోషియో ఫాంటసీ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని యువీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఇందులో వీఎఫెక్స్ ప్రధాన ఆకర్షణగా నిల్వనున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే విడుదలైన టీజర్‌లో గ్రాఫిక్స్ నాసిరకంగా ఉన్నాయని విమర్శలు రావడంతో.. నిర్మాతలు వీఎఫెక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహిస్తున్నారు. ప్రేక్షకులకు మంచి అనుభవాన్ని అందించాలనే ఉద్దేశంతో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో కలిసి పనిచేస్తున్నారు. దీని కారణంగానే విడుదల కూడా ఆలస్యమవుతూ వస్తుందని టాక్. ఈ సినిమాలో మెగాస్టార్ సరసన



త్రిష కృష్ణన్ కథానాయికగా నటిస్తోంది. దాదాపు 18 ఏళ్ల గ్యాప్ తర్వాత మళ్లీ చిరంజీవి, త్రిష కలిసి స్క్రీన్ పై కనిపించబోతున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి విశ్వంభరను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



## ఒకేరోజు 15 సినిమాలు

మూవీ మొఘల్ డాక్టర్ డి.రామానాయుడు తర్వాత అత్యధిక చిత్రాలు నిర్మించిన వ్యక్తిగా, శతాధిక చిత్ర నిర్మాతల్లో రెండవ వాడిగా ఘనతకెక్కిన భీమవరం టాకీస్ అధినేత తుమ్మలపల్లి రామసత్యనారాయణ... ప్రపంచ సినిమా చరిత్రలోనే తొలిసారిగా ఒకేసారి 15 చిత్రాల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నారు. ప్రపంచ రికార్డుగా నమోదు కానున్న ఈ చారిత్రక ఘట్టానికి హైద్రాబాద్ లోని సారథి సూడియో వేదిక కానుంది. సినిమా రంగంతోపాటు పలు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ ప్రపంచ రికార్డుకు ప్రత్యక్ష సాక్షులు కానున్నారు. మన భారత స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఈ అరుదైన ఘట్టం శ్రీకారం చుట్టుకోనుంది.



## అభినయ కృష్ణ దర్శకత్వంలో కామాఖ్య

సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో అభినయ కృష్ణ దర్శకత్వంలో ఓ థ్రిల్లింగ్ మూవీ తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి కామాఖ్య అనే పవర్ ఫుల్ టైటిల్ ఖరారు చేశారు. డివైన్ వైబ్‌తో వున్న టైటిల్ పోస్టర్ అదిరిపోయింది.

డైరెక్టర్ అభినయ కృష్ణ ఈ సినిమా కోసం మిస్టీరియస్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ యూనిక్ కథని సిద్ధం చేశారు. ఈ చిత్రంలో ఆనంద్, శరణ్య ప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్, రాఘవ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి గ్యాని సంగీతం అందిస్తున్నారు. రమేష్ కుశేందర్ రెడ్డి డీవోపీగా వర్క్ చేస్తున్నారు. భూపతి యాదగిరి ఆర్ట్ డైరెక్టర్. ఈచిత్రానికి సంబధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.


## ఆయన వల్లే నేను ఈ స్థానంలో ఉన్నా




యంగ్ హీరో నరేష్ అగస్త్య, దర్శకుడు విపిన్ దర్శకత్వంలో, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై ఉమా దేవి కోట నిర్మించిన మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా ఖిమేఘాలు చెప్పిన ప్రేమ కథఖిలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. చిత్రంలో రబియా ఖతూన్ కథానాయిక. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు టీజర్లు, సాంగ్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. ఈ చిత్రం ఆగస్ట్ 22న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో నరేష్ అగస్త్య మాట్లాడుతూ.. ట్రైలర్ మీ అందరికీ నచ్చిడం ఆనందంగా వుంది. ఆగస్టు 22న సినిమా రిలీజ్ అవుతుంది. హీరో కంటే అందంగా ఉండే కామియో కావాలి. అందుకే వెతికి వెతికి రాజాని పట్టుకున్నారు(నవ్వుతూ). తను నాకు మంచి స్నేహితుడు. రబియా చాలా అద్భుతంగా నటించింది. వెరీ బ్యూటీఫుల్ క్లీన్ ఫిలిం ఇది. ప్రొడ్యూసర్ ఉమాదేవి కోట మాట్లాడుతూ.. మీరందరూ ఆదరిస్తే మరిన్ని సినిమాలు చేయాలని ఉంది అన్నారు. హీరోయిన్ రబియా మాట్లాడుతూ.. నా ఫస్ట్ డైరెక్టర్ ధనుష్. ఆయన వల్లే నేను ఇప్పుడు ఈ స్థానంలో నిలుచున్నాను అన్నారు. డైరెక్టర్ విపిన్ మాట్లాడుతూ సినామా కోసం చాలా ఎఫర్ట్ పెట్టామన్నారు. యాక్టర్ రాజా మాట్లాడుతూ చాలా క్లియర్ విజన్‌తో డైరెక్టర్ మోహన్ కృష్ణ మా అందరిని చాలా డిఫరెంట్‌గా చూపించారు అన్నారు.

## కంటెంట్‌పై ఫోకస్



వరసగా సినిమాలైతే చేస్తున్నారు కానీ ఎందుకు చేస్తున్నారో కూడా శ్రీలీలకు కూడా అర్థం కావట్లేదు. అసలెప్పుడు వస్తున్నాయో.. ఎప్పుడెళ్తున్నాయో కూడా తెలియట్లేదు ఆమె సినిమాలు. ఈ ఏడాది రాబిన్ హుడ్, జూనియర్ సినిమాలతో వచ్చినా ఫలితం లేదు. కంటెంట్‌పై ఫోకస్ పెట్టమ్మా.. గ్యాప్ తీసుకున్నా పర్లేదంటున్నారు ఫ్యాన్స్. స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ కోసం చూస్తున్నారు శ్రీలీల. రవితేజ మాస్ జాతర, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలతో పాటు తమిళంలో శివకార్తికేయన్ పరాశక్తి.. హిందీలో కార్తిక్ ఆర్యన్ సినిమాల్లో నటిస్తున్నారు ఈ బ్యూటీ. వీటిలో శ్రీలీలకు కమ్ బ్యాక్ ఇచ్చే సినిమా ఏదవుతుందనేది ఆసక్తికరంగా మారింది. మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ బోర్సే సైతం మాంచి కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. విజయ్ దేవరకొండ కింగ్డమ్ జూలై




31న రానుంది.. అలాగే దుల్కర్ సల్మాన్ కాంతా, రామ్ ఆంధ్రాకింగ్ తాలూక సినిమాలు 2025లోనే రానున్నాయి. వీటితో కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు ఈ బ్యూటీ. ఇక రష్మిక మందన్నకు హిట్స్ ఉన్నాయి కానీ గ్యాప్ ఎక్కువగా ఇస్తున్నారు. పుష్ప 2 తర్వాత మొన్న



కుబేరాతో వచ్చారు. త్వరలోనే రెయిన్ బో, గాళ్ ఫ్రెండ్ అంటూ గ్యాప్ లేకుండా వస్తున్నారు. హిట్ 3 బానే ఆడినా శ్రీనిధి శెట్టి పేరు పెద్దగా వినిపించట్లేదు. అక్టోబర్ 17న తెలుసు కదా అంటూ మరోసారి పలకరించబోతున్నారు ఈ బ్యూటీ. అలాగే మంచి కథ దొరికితే తెలుగులో నటిస్తానంటున్నారు సమంత. ఖుషీ తర్వాత ఈమె కనబడలేదు. త్రిష సినిమాలు చేస్తున్నా.. విజయాల్లేవు. ఈమె ఆశలన్నీ విశ్వంభరపైనే ఉన్నాయి. మరి వీళ్లలో ఎంతమందికి కోరుకున్న కమ్ బ్యాక్ వస్తుందో చూడాలిక.



## షారుక్‌కు గాయాలు



ఇండియన్ సినిమాలో మోస్ట్ హార్డ్ వర్కింగ్ యాక్టర్స్‌లో షారుక్ ఖాన్ ఒకరు. ఎలాంటి సినీ బ్యాగ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన కింగ్ ఖాన్.. తన సినిమాలతో గత మూడు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. 60 ఏళ్ల వయసులోనూ రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు. సినీ ప్రియులను ఆకట్టుకోడానికి యంగ్ హీరోలకు పోటీగా రిస్క్ స్టంట్స్ చేస్తున్నారు. అయితే ఇప్పుడు బాలీవుడ్ బాద్ షా తన అప్ కమింగ్ సినిమా కోసం ఓ ఇంటెన్స్ యాక్షన్ సీన్ షూటింగ్ చేస్తుండగా, ప్రమాదం జరిగి గాయాలపాలైనట్లుగా వార్తలు వస్తున్నాయి. షారుక్ ఖాన్ ప్రస్తుతం ఖికింగ్ఖి అనే చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఈ యాక్షన్ మూవీ తెరకెక్కుతోంది. ఈ సినిమా సెట్స్ లోనే షారుక్ గాయపడినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల ముంబైలోని గోల్డెన్ టొబాకో స్టూడియోలో ఓ యాక్షన్ సీక్వెన్స్ ప్లాన్ చేయగా.. షారుక్ డూప్ లేకుండా ఆ స్టంట్ చేశారట. ఈ సందర్భంగా ఆయనకు గాయాలైనట్లు కథనాలు పేర్కొన్నాయి. కింగ్ షూటింగ్‌లో ప్రమాదం జరగడంతో, అత్యవసర చికిత్స కోసం షారుక్ తన టీంతో కలిసి అమెరికా వెళ్లినట్లు ఆంగ్ల మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే అది తీవ్రమైన గాయం కాదని, కండరాల గాయం అని చిత్ర వర్గాలు తెలిపాయి. వైద్యులు ఒక నెల రోజుల పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లుగా తెలుస్తోంది. దీంతో కింగ్ షూటింగ్‌ను సెప్టెంబర్‌కు వాయిదా వేసినట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

## నన్ను సూపర్ స్టార్‌గా చూశారు

విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ కింగ్డమ్. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా మూవీలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశకు చేరుకుంది. మరో ఆరు రోజుల్లో ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. మూవీ ప్రమోషన్స్‌లో సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కూడా భాగమయ్యారు. కింగ్డమ్ బాయ్స్ పాడ్‌కాస్ట్ పేరుతో సందీప్‌రెడ్డి వంగాతో కలిసి విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి స్పెషల్ చిట్ చాట్ నిర్వహించారు. సినిమాకి సంబంధించిన సంగతులతో పాటుగా పలు ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నారు. శ్రీలంకలోని 200 ఏళ్ల క్రితం నాటి జైల్లో కింగ్డమ్ సినిమా షూటింగ్ జరిగిందని, పూర్తిగా వర్షంలో తీసిన 13 నిమిషాల కీలకమైన సీక్వెన్స్ ఉంటుందని డైరెక్టర్ గౌతమ్ చెప్పారు. సెకండాఫ్‌లో వైలెన్స్ చాలా ఎక్కువగా ఉంటుందని చెప్పిన విజయ్.. ఇటీవలే కింగ్డమ్ గంట సినిమా చూశానని, ఆర్‌ఆర్ లేకుండా చూసినా అద్భుతంగా అనిపించిందని సందీప్ రెడ్డి చెప్పారు. ప్రమోషనల్ కంటెంట్ చాలా బాగుందని, తప్పకుండా సక్సెస్ సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెళ్లి చూపులు రిలీజైన రోజే విజయ్ దేవరకొండకి ఓ కథ చెప్పానని, రెండు సమోసాలు తిని స్టోరీ తనకు ఎక్కలేదని చెప్పి వెళ్లిపోయాడని గౌతమ్ చెప్పారు. కింగ్డమ్ అనేది గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ మూవీ అని, అన్నదమ్ముల సెంటిమెంట్ ప్రధానంగా ఉంటుందని దేవరకొండ విజయ్ వెల్లడించారు. తానే స్వయంగా గౌతమ్‌కి ఫోన్ చేసి సినిమా చేద్దామని



అడిగినట్లుగా చెప్పారు.

అర్జున్ రెడ్డి మూవీ టైంలోనే సందీప్ రెడ్డి వంగా తనలో సూపర్ స్టార్‌ని చూశాడని విజయ్ దేవరకొండ చెప్పారు. అప్పట్లోనే తనని యాక్టర్‌గా కాకుండా, సూపర్ స్టార్‌లా ట్రీట్ చేసేవాడని తెలిపారు. యానిమల సినిమా ఫైనల్ కట్ 3 గంటల 30 నిమిషాలు వచ్చిందని, చివరకు మరో 7 నిమిషాలు ట్రిమ్ చేసానని సందీప్ వెల్లడించారు. అయితే చాలా మంచి సీన్స్ లేపేసానని, ఆ విషయంలో చాలా రిగ్రెట్ అవుతున్నానని పేర్కొన్నారు. విజయ్, సందీప్, గౌతమ్‌లు కింగ్డమ్ బాయ్స్ పాడ్‌కాస్ట్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## మహారాజుల విడిదిలో నిద్రలేని రాత్రులు



హారర్ సినిమాలు ఆద్యంతం ఎంతో ఎంగేజింగ్‌గా సాగుతాయి.. భయపెట్టే స్టోరీలు, సస్పెన్స్‌కు గురిచేసే సీన్స్ ఆడియెన్స్‌కు మంచి థ్రిల్‌ను అందిస్తాయి. ఇప్పుడు మనం చర్చించుకోబోయే సినిమా ఇదే జానర్ లో నెక్ట్స్ లెవెల్ అని చెప్పుకోవచ్చు. ఈ మూవీ హారర్ జానర్‌లో ఒక సరికొత్త ట్రెండ్ ను క్రియేట్ చేసింది. ఈ సినిమా కేవలం ఆడియెన్స్‌ను మాత్రమే కాదు.. ఇందులో నటించిన యాక్టర్స్‌ను కూడా భయ పెట్టింది. వారు చాలా రోజులు నిద్రలేని రాత్రులు గడిపారు. ఈ సినిమా షూటింగ్ ఊటీలోని ఫెర్న్‌హిల్ హోటల్, ఫైన్ ఫారెస్ట్, లారెన్స్ స్కూల్‌లో జరిగింది. ఈ ప్రాంతాల్లో నిజంగానే దెయ్యాలు ఉన్నాయనే ప్రచారం ఉంది. ఇందులో ఫేర్న్ హిల్ హోటల్ ఒకప్పుడు మైసూర్ మహారాజుల విడిది. ఈ హోటల్‌లో దెయ్యాలు, ఆత్మలు సంచరిస్తున్నాయని ప్రచారంలో ఉంది. అందుకే షూటింగ్ టైమ్ లో సెట్‌లో జరిగిన కొన్ని సంఘటనలు నటీనటులను చాలా భయపెట్టాయట. ఒకసారి హోటల్‌లో పైఅంతస్తు లేనప్పటికీ ఫర్నీచర్ జరుపుతున్న సౌండ్స్ వినిపించాయని ఇందులో నటించిన హీరోయిన్ ఒక సందర్భంలో చెప్పుకొచ్చింది. రాత్రి పూట డ్యాన్సర్లకు కూడా అలాంటి వింతైన, భయానక శబ్దాలు వినిపించాయట. అలాగే డాక్టర్ అంబేద్కర్ ఫొటో జారిపడిందని.. అది కెమెరాలో రికార్డ్ అయ్యిందని కూడా సదరు హీరోయిన్ చెప్పింది. ఒక రాత్రి షూటింగ్ జరుగుతుండగా.. ఒక అమ్మాయి పాట పాడుతున్న గొంతు తనతో పాటు అందరికీ వినిపించిందని హీరోయిన్ చెప్పుకొచ్చింది.

ఇలా షూటింగ్ జరుగుతుండగానే యాక్టర్లను భయ పెట్టిన ఆ హారర్ సినిమాపేరు రాజ్. 2002లో రిలీజైన ఈ సినిమాలో బిపాషా బసు, డీనో మోరియా, మాలిని శర్మ, అశుతోష్ రాణా, విశ్వజీత్ ప్రధాన్ లీడ్ రోల్స్ చేశారు. విక్రమ్ భట్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సంజన (బిపాషా బసు), ఆదిత్య (డీనో మోరియా) దంపతులు ఊటీలోని ఒక బంగ్లాకు వెళతారు. అక్కడ వారికి కొన్ని భయంకరమైన అనుభవాలు ఎదురవుతాయి. ఒక శక్తి వారిని వెంటాడటం మొదలుపెడుతుంది? మరి అది వారి జీవితాలను ఎలా ప్రభావితం చేసింది. సంజన, ఆదిత్యలు బయటపడ్డారా? అన్నదే రాజ్ సినిమా కథ. ప్రస్తుతం ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది.

## వార్ వన్ సైడ్ ఎవరికి ?

ఆర్‌ఆర్‌ఆర్ తరువాత అంతే హైప్‌తో వస్తున్న మరో మల్టీస్టారర్ వార్ 2. బాలీవుడ్ గ్రీకు వీరుడు హృతిక్ రోషన్, ఎన్టీఆర్ మల్టీస్టారర్‌గా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న వార్ 2 పైనే ప్రస్తుతం ఇండస్ట్రీ కళ్లన్నీ ఉన్నాయి. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు సినిమాపై అంచనాలను పెంచేసాయి. ఇక ఇప్పుడు ట్రైలర్ చూశాకా.. అందరికీ ఒక క్లారిటీ వచ్చింది. జక్కన్న చేసిన తప్పు అయాన్ చేయలేదనిపిస్తుంది. ఇద్దరు హీరోలు ఉంటే.. వారిద్దరికీ సరిసమానమైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో పాటు డైలాగ్స్‌ను కూడా పెట్టి కట్ చేసిన విధానం ఆకట్టుకుంటుంది.



ఇక వార్ 2 ను అనౌన్స్ చేసిన దగ్గరనుంచి హృతిక్ వర్సెస్ ఎన్టీఆర్ ట్రోల్స్ నడుస్తూనే ఉన్నాయి. ట్రైలర్ రిలీజ్ తరువాత లెక్కలు తారుమారు అయ్యాయి అని చెప్పొచ్చు. మొదట హృతిక్.. ఎన్టీఆర్ ను డామినేట్ చేస్తాడు అని ట్రోల్ చేసినవారే ట్రైలర్ చూసాక ఎన్టీఆరే హృతిక్ ను డామినేట్ చేసేలా కనిపిస్తున్నాడే అని చెప్పుకొస్తున్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ యాక్టింగ్.. హృతిక్‌తో కనిపించిన ప్రతి సన్నివేశంలో ఎన్టీఆర్ తానేంటో నిరూపించుకోవడానికే ఎంతో కసితో చేసినట్లు కనిపించాడు. కొన్ని సీన్స్‌లో ఫ్యాన్స్ చెప్పినట్లే హృతిక్‌ను డామినేట్ చేసినట్లే కనిపించాడు. మొత్తానికి వార్ 2.. ఇద్దరు సైనికుల మధ్య యుద్ధం అని అనడం కన్నా ఇద్దరు స్టార్ హీరోల మధ్య యుద్ధం అని చెప్పొచ్చు. లుక్ పరంగా హృతిక్‌ను కొట్టేవారు లేరు. వార్ 2లో కూడా అలాగే కనిపించాడు. ఎన్టీఆర్ లుక్‌లో కొన్ని లోపాలున్నా.. నటనలో అతడిని కొట్టేవారు లేరు. ఇక ఇద్దరికీ సమ ప్రాధాన్యత ఇచ్చి.. అయాన్ తెలుగు అభిమానుల ఆగ్రహం నుంచి తప్పించుకున్నాడు. ట్రైలర్ వరకు ఇది ఓకే.. సినిమాలో ఏ చిన్న తేడా వచ్చినా.. ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఉగ్రరూపం దాలుస్తారు అని చెప్పడంలో ఆశ్చర్యం లేదు. మరి వార్ 2.. ఎవరికి వార్ వన్ సైడ్ అయ్యేలా చేస్తుంది.

## వినాయక చవితి కానుకగా సుందరకాండ

ప్రముఖ నటుడు నారా రోహిత్ బర్త్ డే జూలై 25. ఈ సందర్భంగా అతని తాజా చిత్రం సుందరకాండ రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. ఆగస్ట్ 27న ఈ సినిమా వినాయక చవితి కానుకగా విడుదల కాబోతోంది. ఈ విషయాన్ని ఓ స్పెషల్ వీడియో ద్వారా తెలియచేశారు. ఆగస్ట్ 27 అంటే బుధవారం. లాంగ్ వీకెండ్ ఈ మూవీకి కలిసివస్తుందని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు.



ఇప్పటికే వెంకటేశ్ హీరోగా కె. రాఘవేంద్రరావు సుందర కాండ మూవీని తెరకెక్కించారు. అలానే అల్లరిఖి నరేశ్ హీరోగా బాపు ఓ సుందరకాండను రూపొందించారు. వెంకీ సుందరకాండ సూపర్ హిట్ అయితే నరేశ్ సుందర కాండ భారీ పరాజయాన్ని పొందింది. అయితే సుందరకాండ పేరుతోనే ఇప్పుడు నారా రోహిత్ హీరోగా ఓ సినిమా రూపుదిద్దుకుంది. ఇది నారా రోహిత్ కు 20వ చిత్రం కాగా, ఈ సినిమా ద్వారా వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేశ్ మహంకాళి దీనిని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో శ్రీదేవి విజయ్ కుమార్‌తో పాటు వృతి వాఘాని హీరోయిన్లుగా నటిస్తున్నారు. దీనికి లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చారు. సిద్ శ్రీరామ్ పాడిన ఫస్ట్ సింగిల్ బహుసా బహుసా చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రానికి ప్రదీప్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ అందించారు.

26-7pg10exV.qxd:26-7pg10exV.qxd 1/1/02 6:59 AM Page 1



## వచ్చే ఐపిఎల్ సీజన్‌కు..

# పాత జట్లకు ముగ్గురు గుడ్ బై

**• ఫ్రాంచైజీలు మారనున్న ప్లేయర్లు • ఆల్‌రౌండర్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ వేట**



సంజూ శాంసన్



ఇషాన్ కిషన్



వెంకటేష్ అయ్యర్

**న్యూఢిల్లీ:** దేశంలోని అన్ని ఫ్రాంచైజీలు కొత్త సీజన్ కోసం సిద్ధమవుతున్నాయి. ఐపిఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ఇంకో ఎనిమిది నెలల సమయం ఉంది. అయితే గత సీజన్ ముగిసిన వెంటనే ట్రేడ్ విండో ప్రారంభమైంది. ఈ క్రమంలో ఆటగాళ్లను ట్రేడ్ విండోద్వారా భర్తీ చేసుకునేందుకు ఫ్రాంచైజీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఈ నేపధ్యంలో ముగ్గురు కీలక ప్లేయర్లు ఫ్రాంచైజీలు మారేందుకు సిద్ధమవుతున్నారు. సంజూశాంసన్‌తో పాటు మరో ఇద్దరు భారత ఆటగాళ్లు వచ్చే సీజన్‌లో ఫ్రాంచైజీ మారడం ఖాయంగా కనిపిస్తోంది. ఐపిఎల్‌లో గత కొన్నాళ్లుగా సంజూ శాంసన్ రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఆ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. అయితే ఈ వికెట్ కీపర్ బ్యాటర్ కోసం చెన్నై సూపర్ కింగ్స్ ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. అతడిని ట్రేడ్ ద్వారా కొనుగోలు చేయాలని భావిస్తోంది. ఎంఎస్ ధోని వచ్చే సీజన్‌లో ఆడడం అనుమానం అని, అందుకనే అనుభవజ్ఞుడైన, నమ్మకమైన వికెట్ కీపర్‌కోసం చెన్నై వెతుకుతున్నట్లు ఫ్రాంచైజీవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే సంజూపై దృష్టి సారించినట్లు సమాచారం. అలాగే ఐపిఎల్ 2025 సీజన్‌లో ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. 14 మ్యాచ్‌ల్లో 354 పరుగులు చేశాడు. ఇందులో ఓ శతకం కూడా ఉంది. అయితే నివేదికల ప్రకారం వచ్చే సీజన్‌లో అతడు కోల్‌కతా నైట్ రైడర్స్ తరుపున ఆడొచ్చు. నైట్ రైడర్స్ వారి బ్యాటింగ్ లైనప్ బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన వికెట్ కీపర్ కోసం వెతుకుతోంది. ఈ క్రమంలోనే కిషన్‌ను ట్రేడ్ విండో ద్వారా కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇక ఐపిఎల్ 2025 మెగా వేలంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ రూ.23.75 కోట్లు వెచ్చించి మరీ వెంకటేష్ అయ్యర్‌ను సొంతం చేసుకుంది. అయితే ఈ సీజన్‌లో వెంకటేష్ అయ్యర్ పెద్దగా రాణించలేదు. 21 సగటుతో 142 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో అతడిని వదులుకునేందుకు కోల్‌కతా సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు బ్యాట్, బంతితో రాణించే భారత ఆల్‌రౌండర్ కోసం వెతుకుతున్నట్లు తెలుస్తోంది.

ఈ క్రమంలో ట్రేడ్ విండో ద్వారా కెకెఆర్, హైదరాబాద్ జట్లు వెంకటేష్ అయ్యర్, ఇషాన్ కిషన్‌లను మార్చుకోనున్నట్లు సమాచారం. అయితే మరికొద్ది రోజుల్లోనే దీనిపై స్పష్టత రానుందని అంటున్నారు.



## వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్‌లో..

# వైష్ణవికి కాంస్యం

## పరుగులో అనిమేష్ విఫలం

**న్యూఢిల్లీ:** 2025 ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలలో భారతదేశానికి మిశ్రమ ఫలితాలు చోటు చేసుకున్నాయి. వైష్ణవి అడ్కర్ మహిళల సింగిల్స్ టెన్నిస్‌లో కాంస్య పతకాన్ని సాధించడం ద్వారా చరిత్ర సృష్టించగా, 200 మీటర్ల పురుషుల పరుగులో అనిమేష్ పతకానికి దూరమయ్యాడు. శుక్రవారం జరిగిన మహిళల టెన్నిస్‌లో వైష్టవి పతకాన్ని సాధించడం ద్వారా 46 సంవత్సరాల నిరీక్షణకు ముగింపు పలికింది. స్లోవేకియాకు చెందిన ఎస్జెర్ మెరీతో జరిగిన వీరోచిత పోరాటం తర్వాత పుణేకు చెందిన 21 ఏళ్ల వైష్టవి సెమీఫైనల్లో 6-2, 4-6, 4-6 తేడాతో అధిగమించింది. అడ్కర్ మొదటి సెట్‌ను 6-2తో సాధించింది. కానీ మెరీ తిరిగి పుంజుకుని తరువాతి రెండు సెట్‌లను ఆధిక్యం కనపరచింది. సెమీఫైనల్ ఓటమి ఉన్నప్పటికీ, చివరి నాలుగు స్థానాలకు అడ్కర్ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేసింది. ఆమె నాలుగు రౌండ్లలో ఒక్క సెట్ కూడా కోల్పోకుండా ప్రతి మ్యాచ్‌లోనూ ఆధిపత్యాన్ని సంపాదించింది. 64వ రౌండ్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన జోలియన్ మరియా జెనియా గీల్స్‌పై 2-0 తేడాతో ఆమె ప్రచారం ప్రారంభమైంది. తదుపరి రెండు రౌండ్లలో ఫిన్లాండ్‌కు చెందిన వెన్లా ఎలిసా అప్తి, కెన్యాకు చెందిన ఏంజెల్లా ఒకుటోయిపై వరుస సెట్ల విజయాలతో ముందుకు సాగింది. క్వార్టర్ ఫైనల్లో, అడ్కర్ జర్మనీకి చెందిన సినా హెర్మాన్‌ను ఎదుర్కొని మరోసారి 2-0 తేడాతో క్లీన్ విజయంతో ఫైనల్ ఫోర్‌లో స్థానం సంపాదించి, కనీసం కాంస్య పతకాన్ని గెలుచుకుంది. కాగా 200 మీటర్ల పురుషుల ఫైనల్‌లో 20.85 సెకన్ల స్వల్ప సమయం నమోదుతో 4వ స్థానంలో నిలిచి భారత ఏస్ స్ప్రింటర్, జాతీయ రికార్డు హోల్డర్ అనిమేష్ కుజుర్ పతకాన్ని కోల్పోయాడు.

## మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో ..

# భారత జట్టుకు టైటిల్

**న్యూఢిల్లీ:** యూనివర్సిటీ గేమ్స్‌లో టీమ్ ఈవెంట్లలో భారత మిక్స్‌డ్ కాంపౌండ్ జట్టు టైటిల్‌ను నిలబెట్టుకుంది. టీమ్ ఈవెంట్లలో భారత కాంపౌండ్ ఆర్చర్లు ఒక స్వర్ణం, ఒక రజతం, మరియు ఒక కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. శుక్రవారం జర్మనీలోని ఎస్సెన్‌లో జరిగిన మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కుశాల్ దలాల్ మరియు పర్నీత్ కౌర్‌ద్వయం బంగారు పతకాన్ని సాధించడంతో భారత కాంపౌండ్ మిక్స్‌డ్ జట్టు తమ ప్రపంచ యూనివర్సిటీ గేమ్స్ టైటిల్‌ను నిలుపుకుంది. ఈ జంట 160 పాయింట్లకు గాను 157 పాయింట్లు సాధించి, ఫైనల్‌లో దక్షిణ కొరియా జంటను మూడు పాయింట్ల తేడాతో ఓడించింది. 2025 ఎఫ్ఐఎస్‌యు వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్‌లో భారతదేశానికి తొలి బంగారు పతకాన్నిసాధించింది. అంతకుముందు, భారత పురుషులు మరియు మహిళల కాంపౌండ్‌జట్లుకూడా రజత మరియు కాంస్యపతకాలను గెలుచుకున్నాయి. ఈ క్రీడలలో భారత్ ఖాతాలో మొత్తం పతకాల సంఖ్యను 5కు చేరాయి. 1 స్వర్ణం, 1 రజతం, 3 కాంస్య పతకాలు. పర్నీత్, అవనీత్ కౌర్ మరియు మధుర ధమన్‌గోంకర్‌లతో కూడిన మహిళల జట్టు గ్రేట్ బ్రిటన్‌ను ఓడించి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. మరోపక్క కుశాల్, సాహిల్ జాదవ్ మరియు హృతిక్ శర్మలతో కూడిన భారత్ పురుషుల జట్టు ఫైనల్‌లో తుర్కియే చేతిలో స్వల్ప తేడాతో ఓడిపోయింది. కుశాల్, పర్నీత్ రేపు వ్యక్తి గత కాంపౌండ్ ఈవెంట్ సెమీఫైనల్స్‌లో కూడా పోటీ పడనున్నారు. దేవ్ మీనా జాతీయ రికార్డు మరోవైపు, ఈ వర్ధమాన భారత పోల్ వాల్టర్ పురుషులపోల్‌వాల్ట్ ఈవెంట్‌అర్హతరౌండ్‌లో తనసొంతజాతీయ రికార్డును మెరుగుపరుచుకున్నాడు.

# మరోసారి ఇంగ్లాండ్‌కు టీమిండియా

**వన్డే, టి20 సిరీస్ షెడ్యూల్ విడుదల**

**వన్డేలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఎంట్రీ**

**న్యూఢిల్లీ:** భారత జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. అక్కడ ఆతిథ్య జట్టుతో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతోంది. టెస్ట్ సిరీస్ ఉత్కంఠ మధ్య మరో వన్డే, టి20 షెడ్యూల్‌ను భారత్ క్రికెట్ నియంత్రణ బోర్డు విడుదల చేసింది. దీంతో టీమిండియా మరోసారి ఇంగ్లాండ్‌లో పర్యటించనున్నది. ఇంగ్లాండ్ వేల్స్ క్రికెట్ బోర్డు, భారత క్రికెట్ బోర్డు వచ్చే ఏడాది భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు టి20, మూడు ఓడీఐ మ్యాచ్‌లు ఆడనున్నట్లు ప్రకటించాయి. ఓడీఐ, టి20 సిరీస్‌లు రెండూ జూలై 2026లో ఇంగ్లాండ్‌లో జరుగనున్నాయి. ఇక ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ జూలై 1న ప్రారంభంకానుండగా, వన్డే సిరీస్ అదే నెల 14న ప్రారంభమవుతుంది. ఆతర్వాత మిగిలినటి20 మ్యాచ్‌లు జూలై 4, 7, 9, 11 తేదీల్లో జరుగుతాయి. దీని తర్వాత మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ ఉంటుంది. వన్డే సిరీస్‌లో మొదటి మ్యాచ్ జూలై 14న జరుగుతుంది. మిగిలిన రెండు వన్డే మ్యాచ్‌లు జూలై 16, 19 తేదీల్లో జరుగుతాయి. వచ్చే ఏడాది ఇంగ్లాడ్‌తో జరిగే వన్డే సిరీస్లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడనున్నారు. టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత ఈ ఇద్దరు దిగ్గజాలు తొలిసారి ఇంగ్లాండ్‌లో ఆడనున్నారు. కాగా వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిలో జరగనున్న టి20 ప్రపంచ కప్ తర్వాత భారత్‌ఆడే తొలిటీ20 సిరీస్ ఇదే కావచ్చు. భారతజట్టు ఇంగ్లాండ్‌పర్యటన షెడ్యూల్ టి20 సిరీస్‌కు సంబంధించి జూలై 1న మొదటి టి20, దర్హమ్‌లో రాత్రి 11.00గంటలకు, 4న 2వ టి20, మాంచెస్టర్‌లో రాత్రి 7 గంటలకు, 7న 3వ టి20 నాటింగ్హామ్‌లో రాత్రి 11.00 గంటలకు, 9న నాలుగవ టి20 బ్రిస్టల్‌లో రాత్రి 11.00 గంటలకు, 11న 5వ టి20 సౌతాంప్టన్‌లో రాత్రి 11.00గంటలకు, వన్డే సిరీస్‌కు సంబంధించి 14 జూలైన మొదటివన్డే బర్మింగ్హామ్‌లో సాయంత్రం 5.30 గంటలకు 16న 2 వన్డే కార్డిఫ్‌లో సాయంత్రం 5.30గంటలకు, 19న 3వవన్డే లండన్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు జరగనున్నాయి.

## వరల్డ్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో..

# సెమీఫైనల్స్‌కు అనహాత్



**న్యూఢిల్లీ:** అనాహత్ సెమీస్‌కు అర్హత సాధించింది. 2025 ప్రపంచ స్క్వాష్ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశపు అగ్రశ్రేణి మహిళా స్క్వాష్ క్రీడాకారిణి అనహత్ సింగ్ ఒక పురోగతిని నమోదు చేసింది. అనూహ్యంగా సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో తన తొలి పతకాన్ని నిర్ధారించు కుంది. ఢిల్లీకి చెందిన 17 ఏళ్ల, రెండవ సీడ్, క్వార్టర్ ఫైనల్స్‌లో ఈజిప్ట్‌కు చెందిన మలికా ఎల్కరాక్సీని 11-6, 13-11, 11-5 తేడాతో ఓడించి, ఆమె చివరి ఎనిమిది నిష్క్రమణల పరంపరను బద్దలు కొట్టింది. కైరోలోని బ్లాక్ బాల్ క్లబ్‌లో శుక్రవారం జరిగిన పక్షపాత స్వదేశీ ప్రేక్షకుల ముందు జరిగిన ప్రారంభ గేమ్‌లో 5-6తో వెనుకబడిన తర్వాత, ఆమె వరుసగా ఆరు పాయింట్లు సాధించి మొదటి గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండవ గేమ్‌లో ఎల్కరాక్సీ రెండు గేమ్ బంతులను పట్టుకుంది, కానీ అనాహత్ ధైర్యంగా 13-11 తేడాతో విజయం సాధించింది. ప్రత్యర్థి బలహీనతను అవకాశంగా తీసుకున్న అనాహత్ త్వరగా మూడవ గేమ్‌ను ముగించింది. 2022, 2023, 2024లో వరుసగా మూడు సంవత్సరాలు జూనియర్ వరల్డ్స్‌లో అనాహత్ క్వార్టర్ ఫైనల్ దశలోనే నిలిపివేయబడింది. ఆమె ఇప్పుడు సెమీఫైనల్‌లో ఈజిప్ట్‌కు చెందిన నదియన్ ఎల్హమ్మమితో తలపడనుంది.

# వాణిజ్యం

# రూ.9లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, జూలై 25:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్‌తోపాటు ఇతర ఫైనాన్షియల్ స్టాక్స్, అధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. ముఖ్యంగా ఎఫ్ఐఐల అమ్మకాలు, భారత్ అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌పై అనిశ్చితి, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు ఇందుకు కారణంగా నిలిచాయి. దీంతో సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. ఈ రెండు సెషన్లలోనే సెన్సెక్స్ 1264 పాయింట్లు కోల్పోయింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.9 లక్షల కోట్లు క్షీణించి రూ.451 లక్షల కోట్లకు చేరింది. స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు కూడా అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి.

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 82,065.76 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,184.17) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,397.69 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 721.08 పాయింట్ల నష్టంతో 81,463.09 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 225.10 పాయింట్ల నష్టంతో 24,837 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.52గా ఉంది. సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా నష్ట పోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్



బ్యారెల్ 69.33 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 3,348 డాలర్ల వద్ద కొనసాగుతోంది. భారత్ అమెరికా మధ్య ట్రేడ్ డీల్ విషయంలో గత కొన్ని రోజులుగా అదిగో, ఇదిగో అనే మాటలు వినిపిస్తున్నాయే తప్ప చర్చలు మాత్రం ఓ కొలిక్కి రాలేదు. అగ్రికల్చరల్, డెయిరీ ప్రొడక్టుల విషయంలో ఇరు దేశాల మధ్య సయోధ్య కుదరడం లేదని తెలుస్తోంది. అదే సమయం లో జపాన్, ఫిలిప్పీన్స్, ఇండోనేసియా, వియత్నాం వంటి దేశాలతో అమెరికా ఇప్పటికే ట్రేడ్ డీల్స్ కుదుర్చు కుంది. మరోవైపు ఆగస్టు 1 డెడ్‌లైన్ సమీపిస్తుండడంతో మదుపర్ల అప్రమత్తత కారణమని తెలుస్తోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు కొన్నాళ్లుగా మన ఈక్విటీల్లో అమ్మకాలు కొనసాగిస్తున్నారు. జులైలో ఇప్పటి వరకు రూ.28,528 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా.. గడిచిన నాలుగు రోజుల్లో రూ.11,527 కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు డేటా చెబుతోంది.

## కృత్రిమ మేధతో అంతా గందరగోళం: మైక్రోసాఫ్ట్ సిఇఒ

**వాషింగ్టన్, జూలై 25:** మైక్రోసాఫ్ట్‌లో భారీగా ఉద్యోగాల కోత విధించడం సీఈవో సత్యనాదెళ్లను కూడా భావోద్వేగపరంగా కదిలించింది. అదే సమయంలో కృత్రిమ మేధతో చోటుచేసుకొంటున్న మార్పులు గందరగోళంగా ఉన్నాయన్నారు. ఆయన ఉద్యోగులకు వీడ్కోలు పలుకుతూ ఎమోషనల్ మెసేజ్‌ను పంపారు. దీనిలో ఆయన చాలా సూటిగా రాసుకొచ్చారు. అన్ని విషయాల కంటే ముందు భావోద్వేగ పరంగా నాపై ప్రభావం చూపుతున్న అంశాలపై మాట్లాడాలనుకుంటున్నాను. అదే సమయంలో మీరు దేనిగురించి ఆలోచిస్తున్నారో కూడా నేను అర్థం చేసుకోగలను. ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం చాలా కష్టం. అవి మా తోటి ఉద్యోగులపైనా ప్రభావం చూపుతాయి. మన టీమ్‌మేట్స్, కొలీగ్స్, ఫ్రెండ్స్‌తో మనకు ఎన్నో అనుభవాలు, అనుబంధాలు, జ్ఞాపకాలు ఉంటాయి. ఇది ఓ పరిశ్రమ విజయరహస్యమే అయినా దానికి ఎలాంటి విలువ లేదు. అభివృద్ధి గీత గీసినట్లు సూటిగా ఉండదు.. ఎగుడుదిగుడులు ఉంటాయి. కొన్నిసార్లు వైవిధ్యంగా కూడా ఉంటుంది. కానీ, ఎప్పుడూ పురోగతిని కోరుకుంటుంది. కానీ, మార్పునకు ఇది మనకిచ్చే సరికొత్త అవకాశం. భవిష్యత్తులో మరింత ముందుకుసాగండి అని సత్య నాదెళ్ల పేర్కొన్నారు. అంతేకాదు.. మైక్రోసాఫ్ట్ భవిష్యత్తు దార్శనికతలో ఏఐ కీలక భాగమనే సందేశాన్ని ఆయన ఈ మెమోలో పేర్కొన్నారు. భూమిపై ప్రతి వ్యక్తి, సంస్థ మరింత అభివృద్ధి సాధించాలంటే కచ్చితంగా కృత్రిమేధ సంస్కృతికి అలవాటుపడాల్సిందేనన్నారు. కొత్తతరం ఏఐ అంటే కేవలం కొన్నింటికి అవసరమైన టూల్స్‌ను అభివృద్ధి చేయడం కాదన్నారు. ప్రతి ఒక్కరూ సొంతంగా తమకు అవసరమైన టూల్స్‌ను తయారు చేసుకునేందుకు కావాల్సిన టూల్స్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఈ క్రమంలో భవిష్యత్తులో మరిన్ని లేఆఫ్‌లు ఉండవన్న హామీ మాత్రం ఆయన నుంచి రాలేదు. మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల సంఖ్యలో మాత్రం పెద్దగా మార్పులు లేవని ఆ నోట్‌లో పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులు, వ్యాపారాల్లో కృత్రిమమేధతో మార్పులు చోటుచేసుకొంటున్న వేళ.. ఉద్యోగులు గ్రోత్ మైండ్‌సెట్‌తో ఉండాలని కోరారు. ప్రస్తుతం తాను గందరగోళానికి గురవుతున్నాను. కానీ, మార్పులు చోటుచేసు కొనే సమయంలో ఎప్పుడైనా ఇలాంటి పరిస్థితి తప్పదు. మా టీమ్‌లను పునర్ వ్యవస్థీకరిస్తున్నాం.. దీంతో పరిధులు పెరుగుతున్నాయి. సరికొత్త అవకాశాలు అన్ని చోట్లా ఉన్నాయన్నారు.



## ఎంజి నుంచి సైబర్‌స్టర్ 'ఇవి'

**ముంబై, జూలై 25:** జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా దేశీయ మార్కెట్‌లోకి ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారును లాంచ్ చేసింది. ఈ కారు ధరను రూ.74.99 లక్షలుగా (ఎక్స్ షోరూమ్) నిర్ణయించింది. ప్రీరిజర్వేషన్ చేసుకున్న వారికి రూ.72.49 లక్షలకే అందిస్తామని ప్రకటించింది. ఈ ఏడాది జరిగిన భారత్ మొబిలిటీ ఎక్స్‌పోలో దీన్ని తొలుత ప్రదర్శించారు. తాజాగా దేశీయంగా లాంచ్ చేశారు. ఎంజీ సెలక్ట్ ప్రీమియం డీలర్‌షిప్ కేంద్రాల్లో లభిస్తుంది. ఎంజీ సైబర్‌స్టర్ ఫోల్డింగ్ సాఫ్ట్ టాప్ రూఫ్, సిజర్ డోర్స్‌తో 2 సీటింగ్‌తో వస్తోంది. ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్స్, ఎల్‌ఈడీ డీఆర్‌ఎల్స్, యారో షేప్డ్ ఎల్‌ఈడీ టెయిల్ లైట్స్ ఉన్నాయి. 20 అంగుళాల లైట్ వెయిట్ అల్లాయ్ వీల్స్‌తో వస్తోంది. కారు లోపలి భాగంలో 10.25 అంగుళాల సెంట్రల్ టచ్‌స్క్రీన్, 7 అంగుళాల డిజిటల్ ప్యానెల్ ఇచ్చారు. వీటి సాయంతో రియల్‌టైమ్ వెహికల్ డేటా, ఎటర్‌టైన్‌మెంట్, సెట్టింగ్స్‌ను యాక్సెస్ చేయొచ్చు. పీఎం 2.5 ఫిల్టరేషన్‌తో డ్యూయల్ జోన్ క్లైమేట్ కంట్రోల్‌తో వస్తోంది.



## బ్రిటన్ ఒప్పందంతో భారత్‌కు ప్రయోజనం: ఆర్‌బిఐ గవర్నర్

**న్యూఢిల్లీ, జూలై 25:** భారత్, బ్రిటన్ మధ్య చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడాన్ని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్వాగతించారు. ఇరుదేశాలు చేసుకున్న ఈ ఒప్పందం భారత ఆర్థికవ్యవస్థలోని బహుళ రంగాల అభివృద్ధికి సహాయపడుతుందని తెలిపారు. ఇతర దేశాలతోనూ భారత్ ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని సూచించారు. అనేక దేశాలు కలిసి పనిచేసే విధానం తగ్గిపోతున్న నేపథ్యంలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలకు మేలు చేకూరుస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. బీఎఫ్ఎస్ఐ సమ్మిట్‌లో మాట్లాడుతూ ఆర్బీఐ గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ అమెరికాతో సహా పలు దేశాలతో వాణిజ్య చర్చలు కొనసాగిస్తోందని సంజయ్ మల్హోత్రా అన్నారు. అగ్రరాజ్య ఆర్థికాభివృద్ధికి అమెరికా ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ తీసుకుంటున్న చర్యలను సంజయ్ సమర్థించారు. ఆయన తన పనిని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారన్నారు. కాగా పావెల్ నిర్ణయాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శిస్తున్న సమయంలో ఫెడరల్ రిజర్వ్ స్వయంప్రతిపత్తితో పనిచేస్తుండడాన్ని సంజయ్ మల్హోత్రా ప్రశంసించడం గమనార్హం. విదేశీ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ బ్రిటన్‌ను సందర్శించిన విషయం తెలిసిందే. ఇరుదేశాల మధ్య బంధాలను మరింత పెంచుకునే చర్యల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌ల సమక్షంలో ఇరుదేశాల వాణిజ్య మంత్రులు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశారు. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం కానుంది. బ్రిటన్‌కు భారత ఎగుమతుల్లో 99శాతం ఉత్పత్తులపై సుంకాల భారం తగ్గనుంది. దుస్తులు సహా చాలా వ్యవసాయ రంగ, ఆహారశుద్ధి ఉత్పత్తులకు టారిఫ్‌ను లండన్ పూర్తిగా మినహాయించనుంది. బ్రిటన్(యూకే) నుంచి దిగుమతయ్యే స్కాచ్ విస్కీ, జిన్‌లపై సుంకాన్ని మన దేశం సగానికి తగ్గించనుంది. తాజా ఎఫ్‌టీఏతో ఇరుదేశాల్లోనూ పలు రంగాల్లో వేలకొద్దీ ఉద్యోగావకాశాలు రానున్నాయి.

## ఎగుమతుల్లో 'మారుతి కాంపాక్ట్ ఎస్‌యువి' రికార్డు


**ముంబై, జూలై 25:** భారత ఆటోమొబైల్ తయారీలో మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ తన కాంపాక్ట్ ఎస్‌యువి ఫ్రాంక్స్ ఎగుమతుల్లో రికార్డు నెలకొల్పింది. భారతదేశం నుంచి వేగంగా ఒక లక్షల ఎగుమతులను అధిగమించిన ఎస్‌యువిగా నిలిచిందని కంపెనీ ప్రకటించింది. 2023 జూన్‌లో ప్రపంచ ఎగుమతి కార్యకలాపాలు ప్రారంభమైన కేవలం 25 నెలల్లోనే ఈ మైలురాయిని చేరుకుందని చెప్పింది. గుజరాత్‌లోని మారుతి సుజుకి ప్లాంట్‌లో ప్రత్యేకంగా తయారు చేసిన ఫ్రాంక్స్ లాటిన్ అమెరికా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాతో సహా విదేశీ మార్కెట్లలో బలమైన పనితీరును కనబరుస్తోందని కంపెనీ తెలిపింది. జపాన్‌లో దీనికి పెరుగుతున్న ప్రజాదరణ ఎగుమతి వృద్ధికి దోహదం చేసిందని చెప్పింది. మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ హిసాషి టేకుచి మాట్లాడుతూ, ప్రపంచ మార్కెట్ల ప్రభావం స్థాయి వాహనాలను తయారు చేయగల సామర్థ్యం కంపెనీకి ఉంది. మేక్ ఇన్ ఇండియా చొరవకు కంపెనీ సాధించిన విజయమే నిదర్శనం. ప్యాసింజర్ వాహన ఎగుమతులు, అంతర్జాతీయ మార్కెట్లపై దృష్టిసారిస్తున్నాం అని అన్నారు. 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే మారుతి సుజుకి 96వేల వాహనాలను ఎగుమతి చేయడం విశేషం. భారతదేశ ప్యాసింజర్ వాహన ఎగుమతుల్లో రికార్డు స్థాయిలో 47శాతం వాటాను ఆక్రమించింది. వరుసగా నాలుగో యేడాది భారతదేశపు టాప్ ప్యాసింజర్ వాహన ఎగుమతిదారుగా కంపెనీ తన స్థానాన్ని నిలుపుకుంది.



## ఇంటెల్‌లో 25వేల మందికి ఉద్వాసన

**ముంబై, జూలై 25:** ప్రపంచ చిప్ దిగ్గజం ఇంటెల్ తీవ్ర ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటూ భారీ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా 25,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించనున్నట్టు నివేదించింది. ప్రస్తుతం 1,08,900 మంది ఉద్యోగులున్న ఈ సంస్థ.. 2025 చివరి నాటికి ఉద్యోగుల సంఖ్యను 75,000కి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉద్యోగ కోతలు లేఆఫ్‌లు, సహజ విరమణలు, ఇతర చర్యల ద్వారా జరుగుతాయని కంపెనీ నివేదిక వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇంటెల్ ఇప్పటికే సుమారు 15 శాతం (సుమారు 15,000) ఉద్యోగాలను తగ్గించింది. గత ఏడాది కూడా 15,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను తొలగించడం గమనార్హం. 2024 రెండవ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేస్తూ ఇంటెల్ ఈ లేఆఫ్‌లను ధ్రువీకరించింది. కంపెనీ 2.9 బిలియన్ డాలర్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. ఇందులో తాజా తగ్గింపులకు సంబం ధించిన పునర్వ్యవస్థీకరణ ఖర్చులు కూడా ఉన్నాయి. అయినప్పటికీ, త్రైమాసికఆదాయం 12.9బిలి యన్ డాలర్ల వద్ద స్థిరంగా ఉంది. ఇది మార్కెట్ అంచనాలను అధిగమించడం విశే షం. ప్రస్తుత త్రైమాసికంలో ఆదాయం 12.6 బిలియన్ డాలర్ల నుంచి 13.6 బిలియన్ డాలర్ల మధ్య ఉంటుందని, సగటున 13.1 బిలియన్ డాలర్లుగా ఉంటుందని ఇంటెల్ అంచనా వేస్తోంది. ఇది విశ్లేషకుల అంచనాల కంటే ఎక్కువ కావడం కొంత సానుకూల అంశం. ఒకప్పుడు ప్రపంచ చిప్ మార్కెట్ లో అగ్రగామిగా ఉన్న ఇంటెల్ ఇటీవలి సంవత్సరాలలో తీవ్ర సవాళ్లను ఎదుర్కొం టోంది. 1990లలో పర్సనల్ కంప్యూటర్ బూమ్ సమయంలో మైక్రో ప్రాసెసర్ వ్యాపా రంలో ఆధిపత్యం వహించినప్పటికీ ఆ తర్వాత వెనుక బడిపోయింది. ప్రస్తుతం ఎన్‌విడియా వంటి కంపెనీలు నాయకత్వం వహిస్తున్న, వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమమేధస్సు (ఏఐ)చిప్ విభాగంలో ఇంటెల్ వెనుకబడి ఉంది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.